SRI VENKATESVARA ORIENTAL SERIES—No. 56

General Editor :—Prof. J. CHENNA REDDY, M.A., B.Ed.

Sringara Sankeerthanalu

BY

TALLAPAKA ANNAMACHARYULU

Tallapaka works : Vol. XII

EDITED BY

R. ANANTHAKRISHNA SARMA

Reader in Music

Sri Venkatesvara Oriental Institute, Tirupati.

&

PUBLISHED UNDER THE AUTHORITY OF

SRI C. ANNA RAO, B.A.

Executive Officer,

ON BEHALF OF THE BOARD OF TRUSTEES, T. T. D.

SRI VENKATESVARA ORIENTAL INSTITUTE
आनन्दनित्यम्
TIRUPATI

4.592
ANN

PRINTED AT

TIRUMALA-TIRUPATI DEVASTHANAMS PRESS

TIRUPATI

1956

[Price Rs. 3

AQUA1058108

శ్రీ [illegible] ప్రాచ్యపరిశోధనాలయ గ్రంథమాల : సంఖ్య 56

సంపాదకులు :— శ్రీ జీరెడ్డి చెన్నారెడ్డి, ఎం. ఏ.

A

తాళ్ళపాకవారి గేయరచనములు

౧౨-వ సంపుటము

శృంగార సంకీర్తనలు

అన్నమాచార్యరచితములు

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యపరిశోధనాలయములో సంగీతవాఙ్మయపరిశోధకుఁడగు

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మచే

[illegible]వి.





[illegible] తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఆఫ్ ట్రస్టీస్‌వారి తరపున

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారగు

శ్రీ చెలికాని అన్నారావు బి. ఏ. గారి అనుమతిని

ప్రకటింపఁబడినది.

1956

B

తిరుమల తిరుపతి దేవస్థానము

సర్వస్వామ్య సంకలితము.

294.592
ANN

మొదటి ముద్రణము

250 ప్రతులు



తి. తి. దే. ముద్రణాలయమున

ముద్రితము

తిరుపతి.

శ్రీ

పీఠిక

శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల శృంగారసంకీర్తనల ముద్రమును ఈ ౧౨-వ సంపుటముతో ఈఁదుటకు ప్రారంభించినట్లైనది. మొత్తము ౨౦౦౨ గల ఆ సంకీర్తనల రేకులలో మొదటి నూఱు రేకులందలి సంకీర్తనలందు పరిశోధితములై ప్రకటింపఁబడినవి. రేకులలో ౧౯, ౬౬, ౬౭, ౬౮, ౬౯, ౯౯, ౧౦౦ సంఖ్యల రేకులు మాకు లభింపలేదు. మఱి నాల్గవ సంపుటమున, ౩౧-వ రేకులోని మూఁడవసంకీర్తన మొదలు ౬౦ వఱకుఁగల రేకులలోని సంకీర్తనలన్నియు కీ॥ శే॥ శ్రీ ప్రభాకరశాస్త్రిగారి చేతి మీఁదుగా పరిశోధితములై ప్రచురింపఁబడినవి. తక్కిన సంకీర్తనలన్నియు ఈ సంపుటమున క్రమముగా చేర్పఁబడినవి. ౧౧-వ సంపుటమందువలె ఇందును సాధారణపురేకులు (సా-రే.), నిడురేకులు (ని-రే.), పెద్దరేకులు (పె-రే.), తంజావూరి సరస్వతీభండారపు వ్రాఁతప్రతి (తం-ప్ర.), శ్రీ తాళ్ళపాక వేంకటశేషాచార్యులవారింటి వ్రాఁతప్రతి (తా-వెం.)-అను నైదు మూలములను పోల్చి సరిచూచి పాఠములను నిర్ణయించితిని. పాఠ భేదములు క్రింద సూచింపఁబడినవి.

అధ్యాత్మసంకీర్తనలు ఏఁబదేఁబదిరేకులలోనివి ఒక్కొక్క సంపుటముగా ఇంతకు ముందు ప్రచురణకెక్కినవి. ఇఁకముందు శృంగారసంకీర్తనలు నూరునూరురేకులవి ఒక్కొక్క సంపుటముగా చేర్చి ముద్రించు సంకల్పమున్నది. ఈ మహాకార్యము త్వరగా సాఁగుటకిది కొంత యుపకరించునని, సంపుటములుగూడ చేతికందముగా అందుపాటుగా నుండఁగలవని, నానమ్మిక.

1937-వ సంవత్సరమున శ్రీ తిరుమల-తిరుపతి దేవస్థానముల వారు ప్రచురించిన 'The works of Thallapaka poets, Vol. III' అను సంపుటములో అపక్రమముగా ప్రకటితములైన అన్నమాచార్యుల

శృంగారసంకీర్తనలు ఈ సంపుటమునుండి యథాక్రమముగా పరిశోధిత పాఠములతో వెలువడుచున్నవి.

శృంగారరసవీథులు వివిధజాతీయ దేశీయభాషావిశేషములకాకర మ్ములొడ్డుకనుక "విదితార్థ గ్రామ్యోక్తులు - పదిలముగా బొంకమెఱిగి పల్కుట జెల్లు" అనుటయు, "ఉచితభాష పదములఁ జెల్లు" అనుటయు అన్నమాచార్యుల యభిప్రాయమని చినతిరుమలాచార్యుఁడు 'స్తంకీర్తన లక్షణము' న తెలిపినాఁడు. (ప్ర. ౫౫, ౫౬.) మరి వ్యాకృతమ్ము అవ్యాకృతమునైన భాషను 'ఇదం బ్రాహ్మమిదం క్షత్రం' అన్నట్లు నిర్లక్ష్యముగా లొంగఁదీసికొని ప్రయోగించు సిద్ధహస్తుఁడు అన్నమాచార్యులు. ఆయన రసావేశముతో పాడిన పాటలు విని వ్రాఁతకెక్కించిన వార్కు రేకులపై చెక్కునప్పుడు చెప్పినవారు, చెక్కినవారును శబ్దస్వరూపమ్ములు సంధులు మెదలగు విషయములందు వారివారి వ్యుత్పత్తికిని అభ్యాసమునక్కును తగినట్లు ఎన్నోమార్పులు చేసియుండక తప్పదు. అరసున్నల, బండిఱాల ప్రయోగవిషయమున పద్ధతియు పట్టుదలయు రేకులు గీసినవారి కున్నను వ్యుత్పన్నమైన నియమమున్నట్లు గానరాదు. రేఫఱుకార నిర్ణయమున్ను ఎంతో శ్రద్ధతోచేసి విధించిన పెద్దతిరుమలాచార్యుల అధ్యక్షత క్రిందనే జరిగిన యీరేకుల లేఖనములో ఆ రెంటి విషయమునఁ గానవచ్చు అవ్యవస్థ వింతగా తోఁపక పోదు. ని-రే.ల లోని పాఠములు సా-రే.ల లోను, వానిలోనివి పె-రే.ల లోను కొంతకొంత సవరించినట్లున్నవి. ఇట్టి స్థితిలో అన్నమాచార్యులనుగ్రహించిన శబ్దరూపముల యాథాతథ్యము నిర్ణయించుట అసాధ్యము. ఆ కాలపు శబ్దముల వ్యవహారస్వరూపము తెలియుటకై ప్రాయశః ఆయా రూపములట్లట్లే ఇందు నిలువరింపఁబడినవి. నేఁటి పఠనరీతికనువుగా కొన్ని చిఱుమార్పులు మాత్రము చేయక తప్పినది గాదు.

అన్నమాచార్యుల శృంగారభావనలు ఆధ్యాత్మికముగా అసాధారణములైనవి. ఆధిభౌతికముగా అతని యనుభవములును అట్టివేయని యూహింపవచ్చును. కనుక ఈ శృంగారసంకీర్తనలలో ప్రతిఫలించిన

పురుషో త్తముఁడగు శ్రీ వేంకటేశ్వరుని విశ్వశృంగారలీలలు. ఆ నిరంకుశ ప్రవాహములో ఈఁదులాడుచు తలమునకలై తనుకులాడు విశ్వజీవనాయి కల వింతవింతలైన అనుభవాలు. వానిని వెలువఱుచు వివిధములగు సందర్భములు, వాక్యములు, పదములు, - అన్నియు అసాధారణములుగానే యుండుటయందాశ్చర్యమేమియు లేదు. యథాశక్తిగా వానినీ తెలిసికొని సంతరించు ప్రయత్నమిందు చేసితిని. కాని ఎన్నో సందేహాములు నిరుత్తర ముగా నిలిచినవి. పరిశోధనరసికులకు ఇఁకముందు ఎంతోపని యిందు గలదు. భావుకులైన పండితులును గాయకులును ఈ రచనల రసాను భవమును ప్రజలకందఱికిని పంచిపెట్టవలసిన పూఁటకాపులు.

ఈ కార్యము నాచే ఇంతవఱకు చేయించినది శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల నిర్వాహకులగు శ్రీ చెలికాని అన్నారావుగారి నిర్హేతుక దయ యని, ఈ శ్రీనివాసకైంకర్యమును ఫలమును వారివే యని, చెప్పుట పున రుక్తి, దీనిని తుదిదాఁకించు నవకాశము గల్పించి శ్రీ వేంకటేశ్వరుఁడు వారి ననుగ్రహించుఁగాక !

శ్రీ తిరుమల తిరుపతి దేవాలయ ముద్రాశాలవారు దీనినింత యందముగా ముద్రించి నా ధన్యవాదములకు పాత్రులైరి.

శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యా పరిశోధనాలయము, తిరుపతి.
4—10—1956.

రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ,
సంగీతవాఙ్మయ పరిశోధకుఁడు.

శ్రీ

శుభమస్తు

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ తాళ్ళపాక

అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౩౪౬ అగు నేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుఁడు ప్రత్యక్షమైతేను అదిమొదలు గాను శాలివాహనశకవరుషంబులు ౧౪౨౪ అగు నేటి దుందుభిసంవత్సర ఫాల్గుణ బహుళ ౧౩ నిరుధానకు[1] తిరువేంగళనాథునిమీఁదను అంకితము గాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగారసంకీర్తనలు.

1-వ రేకు. శ్రీరాగం

ఏ పూరికేపూరు యెక్కఁడికి నెక్కఁడ
నీవు మాకు నిఁకనేల నిజమైనాఁ జెప్పరా ॥పల్లవి॥

అద్దమరాతిరిదాఁకా నందునిందు నుండివచ్చి
వద్దువోరా నీకునింత వలసినొల్లములు
నిద్దుర గంటికి లేక నీకునుండ వారమా[2]
వొద్దిక చాలని వారముండినా నుండితిమి ॥ఏపూ॥

వేఁకమైన పరితాప వేదనఁ బొరలలేక
కాఁక పుట్టి తిరిగేవు కన్నుగానలేక[3]
యేఁకట దీర నీకు నెందరు గలరని[4]
వోఁకల పులుసు కలువులఁ బుచ్చవలెనా[5] ॥ఏపూ॥

---

1. ఈశబ్దము అపరిచితము. శ్రీ ప్రభాకరశాస్త్రిగారు 'నిరోధానకు ? తిరోధానానకు ?' అని సందేహముతో పాఠము సూచించిరి. 'సరిగా' అను నర్థమున ప్రయోగించినట్లున్నది. ఇది యింకను అన్వీక్షణీయము. 2. ని. రే. ౪౩. నీకు నుండనేలనీ. 3. గాననేరక. 4. గలరు ఈ. 5. బుచ్చనేలరా.

అందఁగాఁడ తిరువేంకటాద్రీశ పెక్కిండ్ల
విందవై [1]నీవొ (కొ?) కతెవై వెచ్చఁదన మున్నదా
మందెమేళమున నీతో మాటలాడితిమి గాక [2]
కందువ మున్నన చాలు కలకాల మెల్లను. ॥ఏవూ॥ 1

భైరవి

గందము వూసేవేలే కమ్మని మేన యీ
గందము నీమేనితావికంటె నెక్కుడా ॥పల్లవి॥
అద్దము చూచేవేలే అప్పటప్పటికిని
అద్దము నీమోముకంటె నపురూపమా
ఒద్దిక తామరవిరినొత్తేవు కన్నులు నీ
గద్దరికన్నులకంటె కమలము ఘనమా ॥గంద॥
బంగారు వెట్టెవేలే పడఁతి నీ మెయినిండా
బంగారు నీతనుకాంతి ప్రతివచ్చీనా
ఉంగరాలేఁటికినే వొడికపువేళ్ళ [3]
వెంగలిమణులు నీ వేలిగోరఁ [4]బోలునా ॥గంద॥
సవర మేఁటికినే జడియు నీ నెరులకు
సవరము నీకొప్పునరి వచ్చీనా
యివలఁ జివులు నీకునేలే వెంకటపతి
సవరని కెమ్మోమిచవికంటీనా. ॥గంద॥ 2

ఆహిరి

దంటమాటలనె నన్నుఁ దాఁకనాడేవు వోరి
జుంటితేనె తీపులెల్లఁ జూరలాడేవా ॥పల్లవి॥
అత్తయింటికోడల నన్నమ్మమీఁద నేరా నీ
తొత్తుఁ దిట్టినట్టె తిట్ట దొరకొంటివి

---

1 ని. రే. ౪౩. విందవు నీ. 2. తిమి నీ. 3. తా. వెం. రేఁటికే యువిద నీవేళ్ళకు.
4. ని - రే - ౧౦౭. గోరిఁ బోలునా.

మెత్తనైతే దిగఁబడి మేరమీరి యింతలోనే
ఒత్తుక వచ్చేవు చక్కనుండ నేరవా ॥దంట॥

పంతపుమగఁడు గల పడఁతి నన్ను నేరా నీవు
కొంతైనా వెఱపులేక గోరనంటేవు
ఇంతలోనే వేలువెట్టి యిమ్ము గైకొని వలపు
దొంతులు వేరిచేవు బదుకనియ్యవా ॥దంట॥

ఊరివారి యింతి నన్ను వుద్దండపుఁదుటారాల
బేరుకుచ్చి సొలయుచుఁ బిసాళించేవు
గారవించి తిరువేంకటరాయ నీవు నన్ను
యేరా నాగుట్టంతయు బాయట[1] వేనేవా. ॥దంట॥ 3

ఆహిరి

సంగతెఱగవు చీ జాణనందువు
మంగలాన జాజులు వేమారు వేఁచేవు ॥పల్లవి॥

అంగన వొకతె నీకు ఆకు మడచియ్యఁగా
బంగారుతూఁగు మంచముపై నీవుండి
వుంగరాల వేళ్ళతో నువిదమొలనూళ్ళ
చెంగటఁ జాచిన ఆచేత నన్నంటేవు ॥సంగ॥

పడఁతి వొక్కతె నీకు పాదములొత్తఁగను
బడలి కప్పురశయ్యపై నీవుండి
కడుఁ దమకమున నెక్కడో మోవఁ జాఁచిన
పడిగపుఁ బాదాలు నాపైఁ బారఁజాఁచేవు ॥సంగ॥

ఇచ్చల నొక్కతె గుబ్బలెదురు చూపఁగను[2]
పచ్చలు దాచిన మేడపై నీవుండి

---

1. ని. రే. ౩౯. గుట్టింతయు బయలు నేనేవా. 2. ని. రే. ౬౫. చూడఁగను.

వెచ్చని మేనితోఁ గూడి వేంకటేశుఁడ నీ
వెచ్చపుఁ గౌఁగిట నన్ను వేసాలఁ బెట్టేవు. ॥సంగ॥ 4

కాంబోధి

రారే మానుఁగాక [1] రంతులేఁటికే
వేఁకపు గుబ్బలాండ్ల విటుఁడాఁతఁడు ॥పల్లవి॥

అంపిన కప్పురమొల్లనంటేఁ దాననుఁ గాక
వంపుమోముతోడ నీకు వాడనేఁటికే
చెంపల లప్పలు నిండఁ జెరిగిన కప్పురపు
గంపకొప్పుల సతుల ఘనుఁడాతడు ॥రాకుం॥

ఒద్దికగాకక్కడనే వుంటేఁ దానుండుఁ గాక
ముద్దుమోము వంచి నీకు మొక్కనేఁటికే
చద్దికి వేఁడికి ముంచిచక్కనిసతుల మోవి
పొద్దువొద్దుకారగించే భోగి [2] యాతఁడు ॥రాకుం॥

అబ్బురపు వేంకటేశుఁడైతేఁ దానవుఁ గాక
గబ్బి చూపులెల్లా నీకైఁ గప్పనేఁటికే
జొబ్బిలేటి జవ్వాదిసోనల పన్నీట నన్ను
గుబ్బలంటి సరసానఁ గూడెనాతఁడు. [3] ॥రాకుం॥ 5

2-వ లేకు. శ్రీరాగం

తగిలిన మునులే యాతనిఁ గందురంటా [4]
మగువ యెవ్వరితోడ మాటాడదిపుడు ॥పల్లవి॥

అతులనిరాహారులతనికిఁ బ్రియులంటా
అతివ నిన్నటినుండి యారగించదు
తతి నడవులనుండే తపసులే యతనికి
హితులంటా వనములో నెడయదీ తరుణి ॥తగిలి॥

---

1. ని.రే. ౫. మానుఁగాని. 2. ని.రే. ౯౦. భోగాతఁడు. 3. ని.రే.౫. గూడి నాఁడతడు. 4. ని. రే. ౧౧౩. 'అంట' అని హ్రస్వముగానే పదమంతటను గలదు.

తలకొన్న యతనిపై తలఁపే పరమంటా
చెలియ చెక్కిటనున్న చెయి దియ్యదు
వలనైన యతఁడు దేవతలకొడయఁడంటా
కలికి రేయిఁబగలు కనుమయ్యదిపుడు ॥తగిలి॥

అడరి జలములోన నతఁడుండునంటా
వడియుఁజెమట దుడువదు మేనను
కడు మంచియతఁడు వేంకటగిరివిభుఁడంటా
పఁడతి యాతనినె గుబ్బలనొత్తీనిపుడు. ॥తగిలి॥ 6

ముఖారి

ఏఁటికి విచ్చేసితివో యెట్టుదెలుసు హరితో
మాటలాడఁగా నీకు[1] మాటవచ్చీఁ జుమ్మీ ॥పల్లవి॥

అప్పన[2] గొంటివో లేదొ ఆకెచేత నేడైనా
ఇప్పుడే మాయింటిదాఁకా నేఁగేనంటా
యిప్పటి యీతపుకాన యింతలోని పనికిఁగా
చెప్పక వచ్చిననాకె చేరనీదు సుమ్మీ ॥ఏఁటి॥

అనుచరించితో లేదో ఆకెనే ముందరనైనా
వెనక నాతోడ నవ్వేవు గాని
ఘనుఁడవూరకే నన్నుఁ గదిసేవు కడుఁ బై
కొనఁగ నాకె విన్న కోపగించుఁ[3] జుమ్మీ ॥ఏఁటి॥

ఆరగించితో లేదో ఆకెపొత్తుననే యింత
గారవము లేక మోము కళదేరదు
చేరి కూడితివి నన్ను శ్రీ వేంకటేశుఁడ యింత
యీరసాన నాకె విన్న యేమనునో సుమ్మీ. ॥ఏఁటి॥ 7

---

1. పె. రే. ఁ. మాఁట. 2. అప్పణ. 3. ని. రే. లా ఁ. కోపగించీఁ.

ఆహిరి[1]

కోపములిద్దరిలో గోరగించీఁ జూడరే
పైపైనె జవరాలు పంపెడి నింతులను ॥పల్లవి॥

అమ్మ వెలువగఁనంపె నాతని రమ్మనరే
దిమ్మరై వీదులవెంటఁ దిరిగీనని
కమ్మరఁ గమ్మరనేల కలహమిద్దరిలో
దుమ్ములుగాఁ గస్తూరి ధూళి లేచె మేనులు (ల?) ॥కోప॥

దేవులమ్మ విలిచీని దేవుని రమ్మనరే
ఆవలనెవ్వతెకు లోనాయెనో యని
తావుల బుగులడిచి త (చీఁద?) నువెల్లానిదివో
లావాయ జగడాలు లలనకుఁ దనకు ॥కోప॥

లకిమమ్మకేమైనా లంచములిమ్మనరో
శుకవాణి తలుపు మూసుక తియ్యదు
వెకలియై సతిఁగూడె వేంకటేశ్వరుఁడు
ఒకరొకరికి లోలో నొద్దికలు ఘనము. ॥కోప॥ 8

ముఖారి

ఆతఁడే యెఱిఁగఁడా ఆకెలాగు
రాతి గుండెతోడఁ దా[2]రాకుంటే మాననీ ॥పల్లవి॥

అద్దో నేమెందాఁకానైనాఁ గాచుకుండలేము
వొద్దనే యెంతవడైనా నోసి రావే
అద్దికపువారము నేమమ్మ గడుఁ గోపగించీ
వొద్దువోయ రాకుంటేఁ బోనీవే తాను ॥ఆత॥

అంతేవో ముదిరాక్షి యాడ మాకెదురు చూచీ
ఎంతైనాఁ గద్దుపని యీడనేలోసి

---

1. ని. రే. ౩౩. ముఖారి. 2. పె. రే. గ. గుండెవాఁడై యుండి.

వొంత నూడిగము నేనే పొద్దాయ దేవులకు
కాంతుఁడు మీఁదటియెత్తు గననీవే తాను ॥ఆత॥

మేలే వేంకటపతి మెల్లనే విచ్చేసినాఁడు
వేళమె అక్కకు విన్నవింతమోసి
ఆలకించి వుండుదము అందరము వొకిటను
లోలోఁ దానాకెఁ గూడి లోలుఁడాయఁ దాను. ॥ఆత॥ 9

ఆహిరి

ఇంత మమ్మిట్లా నెలయించకురా నీ
పంతములన్నియుఁ బారఁ బట్టింతునోరి ॥పల్లవి॥

అతిరాజసపు మాటలాడకురా యే
కతమైన నాచేతఁ గడు నొత్తువోరి[1]
ఇతరులవలె నన్ను నెంచకురా నీ[2]
మతి చొచ్చి నీమేను మఱపింతునోరి ॥ఇంత॥

[3]చెలఁగుచు గుంపెనలు సేయకురా నీ
సిలుగు మాటల నిన్నుఁ జిక్కించుకొంతునోరి
చలివలపులు మాపైఁ జల్లకురా యీ
కులుకు గోళ్ళ నిన్ను గుంపింతు నోరి ॥ఇంత॥

జంకెనచూపులఁ బగ చాటకురా నే
నింక నిన్నుఁ బోనియ్య నెంతైన నోరి
లంకెల నీ పొందులు దలఁచకురా తిరు
వెంకటేశ నానేరుపు[4] వెచ్చింతునోరి. ॥ఇంత॥ 10

---

1. ని. రే. ౩౦ - నొంతురోరి. 2. యీమతి. 3. దీనిలో నీచరణమిట్లున్నది: 'చెలరేగి నీ చేఁతలెఁల్ల జెప్పకురా యీ, పొలయలుకల నిన్నుఁ బొక్కించుకొంతునోరి, చలివలపులు మాపైఁ జల్లకురా, చిలుకు మాటఁల నిన్నుఁ జిక్కించుకొంతునోరి'. 4. నా నేర్పు వెంచింతు.

సామంతం

ఇచ్చకాలు నాకు నీకు నిఁక నేలరా నీ
యచ్చపుఁ గోరిక [1]నాతో నానతీరా వోరి ॥పల్లవి॥

అమ్మితి నామేను నీకు నప్పుడె వోరి చూపుఁ
జిమ్మిల నేఁచకేమైనాఁ జిత్తగించరా
అమ్మకచెల్ల నే నీకు నడ్డమా వోరి యింపు
గుమ్మరింపుచు నాగుట్టు కొల్లగొంటివోరి. ॥ఇచ్చ॥

జట్టి గొంటివిదె నన్నుఁ జాలదా వోరి యీ
చిట్టంట్ల నీవేఁచక [2]చిత్తగించరా
ఎట్టైనా నే నీకింత యెదురా వోరి నీ
పట్టిన చలమే చెల్లె బాపురా వోరి ॥ఇచ్చ॥

వేసాల వేంకటగిరివిభుఁడా నేఁడోరి నీ
సేసిన మన్ననలిట్టై చిత్తగించరా
వాసన కస్తూరిమేని వన్నెకాఁడ నీ
యాసల మేకులే దక్కెనద్దిరా వోరి. ॥ఇచ్చ॥ 11

3-వ రేకు. శ్రీరాగం

మగువ వూర్పులనైన మనుఁగా చలిగాలి
నిగుడుఁగా జగమెల్ల నిండఁ దనరూపు ॥పల్లవి॥

అతివవదనము వాడ నలరి చందురుఁడైన
బ్రతుకుఁగా వొకకొంత బయలుమెరసి
సతి యెలుఁగు రాయ విరసపుఁ బికావళియైన
తతిఁ జెలఁగుఁగా నేఁడు తమకెదురు లేక ॥మగు॥

తెఱవ వేనలి చెదర తేఁటి మొత్తమునైన
మెఱయుఁగా వొకకొంత మేలుగలిగి

---

1. ని. రే. ౪౪. గోపము. 2. నేవేఁచక.

ఒఱగి యలసతతోడ నువిద కనుమోడ్పుగా [1]
నెఱిఁ గలువలలరుఁగా నేఁటిమాపైన ॥మగు॥

తరుణి దేహము నాఁటి దర్పకుని శరమైన
పరిమళము నిండుగా బహువిధమున
[2]కరిగమననిపుడు వేంకటవిభుఁడు కౌఁగిటను
కరుణించ లతలైనఁ గాంచుఁగా తెలివి. ॥మగు॥ 12

॥ గురా ॥

సామంతం

ఎట్టు వోరిచెనో కాని యింత బడవు - అప్పు
డట్టు నిట్టుఁ దల్లడించె నతఁడంతలోననే ॥పల్లవి॥

అంటఁగాక వున్నదానవని యెఱుఁగక యాతఁ
డింటికిట్టె రాఁగా నీవు నెదురువోయి
వొంటకున్నరీతి దవ్వులనున్న నినుఁ జూచి
అంటఁజేరి చిన్నఁబోయె నతఁడంతలోననే ॥ఎట్టు॥

వేడుక నాతఁడు రాఁగా వెనకవెనకకుఁ [3]బోయి
తోడనే సిగ్గును నవ్వుఁ దొలఁకఁగాను
వీడివీడని కొప్పు విసరుచుఁ దలయూఁచ
నాడనె మూర్ఛవోయె [4]నతఁడంతలోననే ॥ఎట్టు॥

చయ్యనఁ బన్నీటి మజ్జనమాడి నీవు నేఁడు
ఉయ్యాలమంచముమీఁద నుండఁగాను
నెయ్యవు వేంకటపతి నినుఁగూడి పరవశ
మయ్యానబ్బురముగ నతఁడంతలోననే. ॥ఎట్టు॥ 13

---

1. పె. రే. ౧. మోడ్పుఁగా. 2. ఇది ని. రే. ౧౦౧ లోని పాఠము, అన్వితము. సా.రే.లోని పాఠము 'గరిమ నన్నిపుడు' అనన్వితము. 3. పె. రే. ౧. వెనవెనకకు.
4. ని. రే. ౭౬. నాదఁ జెలిపైనొరగె నాత.

రామక్రియ[1]

రాగదే చూతడిదె రసికుడగు కెలవాడి
కౌగిటి రమణితోడి కనకగిరి వాని ॥పల్లవి॥

అదిగిదె వసంతంబులాడీ గూడి
కదలుగనుగవల చక్కనిసతులతో
వెదకి పైకుంకుమలు వేసీ రాసి
వుదుటుచనుదోయిపై నొదిగి వొదిగి ॥రాగ॥

కడు బేర్చి నేతికడవల గుబ్బెతల జేరి
అడుగడుగునకు నాటలాడి
నడిమి సన్నపుసిరుల నగవు రెప్పల గరుల
తొడికి చెనకీనదివొ దొరదైవము ॥రాగ॥

దప్పి దేరంగ సైదపుగుడుములును వడలు
బప్పులును బన్నీటి పానకములు
అప్పుడగు కెలవాడి అదె కనకరాయుడై
కప్పురము చల్లి చక్కనిసతులపైని. ॥రాగ॥ 14

భైరవి

సిన్న వాడవని నమ్మ నెల్లదు నిన్ను
సిన్నైన యాటదెల్ల సిక్కుసీరై పోయను ॥పల్లవి॥

---

1. ని. రే. ౯౭. మేసబాళి. 2. ఈ రేకులో ఈ సంకీర్తన పాఠములు కొన్ని ముఖ్య భేదములున్నవి :

'రాగదవె సూతమ్ము రసికుడతడు. ఆ కౌగిటి....వేసీ లాసి....వుదుట గుచములతోడ నొదిగీ నొదిగి....వడినార్చి నేతికడువల గుబ్బెతలు నేరి....నాటలాడి యాడి....నడుము సన్న....నడుపు రెప్పల....తొడికి చెనకేరది వొదొర....కుడుములును వడపప్పులు....అప్ప (రెండక్షరములు చెక్కిక చోటు వదలినారు) కెలవాడి నదెకనక....కప్పురము గురిసె వేంకటరాయుడు.' వేంకటేశ్వరముద్ర అందలి కడపటిచరణమున లేమి. ఇందుండుట. విశేషము.

అవుర బాలకిసునరాయఁడ నీవు సంటిపాలు
సవులంటా సెత్తురెల్ల సప్పరించఁగా
కవకవ నన్వి నవ్వి కన్నులు దేలగిలఁగ
సవరన్ని యాటదెల్ల సప్పుసారై పోయను ॥సిన్న॥

రారా గోపాలకిసునరాయ నీవదె [1] గొల్ల
వారి మగువల సూవువల్లె వేయఁగా
సూరఁబోయె రేపల్లె సొక్కఁని యాగుబ్బెతల
సేరలంతల కన్నుల [2] సిన్ని సిన్ని సిగ్గులు ॥సిన్న॥

కిన్నెర వెంకటగిరి కిసునరాయఁడ నీవు
వన్నెలుగ వీది వీది వాయించఁగా
మిన్నుదాఁకి లోకానకు మేఁటియైన లకిమమ్మ [3]
నిన్ను నేరి సరుగన నిలుసుండే సొక్కఁను. ॥సిన్న॥ 15

కాంబోధి [4]

పొద్దు వొద్దుకును వలపుల నేఁచేవు వద్దు [5]
బుద్ధిగాదు నీకు నేఁప [6] భువన మోహినిని ॥పల్లవి॥

అప్పుడు మావిన్నపము లాలకించఁ బొద్దులేక
యిప్పుడు విచ్చేసినాఁడవిఁక [7] నైనాను
చెప్పరానివిన్నయును చిత్తగించి చూతు గాని [8]
చప్పర మంచములోని చక్కఁని కోమలిని ॥పొద్దు॥

అలసి మాతోడ [9] మాటలాసతియ్య వేళగాక
యెలయించ [10] వచ్చినాఁడ వింతలోననే

---

1. సా. రే. నీవాడె. 2. ని. రే. ౯౭. లంతలు కన్నులు. 3. ని. రే. ౯౭. లగిమమ్మ. (సా. రే; ని. రే. లలో అవ్యవస్థితముగానున్న రూపములను కలిపి సంప్రతించి వ్యావహారికభాషకు సమీపముగా ఈ పదము తీర్పఁబడినది.) 4. ని. రే. ౨౭. సామంతం 5. ని. రే. వేఁచేవు యింత. 6. ని. రే. యేఁచ నీకు. 7. ని. రే. విచ్చేసితి నీ విఁక. 8. ని. రే. చెప్పనేల యింతి నీవె చిత్తగింతుగాన. 9. ని. రే. వుత్తరము మాకాన. 10. పె. రే. యెలయించి; ని. రే. యెలమి విచ్చేసితి నీవిపుడైన.

సొలపు మాటలు గావు చూడు నీవె మేడమీఁద
చెలులపైనొరగిన[1] జిగి గుబ్బలాఁడిని ॥పొద్దు॥

వేఁగెడి రమణీఁ జూచి వేఁగినంతకు రావైతి
మాఁగెఁగా యింతట నీ మనసైనాను[2]
వేఁగు వచ్చెనా నీకు వేంకటేశ కృపఁజూడు[3]
కౌఁగిట నవధరించు కన్నుల కలికిని. ॥పొద్దు॥ 16

ముఖారి

ఇదిగాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిదిగాక వైభవంబిఁక నొకటి కలదా ॥పల్లవి॥

అతివ జన్మము సఫలమై పరమయోగివలె
నితర మోహాపేక్షలిన్నియును విడిచె
సతికోరికలు మహాశాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసనవోలె నుండె ॥ఇది॥

తరుణీ హృదయము కృతార్థతఁ బొంది విభుమీఁది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసిజానన మనోజయమందె యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ ॥ఇది॥

శ్రీ వేంకటేశ్వరునిఁ జింతించి పరతత్వ
భావంబు నిజముగాఁ బట్టెఁ జెలియాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిరమాయ. ॥ఇది॥ 17

4-వ రేకు. వసంతం[4]

[5]శోభనమే శోభనమే
వైభవముల పావనమూర్తికి ॥పల్లవి॥

---

1. ని. రే. నొరగుండే జిగి. 2. ని. రే. యింతటను నీ మనసు. 3. ని. రే. ళయిఁత నేల. 4. తా. వెం. సౌరాష్ట్రం. 5. శోభానే.

అరుదుగ మును సరకాసురుఁడు
సిరులతోఁ జెరలుదెచ్చిన సతుల
పరువపు వయసులఁ[1] (ల ప ?) బదారువేలను
సొరిదిఁ బెండ్లాడిన సుముఖునికి ॥శోభ॥

॥పెండ్లాడ॥ చెందిన వేడుక శిశుపాలుఁడు
అంది పెండ్లాడఁగ నవగ[2]శించి
విందువలెనె తా విచ్చేసి రుకుమిణీ
సందడిఁ బెండ్లాడిన సరసునికి ॥శోభ॥

॥తెండ్లి॥ దేవదానవులు ధీరతను
దావతిపడి వార్ధి దరువఁగను
శ్రీ వనితామణిఁ జెలఁగి పెండ్లాడిన
శ్రీ వేంకటగిరి[3] శ్రీ నిధికి. ॥శోభ॥ 18

పాడి

దేవరచిత్తం దివ్యనిధి
దేవనిర్మిత విధీ యవధానం ॥పల్లవి॥

అతివలు నాట్యంబాడెదమని వు
న్నతి మెఱయుచు నున్నారిదివో
ప్రతినలతో రంభయు మేనకయును
ధృతి కరుణాంబుధి ధీయవధానం ॥దేవర॥

గానవిద్య తమకంబున వినుమని
కానుకలివె సురకాంతలవి
కానుపించుకో గంధర్వసతులను
ధీనుత పంపు సుధీ యవధానం ॥దేవర॥

పరియంకంబునఁ బవళించెదవో
సిరుల విభవములఁ జెలఁగెదవో

---

1. తా. వెం. వయసున. 2. నవఘళించి. 3. వెంకటపతికి శ్రీ.

తిరువేంకటగిరి దేవ యన్నిటా
తిరమందితి విటు ధీయవధానం. ॥దేవర॥ 19

శంకరాభరణం[1]

ఇంతే విన్నపమింతేలా నీ
పంతము చేకొంటి పాలించు ॥పల్లవి॥

అలయు సొలయునతివ లోలోన్నే
చెలిపైనొరగు చెక్కు (గుఁజెక్కు?) నొక్కు
పులకించు నించు వొ (చుఁబొ?) లఁతి చెమట
చిలికించు గోరఁజిత్తగించు ॥ఇంతే॥

చెలుల మొరఁగు చిం (గుఁజిం?) తచే గరఁగు
పలుకఁ దలఁచు బడలును
పిలుచు నిన్ను నీపేరుకొనుచును[2]
తొలఁకు కన్నీరు దుడుచును ॥ఇంతే॥

చనుఁగవ చూచు సారె నీసేఁతలు
తనలోనే మెచ్చి[3] తనరును
అనయము వేంకటాధీశ యీయింతిఁ[4]
జెనకి కౌఁగిటఁ జేకొంటివి. ॥ఇంతే॥ 20

ముఖారి

కలలోనె యిరువురము నలిగి వేగ
కలయనుచుఁ దెలిసి నినుఁ గౌఁగిలించితిరా ॥పల్లవి॥

అలుగుదురె సతులుఁ బతులనఁగా వినఁగ
నలవాటు లేక నే నలుగుచుండుదురా
అలిగితట వురక నీవంత నాతోను మరి
నలుగులౌనట పూవులంతలోపలనే ॥కల॥

---

1. ని. రే. కన్నడగౌళ. 2. నిన్నునే పేరుకొనుచు. 3. మెచ్చుఁదన.
4. అనయమ్ము వేంకటాధీశ యింతి.

చందురుఁడె సూర్యుఁడై జరగ మిగుల
కెందమ్మిలవుర నాకెంగేలుదోయి
గందమే తోఁచెనట కస్తూరియనఁగ నా
చందమపుడొకలాగు చందమవునటరా ॥కల॥

విటవరుఁడ కోనేటివిభుఁడ నీ
వెటు దొలంగిన దేహమెట్టు నిలుపుదురా
యిటువలెనె మనలోన నెలమి మరచి
తటుకననుఁ గలయనుచు తలఁకి తెలిసితిరా. ॥కల॥ 21

నాదరామక్రియ

సకలం హేసఖి జానామి తత్
ప్రకటవిలాసం పరమం ధధసే[1] ॥పల్లవి॥

అలికమృగమదమయ మషీకలనో
జ్జ్వలతాం హేసఖి జానామి
లలితం తవ పల్లవితమనసి ని
శ్చలతర[2] మేఘశ్యామం ధధసే ॥సకలం॥

చారుకపోల స్థల కరాంచిత వి
చారం హేసఖి జానామి
నారాయణమహినాయకశయనం
శ్రీరమణం తవ చిత్తే ధధసే ॥సకలం॥

ఘనకుచశైలాగ్రస్థిత విధుమణి
జననం హేసఖి జానామి
కనదురసా[3] వేంకటగిరి పతే
ర్వినుత భోగసుఖ విభవం ధధసే. ॥సకలం॥ 22

---

1. 'ధత్సే' యనియుండఁబోలును. ని. రే. గంఁ. వదసి. దధంసి. దదంసి. వాసి. అని క్రమముగా ఈ పదరూపములున్నవి. దధాసి అను సాధురూపమును ఇట్లు అవ్యుత్పత్తిచే చెక్కినారు కాఁబోలు. 2. నిశ్చలం మేఘ. 3. ఘనతయా వేంకట.

భైరవి

వనితభాగ్యంబు దేవరచిత్తము - మాకు(
బనిగాదు యింక నీ పాదంబులాన ॥పల్లవి॥

అడబాలసతి బోనమారగించు మటంచు
బడి బడిని కడు విన్నపము నేయ(గా
ఉడుగని పరాకుతో నుండ్రి[1] నెచ్చలి మీ(ద
బడలి వొరగినది నీ పాదంబులాన ॥వనిత॥

అడపంబుసతి వీడెమవధరింపుమటంచు
అడరి కప్పురపు(బలుకండీయ(గా
కడకంట(జూడదిదె కా(తాళమో మరపొ
పడ(తి యిప్పుడు నీ పాదంబులాన ॥వనిత॥

ఆలపట్టము విసరు అతివలను వలదనదు
పాలిండ్లపై కొంగు పచరించదు
యేలాగవునొ[2] వేంకటేశ నీవిపుడిట్టి
పాలించకున్న నీ పాదంబులాన. ॥వనిత॥ 23

శంకరాభరణం

అలరులు గురియ(గ నాడెనదే
అలకల(గులుకుల నలమేల్ మంగ ॥పల్లవి॥

అరవిరి సొబగుల నతివలు మెచ్చ(గ
అరతెర మర(గున నాడెనదే
వరుస పూర్వదువాళపు తిరుపుల
హరి(గర(గింపుచు నలమేల్ మంగ ॥అలరు॥

---

1. ఇది పె. రే. లోని పాఠము. సా. రే. లో 'పరాకునవుండి' ఆని కలదు. అది ఛందస్సుకు సరిపోదు. 2. 'లాగౌనొ' అనియే రేకుల పాఠము. ఇందలి ఖండగతికి అది అడ్డువచ్చును.

మట్టపు మలపుల మట్టెల కెలపుల
తట్టిడి నడపుల దాఁటెనదే
పెట్టిన వజ్రపు పెండెపు తళుకులు
అట్టిట్టు చిమ్ముచు నలమేల్ మంగ ॥అలరు॥

చిందుల పాటల శిరి పొలయఁటల
అందెల మోఁతల నాడెనదే
కందువ తిరువేంకటపతి మెచ్చఁగ
అందపు తిరుపుల నలమేల్ మంగ. ॥అలరు॥ 24

దేశి

వలపారగించవమ్మ వనితా నీ
యలుక చిత్తమునకాఁకలి సేసినది ॥పల్లవి॥

అడియాసలనె పక్వమైన సోయగపు
వెడయలుకల మంచి వేఁడి వేఁడి రుచులు
ఎడసేసి తాలిమి నెడయించి పైపైనె
పొడమిన తమకంపు బోనము వెట్టినది ॥వల॥

ఆమంచి మధురంపు అధరామృతముల
వేమారుఁ దావులు చల్లి వెన్నెలబయటను
కోమలపుఁ దరితీపు కోరికఁ గుమ్మరించి
ధామకు పూఁబానుపు పళ్ళెము వెట్టినది ॥వల॥

కన్నుల కొంకిలనెడి కళవళములు దీరె
సన్నపు నవ్వులనెడి చనవగ్గలించెను
అన్నువపు మరపు నీ కంతసంతఁ గలిగె నేఁ
డిన్నియును దిరువేంకటేశుని మన్ననలు. ॥వల॥ 25

5-వ రేకు. శ్రీరాగం

అప్పటి యెండ చెమటలట్టే వుండీనా
నెప్పు దప్పు బొంకేవు నే నెఱంగనా ॥పల్లవి॥

ఆవుల గాచిన నాటి యడవికంపల జీర
లాపల నేడు [1] మాయక అట్టే వుండీనా
యేవంక నెవ్వతో నిన్ను నెనసి చేసిన చేత
నీ వెంత మొఱగిన నే నెఱుగనా ॥అప్పటి॥

వెన్నలు ముచ్చిలునాడు వేడి పాలారగించిన
అన్నువ నీమోవిపొక్కిలట్టే వుండీనా
వన్నెకాడ యెవ్వతెకో వలల జిక్కిన నీ
నిన్న మొన్నటి [2] సుద్దులు నే నెఱుంగనా ॥అప్పటి॥

రంగుగ మధురలోని రమణి మెత్తిన నాటి
అంగడి గందపు బూతలట్టే వుండీనా
చెంగట మొఱగి కలసితివి వేంకటరాయ [3]
నింగి మోచిన చేతలు నే నెఱుంగనా. ॥అప్పటి॥ 26

శంకరాభరణం

పోనీ పోనీలే నీ పొందులేటికి నీ
యానతము చెమరించె నయ్యో నీ యలుకా ॥పల్లవి॥

ఆన వెట్టగా విచ్చేసేవమ్మపాదాల మీదనే
కానీ కానీలే యెక్కడికో నీవు
మానవతితో బింకాలు మానవా యింకాను నీ
మేనెల్లా బడలెను యేమిటికి నీ యలుక ॥పోనీ॥

బంగారు దుప్పటికొంగు పట్టగానే పెనగేవు
అంగడి వీధిలో నవులే నీవు
రంగైన సతికోపమెరగవా యింకాను నీ
తొంగలి రెప్పల నీట దోచీలే నీ యలుక ॥పోనీ॥

---

1. ని. రే. ఆ. నపుడె మాయక. 2. నిన్నటి మొన్నటి. 3. వేంకటేశ నీ ; ని.రే. ఆ. వేంకటేశుడ నీ.

తెరవ నిన్నరగంట దిట్టంగానే బిగిసేవు
మఱపు దెలివితో మఱియు నీవు
కరంగి కూడితివి వేంకటగిరి మీద నున్న
నెరజాణ విట్టలుడ నేడుగా నీ యయిక. ॥పోనీ॥ 27

ముఖారి

ఎక్కడ నున్నదో చిత్తమేమి దలంచెనో యింతి
చెక్కులెల్లా జెమరించీ జెప్పరమ్మా చెలులు ॥పల్లవి॥

ఆతని సుద్దులు చెప్పే అతివలే చుట్టాలు
ఆతనిని వద్దనిన వారందరు బగ
రాతిరెల్లా నిద్దురెరంగదు పాదములొత్తి
చేతులెల్లా బొక్కెనేమి నేతమమ్మా చెలులు ॥ఎక్కడ॥

నవ్వులు చెక్కులకు గన్నపుగండిదొంగలాయ
నొవ్వులాయ జూపులు కన్నుల మీదికి
దవ్వులాయ బయ్యద గందపు గుబ్బల మీదికి
యెవ్వరి నొల్లదు యికనేటికమ్మా చెలులు ॥ఎక్కడ॥

చిత్తమెల్లా దక్కగొనె సిగ్గులు ముంగిట వేసె
వత్తివలె దేహమెల్లా వాడబారెను
కత్తి గోసినట్లు వేంకటపతి ఘాతలకు
జొత్తు పాపవలె నాయ జూడరమ్మా చెలులు. ॥ఎక్కడ॥ 28

శ్రీరాగం

చెల్లునంటా వచ్చి వచ్చి చెట్టవట్టేవు
తొల్లియు నెందరినిట్టే దొమ్ములఁ బెట్టితివో. ॥పల్లవి॥

ఆపరాని తమకాన నాసచేసే గాకయింత
అపూపు దాకానీతోడి మాటలేలరా

దాఁపరాని ముదనముద్రలు మేననవె నీకు
నేఁపుచు భ్రమలఁ బెట్టి యెవ్వతె నేసినవో ॥చెల్లు॥

ఉండలేక నీ వద్దనే వుసురంటిఁ గాక యింత
బండు బండు నేసిన యాప్రాణమేలరా
పుండుగాఁగ జిత్తమెల్లాఁ బొక్కఁజేసితివి నా
యండనుండే యెవ్వతెకు నమ్ముడు వోయితివో ॥చెల్లు॥

తనివోక నేనింత [1]దగ్గర నిచ్చితిఁ గాక
చనవున నిన్నుఁ జేయి చాఁచనిత్తునా
ఘనుఁడ వేంకటరాయ కమ్మని యీ విరులు
మునుపనెవ్వతో (తె?) నీపై ముడిచి వేసినవో. ॥చెల్లు॥ 29

రామక్రియ

మీలో మీలో మేలే పెంచిన
తాలిమి కూటమి దలఁచినను [2] ॥పల్లవి॥

ఆరడిఁ బెట్టిన అలుకలు ముట్టిన
కూరిమి మచ్చికఁ గూరిచిన
బీరాన మీలో ప్రేమమే పెంచిన
నేరుపు మీలో నించినను ॥మీలో॥

చనవులిచ్చినఁ జదురులెచ్చిన
కొనచూపులు [3] లోఁగొచ్చినను
అనుగు మోహములచ్చినఁ దెచ్చిన
వినికి మనికి వెచ్చినను ॥మీలో॥

ప్రియములింపులు బిరుదుకెక్కిన
సయము మీలో నాఁటినను

---

1. ని.రే. ళం. నిన్నింత. 2. ని.రే. ఎఇ. దంచినను. 3. చూపులలో.

జయమై వేంకటాచల రమణుఁడ
ప్రియురాలు మీలో బెరసెను. ॥మీలో॥ 30

సామంతం [1]

పొదలిన వీడెపుఁ బుక్కిళ్ళో, తమ
చొదుకుల చెమటల చొక్కిళ్ళో ॥పల్లవి॥

ఆముకొనిన యధరామృతవేళల
మోముల మోముల మొక్కిళ్ళో
కామినుల [2] మకరికా పత్రమ్ముల
చీమక(మల?)దొంతర చెక్కిళ్ళో ॥పొదలి॥

కయ్యపుఁ గౌఁగిటఁ గలికి రచనలను
నెయ్యపుఁ బులకల నిక్కిళ్ళో
ముయ్యని మోహపు ముచ్చట మురిపెపు
తొయ్యలిపాదపుఁ దొక్కిళ్ళో ॥పొదలి॥

మొలకలేనగవు మోముల గోళ్ళ
నులిమేటి వదనపు నుక్కిళ్ళో [3]
అలమేల్ మంగకు నా వేంకటపతి
తలఁపులొసంగిన దక్కిళ్ళో. ॥పొదలి॥ 31

6-వ రేకు. ఆహిరి

ఆఁపరాని వలపాయ నమ్మలాలా - యింతి
యేఁపులకు లోఁ [4]తిమిఁక నేమినేతమే ॥పల్లవి॥

ఆరగించుమనఁ గదరమ్మలాలా - అయ్యో
నీరు వుక్కలించదిదె నిన్నటనుండీ

---

1. ని.రే. ౨౩. దేసాళం. 2. కామినులు. 3. ని.రే. ౨౩. నొక్కిళ్ళో. 4. ని.రే.౩౨ తిమినిఁక నేమి నేతునే (తరువాత వన్నిచోట్లను 'నేతునే' అనియే.) తం. ప్ర. ౨౬౮-వ పు. యేఁపులకు లోనాయ.

ఆరినది బోనమెల్లా నమ్మలాలా - అయ్యో
శ్రీరమణుఁడింతట విచ్చేయఁడేమి సేతమే ॥ఆఁప॥

అద్దమరాతిరి వోయ నమ్మలాలా - అయ్యో
నిద్దుర గంటఁబెట్టదు నిన్నటనుండి
అద్దపుఁ జెక్కులు వాడె నమ్మలాలా - అయ్యో [1]
యిద్దరికోవము దీరదిఁక నేమిసేతమే ॥ఆఁప॥

అలయికే ఘనమాయనమ్మలాలా - దీని
నిలుప వశముగాదు నిన్నటనుండి
అలమి వేంకటవిభుఁ [2]డమ్మలాలా - దీని
నెలయించి కూడకున్న [3]నిఁకనేమి నేతమే. ॥ఆఁప॥ 32

సామంతం

ఎక్కడికినెక్కడ యేడకునేడ నే
నొక్కతెనాతనికటరో సతులు ॥పల్లవి॥

ఆయఁబోయ నాఁడె నాకు నాతనికి నేమివోదు
రాయిడి యీచేఁతలకు రాయఁడితఁడు [4]
పాయమెల్లా జట్టిగొనె [5]పచ్చిగా నన్నింత నేనె
నోయమ్మ తడవకురో యీరోఁతలు ॥ఎక్కడి॥

చెప్పకు చెప్పకు నాకు సిగ్గయ్యీనిఁకనేల
నొప్పినేనె సాతఁడింత [6]నొచ్చితి నేను
కప్పినఁ బోవు నేఁతలు కాలినపుండ్లలోన
నుప్పులు చల్లక తలరో సతుల్లు. ॥ఎక్కడి॥

చాలుఁ జాలు నేల నాఁడే చవిగొన్నకూరలకు
మేల్కుఁగీడుఁ గొనియాడ మీఁద మీఁదను

---

1. తం. ప్ర. లాలా 2. నేఁడు. 2. తం. ప్ర.వేంకటపతి. 3. తం. ప్ర. కూడకున్నాఁడీక్ష.
4. ని. రే. ఉఉ. రాయఁడాతఁడు. 5. గొని. 6. డింతె.

జాలిఁబెట్టి వేంకటేశ్వరుఁడు నన్ని దెరతి
నోలలాడించెను చూడరో పొందులు. ॥ఎక్కఁడి॥ 33

వరాళి

తలఁచి వేరొకటాడఁ దడఁబడీని
మలసిన నీకేల నోర మాట వెళ్ళీనే. ॥పల్లవి॥

ఇంచుకంత నెరసున్నానేఁచిన రెప్పలవెంట
నించి నించి కన్నులలో నీళ్ళుగారీని
యెంచరాని నీకన్నులెదుట నాతఁడుండఁగాను
యెంచిన నిదుర నీకు నేల వచ్చీనే. ॥తలఁచి॥

ఎక్కఁవభారము మేననించుకంత దోఁచినాను
తక్కరి యీదేహమెల్లాఁ దల్లడించీనే
మక్కువ నీవిభుఁడు నీమతినిండి వుండఁగాను
వెక్కసాన నేరీతి వేగించేవే ॥తలఁచి॥

వెలయఁగఁ గోపమొకవీసమంత దోఁచినాను
కలిగిన ముదమెల్లా గాలిఁబోయాని
కలసితివిదె వేంకటపతి నాతని
నెలయింత తమకారు నేడ దాఁగేవే. ॥తలఁచి॥ 34

దేశి

తేఁతచిగురిదె పవ్వళించవయ్య కానికె[1]
బాఁతిగాఁ గమ్మనితావిఁ బాయక[2] మీఁదైనది ॥పల్లవి॥
ఇంపుల వెలఁగపండ్లిందవయ్య కానికె
గుంపుఁదేకుటాకు మరఁగున నున్నవి
కెంపుమోవిపండు చిత్తగించవయ్య కానికె
దింపని తేనెలపెరతీపులు సోఁకినది ॥తేఁత॥

1. ని. రే. ళగ. ఆద్యదేశ ; ఓఽ. ఆద్యులదేశి. 2. తా. వెం. ఎఱఁ. 'కానుక' అనియే పుదివఱుపు. 3. కొమ్మతావులు పాయ మీఁదై.

పంచల వాఁడమ్మిలివె పట్టవయ్య కానికె
పొంచి తొంగలిగరుల పొది[1] నున్నవి
కొంచెపు వెన్నెలలివె కోవయ్య కానికె
మంచిమొల్ల[2] మొగుడల మాఁటునాఁ బాయనివి[3] ॥లేఁత॥

ఇప్పుడె వేంకటేశ నీకెక్కఁగా నాకానికె[4]
చిప్పిలుఁబన్నీటినిండుఁజెలమైనది
దప్పిదేరేమాటలతో దక్కఁగా నాకానికె
కొప్పునెరుల విరులకుమ్మరింతలై నది. ॥లేఁత॥ 35

హిజ్జిజి

కటకటా యిట్లాయఁగా పనులు చెలిపలుకు
కిటుకుఁగీరములు మును కిందుపడి గెలిచె ॥పల్లవి॥

ఇంతిముఖచందురుఁడు నీకుముదబాంధవుఁడు
నింతచలమునఁ బోరిరిన్నాళ్ళును
కాంతుఁడవు నీవలుగఁగాఁ జెలికి[5] నీ విరహ
సంతాపములు రేఁచి జలజారి[6] గెలిచె ॥కట॥

వనజాక్షిచూపులును వలరాజుతూపులును
యెనయకే జగడించె నిన్నాళ్ళును
కినిసి నీవీయతివకెలనఁ దిరుఁగఁగ విరుల
ననలె కడువాండ్లె నలుగడల గెలిచె ॥కట॥

లతలు పూవులతావిలంచములు చెలిమేన
యితవుగా వడినొసఁగె నిన్నాళ్ళును
సతిగెలిచె వేంకటేశ్వర నీ కరుణనిపుడు[7]
ధృతిఁబూని జవరాలు తిరుఁగఁదా గెలిచె. ॥కట॥ 36

---

1. తొంగలి రెప్పల పోది. 2. మల్లెమొగడల. 3. మాటున మీఁదైనది. 4. దప్పిదేరె మోవివెదకెగా కానుక, జిప్పిలుపన్నీట నిచ్చలమైనది. ఇప్పుడె శ్రీవేంకటేశ నీకెక్కెగా కానుక, కొప్పునెరిగురులిగురించి వింతలైనది. 5. సా.రే. బెరిగి నీ విరహ. 6. చలపోరి గెలిచె. 7. సా. రే. శ్వరుకరుణ నీవిపుడు.

సామంతం [1]

చెదరి తట్టు పుణుఁగు చెక్కులఁ గరఁగి జార
సుదతి నెచ్చెలి మీఁద సోలగిలినది వో ॥పల్లవి॥

ఇంతివీఁపు నిమ్మపంట నేమరించి తాఁకవేసి
మంతన మెవ్వరితోనో మాటలాడేవు [2]
అంతలోనే కళదాఁకి ఆకె మేను జల్లనఁగ
చింతతోనే మోమువంచి సిగ్గువడినదివో ॥చెదరి॥

పొలఁతిగుబ్బలు నొవ్వఁ బూవులచెండున వేసి
కలికితనమున మరలి మాచేవు [3]
కలకంటి యింతలోనే కంతునిబాణముసవి
పలుకనేరక మానుపడి వున్నదదివో ॥చెదరి॥

పొక్కిడిచెలిఁ బన్నీటి [4] పొట్లాన దాఁకవేసి
తక్కరి నవ్వులతోడఁ [5] దలవంచేవు
గక్కన నేఁడతివ వేంకటరాయ నినుఁగూడి
వెక్కసపు మఱపుతో వెరగందినదివో. ॥చెదరి॥ 37

7-వ రేకు. మంగళకౌశిక [6]

తన్నుఁ బాసి నేనింత దంటనట యీ
వెన్నెలబాయిట రేయి వేఁగుటింత చాలదా ॥పల్లవి॥

ఇంటికి రాకుమని నేనంటినట చూడవే
అంటఁగాక వున్నదాన నంటినో యేమో
కంటికి నిద్దురరాక కాఁకలనే పొద్దువోక
వొంటి నేఁబానుపున రేయుంటి నింత [7] చాలదా ॥తన్ను॥

---

1. ని. రే. ౧౦౪. శ్రీరాగం. 2. మాటలాడీని. 3. చూచీని. (ఈపాదములో యతి కానరాదు. పదలోపమున్నట్లున్నది.) 4. సా. రే. చెలి పన్నీటి. 5. ని. రే. నద పులతోఁ దలవంచీని. 6. ని. రే. ౩౩. దేసాళం. 7. నదె చాలదా.

అప్పటి దగ్గరి నే రాఁతినట చూడవే
కొప్పు జారి సిగ్గుతోడఁ గొంకితి నేమో
చిప్పిల రెప్పల జంకించితినఁ చూడవే
చెప్పరాని మాట నీతోఁ జెప్పుటింత[1] చాలదా ॥తన్ను॥

ఓరకే మాటాడక నేనుంటినట చూడవే
ఆరడి పరవశాన నైతినో యేమో
గోరికొనఁ దనుఁ దక్కఁ గొంటినట చూడవే
యేర వేంకటేశ నాతోనింత నీకుఁ జాలదా. ॥తన్ను॥ 38

శుద్ధవసంతం - రచ్చెతాళం

ప్రలపనవచనై ఃఫలమిహకిం
చల చల కుడ్యక్షిణనయా కిం ॥పల్లవి॥

ఇతర వధూమోహితం త్వాం ప్రతి
హితవచనై రీహితు మిహ కిం
సతతం తవానుసరణమిదం మమ
గతజల సేతూకరణ మిదానీం ॥ప్రలప॥

వికలవినయ దుర్విటం త్వాం ప్రతి
సుకుమారార్ద్రస్తుత్యా[2] కిం
ప్రకటబహుల[3] కోపనం మమ తే
సకలం చర్విత చర్వణమేవ ॥ప్రలప॥

శిరసా నతస్థిరం త్వాం ప్రతి
విరసాలాపన విధినా కిం
తిరువేంకటగిరి దేవ త్వదీయ
విరహవిలపనం వృథాచరణం ॥ప్రలప॥. 39

1. జెప్పనైతిఁ జాలదా. 2. స్తురితిహ (స్తుతిరిహ) కిం. 3 బహుల.

వరాళి

ఆఁగఁ జేసు[1] నాచూపులటు వోవయ్య
మూఁగిన నావలపుల మూలకు రానేలా ॥పల్లవి॥

ఇమ్ముల నొల్లని వారమేల నీకు నామేని
అమ్మల పులకలొత్తి నటు వోవయ్య
కమ్మవిలుతునిచేతఁ గాఁగెడి ననొ్నరనేవు
నెమ్మది నుండి యుండి నీకు నొవ్వనేలా ॥ఆఁగ॥

ఇతవు గాని వారమేల నీకు నామేని
అతితాపమంటుఁ జేసు నటు వోవయ్య
రతిరాజుచేత నారడిఁబడ్డ ననుఁ జేరి
జతనాన వుండివుండి జాలిఁబొంద నేల ॥ఆఁగ॥

ఇంతటి నీ కొఁగిటికి నేల నేము[3] మాకోప
మంతరమెఱిఁగనేరదటు వోవయ్య
పంతగాఁడ వెంకటపతి నీవు ననుఁ గూడి
చింతతోడఁ బొరలుచు[4] సిలుగంద నేలా. ॥ఆఁగ॥ 40

శ్రీరాగం

ఎన్నఁడును గోపగించవిందుముఖి నీవిట్లా[5]
విన్నని వదనమెల్లా వింతలాయ నిపుడు ॥పల్లవి॥

ఇంతలోని పనికిఁగా నెంత చేసినాఁడవు
కాంత నిన్నటినుండి కనుమూయదాయను
బంతికూటి సతులెల్లాఁ బలుమారు నేఁపగా
చింతతోఁ బళ్ళెముమీఁద జెయి చాఁచదాయెను ॥ఎన్న॥

---

1. సా. రే. ఆఁగుఁజేసు. 2. ని. రే. గ1. మదనుని, అమ్ముగోల దాఁకుఁ జేసు నటు. 3. మేము. 4. బొందుచు. 5. ముఖినిట్ల.

ఏమి నేయఁబోయి నీవు యేమి నేసినాఁడవు
సాముకు విచ్చేయదు జవరాలు[2] నేఁడు
దోమతెర మంచముపై తురుము వీడఁగను
తామసించి లేవదిదె తల నొచ్చీననుచు ॥ఎన్న॥

ఎవ్వరిని దూరవచ్చు నెవ్వరున్నారిఁకను
పువ్వు సజ్జమీఁదఁ గాఁగె పొలఁతికి[3] దేహము
రవ్వగ వేంకటగిరి రమణ నీ కౌఁగిటఁ
బవ్వళించి యింతలోనె పరవశమందెను. ॥ఎన్న॥ 41

ముఖారి

మతికంపె వెలినున్న మంట (మాట ?) మేలు
చతురులౌటకంపె జడులౌట మేలు ॥పల్లవి॥

ఇంటిలోననె వుండి హితవరులై యుండు
కంపెఁ బగయై యుండు కసరు మేలు
అంటుకొని మరుఁడొంటి అతివనేఁపుటకంపె
పుంటినొవ్వుల విరుల పోఁకై మేలు ॥మతి॥

తల్లివలెఁ దానుండి తాపమవుటకంపె
అల్లంతనుండి కీడౌట మేలు
వెల్లిగొని నిట్టూర్పు వేఁడి చల్లెడికంపె
పల్లదపు చలిగాలి బాధలే మేలు ॥మతి॥

అలయించి దొరకెడి అమృత పానముకంపె
అలమి పైకొనెడి చేఁదైన మేలు
కలయక కలయు వేంకటశైలపతికంపె
తలపోఁత వేదనల తమకమే మేలు. ॥మతి॥ 42

---

1. కాఁబోయి. 2. జవ్వరాలు. 3. పొలితికి.

సామంతం

అప్పుడే నే నీకు మోహపుటాలనైతినా [1]
కప్పకు నీ చేత లంతకంటెబో నేను [2] ॥పల్లవి॥

ఇంచుకంత పనికైన [3] నిల్లుచొరనీక నిన్ను
లంచములడుగను [4] నే లకిమమ్మనా
వంచనల నీకు నిట్టె వలలఁ జిక్కితిఁ గాక
కంచుఁ బదనునకంత [5] కంటెఁబో నేను ॥అప్పుడే॥

సొలపు మాటల నిట్టె చూపులనె జంకించి
చలము సాదించ నీ [6] సత్యభామనా
వలచి నేనిదె నీకు వసమై చిక్కితిఁగాక [7]
కలికి చేఁతలనంత [8] కంటెఁబో నేను ॥అప్పుడే॥

రేపు మాపు గోరఁ దమ్మిరేకులనే లేఖవ్రాసి
రూపు నీకుఁ జెప్పిపంప రుకిమిణినా
తీపుల నిన్నుఁగూడి తిరువేంకటేశ విరిఁ
గైపు నేయఁగాని (?) అంతకంటెఁబో నేను. ॥అప్పుడే॥ 43

8-వ రేకు. భైరవి

కోవిల పలుకదు కొమ్మావిలతల
దైవిక మిదివో తలకిందాయ ॥పల్లవి॥

ఇటునటు యినుఁడిదె యెండలు గాసీ
పటుగతి గిరుల నభములందు
అటువలెఁ గప్పిన యంధకారమిదె
నిటలపుటలుకల నిక్కములాయ ॥కోవి॥

---

1. సా. రే. మోహపాలనైతి - కప్పకు. 2. లంతాఁగంటిఁబో. 3. పనికిఁగానిల్లు. 4. లడుగ నీ లకి. 5. ని. రే. గ3. బదనున నంత. 6. సాదించఁగనే. 7. సా. రే. వశమయ్యితిఁ గాక. 8. తలకంత.

వెగటునఁ దోఁటల వెన్నెల గాసీ
ఒగిఁ గలువకొఁలకులుబ్బఁగను
అగపడి అటువలెనైనాఁ జెలి సీ
మొగమునఁ గోపము ముచ్చటలాయ ॥కోవి॥

సొరిది నలుగడలఁ జుక్కలు గాసీ
నరుదుగ నే నిట్లయినాను
తిరువేంకటగిరి దేవుని కౌఁగిట
కరుణ మన్మథ గ్రహణంబాయ. ॥కోవి॥ 14

సాళంగనాట

చాలుఁజాలును భోగసమయమున మైమఱపు
పాలుపడునట యేఁటి బ్రదుకురా వోరి ॥పల్లవి॥

ఇందుముఖి నినుఁ గౌఁగిలించి లోపలి జగము
కందునని నీ బిగువుఁ గౌఁగిలే వదలె
పొందైన వారితోఁ బొసఁగఁ గౌఁగిటఁ జేర్పఁ
బొందుగాదట యేఁటి పొందురా వోరి ॥చాలు॥

నెలఁత నీ వాలుఁగన్నులు మూసి జగమెల్లఁ
గలయఁ జీఁకటైన గక్కునను వదలె
వలచినంగనలు తమ వలసిన విలాసముల
వలను నెరపనిదేఁటివలపురా వోరి ॥చాలు॥

కొమ్మ నీవురముపై గోరు దివియుచు నాత్మ
నిమ్మైన ననుఁదాఁక నిద్దరినిఁ దాఁకె
దిమ్మరివి కోనేటితిమ్మ నీపైఁబ్రియము
కుమ్మరించని దేఁటి కోర్కిరా వోరి, ॥చాలు॥ 15

కాంభోది

ఎప్పుడు గాని రాఁదో యెంతదడవాయ కాలి
చప్పుడాలకించి మతి[1] జల్లురనెనమ్మా ॥పల్లవి॥

ఇద్దరమదరిపాటు యేకాంతాన నాడుకొన్న
సుద్దులు దలఁచిమేను చురుకనెనమ్మా
పెద్దగాఁ గస్తూరిబొట్టు పెట్టిన నాతఁడు[2] గోర
తిద్దుట దలఁచి మేను దిగులనెనమ్మా ॥ఎప్పుడు॥

పాయక యాతఁడూ నేనుఁ బవ్వళించే[3] యింటివంక
బోయి పోయి కడుఁ జిన్నఁబోతి నోయమ్మా
తోయపు గుబ్బల[4] చన్నుదోయి మీఁద వాఁడొత్తిన
పాయపుఁ జంద్రులఁ జూచి భ్రమసితినమ్మా ॥ఎప్పుడు॥

ఏడిన సౌఖ్యములందు కొదలేని వాని నా
వేడుక మతిఁ దలఁచి వెరగాయ నమ్మా
యీడులేని తిరువేంకటేశుఁడిదె నాతోడ[5]
నాడినట్టే నాచిత్తమలరించె నమ్మా. ॥ఎప్పుడు॥ 46

సామంతం[6]

ఎట్టయినఁ జేయరా నీవిఁకనేలా నన్నుఁ
బట్టకుర పలుమారు పదివేలు వచ్చెను ॥పల్లవి॥

ఇంత నేసితివి చాలు నిఁకనేలా తొల్లే
యింతటివాఁడవని నిన్నెఱిఁగనా
ఇంతులపై దయగలదిఁక[7] నేలా నీ
పంతములే నీకుఁజెల్లె[8] పదివేలు వచ్చెను ॥ఎట్ట॥

---

1. ని. రే. ంం. గుండె. 2. పెట్టిన యాతని గోర. 3. సా. రే. పవ్వళించి
4. ని. రే. తోయగపు గుబ్బచన్ను. 5. నాతో. 6. ని. రే. ౯౫. కుద్దవసంతం.
7. ని. రే. ౯౫. నేనెఱిఁగనా. 8. గలవిఁక. 9. దక్కె.

ఇచ్చలాడకురా నాతో నిఁకనేలా నీ
యచ్చలమ్మిలే నిజమా ' యఁగా
యెచ్చరిక మఱచితివిఁకనేలా నన్ను
పచ్చినేయకురా యింత ² పదివేలు వచ్చెను ॥ఎట్ట॥

ఇనుమడించె నీచేఁత లిఁకనేలా నీ
కనుమాయలిన్నియుఁ గంటిమిగా
యెనసి వేంకటపతి యిఁకనేలా నన్నుఁ ³
బనుపరచితివిట్టె ⁴ పదివేలు వచ్చెను. ॥ఎట్ట॥ 47

లలిత

బండి దొక్కెఁ బామునెక్కెఁ బనులెల్లాఁ దక్కె
అండఁ జిక్కె గోపికలకందరికి మొక్కె ॥పల్లవి॥

ఈతఁడు దొంగిలె వెన్న ⁵ యీతఁడు నాకంపెఁ బిన్న
నేతఁ బాల నోలలాడె నిన్న మొన్న
పాతకపు రాకాసిపల్లెలు చూరలుఁగొన్న
యేతరిపై నేరమి మాకేఁటికిఁక నెన్న ॥బండి॥

కూరిమినీతఁడు దొల్లి కొనగొనలనే తల్లి (?)
మారిపిళ్ళాడించెనే ⁶ మారుదల్లి
ఆరుమూరు నేసి విద్యలందరికిఁ బారఁజల్లి ⁷
పారితెంచి వోలలాడెఁ బాలవెల్లి ॥బండి॥

ముచ్చువలె నిప్పుడుండె మూఁడులోకములు నిండె
రచ్చనేనెఁ జూడరే రాతిగుండె
తచ్చితచ్చి వింటినారి ధనుజులనెల్లాఁ జెండె ⁸
పచ్చిదేర ⁹ వేంకటాద్రి పానుపుగాఁ బండె. ॥బండి॥ 48

---

1. నిజములాయ. 2. యింతపచ్చినేయకుర మమ్ము. 3. సా. రే. 'నన్ను' లేదు. 4. ని.రే. పరచితివిదె. 5. ని.రే. ౧౫. న్నలీతఁడు. 6. ని.రే.౧౬. మారిపిల్లాండ్లిచ్చెనే. 7. ని. రే. ౧౫. జల్లీఁబారి. 8. జెండి. 9. ని. రే. ౧౫. దేరి.

ఆహిరి

ఓ యమ్మా వినరో యమ్మా
మాయలాఁడి మానిని ॥పల్లవి॥

ఈ యింతికి విభుఁడిచ్చినా చన
వేయెడాఁ బోవదిదిగదే[1]
రాయంచ నడపుల రాజసమ్మున
పాయంపు రమణునిఁ బాయదు ॥ఓయ॥

సారె సటములు సందడింపుచు
జారీఁ బయ్యెద సరుగనా
దూరి రమణునిఁ దొలఁకుఁ గన్నుల
నీరు నించదు నిలుపరే ॥ఓయ॥

అంకించి పిలిచినప్పుడా[2] తిరు
వేంకటేశ్వరు వెరపున[3]
బొంకు లేనియట్టి పొందు చేకొని[4]
పంకజానన పైకొనెఁ[5] ॥ఓయ॥ 49

9-వ రేకు. శ్రీరాగం

వద్దు నీకు నాతోడి వట్టిమాటలు
ముద్దులు నీపైఁ గునిసి మురిసీఁబో యిఁకను ॥పల్లవి॥
ఈఁడ వచ్చి ప్రియము నాకేమి చెప్పేవిందాఁకాఁ
గూడినాకెకే ప్రియము గులుకరాదా
వాడిక నిందాఁక నీవు వచ్చిన నేరమికి
సూడుఁ బాడుఁ జెనకీఁబో సొలపుఁ జేఁతలవే ॥వద్దు॥

---

1. ని. శే. ౯. డాఁబొదమిదిగదే. 2. నప్పుడే. 3. సా. రే. వెరపున. 4. సా. శే. లేని పొందు పొసగుకొని. 5. వి. రే. ౯. ననఁబైకొని.

ఎదిరి నావంక దప్పకేమి చూచేవిక నీ
ముదితపైనే చూపులు ముంచరాదా
మెదలి నా ముంగిలిది మెట్టిన తప్పునకును
సద చేసి జగడాలు చల్లెడిబో యికను ॥వద్దు॥

ఇట్టు నట్టు జెఱగు నాకేల పట్టేవిదె మున్ను
పట్టినాకెకే చెఱగు పట్టరాదా
వెట్టికూటములు చాలు వేంకటేశ యిదె నిన్ను
బెట్టుగాగా నలుకల బెట్టుగదా యికను ॥వద్దు॥ 50

భైరవి

కాలమెల్లా మోసపోవు (ము ?) కానియ్యరా కల
కాలమెల్లా జరపేవు కానియ్యరా ॥పల్లవి॥

ఎడపుల జివ్వనపుటింతి నొకతె గూడి
కడలనే తిరిగేవు కానియ్యరా
మెడగట్టుకొకతెకు మేలువాడవై నీవు
కడవ బొంకేవు నాతో కానియ్యరా ॥కాల॥

బంగారుమెఱుగుచాయ పడతినొకతె గూడి
కంగనాదేవు నాతో కానియ్యరా
అంగన నొకతె వెనకమర దాచుకొని చా
క్కంగ జేసి ముద్దాడేవు కానియ్యరా ॥కాల॥

సంపద గలాపె గూడి సరసములాడుచు
కంపులే పూసేవు కానియ్యరా
వెంపరలాడుచు నీ వెంటనొకతె రాగా
కంపించకు వేంకటేశ కానియ్యరా ॥కాల॥ 51

ముఖారి

వెరతుమయ్య చూపు [1] వేఁటకాడ
తరితీపు నేసి మమ్మింతటనె యేఁచేవు ॥పల్లవి॥

ఉంటవింటఁ గప్పురాన నుబ్బి నన్ను నేనేవు
యింటి వారెవ్వరుంటా యెరఁగవు
కంటిమి నీ యదలింపు కరఁగి నేఁబైకొన్న
వెంట వెంటఁ దిరిగాడి వెతలఁ బెట్టేవు ॥వెరతు॥

[2] పేలరివై యేడనైనాఁ బేరుకొని పిలిచేవు
[3] యేలిన వారెవ్వరుంటా నెఱఁగవు
తాలిమి మీరఁగ నీ చిత్తములో మెలఁగఁగ
కాలూఁదనియ్యక యింత [4] కాఁకలఁ బెట్టేవు ॥వెరతు॥

కొప్పులోని విరులు చెక్కుల జారఁ జెనకేవు
[5] యెప్పుడైనా నెవ్వరుంటా నెఱఁగవు
కప్పకుర [6] చెఱఁగు వేంకటరాయ చెమటలఁ
దొప్పఁదోఁగి యెవ్వతో పొందులకు నేఁగితివి [7] ॥వెరతు॥ 52

మాళవ శ్రీ [8]

దుప్పటెల్లా జవ్వాదినే తొప్పఁదోఁగె నీకడనే [9]
చొప్పదా యింతేసి నీకు వో వలపా ॥పల్లవి॥

ఉత్తలపు విరహాన నుడుకుచు వయసు మీఁ
దెత్తినది సతి నీకు నిందుకొరకా
వత్తునని విచ్చేసి వనితల కుచముల
వొత్తగిలి వున్నాఁడ వోహో వలపా ॥దుప్ప॥

---

1. సా. రే. చోఁపు. 2. ని. రే. ంఁం. ఇది మొదటి చరణముగా 'ఉంటవింట' రెండవదిగా నున్నది. 3. ని. రే. ఏలినట్టివ్వారు నుంటా. 4. ని. రే. యెంతే. 5. ఎప్పుడు నీవెవ్వరుంటా. 6 సా. రే. కప్పకు చె. 7. ని.రే. నేఁగేవు. 8. ని.రే. ౩౬. ఏకతాళి. 9. నిక్కడన్నే.

నిదుర గంటికి రాక నెలత పానుపుమీద
నెదురు చూచీ నీకు నిందుకొరకా
ముదితల కౌగిట ముంచిన కస్తూరి నీకు
వుదిరెడి వురమున నోహో వలపా ॥దుప్ప॥

కన్నుల కలికి నింత కరగించి కవుగిట
ఎన్నిక [1] సేసితివి నీ విందుకొరకా
చిన్నిచిన్ని నగవుల శ్రీవేంకటేశ నీ
వున్నాడవొరపులై వోహో వలపా ॥దుప్ప॥ 53

సామంతం [2]

మదఘు దొలకెడి యట్టి మంచివయసున మనకు
తుదలేని వేడుకలు దొరకుఁ బెన్నిధురా ॥పల్లవి॥

ఉదుటు జనుదోయి నీ వురముపై దనివార
నదిమి మోమును మోము నలమి యలమి
వదలైన నీవితో వాలుగన్నుల జంకె
లొదవ నీ మీద నే నొరగుఁ బెన్నిధురా ॥మదము॥

కలికితనమున నాదు కప్పురపు దమ్మలము
కులికి నీ వదనమున గుమ్మరించి
పలచనగు గోళ్ళ నీ పగడవాతెర నొక్కి
చెలువమగు నునుగంటి నేయుఁ బెన్నిధురా ॥మదము॥

గరగరని కురులలో కస్తూరివాసనలు
విరులతావులతోడ విసరగాను
తిరువేంకటాచలాధిపుడ వినుగూడి నే
నరమరచి సదమదములౌట [3] యెన్నిధురా. ॥మదము॥ 54

1. సా.రే. ఎన్నికె. 2. తం. ప్ర. కాంభోజి. జంపెతాళం. 3. తం. ప్ర. సదమదంబౌట.

సౌరాష్ట్రం

ఊరులేని పొలిమేర పేరు పెంపు లేని బ్రతుకు
గారవంబు లేని ప్రియము కదియనేటికే ॥పల్లవి॥

ఉండరాని విరహవేదన వుండని సురతసుఖమేల
యెండలేని నాటి నీడ యేమినేయనే
దండిగలుగు తమకమనెడి దండలేని తాలిమేల
రెండునొకటి గాని రచన ప్రియములేటికే ॥ఊరు॥

మెచ్చులేనిచోట మంచిమేలు గలిగీనేమి సెలవు
మచ్చికలేనిచోట మంచిమాటలేటికే
పెచ్చుపెరుగలేనిచోట ప్రియముగలిగి యేమిఫలము
ఇచ్చలేనినాటి సొబగులేమి నేయనే ॥ఊరు॥

కొంకులేని చెలిమిగాని పొందులేల పనసులోన
శంకలేక కదియలేని చనవులేటికే
కొంకుగొసరు లేని మంచికూటమలర నిట్లగూడి
వెంకటాద్రివిభుడు లేని వేడుకేటికే. ॥ఊరు॥ 55

10-వ రేకు. సామంతం

ఒద్దేల మొక్కేవో వుద్ధవుడా తన
ఉద్దండాలె చెల్లె నుద్ధవుడా ॥పల్లవి॥

ఊరూర పలపులుద్ధవుడా నే
మోరుతుమా యిక నుద్ధవుడా
ఊరడించ వచ్చేవు వుద్ధవుడా తన
వూరట చెలుములుద్ధవుడా ॥ఒద్దే॥

ఒప్పులర మావురిసిన వుం
డ్లుప్పులు వెట్టించె నుద్ధవుడా

చెప్పకు మమ్మిక చెలువుఁడాతఁడే
వొప్పివుంటేఁ జాలు నుద్ధవుఁడా ॥ఒద్దే॥

గోపికల మమ్మిఁ గూరిమిఁజిక్కించె
నోపమింతేసి నే ముద్ధవుఁడా
పైపైనే మమ్మింత ప్రాణము నిలుప
నోపెఁగా తానైన నుద్ధవుఁడా ॥ఒద్దే॥

తెగి తన్నుఁ గూడే తెరఁగు దలఁచి
యుగములైనవి ఉద్ధవుఁడా
పగటున మామా ప్రాణము మాకిఁక
నొగరే తీపాయె నుద్ధవుఁడా ॥ఒద్దే॥

చెల్లించె మాప్రేమ శ్రీ వేంకటేశుఁడు
వుల్లమలర నేఁడుద్ధవుఁడా
చల్లని కూటపుఁ జనవిచ్చి మామా
వొళ్ళెల్లఁ జెనకె నుద్ధవుఁడా. ॥ఒద్దే॥ 56

ముఖారి

పలుమరు వుట్లపండుగను
చిలుకు చిడుక్కని చిందఁగను ॥పల్లవి॥

ఱోళ్ళ వీధుల వుట్లు కృష్ణుఁడు
తాళ్ళు దెగిపడఁ దన్నుచును(న్నుఁగను?)
పెళ్ళు కఠిల్లు పెఠిల్లు చిఠిల్లని
పెళ్ళుగ మ్రోసె పెనురవము ॥పలు॥

బంగారుబిందెలఁ బాలుఁ బెరుగులు
ముంగిట నెగయుచు మోఁదఁగను
కంగు కళింగు కఠింగు ఖణింగని
రంగుమీరు పెనురవములై ॥పలు॥

నిగ్గుగ వేంకటనిలయుఁడుట్టిపా
లగ్గలికఁ బగుల నడువఁగను
భగ్గు భగిల్లని పరమామృతములు
గుగ్గిలి పదనుగఁ గుతియఁగను ॥పలు॥ 57

ఆహిరి

చెడ్డ చెడ్డ మనసుల చెంచువారము - ఆల
దొడ్డివాఁడ పోవయ్య దూళికాళ్ళ రాక ॥పల్లవి॥

ఏఁటి దాననైతినేమి యెవ్వతె నే నైతినేమి
ఆఁటదాని నన్ను నీకు నడుగనేలా
మూఁట మాఁటలనె కడు మోవనాడవద్దు లేటి
వేఁటకాఁడ పోవయ్య వెంటవెంట రాక ॥చెడ్డ॥

ఎవ్వరి వారైతేమి [1] యేడనేడ నుండితేమి
దవ్వుచేరువలు నీకుఁ దడవనేలా
నవ్వకుండఁగానె వట్టి నవ్వునవ్వేవెవ్వరైన [2]
పువ్వక పూచెననేరు పోవయ్య రాక ॥చెడ్డ॥

ఎక్కువ కొప్పయిననేమి యెంత గుబ్బలైన నేమి
చక్కఁదనము వొగడ సారె నీకేలా
వెక్కసాలు మాని మాతో వెంకటేశ మా (మీ ?) యింటి
యిక్కువకే పోవయ్య యింతనంత రాక ॥చెడ్డ॥ 58

శుద్ధదేశి

ఎందరిఁ జెనకేవేరా నీవు
అందపు నీమేన నలముచు [3] ॥పల్లవి॥

ఎక్కడికైనా విచ్చేసి యేరా నీవు
వెక్కస మాడేవు వెఱవక

---

1. సా. రే. రైన నేమి. 2. సా.రే. నవ్వేవిటు నేఁడు. 3. ని.రే. ళం.ఁ ంఁఁఁ. నీ ప్రేమ నలయుచు.

యిక్కువలంటఁగ వచ్చేవేరా నీవు
నిక్కపు నీ ప్రేమ నెరపుచు ॥ఎంద॥

ఎప్పుడు మానవు బిగువేరా నీవు
కప్పురపు నోరఁ గసరుచు
యిప్పుడె యింతేసి చేసేవేరా నీవు
వొప్పదు నాతోడి వుదుటులు ॥ఎంద॥

ఏతరుణిఁ దలఁచితో యేరా నీవు
కాతరాన నన్నుఁ గలయుచు
యేతరి వేంకటేశుఁడ యేరా నీవు
చూతులమాటాడి పొదలేవు. ॥ఎంద॥ 59

హొజ్జిజి

తరుణిపై మరునికి దయలేదు నీవు
మరునిసే పోలితి మరియేఁటిబ్రదుకు ॥పల్లవి॥

ఎదురుచూచి చూచి యింతక యేనౌనో
హృదయము ఝల్లనీ[1] నిటుదలఁచి
పొదల[2] తీగెలయింటఁ బొరలి యేమౌనో
మదిరాక్షికొకపైన మరియేఁటిబ్రదుకు ॥తరుణి॥

చెలుల దూరిదూరి సిగ్గుననేమౌనో
తలఁచి తలఁచి గుండె తల్లడించీని
కల నిన్నుఁగని లేచి గక్కున[3] నేమౌనో
మలసి వెన్నెలమంట మరియేఁటిబ్రదుకు ॥తరుణి॥

ఇంతిఁ గలయకున్న[4] నిఁక నెంత యౌనో
పంతపు వేంకటరాయ భయమయ్యీని

---

1. ని. రే. ౩౩ - ళ. ఝల్లని యిటు. 2. పొదలి. 3. ని. రే. ళ. గక్కున.
4. గలయకుంటే.

ఇంత నీకరుణ[1] నీక నెంత యౌనో
మంతనమింత లేకున్న మరియేటి బ్రదుకు ॥తరుణీ॥ 6

రామక్రియ[2]

వద్దే గొల్లెత వదలకువే - నీ
ముద్దు (ముద్దు) మాటలకు మొక్కేమయ్యా ॥పల్లవి॥

యేలే యేలే యేలే[3] గొల్లెత
నాలాగెఱగవా నన్ను నేఁచేవు
చాలుఁ జాలు నీకఁ జాలు నీ రచనలు
పోలవు బొంకులు పోవయ్యా ॥వద్దే॥

కానీ కానీ కానిలే[4] గొల్లెత
పోనీలే నీ వెందు వోయినను
మానీ మానీ పలుమారుఁ జెనకుచు మా
తోనిటు సొలయక తొలవయ్యా ॥వద్దే॥

రావా రావా రావా గొల్లెత
శ్రీ వేంకటగిరి[5] చెలువుఁడను
నీవె నీవె నను నించితి కౌఁగిట
కైవశమైతినిఁ గదవయ్యా. ॥వద్దే॥ 61

11-వ రేకు. శుద్ధవసంతం

మెచ్చితి బళిరా వోరి మేటిజాణ నన్నుఁ
బచ్చి చేసేధింత నీకుఁ బంతమా లోకానను ॥పల్లవి॥

ఏకతాన సొలసి నేనేమి నీతోఁ బలికినా
ఆకెతోనే విన్నవించేవాపఁగ లేక

1. ఇంతా నీ కరుణచే. 2. ని. రే. ౭ం. యేకతాళి. 3. సా. రే. ఏరేయారేయారే.
4. ని.రే. ౭౫. కానీగొ. . 5. కటపతి.

పైకొని వలచి కిందుపడిన యింతులమాఁటి
కాకు సేసే మగవాఁడు గలఁడా లోకానను ॥మెచ్చి॥

చక్కఁగా నేఁదీసిన సన్నపు నీ పైరేక
యెక్కువ నాకెకే చూపేవేతులకును
మక్కువ నిలుపలేని మగువల వెలిపుచ్చి
వెక్కసమయినవాఁడు విభుఁడా లోకానను ॥మెచ్చి॥

ఉండలేక చేతసున్న వుంగరమిచ్చినఁ బోయి
వెండియు నాకెకేయిచ్చి విజ్ఞవీఁగేవు
కండగట్టుకొంటివా వేంకటరమణుఁడ దీన
బండుసేసితివి నన్ను బావురా లోకానను. ॥మెచ్చి॥ 62

ముఖారి. ఏకతాళి

సన్నపు నవ్వుఁజూపుల చల్లులాఁడి యిప్పు
డిన్నివిధముల మించె నిదివో తపము ॥పల్లవి॥

ఏడునిలువుల పైఁడిమేడమీఁద నుండి నిన్నుఁ
జూడ వేడుకైన మించుఁజూపు[1] లాఁడి
వాడుచు నీకునెదురు వడిఁజూడ నంతలోనీ
వేడనుండో విచ్చేసితివిదివో తపము ॥సన్నపు॥

కొత్తలయిన మాణికపు కొలువుబోవరిలోన
ముత్తేల[2] చెఱఁగుదూలు మురువులాఁడి
తత్తరానఁ దమకించి తరుణికోరికలెల
నిత్తునని విచ్చేసితివిదివో తపము ॥సన్నపు॥

పుప్పొడితావులు చల్లు పువ్వులచప్పరములో
కొప్పు నన్నుఁ[3] బెట్టుమన్న గుబ్బలాఁడి
తెప్పలుగ నినుఁగూడి తిరువేంకటేశ నిన్ను
నెప్పుడుఁ బాయకున్నదిదివో తపము. ॥సన్నపు॥ 63

---

1. సా. రే. మంచిచూపు. 2. ని. రే. ఆ. ముత్యాల. 3. విన్ను.

ముఖారి

కలగన్నచోటికిని గంప యెత్తిన యట్లు
అలవు మీటినదెట్లనమ్మా ॥పల్లవి॥

ఎలయింపు గడకంట నెన్నఁడో వొకనాఁడు
చెలఁగి తను నతఁడు చూచినవాఁడట
పొలఁతి యదిదలఁచి యిప్పుడు మదనవేదనల
సలసీ నిఁకనెట్లనమ్మా ॥కలగన్న॥

ఎఱుకయును మఱపుగా నేటికో వొకనాఁడు[1]
కెఱలి తను నొవ్వఁ బలికినవాఁడట
తఱినదియె చెలి యిపుడు దలఁచి పరితాపాగ్ని
నఱగీ నిఁకనెట్లనమ్మా ॥కలగన్న॥

ఇయ్యకోలుగఁ గలసి యెప్పుడో యిదెనేఁడు
నెయ్యమున చెలిలోన నెలకొనెనట
తియ్యముల సటకాఁడు తిరువేంకటేశ్వరుఁడు
అయ్యో యిఁకనెట్లనమ్మా. ॥కలగన్న॥ 64

కాంబోది

పొందెఱుఁగుదునందువు భోగినందువు నీ
యందరు సతులకు నేనాకు మడిచిత్తునా ॥పల్లవి॥

ఎవ్వతెకైనాఁ జనవిచ్చేవు మెచ్చేవు నీ
నవ్వులకైనాను మన్ననఁ జూచేవు
అవ్వలి[2] యివ్వలి నీయంగనల వొద్దను
పవ్వళించి వుండఁగా నేఁ బాదములొత్తుదునా ॥పొందె॥

ఏపున నెక్కడికైనా నేఁగేవు దాఁగేవు నీ
కోపాన నాతోనైనా[3] మేకులు నేనేవు

---

1. ని.రే. ఓ-ళ. కోయిదెనేఁడు. 2. సా.రే. అవ్వలినీ యివ్వలినీ. 3. ని.రే. నాతో నేనే.

వైపున నీవెందుండైనా వచ్చిన నేనంతలో
నోపికనప్పుడు [1] నీ కూడిగాలు సేతునా ॥పొందె॥

వేడుకలెందైనా(బారవేసేవు మూసేవు నీ
వాడికచే(తలెన్నైనా వన్నె వెట్టేవు
ఈడు లేని తిరువేంకటేశ కూడితివి నన్ను
వాడుచు నీ తోడ నేను వాసి చూప(గలనా. ॥పొందె॥ 65

పాడి

సుతుని నరకుని(జంప(జూచినా(డవు సుమ్మీ
మతి నన్ను(దల(చక మానిన నీకాన ॥పల్లవి॥

ఎత్తుక నీతోడ(బుట్టు హిరణ్యకశిపుని
నెత్తురు దాగితి సుమ్మీ నే(డే రాకుంటే
ఉత్తలాన నేడన్నైనా నుండుదువో యని భీతి
బిత్తరముగా(బెట్టితి పెట్టరాని యాన ॥సుతుని॥

కప్పుక నీ మేనమామ కంసుని ప్రాణానకు
తప్పినవా(డవు సుమ్మీ తడసితేను
ఇప్పుడిట్టే నీవు రాని యీరసాన(బ్రియములు
చెప్పలేక పొడిచితి చెడుగైన యాన ॥సుతుని॥

సిరుల మేన మర(ది శిశుపాలు నీ విట్టే [2]
పొరిగొంటివి సుమ్మీ పోయితే నీవు
తిరువేంకటేశ నన్ను(దివిరి కూడి (డే ?) వని [3]
కరుణ(బెట్టితి నీకు(గపటాన నాన. ॥సుతుని॥ 66

శుద్ధవసంతం

చాలదా యీ చనవులు
మేలపు నే(తల నిన్ను మెచ్చించ(గలిగె ॥పల్లవి॥

---

1. సా. రే. నేనీ కూడి. 2. ని. రే. గంత. టని నిట్టే. 3. కూడేనని.

ఎంతటిదిరా నిన్ను నిందాఁక రానీక
పంతమాడి వలపించి బాసగొన్నది
ఇంతి నోఁచినట్టి నోము యెటువంటిదో నీ
చెంతఁజేరి నీ మంచి చెక్కఁ నొక్కఁగలిగె ॥చాల॥

ఎవ్వతెరా నిన్ను నెలయించి తన నిండు
జవ్వనము విలువిచ్చి జట్టి గొన్నది
అవ్వల దాని భాగ్యమది యెట్టిదో నీవు
పవ్వళించు పరపుపై పవ్వళించఁ గలిగె ॥చాల॥

ఎట్టిదిరా సతి నిన్ను యింటిలోన వెళ్ళనీక
పట్టుకొని కౌఁగిటిలోఁ బాయనీనిది
అట్టె నిన్ను తిరువేంకటాధీశుఁడా నీవు
దట్టించు నీ కౌఁగిటిలో తగులఁగఁ గలిగె. ॥చాల॥ 67

12-వ రేకు. ఆహిరి

చక్కఁదనములచేత జవ్వన భారము చేత
యెక్కడౌటాఁ గానదీక నేమి నేతమే ॥పల్లవి॥

ఒయ్యనె బంగారు తూఁగుటుయ్యాల మంచముమీఁద
పయ్యెద చెఱఁగు జారఁ బవ్వళించి
ముయ్యక మూసిన రెప్ప మూయుచుఁ దెరచుఁ గాని
నెయ్యమునఁ జూడనేరదేమి నేతమే ॥చక్క॥

ముత్తేల గద్దియమీఁద ముద్దుల కురులు దూల
నొత్తిలి యొకతె మీఁద నొరగుండి
చిత్తగించి చేతనున్న చెంగలువ బంతిఁ జెక్కఁ
లొత్తుఁగాని మాటలొల్లదేమి నేతమే

కమ్మని తావులతోడ కన్నుల నవ్వులతోడ
చిమ్ముఁ జెమటలతోడఁ జెలువొందిన

కొమ్మకు నేడుఁగలిగె కోనేటిరాయని పొందు
నెమ్మనము దాఁచ నేరదేమి నేతమే. ॥చక్క॥ 68

ఆహిరి

దవ్వుల నుండవే యాల దగ్గరేవు ఆతఁ
డెవ్వరౌతా నెఱిఁగవిదేమే చెలియా ॥పల్లవి॥

ఒద్దికతో చనుదోయి నొరయుచు కంట
నద్దలింపుచుఁ దిట్టేవు అమ్మమీఁదను
ముద్దుమోము విరియించి మురిసేవు ఇంత
వద్దువో ఆతనితో గర్వము నీకుఁ జెలియా ॥దవ్వు॥

బొమ్మముడి జంకెనలఁ బొలయుచు మోవిఁ
దమ్మచూపి సన్నసేసి తసరేవు
చిమ్మేవు నీ చెమటలు చెక్కుమీఁద ఓ
యమ్మరో యాతనితో వొయ్యార మేలే చెలియా ॥దవ్వు॥

మొరయు మెట్టెలు పాదమున మెట్టి
చెరఁగులోపల గోరఁ జెనకేవు
కరఁగి వేంకటపతి కౌఁగిట నీ
నెరతనములు చూప[1] నేర్తువా చెలియా. ॥దవ్వు॥ 69

శంకరాభరణం

తరుణి నీ యలుక కెంతటిదింతినీ వేళఁ[2]
గరుణించఁగదర వెంకటశ్శైలనాథా ॥పల్లవి॥

ఒకమారు సంసారమొల్లఁ బొమ్మని తలఁచు
ఒకమారు విధినేఁతలూహించి పొగడు
ఒకమారు తనుఁజూచి వూరకే తలవూఁచు
నొకమారు హర్షమున నొంది మే[3] మఱచు ॥తరుణి॥

---

1. సా. రే. మానసేర్తు. 2. సా. రే. దింత యీవేళ. 3. ని. రే. లాఁ మైమ.

నిన్నుఁ జూచి వొకమారు నిలువెల్లఁ బులకించు
తన్నుఁ జూచి వొకమారు తలపోసి నగును
కన్ను దెరచి నినుఁజూచి కడు సిగ్గువడి నిలిచి
యిన్నియును దలపోసి యింతలో మఱచు ॥తరుణి॥

వదలైన మొలనూలు గదియించు నొకమారు
చెదరిన కురులెల్లఁ జెరుగునొకమారు
అదనెరిఁగి తిరువేంకటాధీశ పొందితివి
చదురుఁడవు నినుఁ బాయఁజాలదొక మారు. ॥తరుణి॥ 70

బౌళి

మోహము సేయించుకొని మురిసేవు నీ
సాహసములె[1]దురా చదురాలికిపుడు ॥పల్లవి॥

ఒక్క చక్రమె నీకునున్నది[2] గాని, యింతి
రెక్కల చక్రాలె పో రెండు గుబ్బలు
మక్కువ సేయించుకొని మలసేవు నీ
చక్కఁదనమెదురా జవరాలికిపుడు ॥మోహ॥

నీలమేఘము చాయ నీమేను గాని పెద్ద
నీలమేఘమే పో నెలఁత కొప్పు
జాలిఁ బొరలించేవు సతిని నీవు నీ
తాలిమిలెదురా తరుణికి నిపుడు ॥మోహ॥

మరుని ప్రతినిధి నీ మహిమ గాని ఆ
మరుని సంపదే పో మగువ నేఁడు
తిరువేంకటేశ పొందితివి గాని నీ[3]
సరసము లెదురా సకియకు నిపుడు. ॥మోహ॥ 71

---

1. ని. రే. ౧౪-౪౧. హసమెదురా. 2. ని. రే. (౧౪లో ఈ చరణము లేదు.)
౪౧. నుండేది. 3. ని. రే. వేంకటగిరి దేవుఁడ నేఁడు నీ.

పాడి

వచ్చేరా మా యమ్మతోడు వన్నెలుగావు నీ
మచ్చరములెల్ల మాని మందకేఁగ నియ్యరా ॥పల్లవి॥

ఓసోసి యెందు వొయ్యేవే వొయ్యారపుగొల్లెతా
దోసము మమ్మునంటక తొలఁగరటు (రా అటు?)
మూనేవే గుబ్బలఁ గొంగు మరిపెంపుగొల్లెతా
మానినది చీరకొంగు మందకేఁగ నియ్యరా ॥వచ్చే॥

సానఁ బట్టేవే మాటలే చల్లజంపు గొల్లెతా
నేనేమి బాఁతిరా నీకు నెరజాణా
కానిలే రావైతివిగా గబ్బిచూపుగొల్లెతా
మానమువంకఁ జూడక మందకేఁగ నియ్యరా ॥వచ్చే॥

జంకించేవే బొమ్మలను జవ్వనంపుగొల్లెతా
వెంకటవిభుఁడ నీకు వెఱతుమయ్యా
అంకపు గుబ్బలను నన్ను నదిమేవె గొల్లెతా
మంకుఁ గూటములు మాని మందకేఁగ నియ్యరా. ॥వచ్చే॥ 72

దేసాళం

కులుకక నడవరో కొమ్మలాలా
జలజలన రాలీని[1] జాజులు మా యమ్మకు ॥పల్లవి॥

ఒయ్యనే మేను గదలీ నొప్పుగా నడవరో
గయ్యాళి శ్రీపాదతాఁకు కాంతలాలా
పయ్యెద చెఱఁగు జారీ భారపు గుబ్బల మీఁద
అయ్యో చెమరించె మా యమ్మకు నెన్నుదురు ॥కులు॥

చల్లెడి గందవొడి మైజారీ నిలువరో
పల్లకి వట్టిన ముద్దుఁ బణఁతులాల

1. ని. రే. ౩౨ - ౬౭. జలజల రాలీజా.

మొల్లమైన కుందనపు ముత్యాల కుచ్చులదర
గల్లనుచుఁ గంకణాలు గదలీ హాయమ్మకు ॥కులు॥

జమళి ముత్యాలతోడి చమ్మళిగ[1] లిడరో
రమణికి మణుల నారతులెత్తరో
అమరించి[2] కొఁగిట నలమేలుమంగనిదె
సమకూడె వేంకటేశ్వరుఁడు హాయమ్మకు. ॥కులు॥ 73

13వ-రేకు. ఆహిరి

కొమ్మ తన ముత్యాల కొంగు జారఁగఁ బగటు
కుమ్మరింపుచుఁ దెచ్చుకొన్నదీవలపు ॥పల్లవి॥

ఒయ్యారమున విభుని వొరపు గనుఁగొని రెప్ప
ముయ్యనేరక మహా మురిపెమునను
కయ్యంపుఁ గూటమికిఁ గాలుద్రవ్వుచు నెంతె
కొయ్యతనమునఁ దెచ్చుకొన్నదీవలపు ॥కొమ్మ॥

పైపైనె ఆరగింపకుము పన్నీరు గడు
తాపమవునని చెలులు దలఁకగానే
తోపు నేయుచుఁ గెంపు దొలఁకుఁ గన్నుల కొనల
కోపగింపుచుఁ దెచ్చుకొన్నదీవలపు ॥కొమ్మ॥

ఎప్పుడును బతితోడ నింతేసి మేలములు
ఒప్పదని చెలి గోర నొత్తఁగానే
యెప్పుడో తిరువేంకటేశు కౌఁగిటఁ గూడి
కొప్పుగులుకుచుఁ దెచ్చుకొన్నదీవలపు. ॥కొమ్మ॥ 74

ముఖారి

పొదలు[3] నీ సొబగెల్ల పోదేల కొల్ల
తుదలేని నీ మేలు దొరకెఁగా నాకు[4] ॥పల్లవి॥

---

1. సమ్మళిగ. 2. అమరించెఁ గొఁగి. 3. సా. రే. బాదలి; 4. నీకు;

ఒడలిపై నీచెమట వూర్వ వాడెడు[1] చెలమ
జడియు నీతమకంబు సంత తగరు
కడగంటి నీ చూపు కట్టు వదలిన క్రేపు
పడి నిన్నుఁ గరఁగింప వశమా నాకు ॥పొదలు॥

చిఱునవ్వు నీ పలుకు జిగురు చుట్టిన కండె
తెఱవలకు నీ మోవి తెరువు పెసరు
పఱచు నీ నునుఁజేత బట్టబాయిటి యూఁత
తఱి నిన్నుఁ బైకొనఁగఁ దరమా నాకు ॥పొదలు॥

చెలువంపు నీ చెలిమి చెఱకు వండిన పండు[2]
కెలపు నీ యలుక తంగేటి జున్ను
చలివాపు నీ చనవు జాజులుఁ ప్రసాదంబు
కలిగె నీ కరుణ వేంకట విభుఁడ నాకు. ॥పొదలు॥ 75

ఆహిరి

॥ధృవం॥

మచ్చికల మొగసిరి మందులాఁడ నీ
కిచ్చిన దేహమిది యెట్టయినఁ జేయరా ॥పల్లవి॥

ఓడక యొక్కడనైన నుండి నీవు
వేడుకతో మాయింటికి విచ్చేయఁగాను
వాడుమోముఁ జూచి నవ్వువచ్చుఁ గాని కోప
మేడఁ దెచ్చుకొన్నరాదు యెట్టైనాఁ జేయరా ॥మచ్చి॥

ఎంతవొద్దు వోయియైనా యిటునీవు
వింతలేక మాయింటికి విచ్చేయఁగాను
చింతతో నీ కెదురు చూచితిఁ (చెద?) గాని
యెంతైనాఁ బాయలేను యెట్టయినాఁ జేయరా ॥మచ్చి॥

కుంకుమచెక్కుల మ్రొయ్యిఁగులతోడ తిర్గు
వేంకటేశ మాయింటికి విచ్చేయఁగాను

---

1. ని. రే. ఁ. వాడేచె. 2. సా. రే. పంట.

వంకలాడి నిను గూడవలెఁగాని
యింక నిన్నుఁ బాయలేను యెట్టయినాఁ జేయరా. ॥మచ్చి॥ 76

ఆహిరి

॥పాటలు॥ వలపు నిలుపలేని వారము నేమటుగాన
పలుహారుఁ బట్టుకొన్నఁ బయికొనవేలరా ॥పల్లవి॥

ఒత్తి నివాడినమాటకోరువఁ జాలక నే
ముత్తరమిత్తము గాని ఊరకుండలేమురా
॥పాటలు॥ బత్తి గొట్టానఁ బెట్టఁగఁ బనిలేదు వోరి నీ
చిత్తమింతేకాని యిఁక జెప్పనేమున్నదిరా ॥వలపు॥

కాఁకలఁ బెరిగినట్టి కళవళమున నిన్నుఁ
దాఁకనాడుదుము గాని తడవుండలేమురా
॥పాటలు॥ యేఁకటఁ జెందినయట్టి యింతుల మాటకు నీవు
సోఁకోరువవలెఁ గాక చురుకనరాదురా ॥వలపు॥

సారెకు నీవెడసిన సైఁచలేము నీవు
చేరువనలిగి మమ్మఁ జేకొనవేరా
॥పాటలు॥ ధీరుఁడవు కోనేటితిరువెంకటేశ నన్ను
గారవించి యిట్లానే కరుణించఁ గదరా. ॥వలపు॥ 77

శంకరాభరణం

॥పాటలు॥ అహో సురతవిహారోయం
సహజ పరాజయశంకా న్యాస్తి ॥పల్లవి॥

యమునాకూలే [1] సుమలతాగృహే
విమలసైకత వివిధస్థలే
రమణీరమణౌ రమత స్త్రయోఃప్రమదస్య పరాత్పరం [2] నాస్తి ॥పాటలు॥ ॥అహో॥

---

1. ని రే. లా. హితలతాగృహే. (ఈ పాఠమునకు 'యెమునాకూలే' అను పూర్వార్ధపాఠము కారణముగా నుండి యుండును.) 2. పరాపరం.

రజనీ కావా ప్రాతః కింవా
త్యజనం భజనం తత్కింవా
విజయః కోవాపజయ:[1] కోవా
భుజపరిరంభ స్ఫుటం నాస్తి ॥అహో॥

చీనాంశుక రంజిత మేఖలావి
తానే జఘనం తరతి సతి
మానవికలనే మానినీమణే (:?)
హీనాధిక పరిహృతిం నాస్తి (తిర్నాస్తి?) ॥అహో॥

కింవా మిళనం కింవాఽ మిళనం
త్వం [2]వాఽహంవా తన్నాస్తి[3]
సంవాదో వా సరసః కోవా
కింవా వాచ్యా క్రియా నాస్తి[4] ॥అహో॥

ఆదిదేవ పీతాంశుక బద్ధా (?)
స్వేద సురభి కాశ్మీరజలం
సాదురుంహ్యా (రూహ్యా?) లజ్జావివశతయా
ఖేదేన వచః కించిన్నాస్తి (?) ॥అహో॥

వరకుచాగ్ర సంవ్యానం కరేణ
హరౌ పరం [5]పరిహరతి సతి
సరసలోచనంచల (నాంచల ?) వివశతయా
తరుణ్యాం చైతన్యం నాస్తి ॥అహో॥

[6]సురతాంతశ్రమ సుఖం కింవా
వరలజ్జా సావా కావా
పరవశతను వైభవం కింవా
నిరతాం తయో నికృతిం నాస్తి (?) ॥అహో॥

---

1. సా.రే.ని.రే. భజయః. 2. ని. రే. భంవా. 3. సా.రే. తం నాస్తి. 4. సా.రే. ని.రే. క్రియాం నాస్తి. 5. ని.రే. హరంపరి. 6. ని.రే. లో ఈ చరణము లేదు.

పరిమళ భరిత ప్రచుర సుశీతల
వరమ్యుదువాయో వాతి సతి
తిరువేంకటగిరిదేవ రాధయో
స్మరసరతి సుఖశ్రాంతిర్నాస్తి. ॥అహో॥ 78

14-వ రేకు. శ్రీరాగం

విరహమొ సంభోగంబుల[1] వేడుక శృంగారమొ యిది
సరసిజముఖిఁగని ప్రాణము జల్లనఁ గలఁగెడినే[2] ॥పల్లవి॥

కుటిలాలకి మైఁబూసిన కుంకుమగంధపు రసములు
చిటిపొటి చెమటలఁ బెనఁగొని చిప్పిలి రాలఁగను
విటరాయని యలరమ్ములు వీఁపున వెడలఁగ నాఁటిన
తొట తొటఁ దొరిగిన నెత్తురుతోఁ దులదూఁగెడినే ॥విరహ॥

మృగలోచన చనుఁగవపై మెత్తిన కమ్మని తావుల
మృగమదమంటినచోట్లు మెఱుఁగులు వారెడిని
చిగురాకున మరుఁడేసిన చిచ్చరబాణంబులచే
ఎగసిన పొగలై తోఁచీ[3] నేమని చెప్పుదునే ॥విరహ॥

యోగవియోగంబులచే నొనగూడిన యీ చెలియకు
నాగరికంబుల చేఁతలు నటనలు మీరఁగను
శ్రీగురుఁడై చెలువొందిన శ్రీవేంకటగిరి నిలయుని[4]
భోగించిన పరిణామపు పొందులు దెలిపెడినే. ॥విరహ॥ 79

నాదరామక్రియ

[5]చెలియకు విరహపు వేదన నేయని సింగారంబిది
సొలవక వలపుల ముద్రల చొవ్వులు మాపకుఁడీ ॥పల్లవి॥

---

1 సా.రే. సంభోగంబో. 2. ని.రే. ౧౧౪. గరఁగెడిని. 3. తోఁచెడి. 4. గిరిరాయఁడు. 5. దలఁచెడిని. 6. ని.రే. ౯౪. ఈ పల్లవి పాఠము 'ఎక్కడఁ జేసిన విదులను యీ చిత్తజు బాణజ్జులచే - నొక్కులు దేరెడి కాంతకు నొప్పులు పేయకుఁడీ' అని.

కిక్కి॒రిసిన చనుగుబ్బలు గీఁటిన(బగిలెడి నయ్యో
పక్క॒న(గనుకలి దా(కీ(బయ్యెద దెరవకు(డీ
వెక్క॒సమగు ముఖకాంతికి వెడవెడ మరు(గై తో(చెడి
చెక్కు॒ల చెమటలు గం(దెడి చేతులు వెట్టకు(డీ[1] ॥చెలియ॥

అంగన మేనికి(బులకలు అడ్డము దో(చెడి నయ్యో
బంగరు మొలకలవంటివి పైపై(దుడువకు(డీ
తొంగలి రెప్పల కెల(కుల తొరిగెడి కన్నుల మెరు(గుల[2]
ముంగిటవేసిన చూపుల[3] మురిపెము మానుపు(డీ (?) ॥చెలియ॥

తిరువేంకటపతినింతికి(దెచ్చెదమన(గా నయ్యో
కరుణించినవా(డాత(డె[4] కళవళమందకు(డీ
తరుణీమణి యా దేవుని(దగ(గౌ(గిట[5] సౌఖ్యంబుల
పరవశమందినదేమో పలుమరు(బిలువకు(డీ. ॥చెలియ॥ 80

పాడి

అంత నేయకుండి తేనే[6] నా(టదానన
పంతపు నీ బిగువెల్ల బయట వేయింతునా[7] ॥పల్లవి॥

కూరిమి సతుల భీతి గోర నన్ను[8] నంటనీక
సారెకు(దప్పించు కొంటా సాము నేనేవు
యేరా నీకు నింత వెరపిటువంటి నిన్ననే పో
జీరలు మేనెల్ల(జేసి సిగ్గు విడిపింతునా[10] ॥అంత॥

మొక్కు॒చు(గెమ్మోవి మీ(ద మోపనియ్యవేర పల్లు
వెక్క॒సపు తమకాన విట్టి వీ(గేవు[11]

---

1. పలుమరు చేతుల(దుడువకు(డీ. 2. రెప్పల మఱ(గుల తొలకరి మెరు(గుల కన్నుల. 3. ముంగిటవేనెడి(జూపులు. 4. కరుణించెను దేవు(డు. 5. యీతనితో తగు కౌ(గిటి. 6. ని.రే.ళ్ళ. పండిననే. 7. వేయింతును. 8. సా.రే. గోరు నన్ను నంట. 9. ని.రే. వొళ్ళెల్ల. 10. పింతును. 11. వెడవీ(గేవు.

చిక్కతి వెక్కడికి విచ్చేనేవు నిన్ను నే
దక్కగొని మదన విద్యలనే చొక్కింతునా [1] ॥అంత॥

ఎక్కువ నామేని జవ్వాదిందరుఁ దెలిసేరంటా
మిక్కిలి నీ మేనితావి మెరయించేవు
చక్కని వేంకటగిరి స్వామి నన్నుఁ గూడితివి
గక్కన నాచూపు నీకుఁ గావలి వెట్టింతునా. [2] ॥అంత॥ 81

నాదరామక్రియ

ఏమొకొ చిగురుటధరమున [3] యెడనెడఁ గస్తురి నిండెను [4]
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదుగదా ॥పల్లవి॥

కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోఁచిన
చెలువంబిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువునఁ బ్రాణేశ్వరుపై నాఁటిన యాకొన చూపులు [5]
నిలువునఁ బెరుక్కఁగ నంటిన నెత్తురు గాదు గదా ॥ఏమొ॥

పడఁతికి చనుఁగవ మొఱుఁగులో [6] పైపైఁ బయ్యెద వెలుపల
కడు మించిన విధమేమో కనుఁగొనరే చెలులు
ఉడుగని వేడుకతోఁ [7] బ్రియుఁ డొత్తిన నఖ శశి రేఖలు
వెడలఁగ వేసవికాలపు వెన్నెల గాదు గదా ॥ఏమొ॥

ముద్దియ చెక్కుల కెలఁకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు [8] లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపుఁ జెమటల [9] అందము గాదు గదా. ॥ఏమొ॥ 82

---

1. క్కింతును. 2. ట్టింతును. 3. ని.రే. ౯౩. చిగురట అధరము. 4. నించిన. 5. శ్వరుమది నాటఁగఁ జూచిన చూ. 6. పడతుక చనుగవ మెరుఁగుల. 7. ప్రేమంబునఁ బ్రియు. 8. మెరుఁగులివే. 9. సా.రే. పతి కౌఁగిటి యధరా మృతముల అద్దిన సురతపు వేళల అందము.

శ్రీరాగం

చిమ్మకువే గోళ్ళంత జీరలయ్యాని
చిమ్ము(జెమటల [1]నిమ్ము(జిక్కించె నత(డు ॥పల్లవి॥

కులికి నవ్వకువే కొప్పు వీడీని బెట్టు
పులికి పడకువే వాళ్ళు నొచ్చీని ని
న్నెలయించి వలపుల నింతసేసె నత(డు ॥చిమ్మ॥

కన్నుల మొక్కకువే కాక రే(గీని నీ
వన్నెలు చూపకువే పడ చల్లీని
సన్నల(దిట్టకువే చలమెక్కీని నిన్ను
మన్ననలనే సిగ్గు మరపించె నత(డు ॥చిమ్మ॥

గుట్టున నడవవే కొంగు జారీని యింత
తట్టుపుణు(గే(టికే తల నొచ్చీని
గట్టిగ శ్రీ తిరువేంకటరాయ(డు నిన్ను(
బెట్టని చోట్ల(బెట్టి పెద్దసేసె నత(డు. ॥చిమ్మ॥ 83

ఆహిరి

[2]లంజకొ(డవౌదువురా
లంజకొ(డవౌదువు నీ లాగులెల్ల(గానవచ్చె
ముంజేత(బెట్టిన సొమ్ములకద్దమేలరా ॥పల్లవి॥

కొంకక యెవ్వతో కాని కోరి నీ బుజము మీ(ద
కంకణాల చేయి వేసి కొ(గిలించ(బోలును [3]
వంకలైన వొత్తులెల్ల వడి(గానవచ్చె నింక
బొంక నేమిటికిరా నీ బూమెలెల్ల(గంటిమి ॥లంజ॥

---

1. ని.రే. ఇవ. జెమ్మటల. 2. సా.రే. లో ఈ పాదములేదు. ని.రే.ర. ళలలో గలదు. 3. ని.రే. ళల బోలురా.

ఒద్దిక నెవ్వతో గాని వోరి నీ వురము మీఁద
నిద్దిరించఁ గంటమాల నీలములొ త్తినది
తిద్దిన జాణవుగాన తిరిగి తిరిగి మాతో
బద్దనేఁటికిరా నేఁ బచ్చినేయఁ జాలను ॥లంజ॥

వేడుక నెవ్వతో తిరువేంకటేశ్వర నిన్ను
కూడిన నీ మేనితావి కొల్లవట్టుకొన్నది
తోడనె నాకొఁగిటిలో దొరకొంటి వింక నిన్ను
నాడ నేమిటికిరా నాయలపెల్లఁ దీరెను. ॥లంజ॥ 84

15–వ రేకు. ఆహిరి

లేఁత మాయలు నీకు నింతేసి[1]
వూఁత సిగ్గులే[2] బూమిలో వారికి (?)
యీఁతవలపు చిత్తములోన నెవ్వరికైనఁ దెలుసునే[3] ॥పల్లవి॥

కొప్పునఁ జిన్ని కొనలు సాగ కురులు దురుమ నేఁటికే
కుప్పలు గాఁగఁ జెక్కులదాఁక కుంకుమ వూయనేఁటికే
ముప్పిరి గొనఁగ రెప్పల తుదల ముద్దులు గునియ నేఁటికే
విప్పక నెలవిఁబార నవ్వుచు వింతలు సేయనేఁటికే ॥లేఁత॥

గుబ్బల మించులు పయ్యెద వెడల కులికి నడవ నేఁటికే
గబ్బితనము చూపులోని కలికిలాగులేఁటికే
వొబ్బిడియైన చెలులలోన వొయ్యారములేఁటికే
అబ్బురపడఁగఁ జూచిన వారికాసలు సేయ నేఁటికే ॥లేఁత॥

కొండల తిమ్మనిఁ[4] జూచి లోలో కుతిల కుడువ నేఁటికే
కొండుక వయసు వారికింత గుట్టున నడవ నేఁటికే

---

1. ని. రే. ఉ, ఱళ. మాయలుకేల నీకింతేసి. 2. ని. రే. ఱళ. సిగ్గులు. 3. ని. రే. లోపల యవ్వరికిన్నియుఁ దెలుసునే. 4. ని. రే. ఉ. తిమ్మయ్య. ఱళ. తిమ్మయ.

యెండయు నీతయు నిపుడె కంటిమెమ్మెల౮ బొరల నేటికే
కొండంతమేలు నేసిన వారిని'కొడిమెలెన్న నేటికే. ॥లే౮త॥ 85

తెలు౮గు౮గాంబోది

చెట్ట వట్టేవేరా సన్ను౮ జెంచు దానిని[1]
పుట్టతేనెలారగించి పోకవుండేవా ॥పల్లవి॥

కుదురు గదలని నా గుబ్బలే చూచితి గాని
గదరు౮ బుణు౮గు కంపు గానవైతిగా[3]
చిదిమిన నెఱ౮గవు చేరేవు నా పొడగని
గుదికొన్న మరునమ్ము గుండె దా౮కెనా ॥చెట్ట॥

తోరంపు నామెఱు౮గుల తొడలే చూచితి గాని
జీరల నా చెమటమై చిత్తగించవా
కేరేవు నా పొడగని కిందుపడి నీవు నాకు
యీరాని చనవులెల్లా నియ్యనోపుదా ॥చెట్ట॥

పిక్కటిల్లు తేనెల నా పెదవే చూచితి గాని
చొక్కపు నా యెంగిలని చూడవైతిగా[4]
ఇక్కువ గర౮గి వేంకటేశ సన్ను౮ గూడితివి
వొక్కనిమిషమోరువ నోపవైతిగా. ॥చెట్ట॥ 86

శ్రీరాగం

తేనెయు నేయు[5] నంపేవు తీపుమాటల
కానీలే తేనెయు నేయు౮[6] గాదా నీయలుక ॥పల్లవి॥

కప్పురమే యంపేవు కటకటా అందుతోనే
అప్పుడైనా నిమ్మపండు నంపవైతివి

---

1. ని.రే. ౫౪. వారికి. 2. ని.రే. ౫౪. యీ, పుట్ట. 3. ని.రే. ౧౧౨, వైతివా.
4. వైతివా. 5. సా. రే. నెయ్యి. 6. నెయ్యి౮గా.

కప్పురగంధికి [1] నీకరుణ లేకుండుటే
కప్పురము నిమ్మపండుఁ గాదా నీయలుక ॥తేనె॥

సంపెంగనూనె యంపేవు సారెసారె నందుతోనె
అంపవైతి గన్నెరలు అప్పుడైనాను [2]
ఇంపులేని కోమలికి నేఁటికి సంపెంగనూనె
కంపులును గన్నెరలుఁ గాదా నీయలుక ॥తేనె॥

నేరేడుఁబండ్లే యంపేవు నెలఁతకు నందుతోనె
ఆరనియానవాలైనా సంపవైతివి
కోరి వేంకటేశ యింతిఁ గూడితిగాక లేకుంటే
నేరేడుఁబండ్లుఁ బాలును నేఁడేపో నీయలుక. ॥తేనె॥ 87

కన్నడగౌళ

ఏమనఁగలదిఁక గాలము యింతయు విపరీతములై
భామినిదేహము పరితాపంబున వేఁగెడిని ॥పల్లవి॥

కప్పురమియ్యని వీడెము గైకొననొల్లని కాంతకు
కప్పురమంటిన చోట్లే కడుఁగడుఁ బొక్కెడిని
పుప్పొడివెన్నెల పొళ్ళు (?) [3] పొలఁతికి వెన్నెల బాయిలు [4]
నిప్పులఁ దోఁగినయట్లే నిలువునఁ గాఁగెడిని ॥ఏమన॥

పానుపు పువ్వులఁ బరవక పవళింపని సతి పూవుల
పానుపు కన్నులఁ జూచినఁ బరవశమందెడిని
లేనగవొదవని మాటలు లేనిలతాంగికి నగవులు
కానుకవట్టిన [5] నొల్లక కన్నుల విసిగెడిని ॥ఏమన॥

కందర్పుని గురుఁడనఁగాఁ గలిగిన తిరువేంకటపతి
చందము చూపుల భామిని చనవున నొప్పెడిని

---

1. గంధికిని నీ. 2. అంపరాని గన్నెరలు నంపవైతివి. 3. ని.రే.ఐశ, రాశ. లోను 'పొళ్ళు' అనియే. 4. ని.రే. రాశ. బాయిలి. 5. ని. రే. ఐశ. గట్టిన.

ఇందు వదనకే దేవుఁడు యింపులఁగడు మన్నించిన
కందువ పొలయలుకలఁ దమకము వడి రేఁపెడిని. ॥ఏమన॥ 88

ముఖారి

ఆతఁడేపో చెలియా మాయాతఁడు
చేతనే పరము చూపి చెలువైన యాతఁడు ॥పల్లవి॥

కుప్పలుగాఁ గస్తూరియు కుంకుమయు మయినిండ
నప్పళించుకొని యున్న యాతఁడు
గొప్ప గొప్ప ముత్తేల[1] కుప్పె సవరపు పెద్ద
కొప్పుతోఁ జెలఁగీ నదెకో మా యాతఁడు ॥ఆత॥

మలయుఁ జెక్కుల నవ్వు మకర కుండలముల
అలర నిగ్గులె చల్లే యాతఁడు
బలువైన ముత్యాల పదకాల హారాల
వెలుఁగొందీ నదె చూడవే మా యాతఁడు ॥ఆత॥

సంకుఁ జక్రపుఁ జేతుల సందుల బాహుపురుల
అంకెలఁ బ్రభల మించే యాతఁడు
వెంకట నగము మీఁద విభవంపుఁ గౌఁగిలి నా
కుంకువగా నిచ్చె నదెకో మా యాతఁడు. ॥ఆత॥ 89

16వ రేకు. సాళంగం

వద్దు నాతో బొంక నిటువలె[2] నీకు నీ
సుద్దుల కాఁకల మంట సొద చొచ్చేరా ॥పల్లవి॥

కనలి నే సపరాధిఁ గాని కలికి నీ
కొనచూపులనే యలుగులఁ బారేనే
యెనసి యెవ్వతెకొ మోహింతువని నీ మోవి
మనసార నాలిక మడ్డువట్టేరా ॥వద్దు॥

---

1. ని. రే. ౧౪. ముత్యాల. 2. ని. రే. ౬౧. వలెనా నీకు.

మఱచి యెవ్వతెతో నే మాటాడనని నీ
చిఱునవ్వు నిప్పులు దోసిట ముంచేనే
తెఱలఁ గాఁగిన నీ దేహపు టుక్కుఁ గంబము
కఱతలిన్నియు నని కౌఁగిలించేరా ॥వద్దు॥

నెలఁత దక్కితినని నీ వీడెపు రసము
చలివాయ నిపుడు పోసము దాగేనే
కలసియు నన్ను వెంకటరాయ కపటాన
నలయించేవని నీపై నానవెట్టేరా. ॥వద్దు॥ 90

వరాళి

పన్నీరు చల్లెరా నీపై పలచనిదెవ్వతో
అన్నువయలపుతోడ నసలాయఁ[1] జెక్కులు ॥పల్లవి॥

కప్పురము చల్లె నీపై కలికి యదెవ్వతో
యిప్పుడె నీ వురమెల్ల నెఱ్ఱ వాయను
చెప్పరాని మురిపెంపు చేఁతలెల్ల నాకును
కప్పినఁ గప్పఁగరాని గతులాయ నిప్పుడు ॥పన్నీ॥

మృగనాభి చల్లె నీపై మెలుఁత యదెవ్వతో
తెగువ నీ మోమెల్ల తెల్లనాయను
నగవు మేలము గాదు నమ్మరా నా పలుకు
సగమాయ నిప్పుడే యీ చక్కని నీ దేహము ॥పన్నీ॥

కుంకుమ చల్లెర నీపై కోమలి యదెవ్వతో
సంకె దేరి నీమేనెల్లా చల్లనాయను
వెంకట విభుఁడ నీకు వెచ్చనైతిఁ[1] జెప్పరా
వుంకువగా నాకు నబ్బె ఉదుటు నీ చేఁతలు. ॥పన్నీ॥ 91

---

1. ని. రే. ళఁ. ఆసలాయ. 2. వెచ్చనైతి.

ఆహిరి

కుందణంపుమై గొల్లెత తా
నెందును బుట్టని యేతరి జాతి ॥పల్లవి॥

కప్పులు దేరేటి కస్తురి చంకల
కొప్పెర గుబ్బల గొల్లెత
చప్పుడు మట్టెల చల్లలమ్మెడిని
అప్పని ముందట హస్తిణీజాతి ॥కుంద॥

దుంప వెంట్రుకల దొడ్డతురుముగల
గుంపెన నడపుల గొల్లెత
జంపుల నటనల జల్లలమ్మెడిని
చెంపల చెమటల చిత్తిణీ జాతి ॥కుంద॥

వీపున నఖములు వెడవెడ నాటిన
కోపపు జూపుల గొల్లెత
చాపున జట్టిగ జల్లలమ్మెడిని
చాపేటి యెలుగున శంకిణీజాతి ॥కుంద॥

గారవమున వెంకటపతి కౌగిట
కూరిమి బాయని గొల్లెత
సారెకు నతనితో చల్లలమ్మెడిని
భారపుటలపుల పద్మిణీ జాతి. ॥కుంద॥ 92

ముఖారి[1]

సతి గర్వమిది నీ తేజము గాదా
అతివ ప్రేమముతోడ నాదరించవయ్యా ॥పల్లవి॥

కనకపు జమ్మిళిగలు మెట్టియల జ
వ్వని గర్వమున నిట్టె వచ్చి వచ్చి

---

1. ని. రే. 3౬. భైరవి.

వెనక వెనకకె[1] పోయీ వెఱచి దేవరఁగని
కనకపంచలము గక్కున సంపవయ్యా ॥సతి॥

అడప తొయ్యలి తన[2] కాకు మడచియ్యఁగా[3]
నడపుల[4] మురిపేన నవ్వుచు వచ్చి
అడరి నీ పొడగని[5] ఆకదే తనకుఁ దానె
మడుచుకొనెడి నీవె మడివియ్యవయ్యా ॥సతి॥

కొప్పున సంపంగిరేకులు గానరాఁ జెరిగి
కప్పుచు నెరుల నిన్నుఁ గని కలికి
యెప్పుడునుఁ దిరువేంకటేశుఁడ నీ వెఱపెల్ల
చెప్పరాని తమకమే చిత్తగించవయ్యా. ॥సతి॥ 93

భైరవి

గోళ్ళు మీటుచునుండెఁ గొన్నాళ్ళు గొల్ల
వీళ్ళ పాలారగించె వీఁడు కొన్నాళ్ళు ॥పల్లవి॥

కోడెకాఁడై తిరిగెఁ గొన్నాళ్ళు తాఁ
గోడెల నావులఁ గాచెఁ గొన్నాళ్ళు
కోడెల వల్లెతాడై గొల్లెతలా తాఁ
గూడి పైకొనసనుండెఁ గోరి కొన్నాళ్ళు ॥గోళ్ళు॥

గుజ్జు రూపము ధరించెఁ గొన్నాళ్ళు (తా?)
గుజ్జనగూళ్ళారగించెఁ గొన్నాళ్ళు
గుజ్జువాలకిఁ దగిలెఁ గొన్నాళ్ళు తా
బొజ్జనె లోకము నించె పొందుగఁ గొన్నాళ్ళు ॥గోళ్ళు॥

కొండ గొడగుగాఁ బట్టెఁ గొన్నాళ్ళు తాఁ
గొండముచ్చుల నేలెఁ[6] గొన్నాళ్ళు

---

1. ని.రే. ౩౬, ౩౯, ౬౫. వెన వెనకకె. 2. ని.రే. ౩౬. తన్నకాకు. 3. య్యగాను.
4. నడపుల్ల. 5. అడరుచు నినుఁ గన్ని. 6. ని.రే. ౧౫. లనేయేలె.

కొండల కోనేటి వాఁడై కోరికలా తాఁ
గొండుక చేఁతలు దొరకొనియెఁ గొన్నాళ్ళు. ॥గోళ్ళు॥ 94

ముఖారి

దొరకెఁగా పూజ కందువపూజ నీ
విరహపు తనుతావి విరవాదిపూజ ॥పల్లవి॥

కలికి నీ కనుచూపు కలువరేకులపూజ
లలన నీ సగవు మొల్లల[1] పూజ
తలపోఁత చింత చిత్తపుఁ గమలపు పూజ
చలివేఁడి వూర్పు నీ సంపంగి పూజ ॥దొరకె॥

కనలుఁ జెక్కుఁనఁ జేయి కరవల్లవపు పూజ
తనుపులకలు జాజిననలపూజ
తనరు నీ వలులు దొంతరపూవుల పూజ
మొనయుఁ జెమట మల్లెమొగ్గల పూజ ॥దొరకె॥

చెనకు నీగోళ్ళే చిఱుగేదగుల పూజ[2]
గునియు గుబ్బలు పూవుగుత్తుల పూజ
ఘనతమైఁ గూడి వేంకటపతి మోము సోఁ
కిన నీదుమోవి మంకెనపూవు[3] పూజ. ॥దొరకె॥ 95

17వ రేకు.

ముఖారి

పసులు గాచేటి కోల పసవుఁజేల
పొసఁగ నీకింతయేల బుద్ధుల గోల ॥పల్లవి॥

కట్టిన చిక్కుపు బుత్తి కచ్చకాయల తిత్తి
చుట్టిన పించెపుఁబాగ చుంగుల సోగ
ఇట్టి సింగారము నేయ నింత నీకుఁ బ్రియమాయ
వెట్టి నీచేఁతల మాయ విట్టలరాయ ॥పసులు॥

---

1. ని.రే. ఓ.ఐ. మల్లెల. 2. సా.రే. చిగురు గేదఁగి పూజ. 3. ని.రే. ఓ.ఐ. పూవులపూజ.

పేయల(బిలుచుకూ(త పిల్ల(గోవి బలుమో(త
నేయరాని గొల్లెతల సిగ్గులచే(త
ఆయెడల(దలపో(త యమున లోపలి యూ(త
వేయరాని మోపులాయ విట్టలరాయ ॥పసులు॥

కొంకులేని పొలయాట కూరిములలో తేట
అంకెల బాలులతోడి యాట పాట
పొంకపు తుత్తురు కొమ్మ పొలుపైన నీ సొమ్మ
వెంకటనగము చాయ విట్టలరాయ. ॥పసులు॥ 96

భైరవి

ఉగ్గు వెట్టరే వోయమ్మా చె[1]
య్యొగ్గినిదె శిశువోయమ్మా ॥పల్లవి॥

కడుపులోని లోకమ్ములు గదలీ
నొడలూ(చకురే వోయమ్మా
తొడికెడి సరుగను(దొల(గ(దీయరే
వుడికెడి పాలివి[3] వోయమ్మా ॥ఉగ్గు॥

చప్పలు వట్టుక సన్నపుబాలుని
నుప్పరమె త్తకురో యమ్మా
ఆప్పుడె సకలము నదిమీ నోరనె[4]
వొప్పదు తియ్యరె వోయమ్మా ॥ఉగ్గు॥

తొయ్యలులిటు చేతుల నల(గించక
వుయ్యల నిడరే వోయమ్మా
కొయ్య మాటలను కొండల తిమ్మని[5]
నొయ్యన తిట్టకురోరమ్మా. ॥ఉగ్గు॥ 97

---

1. ని. రే. ళ(. యేయెడ(జూచిన నీ యమున. 2. ని. రే. ళ(. చెయి వొగ్గి.
3. ళ(. పాలిదె. 4. నోరను. 5. తిమ్మయ.

దేసాళం

కొలనిదోఁపరికి గొబ్బిళ్ళో యదు
కులము స్వామికిని గొబ్బిళ్ళో ॥పల్లవి॥

కొండ గొడుగుగా గోవులఁ గాచిన
కొండుక శిశువుకు గొబ్బిళ్ళో
దుండగంపు దైత్యులకెల్లమ తల
గుండు గండనికి గొబ్బిళ్ళో ॥కొలని॥

పాపవిధుల శిశుపాలుని తిట్ల
కోపగానికిని గొబ్బిళ్ళో
యేపునఁ గంసుని యిడుములఁ బెట్టిన
గోపబాలునికి గొబ్బిళ్ళో ॥కొలని॥

దండి వెరులను తఱిమిన దనుజుల
గుండె దిగులునకు గొబ్బిళ్ళో
వెండిఁ బైఁడియగు వెంకటగిరిపై
కొండలయ్యకును గొబ్బిళ్ళో. ॥కొలని॥ 98

కాంభోది

తమ్ములాల అన్నలాల తల్లులాల నే
నెమ్మనపు హరిఁ బాసి నిలువలేనిఁకను ॥పల్లవి॥

కొమ్మలాల మరుకోట కొమ్మలాల వో
యమ్మలాల తొలరె నా యక్కలాల
తమ్మిరేకుఁ గన్నుల యాతనిఁ బాసినే
నుమ్మల నొమ్మలచేత నుండలేనిఁకను ॥తమ్ము॥

చెలులాల కలికి తొయ్యలులాల వో
యెల జివ్వనముల మోహినులాల

చెలువంపు హరిఁ దలఁచిన నాకు నే (?)
నులుకుఁగన్నిరాఁపకుండలే నిఁకను ॥తమ్మ॥

బోఁటులాల జవ్వనపు మేఁటులాల వో
గాఁటపుఁ దురుముల చీఁకటులాల
వాఁటమైన వేంకటేశ్వరుఁ బాసి నే
నాఁటదాననై జన్మమందలేనిఁకను. ॥తమ్మ॥ 99

పాడి

ఏఁటికిఁ జేరీనేమితఁడు
నాఁటించి రతి నన్నేలె ॥పల్లవి॥

కన్నుల మొక్కిఁ గానుకలంపీ
నెన్నటికెన్నఁడిదేమితఁడు
నిన్నట నుండియు నెయ్యమె పెంచీ
నన్నేలీతఁడు నవ్వీనే ॥ఏఁటి॥

పువ్వుల వేసీఁ బొంచుక లాసీ
నెవ్వరికెవ్వరిదేమితఁడు
చవ్వుల నున్నాఁ డాపము రేఁచీ
రవ్వలనే కడు రాసీనే ॥ఏఁటి॥

కంపులె పూసీఁ గౌఁగిట మూసీ
నింపులు నేసీనేమితఁడు
చెంపల చెమటుల శ్రీవేంకటేశుఁడు
అంపరాని విభుఁడాయఁ గదే. ॥ఏఁటి॥ 100

శ్రీరాగం

సామాన్యమా వలపు సతులుఁ బతులనుభవన
[1] లేమరినఁ బ్రాణంబులేరీతి నుండు ॥పల్లవి॥

---

1. ని. శే. ఆఁ. వన. యామరిన.

కలికి చూపుల మనసు గరఁగకెటువలె నుండు
అలయింతలను దేహమలయకేలుండు
బులుపుఁ బిలుపుల మేను పులకించకేలుండు
మొలకనగవుల యూ (నా?) స మొలవకేలుండు ॥సామా॥

పచ్చిచూపులు[1] కాఁడి పారకెటువలెనుండు
వెచ్చనూర్పులు[2] మనసు వేఁచకేలుండు
మచ్చికల హృదయంబు మరులు గొనకేలుండు
అచ్చలంబునఁ గాఁకలలమకేలుండు ॥సామా॥

వంటమాటలఁ గూర్మి దగులకెటువలెనుండు
నంటుననను మోహంబు నాఁటకేలుండు
గొంటుఁజేఁతల (లు?) మనసు కొల్లగొనకేలుండు
రెంటలను విరహాగ్ని రేఁచకేలుండు ॥సామా॥

కింకలను దమకంబు కెరలకెటువలె నుండు
జంకెనలఁ బ్రేమ కొనసాఁగకేలుండు
వెంకటవిభుఁనిఁ గలసి[3] వెడయలుక యేలుండు
పంకజానన వానిఁ బాసియేలుండు. ॥సామా॥ 101

18-వ రేకు. మంగళకౌశిక

నేనేలెవ్వరునేల నీకింక లో
లోనె వలపు లోఁచీఁ బోవయ్యా ॥పల్లవి॥

కలువరేకులు నీకుఁ గానుక యిచ్చినదట
చెలఁగి నీవెందో విచ్చేయఁగాను
అలమి కన్నులనె నీ వందుకొంటివని యాకె
పిలిచీనంటాఁ బిలిచేరు పోవయ్యా ॥నేనే॥

---

1. పులకాఁడి. 2. నూర్పుల. 3. సా. రే. వెంకటాద్రివిభుఁగాంచి వెడ.

చిగురుఁదేనెలు నీపై చిలికించినదట
నగవు నీ వెందో నగఁగాను
జిగిగా నీ వవుడే చేకొంటివంటా నాపె
నొగిలీసంటా నొగిలేరు పోవయ్యా ॥నేనే॥

మోవిపండు నీకు మోవినిచ్చినదఁట (?)
మావికింద నీవు మలయఁగాను
శ్రీవేంకటేశ యిచ్చితివి కౌగిలి నాకు
నీ వెందు పలచినా నేనే పోవయ్యా. ॥నేనే॥ 102

శ్రీరాగం

గొల్లెతలకేలరా గోవజవ్వాది నీకు
చెల్లుఁగాక యెటువలెఁ జేసినా నన్ను (ను?) ॥పల్లవి॥

కట్టినది అంచులతొగరుఁ జీర సందిఁ
బెట్టినది మొలవంక పెద్దగాజు
మెట్టిన (ది?) కంచుమ ట్టెల మించుమోఁత చేతఁ
బట్టినది చల్లచాడె పట్టకురా నన్నును ॥గొల్లెత॥

మాసినది తురుము చెమరుకంపు నే
వేసినది వెండికుప్పె వెంట్రుకదండ
వోసికొట్లు గొట్టి కంచుటుంగరాల చేయి
తీసేవు నీ చెల్లెతోడు తియ్యకురా నన్నును ॥గొల్లెత॥

ముంచినవి చెమటలు మోమునిండ కడు
వంచినది చూడరా నావాలుఁజూపు
యెంచనేల నన్నునిట్టి యేలితివి వోరి
చెంచెతల లంజకాఁద శ్రీవేంకటేశుఁడా. ॥గొల్లెత॥ 103

పాడి

ఏతులే నెరప వచ్చినెవ్వఁడే వీఁడు తన
రాతిగుండెతోడ నన్ను రమ్మనీవే చెలియా ॥పల్లవి॥

కదిమిన చూపులకుఁ గన్నుల నవ్వుచు నా
యెదురయి నిలుచున్నాఁడెవ్వఁడే వీఁడు
ఉదుటు మీరి తిరిగీ నొడిగి వీవిమదము
సదనేసి వడి నణఁచఁగదె వోచెలియా ॥ఏతు॥

చేరువనె నిలుచుండి చెలితో నవ్వఁగను
యీరసములే యాడీ నెవ్వఁడే వీఁడు
వారించకిటువంటివానిఁ బట్టి కొనగోరఁ
జీరుగా నొడలెల్లఁ జించఁగదె చెలియా ॥ఏతు॥

చెంతనుండి నన్ను వేసీ సేమంతిపూవులనే
యెంత చెప్పినా మానఁడెవ్వఁడే వీఁడు
ఇంతటి యీ తిరువేంకటేశుఁడిదె నన్నుఁ గూడి
పంతము నెరపి పోయీఁ బట్టుకొనవే చెలియా. ॥ఏతు॥ 104

లలిత

నిక్కమటే యీ[1] మాట నిజమనేవు
నిక్కముగాక బొంకనేర్తుమా బాలుఁడా ॥పల్లవి॥

కంటివటే వెన్న దియ్యఁగా గొల్లెతా ని
న్నంటిమా మా వెన్న వోయనంటిమి గాక
ఇంటికి నే వచ్చితినటే గొల్లెతా మా
యింటికిఁక నీకు రానేలయ్య బాలుఁడా ॥నిక్క॥

ఏలే మాకుఁ బాలు లేవటే గొల్లెతా నీకు
నేలలేవు మమ్మునిట్టి యేఁచేవు గాక

---

1. ని. రే. ఒ. నీమాట.

పాల నేఁబండుట దలంపవే గొల్లెతా ఆ
పాలు నీకునేల మా పాలేకాక బాలుఁడా ॥నిక్క॥

కల్లలాడ దొరకొంటిగా గొల్లెతా యేల
పల్లదాలు వేంకటాద్రిపై బాలుఁడా
చెల్లుఁబో ననొల్లవపే చిన్నిగొల్లెతా నీకు
జెల్లునిట్టి యేమైనఁ జేయవయ్య బాలుఁడా. ॥నిక్క॥ 105

పాడి

అప్పటిని చెక్కి నొక్కేవందుకా యిది
యెప్పుడో కూడితిరి మీరిందుకా యిది ॥పల్లవి॥

కుందనపు బొమ్మవలెఁ గోపగించుకొని లాఁగా
నందలానఁ బెట్టుకొంటివందుకా యిది
ఱండెపు ముత్తెపుఁబేరు నందులదండల నిట్టే
యిందమంటానింతికిచ్చితిందుకా యిది ॥అప్ప॥

దీకొని కోమలి నిన్నుఁ దిట్టుచు దగ్గరి లాఁగా
ఆకు మడిచియ్యఁ జూచేవందుకా యిది
మీకు మీకే ముందటాడి మీరుమీరే మీలోన
యేకమై కూడితిరి మీరిందుకా యిది ॥అప్ప॥

ముద్దులమోముల మీ మీ మోవులపై చేఁతల్లె
నద్దములోపలఁ జూచేరందుకా యిది
తిదుకొంటిరి రతులు[1] తిరువేంకటేశ మీ
యిద్దరికి నింపులాయ నిందుకా యిది. ॥అప్ప॥ 106

పాడి

చక్కని తల్లికి చాఁగుబళా తన
చక్కెరమోవికి చాఁగుబళా ॥పల్లవి॥

---

1. వి. శే. ఱు. కొంటిరలపులు.

కులకేటి మురిపెపుఁ గుమ్మరింపుఁ దన
సఖపుఁ జూపులకు చాఁగుబళా
పలుకుల సొలపులఁ బతితోఁ గసరెడి [1]
చలముల యలుకకు చాఁగుబళా ॥చక్క-ని॥

కిన్నెరతోఁ బతి [2] కెలన నిలుచుఁ దన
చన్నుమెఱుఁగులకు చాఁగుబళా
ఉన్నతిఁ బతిపైనొరగి నిలుచుఁదన
సన్నపు నడిమికి చాఁగుబళా ॥చక్క-ని॥

జండెపు ముత్యపు సరులహారముల
చందనగంధికి చాఁగుబళా
విందయి వెంకటవిభుఁ బెనఁచిన తన
సందిదండలకు చాఁగుబళా. ॥చక్క-ని॥ 107

20-వ రేకు. [3] శంకరాభరణం

పోదిగా [4] నేఁడతనికే పొలిఁతి మానము గావ
నేదదేరఁ జెమటలు చిలికించెఁ జూడరే ॥పల్లవి॥

కుంతలపు నెరుల చిక్కుల చీఁకటులఁ జిక్కు-
యింతలోనే ముఖచంద్రుఁడింతికి నేఁడు
చెంత వాయఁ బతివచ్చి జిగిచన్నుఁగొండలపై
వింత చందురుల దండు విడియించెఁ జూడరే ॥పోది॥

ఈతల నిట్టూరుపుల యెండమావులనె వాడె [5]
తేఁతమోవి చిగురు యీ లేమకు నేఁడు
పూఁతగాఁ దెచ్చి చెలియ పులకలవెల్లి నించె
మేఁతలాడి [6] రమణుఁడీ మెలుఁతమ్మెఁ జూడరే ॥పోది॥

---

1. ని. రే. ౨౩. గొసరెడి. 2. కిన్నెరపతిలో కెలన. 3. ౧౯-వ రేకు నష్టమైన వానిలో నొకటి. 4. ని. రే. ౩౯. పోదుగా. 5. నాఁడె. 6. మేఁతలాఁడి (డి ?).

పుట్టుబోగి సిగ్గుల చూపుల పూవుఁదీగెలపై
పిట్టపిడుగాయ సతిప్రేమము నేఁడు
గట్టిగ వేంకటపతి కౌఁగిటనలమి కొమ్మ
దిట్టఁజేసి భయమెల్ల దిగఁదోసెఁ జూడరే. ॥పో ది॥ 108

నారణి[1]

ఏమి నేయఁగవచ్చు నేకాలమేత్రోప
ఆమీఁది దైవగతులటుగాక పోదు. ॥పల్లవి॥

కనుమాయ నెన్నడిమికరవుననె లలితాంగి
పనువుచునుఁ గుచగిరుల పాలాయను
కనలి లోలోని దొంగలచేతఁ బోటువడి
వొనరఁ గట్టినచీరయును శిథిలమాయ ॥ఏమి॥

పెడమురలి నునుఁదురుము పెదచీఁకటినె చెలియ
బడలి వదనము వంచఁ బాలాయను
వెడఁదకన్నుల చూపువేడుకల వగలెల్లఁ
దడవి హితవైన చిత్తంబు నెరవాయ[2] ॥ఏమి॥

అరుదైన పరవశంబను అడవిలోఁ దగిలి
పరిమళపుఁ జెమట నది[3] పాలాయను
యిరవైన తిరువేంకటేశుకౌఁగిటఁ గూడి
కురులు సవరించ సిగ్గులునుఁ బగలాయ. ॥ఏమి॥ 109

శ్రీరాగం

అంతకంతకు గాలినణఁగునా యనలంబు
కాంత నిట్టూర్పులాఁకలి చెరిచెఁగాక ॥పల్లవి॥

---

1. ని. శే. ౩౭. నారాయణీ. 2. త్తంబుఁ బగలాయ. 3. నచిచెమట.

కలువలూరక నీటఁ గందునా యెండైనఁ
జెలియకన్నీరిట్లఁ జేసెఁ గాక
జలజంబుపై వేఁడి చల్లునా రవి యిట్ల
నలఁచి మదనాగ్ని వదనము నొంచెఁ గాక ॥అంత॥

విరులకునుఁ దుమ్మిదలు వెరచునా యెండైన
మరుబాణముల నెరులు మలఁగెఁగాక
వరుస మంచునఁ దీగె వాడునా యెండైన
అరిది చెమటలనె దేహము నొగిలెఁ గాక ॥అంత॥

కుముదహితుఁడెండైనఁ గూడునా జక్కవల
కొమరె గుబ్బలమీఁదఁ గూడెఁ గాక
తిమిరంబు తిమిరమునఁ దెమలునా యెండైన
రమణి వేంకటవిభుని రతిమఱపుగాక. ॥అంత॥ 110

ముఖారి

ఆఁపలేక నిను దూరేనంతె కాక
యేఁపుచుఁ గూడేటి[1] పొందులేలయ్య విభుఁడా ॥పల్లవి॥

కోపగించుకొన్నచోట కూరిమితో వినయమే
చూపిన నామాట నీకు సొగసీనఁజే
యేపు రేఁగి నికుఁ బ్రియమెక్కడనో వుండఁగాను
తాపమయ్యే పొందు నీకుఁ దగదయ్య విభుఁడా ॥ఆఁప॥

నేరములెన్నఁగ నేను నిజములు వలికిన
వైరములే యౌఁగాక వలపౌనఁటే
యీరుదీయఁ బేను వచ్చినిఁకనేల మాటలు నీ
వారము మమ్మిఁక దడవకుమయ్య విభుఁడా ॥ఆఁప॥

---

1. ని. శే. ఴఀ. గూడెడి.

ననిచి కూడినవారు నమ్మక [1] ప్రియునిమీఁద
కసలి యాడినమాట కసరొనఁబే
ఘనుఁడవు తిరువేంకటరాయ మనలోని
కినుకలన్నియు నిట్టె గెలుపయ్య విభుఁడా. ॥ఆఁప॥ 111

కాందోది

అతివ జవ్వనము రాయలకుఁ బెట్టిన కోట
పతి మదనసుఖరాజ్యభారంబు నిలుప ॥పల్లవి॥

కాంతకనుచూపు మేఘుంబులోపలి మెఱుఁగు
కాంతుని మనంబు [2] చీఁకటి వాపను
ఇంతి చక్కనివదన మించుబింబము విభుని
వంత కనుదోయి కలువలఁ జొక్కఁజేయ ॥అతివ॥

అలివేణిధమ్మిల్లమంధకారపు భూమి
కలికి రమణునకు నేకతమొసఁగను
పొలఁతికి [3] బాహువులు పూవుఁదీగెల కొనలు
పొలసి ప్రాణేశు వలపుల లతలఁ బెనచ ॥అతివ॥

పంకజాననరూపు బంగారులో నిగ్గు
వేంకటేశ్వరు సిరులు వెదచల్లఁగా
చింకచూపుల చెలియచేఁత మదనునిచేఁత
యింకా నతనినె [4] మోహించఁ జేయఁగను. ॥అతివ॥ 112

నాదరామక్రియ [5]

ఏమి నేయుదునమ్మ యిన్నియును నిటుగూడె [6]
తామసపుఁ బ్రేమ వేదనఁ బాయనీదు ॥పల్లవి॥

---

1. నమ్మికప్రియు. 2. సా. రే. మనసు. 3. ని. రే. ఱ. పొలఁతికి. 4. ఇంకా నతనిమో. 5. తా. వెం; తం. ప్ర. కాంబోది - జంపెతాళము. 6. తా. వేం. నాతామస.

కినిసి నే సొలసి పలికెద నంటినా యతని
నెనయుఁదడఁబాటు నోర్వ త్తనీదు
చెనకి యలపార[1] జూచెద నంటినా యతని
కనుఁగవ జలంబు నరుగనఁ జూడనీదు. ॥ఏమి॥

కెందుపడి కదిసి మ్రొక్కెద నంటినా యతని
యంది (నంది?) పరవశము[2] చేయూడ నీదు
డెందంబు మఱచి యుండెద నంటినా యతనిఁ
జెందిన తలఁపు మఱచియు మఱవనీదు ॥ఏమి॥

తిరువేంకటేశుఁ బొందితినంటినా[3] యతని
దొరతనము నాగరిమ దోఁచనీదు
సిరిదొలఁకు రతుల నలసితి[4] నంటినా యతని
సరసంబు వేడుకలఁ జూలించనీదు. ॥ఏమి॥ 113

21-వ రేకు. కాంబోది - రచ్చతాళం

తవ మాం ద్రష్టుం దయా స్తివా
[5]త్రివిధైర్భునాని తే నామాని ॥పల్లవి॥

కరరమణీ కంకణైర్భునకుచ
గిరా[6] స్థాపిత కిన్నరియం[7]
సరసం మ్లేచ్ఛరచనాని త్వయి[8]
స్థిరా నదయతి తే నామాని ॥తవ॥

కలవర కంపిత కంఠవిలసనం
కిలకిలమేళన కిన్నరియం
లలనా కావా లంఘితవాద్యం
తిలకయతి తదా తే నామాని ॥తవ॥

---

1. తా. వే. యెలవార. 2. తం. ప్ర. అందినా పరవశత. 3. తం. ప్ర; తా. వేం. గలసెద నంటినా. 4. నలసెద నంటి. 6. ని. శే. ఈ. త్రివిధైర్భునా. 6. గిరియో. 7. కిన్నెరియాం. 8. త్వేసుసిరా.

నిరత మూర్ఛనా నిబిడతాళరవ [1]
గిరాయోజిత కిన్నరియం
తరుణీ రణయతి తదా సమీపే
తిరువేంకటవర తే నామాని. ॥తవ॥ [2] 114

వరాళి

సొంపుల నీ వదనపు సోమశిల కనుమ
యింపులెల్ల జేకొనఁగ నిల్లు నీపతికి ॥పల్లవి॥

కలికి నీపిఱుఁదనే గద్దెతాతికనుమ
మొలనూళ్ళలతలనే ముంచుకొన్నది
కలయఁ బోకముడినే కట్లువడ్డది
అలరువిలుతుదాడికడ్డము నీ పతికి ॥సొంపు॥

ఇదివో నీ కెమ్మోవి యెఱ్ఱశిల కనుమ
కదిసి లేఁజిగురులఁ గప్పుకొన్నది
వదలకింతకుఁ దలవాకిలై నది
మదనుని బారికి మాఁటువో నీ పతికి ॥సొంపు॥

కాంత నీ చిత్తమే దొంగలసాని కనుమ
యింతటి వేంకటపతికిరవై నది
పంతపు నీ గుబ్బలే గుబ్బలికొండకనుమ
మంతనాల కనుమాయ మగువ నీ పతికి. ॥సొంపు॥ 115

కన్నడగౌళ - అటతాళం

తురుము నీవియు జార తొయ్యలి వెరఁగు
సిరులఁ బరవశము నేసితిగా నీవు ॥పల్లవి॥

---

1. రవంగిరా. 2. ఈ సంకీర్తన అనన్వితము దురాన్వయముగా ముద్రింపఁ బడినది.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA & P.R.I
Acc.

కొమ్మమోవి నీకు(ఁ బిల్లగోవిగా(ఁగ నిడుకొని
కుమ్మరించు(ఁగుత్తుక[1]లో(ఁ గులుకుచును
తమ్మలపు రసము చిత్తడిగా[2](ఁ గురియుచు
చిమ్మిరే(ఁగ రాగము నించితివిగా నీవు ॥తురుము॥

పడ(ఁతిగుబ్బలు నీకు(ఁ బాంచజన్యములుగా
కడివోని మొనలోలి(ఁ గదియ[3] నొత్తి
తడయక మదనయుద్ధము గెలిచితినంటా
వొడలి చెమటలార[4] నూదితిగా నీవు ॥తురుము॥

వెల(ఁదివీ(ఁపిది నీకు వీణె వొళవుగా[5]
ములువా(ఁడి కొనగోళ్ళ మో(ఁపి మో(ఁపి
కలసి కొ(ఁగిటను వెంకటగిరి విభు(ఁడ[6] నీ
మెలుపు(ఁగళల తంత్రి మీ(ఁటితిగా నీవు. ॥తురుము॥ 116

కన్నడగౌళ[7]

రమణి సురటిగా(ఁ జెర(ఁగు వీచీని
చెమరించెనంటా(ఁ జెలి దూరీని ॥పల్లవి॥

కలగంటినంటా కాటుకకసుల నీరు
వొలక(ఁగా మలగు[8] పై నుసురనీని
తల నొచ్చినంటా దంతపుటోవరిలోన
పలుకదు పిలిచినా(ఁ బవ్వళించీని ॥రమణి॥

తొల(ఁగితినంటా తూ(ఁగుమంచముమీ(ఁద
నెలవినవ్వులతోడ శిరసూ(ఁచీని
అలసితినంటా నలరు(ఁబానుపు(ఁమీద
పులకలమేనితో(ఁ బొరలెడిని (లాడీని ?) ॥రమణి॥

---

1. ని. రే. ౯౭. గులుకులను. 2. బిత్తరముగా. 3. గమియ. 4. టజార.
5. పిడె.....గా(ఁగ. 6. కటగిరీంద్రు(ఁడ. 7. ని. రే. ౧౧౦. తెగదమ్మటతాళం. 8. గుమలు.

సొరిగితినంటా సురతపరవశాన
సరవిరి కనురెప్పలల్లాడించీని
తిరమాయనంటా(దిరువేంకటేశ్వరు(
దరుణి గలసి యింకా(దమకించీని. ॥రమణి॥ 117

ఆహిరి

చెంగటనే చెలువంపు(జీ(కటి ద్రవ్వ(గను
ముంగిట నిధానమబ్బె మొక్కు-దు(గాకి(కను ॥పల్లవి॥

కొండుకవయసు కొమ్మగుబ్బలపై([1]బ్రేమపు
బెండద్రా(కి పులకలనెన్ను వెళ్ళ(గా
బెండుపడి కైవాలె(బెనుదురుమి(కనేమి
పండె(గోసుకొందుగాక పనులే(టికి(కను ॥చెంగ॥

చక్కని జవ్వని కన్ను(జాయల పాదరసము
పుక్కి-టి వెచ్చని వూరుపుల సూద(గా
గక్క-న బంగారాయ కడలేని కోరికలు
దక్కి(దీసుకొందుగాక తడవేల యి(కను ॥చెంగ॥

పల్లదపు(జెమటల పాలజలనిధి దచ్చి
వెల్లిగొన సిరులెల్ల వేంకటేశుఁడా
పల్లవాధరిచనవు పచ్చిదేర వేడుకెల్ల
కొల్ల చేకొందువుగాక కొంకనే(టికి(కను. ॥చెంగ॥ 118

ముఖారి

ఏలే దగ్గర నియ్యవిట్టె నన్ను
తూలపుచ్చి మరుబారి(దోయ దొరకొంటివి ॥పల్లవి॥

కాలు దా(కీ మొక్కే-మయ్యా గబ్బిననేవు [2]గనక
యేల దగ్గర విచ్చేనేవిట్టె నన్ను

---

1. ని. శే. ౨౨. గుబ్బపై. 2. ని. శే. ౧౩. గబ్బవనేవు.

వాలుఁగన్నుల రెప్పలు వంచి వంచి మొక్కేవు
చాలదటే నన్ననిచ్చె చంపనెత్తుక్కొంటివి ॥ఏలే॥

తమ్మరసము వడీని [1]తలవయ్య నీ మీఁద
యెమ్మెలకడ్డము [2]వచ్చేవు యేఁటికే [3]నీవు
వమ్మొదొలి [4]మాటలనె (?) వాఁడివసులనె నన్ను
కుమ్మచుఁ బ్రాణమునిచ్చె కొనదొరకొంటివి ॥ఏలే॥

గుబ్బలచెమట దాఁకిఁ [5]గోవగించేవు గనక
అబ్బురంపుఁ దిరువేంకటాధీశుఁడా [6]
జొబ్బిలు నా చెమటల సోనల నించక యట్టే [7]
బొబ్బలుగా నామేనెల్లాఁ బొక్కించ దొరకొంటివి. ॥ఏలే॥ 119

22-వ రేకు. పళవంజరం

ఏమిటికిఁ జింత యిదె నీకు
ప్రేమపుఁ బెండ్లి బెరసెఁగా నీకు ॥పల్లవి॥

కలికి నీ చూపుల కలువదండలు దెచ్చి
తలఁకకాతనిమెడఁ దగులవేసి
మొలక నగవుల నీ ముత్యపుసేసలు చల్లి
తొలఁగని పెండ్లి దొరకెఁ గా నీకు ॥ఏమి॥

చనవుఁ గూరిముల కొసరులను గరమిడి
ఘనమైన కాఁకలఁ గాలుదొక్కి
పనివడి వెన్నెల పాలకూడు గుడిచి
తనివోని పెండ్లి దగిలెఁగా నీకు ॥ఏమి॥

తరుణీ నీ హృదయపుఁ దమ్మిపరపుతోడ
నిరవైన సిరులతో నిల్లు నించి

---

1. వడిసీఁదల. 2. కడ్డాలు. 3. వచ్చేవేఁటికి. 4. దొని. 5. దాఁకికో.
6. టాద్రీశుడా. 7. జొబ్బిలిన నీ చెమటల సోనల నించక కదే.

తిరువేంకటగిరి దేవునితోఁగూడి
సరసపుఁ బెండ్లి జరగెఁ గా నీకు. ॥ఏమి॥ 120

కాంభోధి

చెంపల యేరు [1] ముండ్ల చెంచువారము నీకు
నింపుగాని [2] మా పొందులేలయ్యా ॥పల్లవి॥

కమ్మనిమామయి [3] పూఁత గదరుఁబిల్లుల గబ్బు
యెమ్మెల మాపట్టుచీర యేపెనార [4]
సొమ్ములుఁ బెంచపుకన్నుఁ [5] జూపులయమ్మలనె
వొమ్మదు నీ పొందు నాకు [6] నొల్లమయ్యా ॥చెంప॥

కొప్పుగేదఁగులుమాకు కొన నమలీకలు
గొప్పముత్యాలివి మాకు గురిగింజలు
కప్పురంబు మాకేటి [7] గడ్డల తెల్లని మన్ను
వొప్పదు మాకేల యిచ్చేవొల్లము నేమయ్యా [8] ॥చెంప॥

కుంకుమ మాకిపుడు జేగురుఁబొడి నుదుటికి
బింకపుఁ దిల్లె [9] మా ప్రియములు
కంకిగాఁగ నెలయించి కౌఁగిటఁ గూడితి నన్ను
వేంకటవిభుఁడ యిఁక పీడవయ్యా. ॥చెంప॥ 121

వరాళి

కటకట సతిశృంగారము కన్నులపండువు దోఁపుచు
యిటువలె నిలిచి చిత్తంబిందరినేఁపెడిని ॥పల్లవి॥

కోమలి కొప్పునఁ జెరివిన క్రొవ్విరులాత్మజు శరములు
వేమరుఁ బొదిగొన నాఁటిన విధమున నొప్పెడిని

---

1. ని. శే. ంం. చెంపల్లయేదు. 2. గాము. 3. పై పూఁత. 4. యేపినార. 5. సొమ్ములఁ బుచ్చేవు నన్ను. 6. మాను. 7. కప్పురపు మానికింది. 8. వొల్లమయ్యా. 9. దేంప్లే.

కామిని పూసిన కస్తురి కంతుని బాణారుణిమే
యీమై(బై పై(బేరిన యిటువలె నొప్పెడిని ॥కట॥
అతివకు భూషణజాలంబంతయు మరునస్త్రములకు
జతనంబగు మైమరువై సరి(జెలువొందెడిని
సతి గట్టిన వెలిపుట్టము చంపెడు మదనుని బారికి
సితకరు(డడ్డము చొచ్చిన చెలువము దో(పెడిని ॥కట॥

బలుపగు చెలిచనుగుబ్బలపై వేంకటపతి నించిన
లలితపురేఖల బిత్తరిలాగులు దో(పుచును
వలరాయని చిరునమ్ములు (?) వడి(దా(కిన గంట్లవలె(
బొలుపుగ(జూచినవారల బొమ్మరపరపెడిని. ॥కట॥ 122

ఆహిరి[1]

అన్నిజాతులు దానె యైవున్నది[2]
కన్నులకలికి మాయగరచెనో యస(గ ॥పల్లవి॥

కన్నె శంకిణిజాతి గా(బోలు వీ(పునను
సన్నపు మదనాంకములు జడి[3] గొన్నవి
వన్నెలుగ వలరాజు వలపు తలకెక్కించ
పన్నినటువంటి సోపానములో[4] యన(గా ॥అన్ని॥

తెఱవ దలపోయ చిత్తిణిజాతి గా(బోలు
నెఱులు విచ్చుచు వీధి నిలుచున్నది
నెఱతనము[5] మరు(డు తను[6] నిండనేసిన యంప
గరులిన్ని యనుచు లెక్కలు వెట్టుగతిని ॥అన్ని॥

కాంత హస్తిణిజాతి గా(బోలు కరమూలము[7]
లంతకంతకు నలుపులై యున్నవి

---

1. ని. రే. ఆఁ. వరాళి. యీ కన్నుల. 3. నాంకురములజడ. 4. పానంబు లన(గ. 5. నపు. 6. తలనిండ. 7. మూలమంత.....యున్నది.

పంతంపు మరుఁడు తన భండారమిండ్లకును
దొంతిగా నిడిన కస్తురి ముద్రలనఁగా ॥అన్ని॥

ఘనత [1] పద్మిణిజాతి గాఁబోలు నీలలన
తనువెల్ల పద్మగంధంబైనది
మినుకుగా మరుఁడు తామెరలమ్మలనె [2] మేను
కనలించి వడిఁ బువ్వుగట్టినో యనఁగా ॥అన్ని॥

ఇదియు జగదేకమోహిణి [3] దానె కాఁబోలు
కదలు కనుఁగవకెంపు గలిగున్నది
వదలకిటు వేంకటేశ్వరుని కుంకుమపూఁత
చెదరి చెలికనుఁగొనలఁ జిందెనోయనఁగా ॥అన్ని॥ 123

ఆహిరి

కెరలి బయట దాఁగీ వీఁడు తన
వొరపులు చూపుచు నొరగీ వీఁడు ॥పల్లవి॥

కొమ్మ చూడవే కొలిమిగూటిలో
సమ్మెడి సూదులె యదె వీఁడు
ఎమ్మెలు నెరపుచు నెక్కుడఁ దిరిగో
నమ్మికబొంకుల నను సొలసీని ॥కెరలి॥

నాఁతిరో చూడవె నవ్వుచు మీలకు
నీఁతలు గరపీనిదె వీఁడు
కాఁతాళంబునఁ గనలెడి నాపై
చేఁతలు నేసీఁ జెలఁగుచుఁ దాను ॥కెరలి॥

అల్లనె చూడవె అడవిమృగములకుఁ
బల్లము వేసీఁ బైవీఁడు

---

1. నతఁబత్తి. 2. యమ్ములనె. 3. మోహిని.

వొల్లని నమునిదె వుల్లమి (ము ?) చేకొనెఁ
గల్లరి తిరువేంకటపతి వీఁడు. ॥కెరలి॥ 124

ఆహిరి

మూసిన ముత్యాన[1] కేలే మొరఁగులు
ఆసల చిత్తానకేలే అలవోకలు ॥పల్లవి॥

కందులేని మోము[2] కేలే కస్తూరి
చిందు నీ[3] కొప్పునకేలే నేమంతులు
మందయానమునకేలే మట్టెలమోఁత
గంధమేలే పై పై కమ్మని నీ మేనికి ॥మూసిన॥

భారపు గుబ్బలకేలే పయ్యెద నీ
బీరపుఁ జూపుల[4] కేలే పెడమోము
జీరల బుజాలకేలే చెమటలు నీ
గోరంట గోళ్ళకేలే కొనవాండ్లు ॥మూసిన॥

ముద్దుల మాఁటలకేలే ముదములు నీ
యద్దపుఁ జెక్కులకేలే అరవిరి
వొద్దిక మాటల[5] కేలే వూర్పులు నీకు
నద్దమేలే తిరువేంకటాద్రీశుఁ గూడి ॥మూసిన॥ 125

23-వ రేకు. శ్రీరాగం

కలకి కాఁతాళములు కారింపులా
లలితంపు వలపులకు లంచములు గాక ॥పల్లవి॥

కిసరు కనుఁగొనల జంకెనలు విరసంబులా
రసములొలికెడి మనోరతులు గాక

---

1. ని. రే. ళ్ళ. ముత్యాల. 2. మేనికేలే. 3. చిందని.....కావలతులు. 4. చూపున. 5. కూటమికే.

కొసరు గుంపెనల సిగ్గులు [1] విళంబంబులా
దుసికిలని [2] మోహాముల దొంతరలు గాక ॥కలికి॥

అబ్బురమునై న పొలయలుక లోలంబులా [3]
గబ్బు దమకముల మీగడలు గాక [4]
గబ్బిమాటల సాళంగంబులలి యేతులా
గుబ్బతిలు మోహాముల [5] కుంపెనలు గాక ॥కలికి॥

కొనబు కొనగోళ్ళ తాకులవి మే(ని) నొప్పులా
నసుపులకు నుబ్బుగవణములు గాక
వనితకీవేంక [6] టేశ్వరు సిరులు మరపులా
మనసు మర్మముల తన్మయములవి గాక [7]. ॥కలికి॥ 126

భైరవి

భామ నోచిన నోము ఫలము సఫలముగాను
కామతాపంబునకు కాండవము నోమె ॥పల్లవి॥

కొమ్మ చలిమందులకు గొంతిదామెర నోమె
కమ్మదావులకు మును గొరినోమె
నెమ్మదిని కన్నీట నిండుగొలకులు నోమె
ముమ్మడించిన వగల ముచ్చింత నోమె ॥భామ॥

చెదరు గందంబునకు చిట్టిబొట్లు నోమె
కదియు పులకలకు మొలకలనోము నోమె
ముదిత మాటాడకిదె మోనదాగెలు నోమె
పొదలు చెమటలకు నినుపులనోము నోమె ॥భామ॥

నెలత మొగమునకు వెన్నెలమించులటు నోమె
వెలయుగాంతికి వీధివెలుగు దా నోమె

---

1. ని. రే. ౧౭. గుంపెనలు మంకుల విడంబం. 2. సా. రే. దుసికిలెటి. 3. సా. రే. లొల్లంబులా. 4. ని. రే. గుబ్బు దమకముల గుంపెనలుగాక. 5. కోరికల. 6. సా. రే. వనిత తిరువేంక. 7. తనివోని సురతముల తన్మయముగాక.

ఎలమితోఁ దిరువేంకటేశుకొఁగిటఁ గూడి
లలితాంగి నిచ్చకల్యాణంబు నోమె. ॥భామ॥ 127

సామంతం

అపురూపమైన మోహము దాఁచి యిటువంటి
కపటపు నటనలు గడియించనేలే ॥పల్లవి॥

కిన్నెరకాయలఁ బోలు కిక్కిరిసినట్టి గుబ్బ
చన్నులపై నునుఁగొంగు జారఁగ
కిన్నెర మీఁటుచు మించి సన్నపు నడపుతో
కన్నులు దేలఁగమేను కదలించేవేలే ॥అపు॥

వీడియు వీడనికొప్పు వేగన ముడుచుచు
ఆడెడి బిత్తరిమాటలమరఁగా
చూడనొప్పె నీ మించి సుద్దులు చెప్పఁగనెంతే
వాడక వాడుదురే వైతాళమేలే ॥అపు॥

చెక్కటద్దములమీఁది చెమట చిత్తడితోడ
సొక్కులు దేరఁగ మేను సుదతికి
చిక్కించి నిన్నుఁగూడె శేషగిరీంద్రుఁడు నీ పయి
మక్కువగలిగి కొంత మనసియ్యఁదేలే. ॥అపు॥ 128

పాడి

ఒఱపో మెఱుపో వొయ్యారమో నీకు
వెఱతుమయ్య గోవిందుఁడా ॥పల్లవి॥

కపటమెఱు నిజమో కరుణయొ కోపమో
వుపచారమో వుపతాపమో
నిపుణత త(ఁద?)న్నపై నెయ్యమే నేనేవు
విపరీతము గోవిందుఁడా ॥ఒఱ॥

ననుపో నగవో నయమో ప్రియమో
చనవో చలమో సరసమో
కనుకూఠిమియో గయ్యాళితనమొ
వెనుతగిలేవు గోవిందుఁడా ॥ఓఱి॥

మంకో మరులో మదమో ముదమో
జంకో లంకో జగడమో
శంకలేక నను సరుగనఁ గూడితి
వెంకటగిరి గోవిందుఁడా. ॥ఓఱి॥ 129

ఆహిరి

లలితలావణ్య విలాసముతోడ
నెలఁత ధన్యత గలిగె నేఁటితోడ ॥పల్లవి॥

కుప్పలుగా మైనసలుకొన్న కస్తూరితోడ
తొప్పఁదొగేటి (గెడి ?) చెమటతోడ
అప్పుడటు శశిరేఖలైన చనుఁగవతోడ
దప్పిదేరేటి (రెడి ?) మోముఁదమ్మితోడ ॥లలిత॥

కులుకుఁ గబరీభరము కుంతలంబులతోడ
తొలఁగఁ దోయని ప్రేమతోడ
మొలకనవ్వులు దొలఁకు ముద్దుఁజూపులతోడ
పులకలు పొడవైన పొలుపుతోడ ॥లలిత॥

తిరువెంకటాచలాధిపుని మన్ననతోడ
సరిలేని దివ్యవాసనలతోడ
పరికించరాని అరవిరిభావముతోడ
సిరి దొలఁ (లం ?) కెడి చిన్నిసిగ్గుతోడ. ॥లలిత॥ 130

సామంతం

చింతాపరంపరలు చిత్తంబునకుఁ దొడవు
ఇంతి సౌభాగ్యంబులిన్నిటికిఁ దొడవు ॥పల్లవి॥

కలికి నెమ్మోమునకు గబరీభరము తొడవు
తళుకుజూపులు చక్కదనమునకు దొడవు
ఎలమిచెక్కుల మించులిరువంకలకు దొడవు
మొలకనగవులు సొబగు మురిపెముల తొడవు ॥చింతా॥

కరమూలరుచులు బంగారంబునకు దొడవు
గురిగాని కౌదీగె గుబ్బలకు దొడవు
సిరిదొలకు జఘనంబు చిన్ననడపుల తొడవు
నిరతంపు బాదములు నిలువునకు దొడవు ॥చింతా॥

శ్రీ వేంకటేశకృప చెలియకెప్పుడు దొడవు
భావసంగతులకును బరవశమె తొడవు
ఈ వెలది సునుబలుకులించువిలుతుని తొడవు
లావణ్యములకు నీలలన దా దొడవు. ॥చింతా॥ 131

24-వ రేకు. పాడి

అవి యెటువంటి రహస్యములో
సవరని సతులకు ఝల్లనె మేను ॥పల్లవి॥

కల గని చెలితో కాంత నాయకుని
చెలువము చెప్పుచు చిడిముడితో
పలుక,గనేరక భ్రమసిన మాటలు
తలచి చెలులు కడు దత్తరపడిరి ॥అవి॥

రమణుడు కలలో రమణితో ననిన[1]
ప్రమదపు దైన్యపు పలుకులివి
చెమరించగ విని శిరసులు వంచుక[2]
కొమెరలు దలచిరి కూరిమిపతుల ॥అవి॥

---

1. ఇది ని. రే. 36. పాఠము; సా. రే. నగిన. 2. వంపుచు.

వేంకటరమణుఁడు వెలఁదియుఁ గలలో
బింకపుఁ గూటమిఁ బెనఁగుటలు
లంకెల పొందులు లలనలు విని విని
కొంకక కనుఁగొనఁ గురిసిరి నీరు. ॥అవి॥ 132

సామంతం

కొనచూపులనె వింతకోరికలు దైవార
పెనగొన్న తమకములఁ బెనఁగు పెన్నఁడురా ॥పల్లవి॥

కమ్మ (ని) కస్తూ (స్తు?) రితావి కప్పురపువాసనల
తమ్ములము నోరిలోఁ దగఁ గులికి కులికి
ఉమ్మగింతల రతులనుడివోని వేడుకల
ఇమ్ములను గూడి సుఖియించు పెన్నఁడురా ॥కొన॥

బిగువుఁ గౌఁగిటఁజేర్చి బిత్తరపుఁ జూపులను
నగవు దేరఁగ మనసు నాఁటించి మించి
మొగము మొగమునఁజేర్చి ముద్దుమాటులను నునుఁ
బగడవాతెర గదలఁ బలుకు పెన్నఁడురా ॥కొన॥

కడు మోహమున సిగ్గు గదియు పెన్నఁడు లేక
యెడలేని కూటముల యెచ్చరికె లేక
విడువకిటువలెనె తిరువేంకటేశుఁడ నీవు
వడిఁ దలఁచి నాకడకు వచ్చు పెన్నఁడురా. ॥కొన॥ 133

శ్రీరాగం

దైవకృత మెవ్వరికిఁ దప్పింపరాదనుచు
భావించి జనులాడుపలుకు నిజమాయ ॥పల్లవి॥

కందునకుఁ బెడఁబాసి చందురుఁడింతి ముఖ
చందురుఁడైన నది అందును గలిగె

కందువగు చెలినొసలి కస్తూరితిలకమను
కందు ముఖచంద్రునకుఁ గడునందమాయ ॥దైవ॥

జలజములు శశిచేతనులికి యీ కాంతకుచ
జలజంబులైన నది సరుసనే కలిగె
లలితమగు ప్రాణవల్లభుని సురతాంకమున
విలువ నేయఁగరాని విదియచందురులు ॥దైవ॥

తీగె బహుజలములకుఁ దెమలి కామినిమేనుఁ
దీగె యయ్యిన నదియుఁ దిరుగ మరి కలిగె
ఈగతులఁ దిరువేంకటేశ్వరుని సమసురత
యోగంబువలన ఘర్మోదకశ్రీలు. ॥దైవ॥ 134

ముఖారి

జానామ్యహంతే సరసలీలాం
నానావిధ కపటనాటక సుఖత్వామ్ ॥పల్లవి॥

కిం కరోమి త్వాం కితవ పరకాంతాస
ఖాంకురప్రకటన మతీవ కురుషే
శంకాం విసృజ్య మమ సంవ్యాన కర్షణం
కింకారణమిదం తే ఖేలన మిదానీం ॥జానా॥

కిం భాషయసి మాం కృతకమానసతయా
డాంభికతయా విట విడంబయసి కిం
గాంభీర్యమావహసి కాతరత్వేన తవ
సంభోగ చాతుర్య సాదరతయా కిం ॥జానా॥

కిమితి మామనుసయసి కృపణ వేంకటశైల
రమణ భవదభిమతసురతమనుభవ
ప్రమదేన మత్ప్రియం ప్రచురయసి మానహర
మమతయా మదననిర్మాతా నకిం త్వం ॥జానా॥ 135

ఆహిరి

వట్టిసటలు గాక నాకు వలతు ననెడి మాటలెల్ల
నెట్టుకొన్న మోహమైన నిలువనెట్టు వచ్చురా ॥పల్లవి॥

కొప్పువెట్టుకొనుచునున్న కొమ్మ బాహుమూలమిపుడు
చొప్పుదప్ప రెప్పలెత్తి చూడనెట్టు వచ్చురా
అప్పుడుపరిసురతవేళలందు బచ్చి దోచునట్టి
చెప్పరాని పనులవంక జిత్తగించినాఁడవో ॥వట్టి॥

మొలకనవ్వు నవ్వుచున్న ముదితముద్దుమోవిమీఁది
చిలుకవోటు చూచి సన్న సేయనెట్లు వచ్చురా
వలను మెరసి నీకునందు వన్నెలైన చేఁతలెల్ల
గలయఁ జేయుపనికిఁ గొంత కన్ను వేసినాఁడవో ॥వట్టి॥

తట్టుపుణుఁగు శిరసుమీఁద దైలువారనంటి నొసలఁ
బట్టువెట్టుకోరి నన్నుఁ బట్టనెట్టు వచ్చురా
వెట్టిగాదు వేంకటాద్రివిభుఁడ నీవు ముదనరచన
లట్టు నిట్టుసేయ సన్ననంగవించినాఁడవో. ॥వట్టి॥ 136

మాళవి

ఏమి సేయఁగనగు నెట్టువలసిననొ
కాముకుల పూర్వసంకల్పమో కాక ॥పల్లవి॥

కమలలోచనహృదయకమలంబె మరుచేతి
కమలమై తనమనసు గాఁడి పారినది
గములైన యాపదలు గదిరినప్పుడు దమ్మి
తమచేతియమ్మలే తాఁకునో కాక ॥ఏమి॥

లోలలోచన మేనిలోనియనలము లోని
గాలి గూడ(డు?)క చిచ్చుగాలివలెనాయ

తాలిమెడతెగి రతులు దప్పినప్పుడు లోని
తాలిమే తమకములతాపలో కాక ॥ఏమి॥

శ్రీ వేంకటేశ్వరుఁడు చెలియఁ గరుణించినను
దైవశంబయి యవియ కడునితవులాయ
దైవక్యప గలిగినను తమకు నాపదలెల్ల
భావింప నిత్యవైభవములో కాక. ॥ఏమి॥ 137

25-వ రేకు. సామంతం

పొద్దిఁకనెన్నఁడు వొడచునో పోయినచెలి రాదాయను
నిద్దుర గంటికిఁ దోఁపదు నిమిషంబొకయేఁడు ॥పల్లవి॥

కన్నుల నవ్వెడి నవ్వులు గబ్బితనంబుల మాటలు
నున్నని యొయ్యారంబులు నొచ్చినచూపులును
విన్నఁదనంబుల మఱపులు వేడుకమీరిన యలవులు
సన్నపుఁజెమటలుఁ దలఁచిన ఝల్లనె నామనసు ॥పొద్దిఁక॥

ఆఁగినరెప్పల నీరును నగ్గలమగు పన్నీటను
దోఁగియుఁ దోఁగనిభావము దోఁచిన పయ్యెదయు
కాఁగిన దేహపు సెకలును కప్పిన పువ్వుల సొరబులు (?)
వేఁగిన చెలితాపమునకు వెన్నెల మండెడిని ॥పొద్దిఁక॥

దేవశిఖామణి తిరుమలదేవునిఁ దలఁచినఁ బాయక
భావించిన యీ కామిని భావములోపలను
ఆ విభుఁడే తానుండిఁక వాతఁడె తానెఱఁగఁగవలె
నీ వెలఁదికిఁ గల విరహంబేమని చెప్పుదము. ॥పొద్దిఁక॥ 138

మలహరి

ఎందరి దూరుదమిందరుఁ గూడుక
సందడివలపులఁ జంపేరే ॥పల్లవి॥

కంటఁ బుట్టినవాఁడు కమలముఖులకడ
కంటఁ బుట్టినవాఁడు గవగూడి
జంట వాసినఁ జంపుదుమని లేని
వెంటలు గడియించి వేఁచేరే ॥ఎంద॥

ఏఁటఁ బుట్టిడివాఁడు నేడు దెరువులై
వూఁటాడెడివాఁడు నొనగూడి
మాఁటమాఁటకు మాయపు మనసులు
తీఁటలు రేఁచుక తిరిగేరే ॥ఎంద॥

కొండలరాయఁడు కోనేటి తిమ్మయ్య
వుండినచోట నేనుండఁగా
పండిన మోహము బాధలఁ జిత్తము
మెండైన వేడుక మెచ్చీనే. ॥ఎంద॥ 139

నాట

చిత్తము నిజమైనఁ జేరు నేపనులైన
బత్తి సౌఖ్యమునకుఁ బ్రాణము ॥పల్లవి॥

కన్నుల కలికికిఁ గలిగెఁబో కడ
కన్నులమీఁది బింకపు నవ్వు
చిన్నిచెక్కులమీఁది చెమటలు - మేన
నన్నుప మురిపెపుటలపులు ॥చిత్త॥

తోయజగంధికి దొరకెఁబో మన
మాయ నియతితోడి మఱపులు
సోయగమగు మోము సొబగులు - కడు
రాయిడి చనుదోయి రచనలు ॥చిత్త॥

లావణ్యమతి (వతి?) మీఁద లాసెఁబో
శ్రీ వేంకటేశుని చెలుములు

తావి చల్లెడి కమ్మ(దనములు - పాసి
పోవని విభుతోడి పొందులు. ॥చిత్త॥ 140

కాంబోది

ఒయ్యనె దగ్గరరమ్మ వూడిగాల సతులు
అయ్యో విసరరమ్మ అలళున్నవా(డు ॥పల్లవి॥

కర(గు(జెమటలతో గందపు(బేంట్లతోడ
ఒరగి పవ్వళించున్నా(డొ త్తగిల్లి
సరసపు మాటలతో చా(చిన పాదములతో
గురియైన సతులతో గోవిందరాజు ॥ఒయ్య॥

తెల్లని కన్నులతోడ తేనెగారు మోవితోడ
చెల్లుబడి(బవ్వళించి శేషునిమీ(ద
వెల్లిగొను వూర్పులతో వెన్నెల నవ్వులతోడ
కొల్లవలపులతోడ గోవిందరాజు ॥ఒయ్య॥

బొడ్డు పూ(పకొడుకుతో పుక్కిటి తమ్మలముతో
నొడ్డిన రతులతోడ నోలలాడీని
వెడ్డు వెట్టి కూడెనిదె వేంకటేశు(డింతులను
గొడ్డువోని వరముల గోవిందరాజు. ॥ఒయ్య॥ 141

ఆహిరి

కామించి నీవరుగ(గలయు నాయకు(డు నే(
డేమి భాగ్యము నేనెనే తరుణీ ॥పల్లవి॥

కా(గిన గుబ్బలమీ(ద కమ్మ(జెమటల(దొప్ప(
దో(గిన పయ్యెదకొంగు దూల(గను
వే(గైన కొప్పున క్రొవ్వీరులు దురిమి విట్టి
వీ(గుచు నీవెటు వొయ్యేవే తరుణీ ॥కామిం॥

ఒప్పైన శిరసుమీఁదఁ గుప్పళించిన జవ్వాది
చిప్పిలి చెక్కులవెంటఁ జిందఁగను
అప్పళించిన కస్తూరిలప్పలు రాలఁగ నీ
విప్పుడెక్కడికి నేగేవే వోతరుణీ ॥కామిం॥

వీడినది మొలనూలు విరులు చెదరెఁ గొంత
వాడినది కెమ్మోవి వన్నెలై
యీడులేని తిరువేంకటేశుఁడిదె నిన్నుఁగూడె
యీడఁ గ్రొత్తలివి యేఁటివే వోతరుణీ. ॥కామిం॥ 142

శుద్ధరామక్రియ

ఇన్ని రానులయునికి యింతి చెలువపురాశి
కన్నె నీరాశికూటమి గలిగినరాశి ॥పల్లవి॥

కలికి బొమవిండ్లుగల కాంతకును ధనురాశి
మెలయు మీనాక్షికిని మీనరాశి
కులుకు కుచకుంభముల కొమ్మకును కుంభరాశి
చెలఁగు హరిమధ్యకును సింహరాశి ॥ఇన్ని॥

చిన్నిమకరాంకపుఁ బయ్యెద చేడెకు మకరరాశి
కన్నెపాయపు సతికి కన్నెరాశి
వన్నెమై పైఁడితులఁదూఁగు వనితకుఁ దులారాశి
తిన్ననివాఁడి గోళ్ళసతికి వృశ్చికరాశి ॥ఇన్ని॥

ఆముకొను నొరపుల మెరయు సతివకు వృషభరాశి
గామిడి గుట్టుమాఁటల సతి కర్కాటకరాశి
కోమలపు చిగురుమోవి కోమలికి మేషరాశి
ప్రేమ వేంకటపతిఁ గలసె ప్రియమిథునరాశి ॥ఇన్ని॥ 143

26-వ రేకు. సామంతం

ఎట్టు ధరింపఁగనగు భువినిట్టి వియోగావస్థల
నట్టును నిట్టును విధి దమునారడిఁ బెట్టఁగను ॥పల్లవి॥

కాంతునిచూపులఁ జిక్కినకాంత వియోగాగ్నికిఁ దగ
కాంతికిఁ జొంగలువలుపైఁ జల్లిరి నెచ్చెలులు
కాంతుఁడు చూచినతొల్లిటి కనుచూపులె బహుళములై
కాంతశరీరంబంతయుఁ గప్పిన తెఱఁగాయ ॥ఎట్టు॥

రమణునిమాటలఁ దగిలిన రమణికి సంగజతాపం
బమరఁగ మకరందముపై నలికిరి నెచ్చెలులు
రమణుని తియ్యని మాటలరచనలె కమునగ్గలమై
కమలదళాక్షికిఁ బైపైఁ గట్టినతెఱఁగాయ ॥ఎట్టు॥

ప్రాణము సందియమై యీ పడతికిఁ బ్రాణము వచ్చెను
ప్రాణేశుఁడు తిరువేంకటపతి గరుణించినను
ఏణాక్షికి నొకతెకుఁ గాదీయఖిలంబున కీ దేవుఁడు
(దీయఖిలమునకు దేవుఁడు ?)
ప్రాణము ప్రాణంబనియెడి పలుకిది నిజమాయ. ॥ఎట్టు॥ 144

కాంభోది

ఇంతగాఁ జేసితి[1] నన్ను నింతలోనని వోరి
సుంతవలపుబేరాల జట్టికాఁడ రారా ॥పల్లవి॥

గంపంత దురుముతోడి గబ్బిచూపుఁగన్నుల[2]
గుంపెన గుబ్బలది మేకులు నేయఁగా
అంపలేక మాటలాడే వాపె[3] తోడనె వోరి
జంపు మలపుబేరాల జట్టికాఁడ రారా ॥ఇంత॥

---

1. ని. రే. ంగళ. ఇంతనేసితి. 2. మరపుఁగన్నుల. 3. వాకెతో.

గుద్దలింపుఁగులుకుల కొనవంపుచూపుల [1]
అద్దపుఁ జెక్కులది నిన్నద్దలించుఁగా
పెద్దరికా [2] లాకెతోడ బెరయించేవా వోరి
చద్దివలపుబేరాల జట్టికాఁడ రారా ॥ఇంత॥

మెల్లనె మురిపెములమ్మెడి లేఁతమాటల
గొల్లెతచిత్తమంతయుఁ [3] గొల్లగొంటివి
వెల్లిగా సన్నుఁ గూడితి [4] వేంకటేశుఁడా వోరి
చల్లువలపుబేరాల జట్టికాఁడ రారా. ॥ఇంత॥ 145

సామంతం

సింగారరాయనిఁ దిట్టిఁ జెంచెత వేలి
వుంగరాలచేత ననొత్తకు నీవనుచు ॥పల్లవి॥

గురువింద పొదమరఁగున నుండి బిగిసీని
సిరివరు నెదుటనే చెంచెత
దొరలకే కాక నెత్తురుమన్ను మాకేల
బురదచెమటనాపై పొలసుకంపనుచు ॥సింగా॥

గుదిగొన్న మొగలిరేకుల యెన్న కొనగోరఁ
జిదిమి దేవునివేసిఁ జెంచెత
గదరుఁ బిల్లుల నేతికంపు నీ వొళ్ళెల్ల
కదియకు నామేను కంటగించీననుచు ॥సింగా॥

కప్పురపుఁ దావి వేంకటపతికౌఁగిటఁ
జెప్పక యేతులే చెప్పిఁ జెంచెత
దప్పిదేరు తేనెల తనివార నీ మోవి
యెప్పుడుఁ బాయక ఇచ్చి ఇచ్చేవో యనుచు. ॥సింగా॥ 146

---

1. మాఁటల. 2. సా. రే. పెద్దరికలాకె; తం. ప్ర. గద్దరి కలికితోడ కడు బేరయిం.
3. తం. ప్ర. పల్లవపాణిచిత్తము. 4. వెల్లిగా నన్నేలు తిరు.

ఆహిరి

అయ్యో వీఁడు నన్నుఁజేకొంచినే వీని
కొయ్యతనాలఁచక కోపమేల తీరునే ॥పల్లవి॥

గుట్టున వాఁడిందు రాఁగ గొబ్బున నే ముంగురులు
పట్టుకొని పరపుపైఁ బడఁదీసి[1]
గట్టిగ గుబ్బలమీఁది కస్తూరిచెమటలనే
అట్టునిట్టు నేయక నాయలపేల తీరునే ॥అయ్యో॥

గక్కున వాఁడిందు రాఁగా గడెవెట్టి[2] తమకాన
చెక్కుదోయి నాకొనచేతనే నొక్కి
పుక్కిటితమ్మ్మలమిడి పొదిగొన్న కౌఁగిటిలో
నొక్కినఁగాని నానొగులేల తీరునే ॥అయ్యో॥

కూరిమి వాఁడించు రాఁగా కొంకక నా వాఁడిగోళ్ళ
జీరలుగా నొడలెల్ల[3] జిమ్ముచుఁ దీసి[4]
ధీరత వేంకటగిరి దేవుఁడైన వానికి నా
నేరుపెల్లఁ జూపక నా నెగులేల తీరునే. ॥అయ్యో॥ 147

శ్రీరాగం

వద్దు వోరా నీవు గడు వచ్చి తడవాఁయనేరు[5]
నిద్దురవుచ్చేవు నేము నీ కొలఁదివారమా ॥పల్లవి॥

గయ్యాళి యెవ్వతో కాని కస్తురివాట్లు చూడ
నొయ్యారముగా వేసె నుదురైవ గుబ్బల
కయ్యపుఁ గూటముల నీ కౌఁగిలెల్లానంపె నీవు
పుయ్యిక పూసిన కమ్మఁబూఁత వింతలాయరా ॥వద్దు॥

---

1. తం. ప్ర. పడఁగ విగిచి: ని. రే. ంఅ. పడవేసి. (ఈ రేకులో ఇది రెండవ చరణము.) 2. ని. రే. ంఅ. గద్దెమెట్టి. 3. సురమెల్ల. 4. తం. ప్ర. జిమ్ముచును జేరి. 5. ని. రే. ళం. వాయె యేరు.

గొంతెత యెవ్వతోకాని కొదలేని తమకి తా
నంటఁగాక నిమ్మఁగూడె నదిరి [1] పాటువమ
వెంటనే తెచ్చితివోరి వెడగెంపునీరు కోక
నంటినది నీవు మమ్మ నంటక తొలఁగరా ॥వద్దు॥

కొండలలో నెలకొన్న కోనేటిరాయఁడ యెందు
వుండిన [2] నామనసులోనుండి పాయలేవురా
నిండిన కొఁగిటఁజేర్చ నీవు దానై కూడి
యుండినట్లనే పాయకుండె నెవ్వతెరా. ॥వద్దు॥ 148

27-వ రేకు. రామక్రియ

కొంచెము [3] మాకులము గుణము చంచలము
చెంచెతతో నీకు నేల చెప్పవయ్య చలము ॥పల్లవి॥

గదరుఁ గస్తూరిమమ్ము కమ్మని మై [4] పూఁత
చెదరిన [5] పట్టునార చీరపాఁత
పదిలమైన పండు ఫలము మామేఁత
ఇదివో నే [6] మెవ్వరికి నేలయ్య రోఁత ॥కొంచె॥

గుబ్బలపై వెడజారు గురుగింజ [7] పేరు
సిబ్బపుఁ జెక్కుల నవ్వు చిక్కుఁజీరు
మబ్బు మబ్బు నెరుల దిమ్మరి కొప్పుతీరు
గబ్బిచూపు కన్నుల [8] మాకడనేల నోరు ॥కొంచె॥

అడవి లేఁతచిగురదివో [9] మాపరపు
వెడ వెడ నగవే మావింత వొరపు
యెడయక తిరువేంకటేశ మాపై వెరపు
గొడవకూటమి నిన్నుఁ [10] గూడిన మైమరపు ॥కొంచె॥ 149

---

1. నద్దరి. 2. సా. రే. వుండినామన. 3. ని. రే. గం౪. కొంచెపుమా. 4. మే పూతఁ. 5. సా. రే. చెదరినా. 6. ని. రే. మేమె. 7. గురివింద. 8. కొనలమా. 9. చిగురు లవివో. 10. నన్నుఁగూ.

వరాళి - ఏకతాళి

తక్కఁలచేఁతలఁ మాయదారివట బొంకు
నిక్కములు నేయనేమి నేరవా యీ నీవు ॥పల్లవి॥

గుట్టున నూఁదిన పిల్లఁగోవి నీరవమున
వట్టిమాఁకుల నిగురు వెట్టీనట
పట్టినఁ గందెడి నామై పై పులకలిగురు
వెట్టఁగా నన్నింతసేయ బెట్ట (ట్టా ?) యీ నీకు ॥తక్క॥

పాదముచెమటనీరు పరపి దురితముల
నేదదేర నిందరిని జేసీనట
మేదినీధరుఁడ నీ మేని చెమటలతావి
నాదరించి ననుఁగాచుటరుదా యీ నీకు ॥తక్క॥

అల నీమదిఁబుట్టిన అంగజుఁడు లోకులను
చెలరేఁగి కాఁపురాలు నేయించీనట
కలసి వేంకటేశ్వర కందువరతుల నన్ను
కలకాలమునేలుట ఘనమా యీ నీకు. ॥తక్క॥ 150

సౌరాష్ట్రగుజ్జరి

కన్నులనే నవ్వితే నే గబ్బిదాననా నీవు
నన్ననేల యిట్లా సన్నలనే తిట్టేవు ॥పల్లవి॥

గొల్లచల్లంటానే యక్కఁన బోయుమనేవు
చెల్లఁబో గొల్లవారింత చెడఁబోయిరా
గొల్లువేసి యలకల కొప్పున నే ముడిచిన
మల్లెపూవులేల నీకు మనస్తాయ నిపుడు ॥కన్ను॥

కొంత కోక నల్ల[1] నైతే గొరుపడము సవేవు (?)
అంత నేను సదరమన్నైతినా నీకు

---

1. ని. రే. ళళ. కొంత నల్లనైతే.

శృంగార సంకీర్తనలు

పంతగాఁడవట్టియాకంబి నీవు ధరింపుంచి
అంత నింతనుండి యాల ఆవులఁగాచితివి ॥కన్ను॥

మాఁటలాడ నేరకుంటే మాయదారిననేపు
వేఁటలోన ననునింత వేఁచుమంటినా
యేఁటికింత తిరువేంకటేశ నన్నుఁ గరఁగించి
హూఁట హూఁటకింతేసి బూమెలు నేసేవు. ॥కన్ను॥ 151

శ్రీరాగం

అతఁడు చొచ్చినవేళ నలరు యడవి
సతి సీదుమురిపెంపు జవ్వనపుటడవి ॥పల్లవి॥

గురుకుచముగిరుల నెక్కువయైన యడవి
తరుణంపు బాహులతల యడవి
పురిగొన్న వాలుఁజూపుల తేట (పేటి ?) యడవి
గరిమతోఁ దనుతావి కప్పురపుటడవి ॥అత॥

గనియైన నెరులచీఁకటి పెనుయడవి
ఘనమైన జఘనకందకములడవి
నునుపు నడపుల యేనుక పెద్దయడవి
చెనకు నట్టనడిమి సింహాపుటడవి ॥అత॥

అతివ నీ వూరుల యరంట్లయడవి
కత కఱపుల చిలుకల యడవి
ప్రతిలేని వేంకటపతి యాఁక యడవి
తతి నీకుఁగానతఁడు తపమున్న యడవి. ॥అత॥ 152

శంకరాభరణం

తలపట్టు వెట్టుకొన్న[1] తరుణీమణి నిన్ను
నలసి వేమరుదూరు నాకెవో యీకె ॥పల్లవి॥

---

1. ని. రే. ఓళ. వెట్టుకున్న.

గొప్పలయిన గుబ్బలవేఁగుల నలయు సతులు
కొప్పులు జారఁగఁ దున్నుఁ గొలిచి రాఁగా
చెప్పరాని నటనల సింగారపుఁ దోటలోన
అప్పుడు నిన్నుఁ జూచిన ఆకెవో యాకె ॥తల॥

పాదపుఁబెండేలు ప్రొయ్యఁ బడఁతులిరువంకల
సేదలు దేరుచుఁ దనచెంగట రాఁగా
మేదకపు తొలుకరి మొఱుఁగంటా నీ వప్పు[1]
డాదిగొని చూచిన ఆకెవో యాకె. ॥తల॥ 153

బంగారు చెరఁగుచీర మయ్యెదకొంగు మూలఁగా
అంగన వొకతె దనకాకు చుట్టీఁగా
ఇంగితమెఱిఁగి వేంకటేశుఁడ నిన్నుఁ గలసి
అంగడివెల్లఁ బెట్టిన ఆకెవో యాకె ॥తల॥

ఆహిరి

దిక్కులేక పోయెనిట్టె దినదినము
వెక్కసపు లోకమేలే విభుఁడెవ్వఁడో ॥పల్లవి॥

గుత్తముగా నెల్లవారుఁ గుడిచేటి కంచము
ఎత్తుక లోఁబెట్టుకొనె నెవ్వఁడో దొంగ
కొత్తగానే యింతి గట్టికోక బయట వేసిన
మెత్తనిదంటాఁ బట్టి మింగె నెవ్వఁడో ॥దిక్కు॥

బంతిగాఁగ నెల్లవారుఁ బండేటి మంచమూర
గుంతలో విరుగఁదోసె కూళఁడెవ్వఁదో
దొంతుల కడవలోనఁ దొరలి దాఁచిన పెద్ద
పొంతకూటికుండ గొంటుఁబోయె నెవ్వఁడో ॥దిక్కు॥

---

1. సా. రే. గంటానిప్పుడా.

సొరిది సంతలలోని సుద్దులెల్లా విని విని
విరసములెల్ల(బాపె వీ(డెవ్వ(డో
తిరువేంకటగిరిదేవు(డై యిందరికి(
గరుణ లోకముగాచె ఘను(డెవ్వ(డో. ॥దిక్కు॥ 154

28-వ రేకు. ముఖారి

చిన్ననా(డు మద్దులు వంచినవా(డు తా
నున్నవా(డే యిపుడు నాయొడయ(డై నే(డు ॥పల్లవి॥

గోవుల(గాచినవా(డు గొల్లెతల మేనిగబ్బి(
దావుల పెనుభ్రమల(దగులువా(డు
కోవిదు(డెట్లనాయ(గోములల(బదియారు
వేవురను వలపించే వెరవరెట్టాయెనే ॥చిన్న॥

వెన్నలారగించువా(డు విడువక వెకలియై
కన్నచోనే తిరిగేటి గద్దరీ(డు
వన్నెకా(డెట్లానాయ వడి గోపవనితల
నెన్నరాని చే(తలెల్ల నెట్టు నేసినా(డే ॥చిన్న॥

కొండలెక్కి దా(టువా(డు కొండమోచునట్టివా(డు
కొండలే నెలవుగా(గైకొన్నవా(డు
కొండుక పాయపువా(డు గుబురైన తిరుమల
కొండమీ(ద నెలకొన్న కోనేటివా(డు. ॥చిన్న॥ 155

ముఖారి

కలికి కోరికల నుంగరము వెట్టిననా(డె
చెలుపంపు విరహాగ్ని నేనె(గా పెండ్లి ॥పల్లవి॥

గరిమె([1] గేయూరకంకణహస్తముల సతులు
మురియుచును నిమ్ము(గరముల(జూప(గా

---

1. ని. రే. ఉ. గరిమ.

తరుణి నిను(జూచినంతటనె మదను(డిద్దరికి
సరవిరుల నేసలిడె[1] నాయె(గా పెండ్లి ॥కలికి॥

పొదరిండ్ల చవికెలో పువ్వు(దేనెల చెమట
చెదరకిరువంక నభిషేకములుగా
కొదమ తేంట్ల (తే(టుల?) విప్రకోటి మిమ్మిద్దరిని
పొదలించ(జిత్తములు పొస(గె(గా పెండ్లి ॥కలికి॥

సోలుచును పేర(టపు శుకపికంబులు మిమ్మ్(
బాలుపడి నలుగడల(బాడ(గాను
తేలించి లలితాంగి తిరువేంకటేశ నిను(
గాలు దొక్కినదిపుదె కలిగె(గా పెండ్లి. ॥కలికి॥ 156

కన్నడగౌళ

వంచన ప్రియములవారే కాక
నించిన కన్నీటి[2] నేనేల నీకు ॥పల్లవి॥

గిలుకు మొట్టెలతోడ కిందిచూపులతోడ
నెలవి నవ్వులు నీపై(జింద(గాను
వలతువుగాక యెవ్వతి[3] కైన(జిత్తము
నిలుప(గనోపని నేనేల నీకు (ను) ॥వంచన॥

గోడచాట్లతోడ కోనచీ(కటితోడ
వాడల నెలయించువారేకాక
వాడుచు లేమావి వడచల్ల వెడమాయ
నీడలనెండే నేనేల నీకు ॥వంచన॥

జగడంబులతోడ సణగు సొల్లపుతోడ
వగ నిన్ను భ్రమయించువారె కాక

---

1. సా. రే. నేసలివియా. 2. సా. రే. కన్నియయిది నేనేల. 3. సా. రే. ఎవ్వరి.

దిగులులేక నిన్ను తిరువేంకటేశుఁడ
నెగులెఱుఁగక కూడు నేనేల నీకు. ॥వంచన॥ 157

ఆహిరి

వేడుక నెవ్వతెరా విడువక నిన్నంటి
వాడుదేరే వలపుల వన్నెలు వెట్టినది ॥పల్లవి॥

గద్దరి యెవ్వతెరా నీ గారవంపు చెక్కుఁన
నిద్దంపు చంద్రరేఖ నిలిపినది
అద్దిరా దానిగయ్యాళితనమెట్టిదో
ముద్దుఁదనమోము నీ మోమున రాచినది ॥వేడు॥

దిట్టైన యది యెవ్వతెర నీ యధరమందు
కొట్టఁగొన మరుచిలుకులొత్తినది
గట్టిగఁ జూడర దానిగబ్బితనమెట్టిదో తన
గుట్టెల్ల నీకు నాకున బ్రాసెంపినది ॥వేడు॥

చక్కనిదెవ్వతెర నీ సరిలేని మేనఁ దన
మిక్కుటంపు మేనిక్రావి మేళవించినది
అక్కరగాఁ దిరువేంకటాధీశ కూడితివి
మక్కువతో నీకు పరిమళములంపినది. ॥వేడు॥ 158

పాది

అలమేలుమంగ నీవభినవరూపము
జలజాక్షికన్నులకు చవులిచ్చేవమ్మా ॥పల్లవి॥

గరుడాచలాధీశు ఘన వక్షమున నుండి
పరమానందసంభరితవై
నెరతనములు చూపి నిరంతరము నాథుని
హరుషించఁగఁ జేసితి గదమ్మా[1] ॥అల॥

---

1. ఈ పాదమున యతిభంగము. 'జేసితౌఁగదమ్మా' అని యుండఁ బోలును.

శశికిరణములకు చలువల చూపులు
విశదముగా మీఁద వెదచల్లుచు
రసికత పెంపునఁ గరఁగించి యెప్పుడు నీ
వశము చేసుకొంటి వల్లభునోయమ్మా ॥అల॥

రట్టడి శ్రీ వేంకటరాయనికి నీవు
పట్టపురాణివై పరఁగుచు
వట్టిమాఁకులిగిరించు వలపుమాటల విభు
జట్టిగొని వురమున సతమైతివమ్మా. ॥అల॥ 159

దేశాక్షి

ఒడయఁడవు నిసుఁదాసి యుండవశమా తరుణీ
చిడుముడియలుక చేతిచిలుకఁ బగచేసె ॥పల్లవి॥

గారవపు జలరాశికన్య నీతోనలిగి
ఆరామములలోన నలయఁగాను
వైరంపుబాణమై వనజమిరుమై గాఁడె
ఈరీతి నీ యలుక యిల్లు పగఁజేసె ॥ఒడ॥

ఎలజవ్వనిటు నీకు నెదురుచూచుచు వెడలి
చెలఁగి వెన్నెలకు విచ్చేయఁగాను
నలువొందఁ జంద్రకిరణములు మయివడిఁ బొక్కి
బులుపుఁ గోపము తోడఁబుట్టుఁ బగచేసె ॥ఒడ॥

పంతంపు శ్రీసతికిఁ బతివి వేంకటరమణ
కాంతహృదయంబెఱిఁగి కలయఁగాను
అంతలోననె మదనుఁడలయించె నిప్పుడిటు
కొంతవడి నీకసరు కొడుకుఁ బగచేసె. ॥ఒడ॥ 160

29-వ రేకు. సామంతం

ఎన్నినేఁతలైనఁ జేయునిపుడు యీతఁడు
కన్నెవయసువారినెల్లఁ గాఁకదేర్చె నీతఁడు ॥పల్లవి॥

గుబ్బచన్నుదోయి మెఱుఁగు గులుకరించి చెలఁగి నడచు
గబ్బితావిరమణి చల్లకడవతోడను
సిబ్బమైన చెక్కులందు చిన్నిచెమటగారఁ జెనకి
గబ్బినేఁతలెల్లఁ జేసె కళలుగరఁగ నీతఁడు ॥ఎన్ని॥

వాలుగన్నుదోయి మెఱుఁగు వల్లెవేసివేసి రతికి
కాలుదవ్వురమణి చల్లకడవతోడను
కేలుదమ్మి కంకణాలు గిలుకరించి చెలఁగి నడచు (వ?)
కీలుగొప్పు సడిలి జారఁ గిందుపరిచె నీతఁడు ॥ఎన్ని॥

కొదలుదేరు కోవిలెలుఁగు కుత్తికందు సాళగించి
కదలుమోవిరమణి చల్లకడవతోడను
ఎదురమెరయు వేంకటేశుఁడింతి ప్రేమదీరఁ జెనకి
కదిసి మదనకదనమందు కలికిఁజేసె నీతఁడు. ॥ఎన్ని॥ 161

పాడి

ఏలేయేలే మరఁదలా చాలుఁజాలు చాలును
చాలు నీతోడి సరసంబు బావ ॥పల్లవి॥

గాఁటపు గుబ్బలు గదలఁగఁ గులికేవు
మాటలఁ దేటల మరఁదలా
చీటికి మాటికిఁ జెనకేవే వట్టి
బూటకాలు మాని పోవే బావ ॥ఏలే॥

అందిందె నన్ను నదలించి వేసేవు
మందమేలపు మరఁదలా
సందుకోఁ దిరిగేవు సటకారి వోబావ
పొందు గాదిఁకఁ బోవే బావ ॥ఏలే॥

చొక్కపు గిలిగింత చూపుల నన్ను
మక్కువ నేసిన మరఁదలా

గక్కున ననుఁ వెంకటపతి కూడితి
దక్కించుకొంటివి తగులైతి వీవ ॥ఏలే॥ 162

ఆహిరి

కామిని నీ సౌభాగ్యము గలిగిన ఫలమిది గలిగెను
ఆమని వెన్నెలకేఁటికి నలయుచు వచ్చెదవే ॥పల్లవి॥

గుబ్బల చెమటల పయ్యెద కొనగొంగున నల్లార్పుచు
ఉబ్బున గమనావస్థల నూఁటాడెదవేలే
బబ్బిలికాయల రవములు పదనూపురములఁ గెలయఁగ
తబ్బిబ్బుగ నునుపాదము తాటించెదవేలే ॥కామి॥

ఎత్తిన కరమూలపురుచులిరుగడ మెఱుఁగులు దొలఁకఁగ
తత్తరమందుచు నెవ్వనిఁ దలఁపుచు మ్రొక్కెదవు
ముత్తెపుసరముల వేఁగున మురియుచు నెచ్చరివై నీ
వొత్తిలి నిట్టూర్పులతో నొయ్యన పలికెదవే ॥కామి॥

తావులు చల్లెటి దేహము తలఁపులుమీరిన హారుషము
లోవెలుతుల వెడయాసలు లోపలి కోరికలు
శ్రీ వేంకటగిరినాథుని చెలువపు కౌఁగిటి వుయ్యల
భావజసౌఖ్యాంబుధిలో పలుమరుఁ జెలఁగెదవే. ॥కామి॥ 163

కాంబోధి

చెలికిఁ జక్కఁదనము నేసిన యజుఁడు భూమిఁ
గలవారికెల్లఁ బ్రేమ గలిగించెఁ గదవే ॥పల్లవి॥

గుబ్బలపై కొనగోరిగురుతులంటినచోటు
లబ్బురమై మృగమదమంటినది చూడవే
గబ్బికన్నుల కలికి కప్పిన పయ్యదలోన
నిబ్బరపుఁదనువల్లి నిగ్గులు వెళ్ళఁబారెనే ॥చెలికి॥

కొప్పునఁ దట్టుపుణుఁగు కొలఁదిమ్మిరఁగ నంటినఁ
జిప్పిలి చెక్కులవెంటఁ జిందినది చూడవే
ఒప్పయిన నీ నడపున నొడికపుమట్టియల
చప్పుడు విన్నఁ జిత్తము జల్లురనెఁ గదవే ॥చెలికి॥

చక్కఁదనములచేత సరిలేనివాఁడు గన
దిక్కుల వెలసినట్టి తిరువెంకటేశుఁడు
మక్కువలరఁగ నింతి మరగించి ప్రియమెల్లఁ
జిక్కఁదనముగఁ జేసెఁ జాలదా యింతయును. ॥చెలికి॥ 164

రీతిగౌళ

రాధామాధవరతిచరితమితి [1]
బోధావహం శ్రుతిభూషణం ॥పల్లవి॥

గహనే ద్వావపి గత్వా గత్వా
రహసి రతిం ప్రేరయతి సతి
విహరతస్తిదా విలసంతౌ

విహతగృహౌ [2] వివశౌ తౌ ॥రాధా॥

లజ్జాశబళ విలాసలీలయా
కజ్జలనయన వికారేణ
హృజ్జావ్యవహృత (హిత ?) హృదయా [3] రతి

స్సజ్జా సంభ్రమచపలా జాతా [4] ॥రాధా॥

పురతో యాంతం పురుషం [5] పశ్యైః
కురంటకైర్వా కుటజైర్వా
పరమం ప్రహరతి పశ్చాల్లగ్నా
గిరం వినాపి విధిరతి ముదం ॥రాధా॥

---

1. వి. కే. గం. చరితం - బోధ. 2. పా. కే ; పె. కే. విహితగృహవతౌ.
3. హృదయరతి. 4. జాత. 5. పురుషైర్వకు.

[1] హరి సురభూరుహ మూర్ఖాతివన్వ (మాలోహతీవ ?)
చరణేన కటిం సంవేష్ట్య
పరిరంభణ సంపాదితపులకై
స్సురుచిర్జాతా సుమలతికేవ ॥రాధా॥

విధుముఖదర్శన విగళితలజ్జా
త్వధరబింబఫలమాస్వాద్య
మధురోపాయనమార్గేణ కుచౌ
నిధివద (ద్ద ?) త్వా నిత్యసుఖమితా ॥రాధా॥

సురుచిరకేతక సుమదళ నఖరై
ర్వరచిబుకం సా పరివృత్య (వర్త్య ?)
తరుణీమసింధౌ తదీయదృగ్జల
చరయుగళం సంసక్తం చకార ॥రాధా॥

వచన విలాసైర్వశీకృత (త్య ?) తం
నిచులకుంజ మానితదేశే
ప్రచురసైకతే పల్లవశయ్యనే
రచితరతికళా రాగేణాస ॥రాధా॥

అభినవకల్యాణాంచితరూపా
వభినివేశ సంయతచిత్తా
బభూవతు స్తత్పరా వేంకట
విభుణా (నా ?) స్తా తద్విధినా సతయా ॥రాధా॥

[2] సచ లజ్జావీక్షణో భవతి తం
కచభరం (ర ?) గంధం ఘ్రాపయతి

---

1. ఇది మొదలు ౫ చరణములు సా. రే. పె. రే.ల లో మాత్రము కలవు. ని. రే. లో వేఱు ౫ చరణములున్నవి. అవి యీ పదము కడపట చేర్చబడినవి. 2. ఈ చరణము మొదలు ౫ చరణములు ని. రే. గంఱ. లో నుండునవి.

నచలతిచేన్మానవతీ తథాపి
కుచసంగాదనుకూలయతి ॥రాధా॥

అవనతశిరసాప్యతి సుభగం
వివిధాలాపైర్వివశయతి
ప్రవిమల కరరుహరచన విలాసై
ర్భవసపతి (తిం ?) తం భూషయతి ॥రాధా॥

లతాగృహమేళనం నవసై
కతవైభవ సౌఖ్యం దృష్ట్వా
తత స్తతశ్చరసా (శ్చరతస్తా ?) కేలీ
వ్రతచర్యాం తాం వాంఛంతౌ ॥రాధా॥

వనకుసుమ విశదవరవాసనయా
ఘనసారరజోగంధైశ్చ
జనయతి పవనే సపది వికారం
వనితా పురుషౌ జనితాశౌ ॥రాధా॥

ఏవం విచరత్ హేలా విముఖ
శ్రీవేంకటగిరి దేవోయం
పావనరాధాపరిరంభసుఖ
శ్రీవైభవసుస్థిరో భవతి ॥రాధా॥ 165

30-వ రేకు. ధన్యాసి

ఏవం దర్శయసి [1] హితమతిరివ
కేవలంతే ప్రియసఖీవా తులసీ ॥పల్లవి॥

ఘటిత మృగమద మృత్తికా స్థాసకం
పటు శరీరే తే ప్రబలయతి

---

1. పె-రే. సా-రే. దర్శయతి. ఈ కీర్తనభావము సుగ్రహము గాదు.

కుటిలతద్ఘనభారకుచవిలగ్నంవా
పిటర స్థలే మృత్ప్రీతా తులసీ ॥ఏవం॥

లలిత నవ ఘర్మలీలా విలసనో
జ్జ్వలనం తవ తనుం వంచయతి[1]
జల విమలకేలీవశా సతతం
అలిక ఘర్మాంచిత విహారా తులసీ ॥ఏవం॥

సరస నఖచంద్రలేశా స్తే సదా
పరమం[2] లావణ్యం పాలయతి
తిరువేంకటేశ తత్కరుణా గుణా వా
వరరూప నవచంద్రవదనా తులసీ. ॥ఏవం॥ 166

సామంతం

సారెసారె విన్నవించ[3] జాలమిక నీవు
దారిదప్పి[3] దిరిగేవు తగవా వోరి ॥పల్లవి॥

చెప్పరాదు కడు వలచిన వానివలె నా
కొప్పులోని సవరము కొంటి[3]బోయి
అప్పుడే వొక్కతికిచ్చితట వోరి నా
తప్పుగాని నీవల్ల[3] దప్పులేదు వోరి ॥సారె॥

కడలేని మోహంబు గలవానివలె నా
కడితాసు (?) చీర నీవు కాసెవోసి
వడిగానే[3]గెదవు యవ్వతికియ్యవలెనో[3] నన్ను
పడి[3]బెట్టి యింతనేయవలెనా వోరి ॥సారె॥

॥పల్లవి॥ముద్దుల నా వేలనున్న ముద్దుటుంగరము నీవు
పుద్దండాన[3] గొంటి[3]బోతి వోరి

---

1. పె-రే. సా-రే. సంచయతి. 2. ని-రే. ఆ. సా-రే. పరమలావణ్యం. 3. ని-రే. ౧౧౪. నేగెద వెవ్వతికినో.

తిద్దలేము నీగుణాలు తిరువేంకటేశ నీవు
వొద్దికతో నన్నుఁబాయకుండరా[1] వోరి ॥సారె॥ 167

సామంతం

తలనొక్కమాటాడఁ దలకెక్కె వలపు దీని
తలఁపు రేఁచక మీరు తలరమ్మా ॥పల్లవి॥

చిత్తజు నమ్ములు దాఁకి జీర వారినందుకు పూ
వత్తులు వేయక కాని వాడదమ్మా
బిత్తిగల వారిందరు పచ్చకప్పురము[2] మేన
మెత్తకకాని మానదు మెత్తరమ్మా ॥తల॥

కంటిచూపు కాయజుని వింటిబాణములు దాఁకి[3]
గంటిలేని పోటులాయఁగదరమ్మా
అంట ముట్టరాని తాప మగ్గలమైనది ముల్లు
ముంటఁగాని పోదు మేను మూయరమ్మా ॥తల॥

అప్పుడింత సొబగు లేదతివమొగమునందు
చొప్పులెల్ల బాగులాయఁ చూడరమ్మా
అప్పఁడు వేషాద్రిరాయఁడంగనఁ[4] గలిసెఁ గాన
యెప్పుడూఁ బాయని చనవిచ్చె నమ్మా. ॥తల॥ 168

పాడి

చింతల చిగురులె[5] చిచ్చులట
యింతటిలోనిఁక నేలాగే ॥పల్లవి॥

చక్కని మన్మథ సంవత్సరంబున
చుక్కలరాజే సూరియుఁడై

---

1. సా-రే. తో మమ్ముఁ గూడుకుండరా. 2. సా-రే. పచ్చకప్పురపుమేన. 3. ని-రే. ౧౦౫. వింటిబాణమె మేను. 4. దతివెఁ గలఁగఁ. 5. సా-రే. చిగురేచి.

యెక్కువరాత్రుల యెండగాయునట[1]
యెక్కడిదిక్కు బ్రదుకేలాగే ॥చింత॥

కాంతల నడుములఁ గబవయ్యేడినట
అంతట జివ్వనపామునిని
వింత మీన స(శ?)ని వెలఁదులకన్నుల
నెంత గనగొనో[3] యేలాగే ॥చింత॥

కుంకుమగుబ్బల కుంభరాశికిని
వంకల చంద్రుఁడు వచ్చెనట
వేంకటరమణుఁడు వెలఁదిఁ గూడెనట
యింక నీతమక మేలాగే[4] ॥చింత॥ 169

పాడి

మారుకు మారు నేయ మఱచి నీ వంతలోనె[5]
నేరము లెంచుకొనేవు నేఁటిలోనే తప్పెనా ॥పల్లవి॥

చొక్కపు నీ గుబ్బలపై జూజపు[6] నేఁతలవలె
చిక్కులు జీరలువారఁ జించెనాతఁడు
తెక్కుల నీ వూరకుండి తెలిగన్నుల నీళ్ళు
గుక్కవు నీ చేతులేమి కూరగోయఁ బోయెనా ॥మారు॥

ముసిముసి నగవుల మోవిమీఁది కెంపులవి[7]
కసిగాటు నేఁతలనే కప్పె నతఁడు
అసురసురై నీవు ఆతనిఁ జేయఁగలేక
వుసురనేవప్పుడేమి వూరలేక వుంటివా ॥మారు॥

---

1. ని-శే. ౪౪. రాత్రులు యెండలు గాయఁగ. 2. మీనసాని. 3. నింతె గనమాయనే. 4. నితమకంబేలాగే ; ౯౩. తమకమ్మేలాగే. 5. ని-శే. ౯౩-౧౨౦. నీ వింతలోనే. 6. ని-శే. ౯౩. జూదపు. 7. ని-శే. ౧౨౦. కెంపులు, ౪౩.

కూరిమి నీ కొఁగిటిలోఁ గూడి నీ చిత్తమవెడి[1]
పూరిలోనఁ గాఁపురమైపుండె నాతఁడు
వేరులేని మహిమల వెంకటేశుఁడతనిమై
చూరగొంటి వప్పుడేమి జోడువెట్టుకుండెనా[2] ॥మారు॥

కాంభోది

ఉయ్యాల మంచమునీఁద నూఁచి వేసారితిమి
ముయ్యదించుకయు రెప్ప మూసినాఁ దెరచును ॥పల్లవి॥

చందమామ పాదమాన సతికి వేఁగినదాఁకా
యెందును నిద్రలేదేమి సేతమే[3]
గందపుటోవరిలోనఁ గప్పురంపుటింటిలోన
యిందుముఖి పవ్వళించు నింతలోనే లేచును ॥ఉయ్యా॥

పంచసాయకుని పుష్పబాణమాన యిందాఁక
మంచముపైఁ బవ్వళించి మాటలాడదు
నించిన వాలుగన్నుల నిద్దురంటానుండీతిమి
వంచిన రెప్పలవెంట వడిసీఁ గన్నీరు ॥ఉయ్యా॥

వెన్నెలల వెంకటాద్రివిభుని లేనవ్వులాన
ననుఁ జూచియైనాఁ[4] జెలి నవ్వదాయను
ఇన్నిటాను సంతసిల్లి యీ దేవదేవుని గూడి
మన్ననల యింత (నింతఁ?) లోన మలసీని[5] జెలియ ॥ఉ॥

31-వ రేకు. కాంభోది

ఉండఁబాసీ నడవిలో నొకతె నేను
ఎండలు నీడలు గాసీ నేమి నేతురా ॥పల్లవి॥

---

1. ని-రే-౯౩-౧౨౦. గూడిన చిత్తమనెడి. 2. వేంకటేశ్వరుఁడు నిన్ను చూరగొనే టప్పుడేమి జోడు వెట్టుకుంటివా. 3. ని-రే. ౩. దేమినేతునే. 4. జూచినాఁ. 5. మన్నన యింతలోనే మలసీనే.

చిన్ననానడుము చూచి సింహము దగ్గరెసంటా
ఉన్నతపు గుచములకొరసెఁగరి
మున్నిటి పొందులు వైరమును జేసె మృగపతి
యిన్నిటికి నగ్గమైతి[1] నేమి నేతురా ॥ఉండ॥

నిండు నా నడపు చూచి నెమలి దగ్గరి[2] వచ్చె
బండు నేసి నారుసూచి పాయదు పాము
రెండుఁ జూచి పగయుఁ గూరిమి దోఁచె[3] నింతలోనే
యిండె వట్టి నిన్నిటికి నేమినేతురా ॥ఉండ॥

కోరి నాపలుకు విని కోవిల దగ్గర వచ్చె
చేరీ నామోవికిదె చిలుక నేఁడు
గారవాన నిన్నియు వేంకటగిరి విభుఁడా
యేరా యిట్టి చేకొంటివేమి నేతురా. ॥ఉండ॥ 172

శంకరాభరణం

వెక్కసమగుఁ గుచవిభవములు
జిక్కవా (వ?) పులుగుల[4] జగడములే ॥పల్లవి॥

చింతచేత నిదె చెలియ నుదుటిపై
చెంతలఁ జెదరిన చిరునెరులు
కాంత కన్నులను గండుమీలకును
కంతుఁడు వేసిన గాలములే ॥వెక్క॥

తమకంబునఁ గాంతకుఁ గరమూలపు
చెమటల తావుల చెలువములు
మమతలఁ బెంచిన మరుని కొంతముల
జమళితీఁగెలకు జలకములే ॥వెక్క॥

---

1. ని-రే. ౧౦౬. నేనగ్గమైతి. ని-రే-ళ. కినగ్గలమైతి. 2. దగ్గర. 3. ని-రే. ౧౦౭. రండుఁజూచి శిఖికిఁ బగయుఁ దోఁచె. 4. ని-రే. ౯. జిక్కవ చూపుల.

తెఱవమోవిపై [1] తిరువేంకటపతి
గుఱుతులు నేసిన కురుఁబసలు
ఒఱగి వివశతల నుండఁగ సురతపు
మఱపులు దెలిపిన మర్మములే. [2] ॥వెక్క॥ 173

61-వ రేకు. కొండమలహరి

భోగీంద్రశయనుని బోయతి దివ్య
భోగాలు మరిగిన బోయతి ॥పల్లవి॥

పొదిగొన్న [3] పెనుఁగొప్పు బోయతి మించుఁ
బొదలిన గుబ్బల బోయతి
పొదలఁ [4] బూవులు చూచి బోయతి యంప
పొది సవి [5] వెరచెనె బోయతి ॥భోగీ॥

పొడల గందపుమేని బోయతి పచ్చి
పొడికప్పురపుఁ బూఁత బోయతి
పొడవైన హరిఁ జూచి బోయతి నేఁడు
పుడుకు వేఁదురుగొన్న బోయతి ॥భోగీ॥

పొందైన రచనల బోయతి పతిఁ
బొందక పొందిన బోయతి
పొందులెరఁగని [6] బోయతి రతిఁ [7]
బొందె వేంకటపతి బోయతి. ॥భోగీ॥ 174

ముఖారిపంతు [8]

ఎవ్వఁడో వీఁడేల తంగి వచ్చి
నవ్వి నవ్వి నాతోనే ॥పల్లవి॥

---

1. మోముపై. 2. ఈ 30-వ రేకులోని మిగిలిన నాల్గు పాటలు IV-వ సంపుటము తుదలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారిచే పరిశోధింపఁబడి చేర్పఁబడినవి. 31-వ రేకు మొదలు 50-వ రేకు వఱకుఁగల పదములు వారు ఆ సంపుటమున చేర్చి ప్రకటించినారు. 3. ని-రే. 31. పొదిగిన. 4. పొదలుఁ బూ. 5. సా-రే. సవ్వి. 6. ని-రే. పొందులు యరఁగని. 7. రతి అన్న మాటలేదు. 8. ని-రే.. 31. ముఖారి.

పచ్చిపాలే పచ్చిపాలే
పచ్చిపాలే తోడంటుఁబాలే
వచ్చి వచ్చి వాడ వాడలఁ
బొచ్చి యారగించెఁ జూడరే ॥ఎవ్వ॥

పెంటపెరుగే పెంటపెరుగే
పెంటమంద పెనుఁబెంట పెరుగే
అంటకంటకు మనఁగానే వాఁడు
వొంటి నారగించీ నోయమ్మా ॥ఎవ్వ॥

బొంకుగోరో బొంకుగోరో
బొంకుగోరో కోరో పొలఁతులు
వేంకటేశుఁడు వేసాలరాయఁడు
అంకెలా నన్ను నలరించెనే[1]. ॥ఎవ్వ॥ 175

సామంతం

ఎటువంటి భోగి వీఁడెటువంటి జాణ
వటపత్రమున నున్నవాఁడా వీఁడు ॥పల్లవి॥

పొదిగొనఁ బూచిన పున్నాగతరులలో
పొదలుఁ బుప్పొళ్ళపైఁ బూఁదేనె సోనలు
గదలుచు జడివానకాలంపుఁ బెదపెద్ద
నదులై పారనున్నతిని
కదలని నడిగడ్డ కల్పభూజంబుల
పదిలమైన నీడ బంగారు చవికెలో
కదిసిన జలరాశి కన్నెకొఁగిటఁ గూడి[2]
వదలకెప్పుడు నున్నవాఁడా వీఁడు ॥ఎటు॥

---

1. లంకెలా నన్ను నలయించెనే. 2. ని-రే..ఓ..కొఁగిటిలోన.

వలనగు తావుల వాసంతికలలోన
కెలఁకుల నరమోడ్పుఁ గెండామరలయందు
పొలయుచు గొజ్జంగపూవుల దూఁకితో
లలితంపు గాలి చల్లఁగను
కొలఁదిమీరిన మంచి కోనేటి పన్నీటి
జలములలో నున్న జలజముఖులుఁ దాను
అలరుచుఁ దగనోలలాడుచు నేప్రొద్దు
వలపులు చల్లినవాఁడా వీఁడు ॥ఎటు॥

లోకము లోపలి లోలలోచనలెల్లా
జోకైన తనవాలుఁ జూపులచేఁ జిక్కఁ
యీకడాకడ చూడనెఱఁగక నిజమైన
సాకారమునకె[1] మెచ్చఁగను
పైకొన్న సరసపుఁ బలుకులఁ గరఁగించి
యేకాంతమున సౌఖ్యమెల్లఁ జేకొనుచుఁ దా
నీకడఁ దిరువెంకటేశుఁడై యున్నాఁడు
వైకుంఠపతియైన వాఁడా వీఁడు. ॥ఎటు॥ 176

శ్రీరాగం

వేవేగన రానివిభునితోడి పొందు
యేవూరికేపూరు యేపూరే ॥పల్లవి॥

ప్రేమమెఱిఁగి రాఁడు పిలిచిన సతితోడ
యేమందమేమందమేమందమే
భామిని తను నొవ్వఁబలికెననుచు నాడె
యేమాఁటకేమాఁట యిది యేఁటికే ॥వేవే॥

డామాయ నిదె వచ్చి సటలెల్లఁ బచరించి
యేమేలుకేమేలు ఇదియేఁటికే

---

1. సాకారములకె.

కామునిశరముల(గా(గునింతకు(జెలి
యేమిటికింక మనమేమిటికే ॥వేవే॥

దిమ్మరితనముల([1]దిరువేంకటేశుని
రమ్మను రమ్మను రమ్మనవే
నెమ్మనమలర(గ నే(డింతలోననే
కమ్మర(గమ్మర(గరుణించెనే. ॥వేవే॥ 177

దేసాళం

॥పడు॥

నెయ్యములల్లోనేరేళ్ళో
పొయ్యన వూరెడి పువ్విళ్ళో ॥పల్లవి॥

పలచని చెమటల బాహుమూలముల
చెలమలలోనా(జెలువమునే
థళథళమను ముత్యపు(జెఱ(గు సురటి
దులిపేటి నీళ్ళతుంపిళ్ళో ॥నెయ్య॥

తొటతొట(గన్నుల(దొరిగేటి నీళ్ళ
చిటి పొటి చెలుకల చిరునగవే
వటఫలంబు నీ[2]వన్నెల మోవికి
గుటుకలలోనా గుక్కిళ్ళో ॥నెయ్య॥

గరగరికల వేంకటపతి కౌ(గిట
పరిమళములలో బచ్చనలు[3]
మరునివింటి కమ్మనియంప విరుల
గురితా(కులినుపగుగ్గిళ్ళో. ॥నెయ్య॥ 178

శుద్ధవసంతం

॥డడే॥

ఎన్ని సేసినా నీకు నిది గొత్తలా
అన్నిటిలోపల నుండే ఆత(డౌదో కావో ॥పల్లవి॥

---

1. ని-శే. ఓ. ములతిరువేం. 2. ని-శే. లా. లంపు యీ వన్నె. 3. బచ్చనశే.

వొలఁతి మొయ్యిఁదీగెపై పులకలు వొడమించే
విల నిన్నుఁ దలఁపించి యిది గొత్తలా
తలకొన్న వేణునాదమునసే వట్టిమాఁకు
లలరఁ జేసినవాఁడవౌదువో కావో ॥ఎన్ని॥

గుట్టునఁ బయ్యెదకొంగు గుబ్బలనె జారించే
విట్టె నీప్రేమనే యింతికిది గొత్తలా
మట్టుకొని వేణురవమున గొల్లెతల చీర
లట్టు నిట్టు వదలించి నాతఁడౌదో కావో ॥ఎన్ని॥

కాంత కవుఁగిటను వేంకటగిరి విభుఁడా నీ
వింత మేను మఱపించుటిది గొత్తలా
పంతమాడి యడవిలో పసుల నీరాగాల
రంతులనే మఱపించే రాజవవుదో కావో. ॥ఎన్ని॥ 179

62-వ రేకు. ఆహిరి[1]

ఎంతవడి దాఁక నీ యెల[2] యింపుఱ
సంతమై విభునికిటు చనవియ్యరాదా ॥పల్లవి॥

పొగరుఁగెమ్మోవి గిరుపుల నగవులాఁడి నీ
పగడవాతెర దెరచి పలుకవమ్మా
బిగువుఁ బొలయలుక మురిపెముల నీ సొబగెల్ల[3]
సగమాయఁ జలమింకఁ[4] జాలించరాదా ॥ఎంత॥

కలికి నునుమెఱుఁగు బుల[5]కల గుబ్బలాఁడి నీ
సొలపుఁగన్నులు దెరచి చూడవమ్మా
వలపు వసివాడ జవ్వనపు లేఁదీగతో[6]
తలఁకేపు కోపంబు తలఁగించరాదా ॥ఎంత॥

---

1. ని-రే. ౧౦౧. ముఖారి. 2. నీ వెల. 3. పములనే తనువల్లి. 4. జెలి యింక. 5. మించుఁబుల. 6. కొఁదీగతో.

లావణ్యముల సొబగులాఁడి నీ ప్రియుఁడైన
కోవిదునిపైఁ బ్రేమ గులుకవమ్మా
శ్రీ వేంకటేశ్వరుఁడు చెలఁగి నిను మన్నించె
[1]నీ వేఁడుకలనైన నిట్లుండరాదా. ॥ఎంత॥ 180

ఆహిరి

శిఖిత నవ్వులవాఁడు శిన్నెకా వీఁడు
వెఱపెఱిఁగడు సూడవే సిన్నెకా ॥పల్లవి॥

పొలసుమేనివాఁడు బోరవీఁపువాఁడు
నెలసు మోరవాఁడు సిన్నెకా
గొలసుల వంకల కోరలతో భూమి
వెలసినాఁడు సూడవే సిన్నెకా ॥శిఖిత॥

మేఁటి కుఱుచవాఁడు మెడమీఁది గొడ్డలి
సీటకాలవాఁడు సిన్నెకా
ఆఁటదానిఁ బాసి అడవిలో రాకాశి
వేఁటలాడీఁ [3]జూడవే సిన్నెకా ॥శిఖిత॥

బింకపుమోఁతల పిల్లఁగోవివాఁడు
సింక సూపులవాఁడు సిన్నెకా
కొంకక కలికియై కొసరి కూడె నన్ను
వేంకటేశుఁడు సూడవే సిన్నెకా. ॥శిఖిత॥ 181

శ్రీరాగం

చెల్లఁబో అలుగ నేఁడు సిగ్గుగాదా
వొల్లని వీనిఁ బాసి వుడికీ నామనసు ॥పల్లవి॥

---

1. యీ వేడుకలనైన యిట్లు. 2. ని-రే. ళం. సామంతం. 3. లాడె సూడ.

పొలసి యీ ప్రాణమిట్టే పోయినాఁ బోయఁ గాక
తలవంపు నేనే యీ తనువేఁటికే[1]
కలసియుఁ గలయని కఠిచిత్తుని వీని
పొలసి కమ్మరఁ జూచీ నామనసు ॥చెల్ల॥

మరుతాపమున మేను మాఁడిన మాఁడెఁగాక
పరులబారికిఁ జిక్కఁబ్రదుకేఁటికే
విరహాన నొకతెపై వేదనఁ బొరలు వీని
కరుణలే కోరీని కష్టపు నామనసు ॥చెల్ల॥

సడిఁబెట్టి వయసిట్టే చంపినఁ జంపెఁగాక
వడిఁబెట్టి వేఁచే నావయసేఁటికే
కడు జాణఁడైన వేంకటగిరీంద్రుఁడు వాని
వొడలు సోఁకిన నిట్టే వుబ్బెడి నామనసు. ॥చెల్ల॥ 182

కాంభోది

ఇదె మొగంబిదె యద్దమిఁకనేఁటికే మిగులఁ
బదరేవు చెలివద్ద[2] బవళించి నీవు ॥పల్లవి॥

పెట్టినది నాయకుని బిరుదు పెనుఁబెండెంబు
కట్టినది యతనిమెడ కంటమాల
యెట్టు బొంకెదవె చెలి యిందాఁక బంగారు
పట్టెమంచముమీఁదఁ బవళించి నీవు ॥ఇదె॥

పుక్కిటిది నాయకుని పొందైన తమ్ములము
చెక్కిటిది పతినొసలి చిన్నిచెమట
యిక్కువెరిఁగియు బొంకనిఁకనేల చెలి యతని
పక్కనే యిందాఁకఁ బవళించి నీవు ॥ఇదె॥

---

1. ని-రే. ళం. తగురేఁటికే. 2. సా-రే. పతివద్ద.

బచ్చెనలు కుచయుగముపై నతని [1]మృగమదము
లచ్చెనలు కొనగోళ్ళలాంచనములు
ఇచ్చకునిఁ దిరువేంకటేశుఁ గూడితివె చెలి [2]
పచ్చలోవరి [3] లోనఁ బవళించి నీవు. ॥ఇది॥ 183

శ్రీరాగం

పిడికిటి తలఁబాల పెండ్లికూఁతురు కొంత
పెడమరలి నవ్వినె పెండ్లికూఁతురు ॥పల్లవి॥
పేరుకల జవరాలె పెండ్లికూఁతురు పెద్ద
పేరులముత్యాలమెడ [4] పెండ్లికూఁతురు
పేరంటాండ్ల నడిమి పెండ్లికూఁతురు విభుఁ
బేరు కుచ్చ [5] సిగ్గువడీఁ బెండ్లికూఁతురు ॥పిడి॥
బిరుదు పెండెము వెట్టిఁ బెండ్లికూఁతురు నెర
బిరుదు మగనికంటెఁ బెండ్లికూఁతురు
పిరిదూ (పిరుఁదూ ?) రినప్పుడె పెండ్లికూఁతురు పతిఁ
బెరరేఁచీ నిదివో పెండ్లికూఁతురు ॥పిడి॥
పెట్టెనె [6] పెద్దతురుము పెండ్లికూఁతురు నేఁడె
పెట్టెఁడు చీరలుగట్టిఁ బెండ్లికూఁతురు
గట్టిగ వేంకటపతికౌఁగిటను వడి [7]
వెట్టిన నిధానమైన పెండ్లికూఁతురు. ॥పిడి॥ 184

బౌళి

పెట్టని కోటిందరికిఁ బెండ్లికొడుకు బొమ్మఁ
బెట్టె నసురలకెల్లఁ బెండ్లికొడుకు ॥పల్లవి॥

---

1. ని-రే. ఎఱ. పైకతని. 2. దేవ్వరునిఁ గూడితివి. 3. సా-రే. పచ్చల వోవరి.
4. ని-రే. ఎఱ. ముత్యాలపెండ్లి. 5. కుచ్చి. 6. పెట్టెది. 7. కౌఁగిటను పెట్టిన.

పెల్లగించి భూమెత్తీ[1] బెండ్లికొడుకు వాఁడె
పిల్లఁగోవి రాగాల పెండ్లికొడుకు
పెల్లైన యీవుల పెండ్లికొడుకు వాఁడె
పిల్లఁదీపుపెన్నుద్ది పెండ్లికొడుకు ॥పెట్టని॥

పెంచెపు శిరసుపాగ పెండ్లికొడుకు గుం
పించిన కోపగించీఁ బెండ్లికొడుకు
పెంచకప్పుదే పెరిగెఁ[2] బెండ్లికొడుకు వల
పించెఁ జక్కనిసిరిఁ బెండ్లికొడుకు ॥పెట్టని॥

పెంటపెరుగులదొంగ పెండ్లికొడుకు భూమిఁ
బెంటి పోతులఁ గూరిచెఁ బెండ్లికొడుకు
గెంటులేని వేంకటగిరిమీఁదను వాఁడె
పెంట వెట్టుకున్నవాఁడు పెండ్లికొడుకు. ॥పెట్టని॥ 185

63-వ రేకు. ముఖారి

పైపై దూరక పదరో యింతి
కోపాన బానైనఁ గానీఁ గాని ॥పల్లవి॥

పరివారపుఁ బడఁతులేఁటికే
దొరలనంపేరు తొలరో
సరసపు తమజగడాల నిట్టే
పరుల దూరేరు పచ్చిగనే ॥పైపై॥

చక్కని విభుని సారెకుఁ జెలులు
వెక్కసాలాడక విడరో
దిక్కులకెల్లాను తెలివఁ బాపి తా
నొక్కఁడే విచ్చేయుబొచ్చెమని ॥పైపై॥

---

1. ని-రే. ఇఁ. మెత్తెఁ బెండ్లి. 2. కపుదే వెరిగే పెండ్లి.

శ్రీ వేంకటేశుఁడు చెలువుఁ డొక్కఁడే
యేవంకకేఁగిన నేమౌను
భావించి యురముపైనున్న కొమ్మదా
నేవేవి గడించె నెఱఁగరా[1] ॥పైపై॥ 186

ఆహిరి

గుట్టునఁ గోరికలెల్లఁ గొల్లవట్టీ నీ[2]
పట్టపుదేవికి నీకుఁ బల్లాండు పల్లాండే ॥పల్లవి॥

పచ్చల సందిదండలు బాహుపురులు మెరయ
నెచ్చెలిపై మేను సోఁక నిలుచుండి
పచ్చవిలుకానితల్లి బంగారుదోసిట నీపైఁ
బచ్చకప్పురము చల్లీఁ బల్లాండు పల్లాండే ॥గుట్టు॥

మంతనపు మాఁటలతో మాఁటుగ నిన్ను సొలసి
కొంతపు గోళ్ళ నిగ్గు గుమ్మరింపుచు
చెంతలఁ జెంగలువలు చెలులు చేనందియ్యఁగ
పంతమున నీపై వేసి ప(సీఁబ?)ల్లాండు పల్లాండే ॥గుట్టు॥

అలరుల మేడలోన అలమేలు మంగ నీ[3]
యలయిక దీరఁ బ్రేమ నలరఁ జేసి
కలసి వేంకటేశ నీ కొఁగిలి చేకొనీ నిదే[4]
పలుమారు మీకు మీకుఁ బల్లాండు పల్లాండే. ॥గుట్టు॥ 187

మాళవి

తఱుచు సూసకపు ముత్యపుఁ దలఁబాలతో
నెఱుల తుఱుము వంచీనే నెలఁత ॥పల్లవి॥

---

1. సా-రే. నెఱఁగదా. 2. ని-రే. ౩౩. ట్టేని నీ. 3. ఇది పె-రే. పాఠము, సా-రే. ని-రే. మంగ నిదే. 4. ని-రే. చేకొనె నిదే.

పచ్చ దోరణము బలుకులింటికిని
పచ్చిముత్యాలనే కట్టె బాసికము
ముచ్చటలేనగవుల ముంగిట ముగ్గులువెట్టి
నిచ్చకల్యాణములాడీనే నెలత ॥తఅచు॥

బచ్చెనల మెఱుగు గుబ్బల అయిరాణి[1] దెచ్చి
కుచ్చు బులకలబూజ[2] గుండలాయను (?)
దిచ్చరిమరుని దెచ్చి తెరమర గెడలించి[3]
హెచ్చిన పెండ్లికూతురే నెలత ॥తఅచు॥

మరువింటి పేరింటి మంచిలగ్నమునందు
పరువంపు జనుదోయి పరపుమీద
తిరువేంకటగిరిదేవునికౌగిట గూడి
నిరతంపు సిరులందెనే నెలత. ॥తఅచు॥ 188

నారణి దేశాక్షి[4]

ఎందరికి మోహించి యెందు వోతివో నీ
యందపు జేతలు నాతో నానతియ్యరాదా ॥పల్లవి॥

పాదమున నంటిన పచ్చకప్పురములోన
వేదుగా దులసితావి విసరీని
యేదెస బవ్వళించితి వెవ్వతె పాదములొత్తె
నాదరముతోడ నాతో నానతియ్యరాదా ॥ఎంద॥

చెలువంపు నొసల నించిన[5] పచ్చి కస్తూరి
తులసి పరిమళము దొలకీని
యెలమి నెక్కడకేగి యెవ్వతెకు మొక్కితివో
అలవి దేరగ[6] నాతో నానతియ్యరాదా ॥ఎంద॥

---

1. ని-రే. ఇఅ. లనైరేనిదెచ్చి. 2. బులుకతె బూజ. 3. లించె. 4. ని-రే. ఇఅ. నారాయణి దేశాక్షి. 5. మించిన. 6. దీరగ.

ఉరము నీ మాణికాన వొసరిన జవ్వాది
సరిగాఁ దులసితావి చల్లీని
తిరువేంకటేశ పొందితివి నన్నిదె నీ
యరవిరి విధమైన నానతియ్యరాదా. ॥ఎంద॥ 189

శ్రీరాగం

చలిగాలి వేఁడేల చల్లీనె కప్పురపు
మలయజము తానేల మండీనే ॥పల్లవి॥
పాపంపు మనసేల పారీనే నలుగడల
చూపేల నలువంకఁ జూచీనే
తాపంపుమేనేల తడవీనె పూవింటి
తూపేల చిత్తంబు దూరీనే ॥చలి॥
వాయెత్తి చిలుకేల వదరీనె పలుమారు
కోయిలలు దామేల గొణఁగీనే
రాయడికి నలులేల రాసీనె మాతోను
కాయజుఁడు తానేల కసరీనే ॥చలి॥
ఏకాంతముననేల యెదురైతినే తనకు
లోకాధిపతికేల లోనైతినే
చేకొనిదె మన్నించె శేషాద్రివల్లభుఁడు
పైకొనిదె మమ్మేల పాలించెనే. ॥చలి॥ 190

వరాళి

కొలిచి బిందెలఁ బోసుకొనుఁగాక యీ
మలయుఁగోరికలనెడి మాదలే పండె ॥పల్లవి॥
పొలఁతి[1] సిగ్గులపోడు వొడిచి చిత్తపుటడవి
తొలుచూపుఁబదనునసె దున్నఁగాను

---

1. ని-రే. ౯౨. పొలితి.

తలపోఁత విత్తఁగా తను చెమటవానలనె
బలువైన[1] తమకమను బంగారు వండె ॥కొలిచి॥

ఇచ్చకపుఁ జిరునగవులింటిలోపలి తోఁట
మచ్చుఁజీఁకట్లై పలుమరుఁ దవ్వఁగా
ఎచ్చుకుందుల సొలపులేతపుజలము వారి
నచ్చుఁగాఁకల పైఁడినక్కులే పండె ॥కొలిచి॥

తగిలి వేంకటవిభుని తనివోని కౌఁగిటను
జగడంపుఁ గూర్మి సరసము చల్లఁగా
నిగనిగని పలుకుఁదేనియలు వేమఱుఁ బారి
నిగుడు విరహాగ్నిమాణికములే పండె. ॥కొలిచి॥ 191

64-వ రేకు. శంకరాభరణం

నాకుఁ జెప్పరె వలపు నలుపో తెలుపో
నూకి పోవఁగరాదు నుయ్యో కొందో ॥పల్లవి॥

పొలఁతి మరునికి వెరవ పులియో యెలువో
వులుకుఁదుమ్మిదమోఁత వురుమో మెరుమో
తిలకింపఁ జందనము తేలో పామో
యెలమిఁ గోవిలకూఁత యేదో పోదో (?) ॥నాకు॥

పొదలిన చలిగాలి పొగయో వగయో
వదలిన కన్నీరు వాఁగో వంతో
వుదరమునఁ బన్నీరు వుడుకో మిడుకో
యెదుటఁ దలవంచుకొను టెగ్గో సిగ్గో ॥నాకు॥

అసమశరుపైపరపుటదనో పదనో
పసగలవానిమోవి పంచదారో తేనో

---

1. బలుపైన.

అసమగతి వానిరాక ఆదో పాదో
రసికు వేంకటేశు పొందు రాజ్యమో లక్ష్మీ. ॥నాకు॥ 192

వరాళి

చెలఁగి కూరాకుగాఁ జేసేవు నీ
తలమీఁదసుండే తరుణిఁబో నేను ॥పల్లవి॥

పిసుకకు పలుమారు పసురువేసీ నంత
వసివాడుకోర్చిన వనితఁ గాను
పస రేఁచి నీవింత పాలించు తొల్లిటి
సిసువయిన[1] నీ పెట్టుఁజెట్టఁబో నేను ॥చెలఁగి॥

చిదుమకు పరుమాసు చెక్కఁనొచ్చి[2] నీవు
వదసము నొక్కేటి వనితఁ గాను
ఎదురెదురనే భూమినెందరు లేరు నీ
నిదురవుచ్చినవారు నేనెవ్వతిని ॥చెలఁగి॥

కందించకు నన్నుఁ గొఁగిట కాఁకల
అందునిందును గడు నలముచును
ఇందిరాపతి వేంకటేశ నీరతుల[3]
పొందు నాకిదె మఱపులకెల్ల నెలవు. ॥చెలఁగి॥ 193

శంకరాభరణం

లేఁతచెమటలనె తెలిసె మాకు నీకు
నీఁతలు మోఁతలునైన యింటిలోని సాము ॥పల్లవి॥

పొదలు నీ నిట్టూరుపులనె తెలిసె మాకు
తుద మీరు వలరాచతొలిసాము
చెదరు నీ నెరులు చూచిననె తెలిసె మాకు
వెదచల్లు కాఁకల విరహపు సాము ॥లేఁత॥

---

1. ని-రే. ఆళ. శిశువనైన. 2. చెక్కఁలు నొచ్చి. 3. నీ రచనల.

పొలఁతి[1] నీ చూపువంపులనె తెలిసె మాకు
తలపోఁతవగల బిత్తరిసాము
పలుకకుండిన నీ కోపాననె తెలిసె మాకు
అలవోక నగవు నీ అరవిరిసాము ॥లేఁత॥

వొద్దికఁ గస్తూరితావులనె తెలిసె మాకు
గద్దరి నీ రతుల చీఁకటిసాము
ముద్దుల నీ నగవుల మోమునఁ దెలిసె మాకు
నిద్దపు వేంకటపతి నెరపిన సాము. ॥లేఁత॥ 194

శ్రీరాగం

ఎనలేని బీరములెండ[2] మావులు
ఇనుపగుగ్గిళ్ళు నీవేమినేనేవే[3] ॥పల్లవి॥

పల్లదపుఁ గోరికల బలిమి గలుగఁబట్టి[4]
తల్లడపుఁ దమకము దక్కొఁగాక
వెల్లిగొను మమతపై విసిగేవు యీ
యిల్లులేని ముంగిలి నీవేమి నేనేవే ॥ఎన॥

లేఁత నీచిత్తములోఁ దాలిమి గలుగఁగఁ బట్టి
చేఁతల నీయలుకెల్లఁ జెల్లెఁగాక
పూఁతమాఁటల సొలపుబొంకులనె దూరేవు[5]
యీఁతలేని చల్లులాట యేమినేనేవే ॥ఎన॥

నెరతనముల నీ నెయ్యము గలుగఁబట్టి
తొరలి వేంకటపతి దొరకొఁగాక
తెరవ నీకితనికిఁ దియ్యపుఁగూటముల
యెరుకలేనిమఱపులేమినేనేవే. ॥ఎన॥ 195

---

1. పె-రే. ౨౩. పొలఁతి. 2. ని-రే. ౩౨. ములే యెండ. 3. నేనేపు. 4. గలు గఁగఁబట్టి. 5. దూలేపు.

ఆహిరి

బయలీఁదించేవే గొల్లపడుచా - నీవె
బయలీఁదించేవు [1] లోపలనె కన్నులను ॥పల్లవి॥
పాలు వోయవుగా గొల్లపడుచా - యీ
పాలకుండలివి లోలోపల [2] నున్నవి
పాలుమాలేవేలే గొల్ల [3] పడుచా - మా
పాలు నీ కేలయ్య పాలవారివా(డవు ॥బయ॥

పచ్చితేనె దేవే గొల్లపడుచ - మాకు
పచ్చితేనె లేదు మోవిపంటనే కాని
పచ్చిమాటలేలే గొల్లపడుచ - పూవు(
బచ్చితేనెలివివో నీ పలుకుల కొనలు ॥బయ॥

పసిచల్లమ్మే గొల్లపడుచా - నీవె
పసివడి తిరిగేపు బడివాయక
పసిబాలవనె గొల్లపడుచా - కురు(
బసల వేంకటగిరిపతి నన్నేలితివి. ॥బయ॥ 196

ధన్నాసి

ఇందూ నందును రుచులెట్లుండునో
కందువెరి(గి మేలుకై కొందువు ॥పల్లవి॥
పదివేలు పళ్యాల పళ్ళిభోగము నీ
వదన నారగింతువప్పాలతో
పొదలిన యింతేసి పొండైన మతితో నీ
సుదతికెమ్మోవినే చొక్కి[4]తివిగా ॥ఇందూ॥
సరిలేని కల్పభూజముల పూవుల పూజ
సిరులుగా సురలచే(జేకొందువు

---

1. చేవే. 2. లివి లోపల. 3. లేవే గొల్ల. 4. ని-శే. ఎఎ. చొక్కితిగా.

పరిపరివిధముల పరిమళములనెడి
తరుణి పువ్వులతావిఁ దగిలితిగా ॥ఇందూ॥

కొత్తయిన కస్తూరితోఁ గోరి తట్టుపుణుఁగు
మెత్తుకొందువు నీవు మేనిండను
ఇత్తరిఁ దిరువేంకటేశ యీ చెలిఁగూడి
హత్తిన చెమటలతో నలరితిగా. ॥ఇందూ॥ 197

65-వ రేకు. కాంభోది

కూరిములే కదవమ్మ కోపమయ్యాని కడు
భారమైన పోటుగాదా పచ్చిదేరే పలుకు ॥పల్లవి॥

పున్నమచందురుని తోఁబుట్టుగైన నీ మోము
వెన్నెలలే కదవమ్మ వేఁచఁజొచ్చిని
పన్నిన పగల వెలుపటివారికంటెను
ఎన్నరాని పగగాదా యింటిలోని పోరు ॥కూరి॥

చిత్తజుని జనియించఁ జేసే మొక్కలపు నీ
చిత్తమిదే కదవమ్మ సిగ్గు వాపీని
మిత్తిపలెఁ జెలరేఁగి[1] మీఁదఁగానే యెండకంటె
నెత్తిమీఁదిచిచ్చుగాదా నీడలోని యెండ ॥కూరి॥

కట్టఁగడ చందనపుగాలికి మీరిన నీ
నిట్టూరుపులేకావా నిగ్గుదేరీని
యిట్టె యివె[2] తిరువేంకటేశుఁగూడఁబట్టి నీకు
చుట్టపుఁబగలే మంచిచుట్టములై నవి. ॥కూరి॥ 198

సామంతం

కడు నీకు మోహించుఁగాని చక్కనివిభు
నెడసి నిమిషమైన నెట్టోరిచేవే ॥పల్లవి॥

---

1. ని-రే. ఎఁ. చెరరేఁగి. 2. యిదె.

పసిఁడిమంచముమీఁదఁ బవళించి యతనితో
కసరులాడెడిఁగుట్టు గాదువో నేఁడు
విసిగించెఁ గదవె యీ విరహాసలము నిన్ను
నిసుమంత దడవైన నెట్లోరిచేవే ॥కడు॥

అడుగులొత్తుచు నీ యడుగులు [1] నతనిమై
కడఁగి వొత్తినయట్లు గాదువో నేఁడు
బడలించెఁ గదవె యీ పరితాపమున నిన్ను
నెడయెడ యలుకలనెట్లోరిచేవే ॥కడు॥

ఒరపైన యతనిపైనొరగి యాతనిమతిఁ
గరఁగించునటువలెఁ గాదువో నేఁడు
వెరవక కలసితి వేంకటపతితోడ
నెఱిఁగెఱుంగని చేఁతలెట్లోరిచేవే. ॥కడు॥ 199

శ్రీరాగం

వనితలఁ గరఁగించు వన్నెకాఁడవు యిట్టె
తనివి దీరవేమిటఁ దగునయ్య విట్టల ॥పల్లవి॥

పైపైనె యేరమణిగుబ్బలకో యిచ్చితివి నీ
పైపైన కరముల వాఁడిగోళ్ళ
దూపిలిన రతితోడఁ దోయఁ (యె ?) డు చేతులతోడ
యేపుననున్నాఁడవిపుడేమయ్య విట్టల ॥వనిత॥

పొందైన యేలలన చూపులకొ యిచ్చితివి నీ
విందైన మురిపెపు (నీ) వేయిగన్నులు
అందపు రెండుగన్నులరవిరి నీ మోమున [2]
చెందమ్మిరేకులఁ బోలుఁ జెల్లునయ్య విట్టల ॥వనిత॥

---

1. ని-శే. ౨౨. యడుగున. 2. ని-శే. ౮౩. గన్నుల అరవిరి ; సా-శే. గన్నుల నరవిరి నీమోము.

కింకల నేసతికో చిక్కెను నీచిత్తమెల్లను
అంకెల నన్నునేలితివబ్బురంబుగా
పంకంపు గస్తూరిమేన పండరంగిపతివై న
వేంకటనగముమీది వెడమాయ విట్టిలా. ॥వనిత॥ 200

ముఖారి - ఏకతాళి[1]

కలసి కాకలబెట్ట కనుసన్నలనె తిట్ట
చలపట్ట నీకు జెల్లే జాణదే యతడు. ॥పల్లవి॥

పగటుగుబ్బలురాయ పసిడి మొట్టలు మ్రోయ
నగవువెన్నెల గాయ నడచేవు
వగ నిన్ను భ్రమయించ వలపువారిధి ముంచ
జగడాలు వచరించ చతురుడే యతడు ॥కలసి॥

చూపులనె పగచాట సొబగుల గనుగీట
దీపు పైపైమీట[2] దిరిగేవు
కోపగింతలనేప కూరిములు పైజూప
రాపులు పెరరేప రసికుడే యతడు ॥కలసి॥

సందుల దండలు జార జవ్వాదిచెమట గార
నందములు దైవార నలసేవు
కందువుల నినుగూడి కరగి సిగ్గులు వీడి
విందై నీతోడుతనాడే వేంకటేశుడితడు. ॥కలసి॥ 201

ఆహిరి

ఎంతపని యిది యానతియ్యరాదా యీ
చింతచే[3]నీ మనసు చిమ్మడబెట్టేవు ॥పల్లవి॥

---

1. సా-రే. యఏకాళి. 2. ఇది ని-రే. లోని పాఠము; సా-రే. దీపుల పైపై మీద.
3. ని-రే. ౧౧౦. చింతరేని మనసు.

పండువెన్నెల బయట బవళించి వేడుకల
సుండి చెలి యేటికో వుసురంటివి
కొండుకవయసు నిడుకోరికల [1] నిట్టూర్పు
లెండలనె యీ చిత్తమేల వేచేవు ॥ఎంత॥

తూగు మంచముమీద దురుము బయ్యద జార
నూగుచును నేటికో వుసురంటివి
కాగేటి [2] కుచగిరులు కమ్మజెమటల దొప్ప
దోగగా తమకంబు తొలగ దాచేవే ॥ఎంత॥

నిద్దంపు వేడుకల నీవు వెంకటవిభుని
వొద్దికై యేటికో వుసురంటివి
వొద్ద నీకెపుడాతడుండవలె నాతనిని
వద్దనగ రాదనుచు వాడబారేవు. ॥ఎంత॥ 202

బౌళి

కావరాదా కరుణించి
వావిగాని వావి వాడీ దరుణి ॥పల్లవి॥

పచ్చిదేరునగ్గి బగబగ మండేటి
చిచ్చరకోలల చేతల
వెచ్చియు వేవని వేదన [3] బొరలుచు
అచ్చపుటాసల నలసీ దరుణి ॥కావ॥

నీదలేని మాకు నిక్కపుటెండల
తాడులేని కట్టుదగులున [4]
గోడలేని పెద్దకోరిక చిత్తారు
వాడుచు లోలోనె వ్రాసీ దరుణి ॥కావ॥

---

1. సా-రే. నీదు కోరికల. 2. సా-రే. కొగిటను కుచ. 3. ని-రే. ఱల. వేదనల. 4. సా-రే. ని-రే. తగులున.

పొందు[1] లేని పొందు భోగపు౦ బ్రియముల
కందెడి తసలోని[2] కర౦గుల
కందువెజీ౦గి వేంకటగిరిపతి నిసు౦
బొందిన[3] తపుకాన౦ బొరలీ౦ దరుణి ॥కావ॥ 203

66-వ రేకు. దేశి[4]

ముదిత చిత్తమునకు మొక్కరమ్మా
తుదలేని పతినిదె తోడితెంచె[5] నిపుడు ॥పల్లవి॥

పొల౦తి గుబ్బలనెడి పొడపు గుబ్బలిమీ౦ది
మొలకచందురునకు మొక్కరమ్మా
నెలవుగ౦ దనపతి నిద్దిరించే యింటిలోన
వెలయు వెన్నెలతీగె వెంట౦దెచ్చె నిపుడు ॥ముదిత॥

వనిత కన్నులనేటి వనజదళములపై
మొన చెంగలువలకు మొక్కరమ్మా
పెనగొన్న తనవిభు పెదపెద కన్నుల
గొనకొన్న పొందులెల్ల౦ గొంటవచ్చె నిపుడు ॥ముదిత॥

అంచగమనకు౦ దొడవైన జవ్వాది నీట
ముంచిన మేనితావికి మొక్కరమ్మా
యెంచరాని తిరువేంకటేశు౦ గూడి యాతని
లంచపు౦ గౌ౦గిటితావి లంకె౦ బెట్టె నిపుడు. ॥ముదిత॥ 204

ముఖారి

రా౦డుగాక సరుగన రసికుం౦డు యిట్టే
నే౦దే మచ్చికలనే నిధులు నిలుప౦డా ॥పల్లవి॥

---

1. ని-రే. పిరందు. 2. లోనె. 3. బొంది తమ. 4. ని-రే. ౩౬. అటతాళం.
5. పె-రే; సా-రే; ని-రే. లలోను 'తెంచె' ననియే.

ప్రేమపు నీ యధరమే పెట్టరానిజీతము
కోమలి నీ తమ్ములమే కొంగుభత్యము
డాము నిన్నుఁ గొలిచిన చక్కని నీ విభుఁడు
యేమరక వలపులయేకరాజ్యమేలఁడా ॥రాఁడు॥

పూఁత నీ గర్వముల చూపులే వారకములు
చేఁత నీ నగవులే పళ్ళెములో కూడు
పూఁతగాని చిత్తమనే వుప్పరిగెనుండినా
బాఁతి పడి నీ గుబ్బలపైఁడి కుండలెత్తఁడా ॥రాఁడు॥

పుయ్యని నీ మేనితావి పువ్వుల చప్పరము
తొయ్యలి నీ కౌఁగిలిది తూఁగుమంచము
కయ్యపుఁ గూటముల వెంకటగిరివిభుఁడు
గయ్యాళి నీ కోరికల గద్దెమీఁద నుండఁడా[1]. ॥రాఁడు॥ 205

ముఖారి

ఇందరినేలితి వింకనేలే (మే?) నీ
యందపుఁ బనులకు నంపుదు గాక ॥పల్లవి॥

పొక్కుచు నిదె వలపుల సింహాసన
మెక్కితి వంగన[2] యింకనేమే
పుక్కిటి నిట్టూర్పుల ప్రసాదములు
చక్కని చెలులకుఁ జల్లుదు గాక ॥ఇంద॥

పరిమళపు సుదుటఁ బట్టునఁ బట్టము
ఇరవుగఁ గట్టితివింకనేమే
తరగని మేని ప్రతాపానలమున
అరుదగు సిగ్గుల నణఁతువు గాక ॥ఇంద॥

---

1. ని-రే. ౧౨౦. సుండఁగా. 2. సా-రే. ననింకనేమే.

రాఁపుల మోహపురతుల రాజ్యమిది
యేపునఁ జేసితివిఁకనేమే
పైపై వేంకటపతిరూప సిరులు
చేపడె నిన్నిటఁ జెలఁగుదు గాక. ॥ఇంద॥ 206

ముఖారి

వెరవకువే యింత వెరగేలా నీకు
నెఱిఁ గురిసీఁ గొప్పున నీలాలు [1] ॥పల్లవి॥

పగడాలు వాతెరఁ బాయక కురియఁగ
మొగిఁ గురిసీఁ గన్నుల ముత్యాలు
మగువ నీవిభుని ప్రేమపుఁగూటమి గన్నుల
మగుడఁ గురిసీ నింక మాణిక్యాలు ॥వెర॥

పడఁతి నీపుట్టానఁ బచ్చలు గురియఁగా
వడిసీని నీమేన వజ్రాలు
కడఁగి నీరమణుని కౌఁకలఁ గూడఁగ [2]
తొడరీ నీగోళ్ళతుదఁ గెంపులు ॥వెర॥

హితవైన తిరువేంకటేశుకౌఁగిట మోహ
రతులఁ బొడమె నవరత్నాలు
ప్రతిలేని లప్పలైన పచ్చి [3] కస్తూరి శయ్య
మితిలేక రాశైనే గోమేధికాలు. ॥వెర॥ 207

ముఖారి - అటతాళం

ఎవ్వరిపై నింతేసి యేల దూరేవే
పువ్వులు నిన్నే తాఁక బొంచెనటవే ॥పల్లవి॥

---

1. ఇది ని-రే. ౧౨. లోనిది. సా-రే. గురిసీ నీలాలు కొప్పునను. 2. ని-రే. ౧౨. కదిసి నీరమణుని కౌఁగిటఁగూడఁగ. 3. సా-రే. పచ్చ.

పండువెన్నెలలు నీపై గాయగా నీ
కెండలాయెనంటా నేల తిట్టేవే
నిండిన చందురుడు నీకు నాతనికి
కొండుకపాయము రూపు కూడవెట్టె నటవే ॥ఎవ్వ॥

చల్లగాలి నిన్నును జాలిబెట్టెనంటా
వెల్లిగ నాకేలేలట్టె విఱిచేవే
మెల్లనే నీవిభుని మేనితావి యింతేసి
చల్లుమని గాలియేమి చాటెనటవే ॥ఎవ్వ॥

కోవిలలు నిన్ను గోపగించెనంటా
యీవల నావలనెల్ల నేల దూరేవే
శ్రీ వేంకటేశుని చెలియ నీకొగిట
చేవగా గూడుమని చెప్పెనటవే. ॥ఎవ్వ॥ 208

సాళంగం

నీవు దురగముమీద నేర్పు మెరయ
వేవేలు రూపములు వెదచల్లితపుడు ॥పల్లవి॥

పదిలముగ నిరువంక పసిడిపింజల యంప
పొదుల తరకసములొరపులు నెరపగ
గదయు శంఖంబు జక్రము ధనుఃఖడ్గములు
పదివేలు సూర్యబింబములై నవపుడు ॥నీవు॥

సొరిది శేషుని పెద్దచుట్టు పెనుగేవడము
సిరిదొలక నొకచేత జిత్తగించి
ధరమునకు దొడవైన ధూమకేతువు చేత
నిరవైన బల్లెమై యేచెనందపుడు ॥నీవు॥

కరకజడతో రమాకాంత జయలక్ష్మియై
తొరలి కౌఁగిట నిన్నుఁ దొడికి పట్టి
చరచె వెను వేంకటస్వామి నిను గెలువుమని
మెరుఁగు కుచకుంభముల మిసిమితో నపుడు. ॥నీవు॥ 209

67-వ రేకు. కాంభోధి

కాంత నీ నెరుల చీఁకటినతఁడు భ్రమయఁగా
చింత చీఁకట్లు ముంచినది యరుదా ॥పల్లవి॥

పొలఁతి[1] నీ చిఱునవ్వు పువ్వులాతఁడు గోసి
కులికి కన్నుల నొత్తుకొనఁగాను
వలరాయఁడపుడు తన వాఁడి పువ్వు (వు ?) టమ్ములను
చలముకొని[2] మిమ్ము ముంచక మానునా ॥కాంత॥

నెలఁత నీపలుకుఁదేనియలాతఁడిటు గ్రోలి
సొలయుచును మైమరచి చొక్కఁగాను
తలఁపఁ గోవిలల యమృతంపుఁ బలుకుల వెల్లి
అలర మీమీఁదఁ గురియక మానునా ॥కాంత॥

పరగు నీ మెఱుఁగు గుబ్బలనెడి (నేటి ?) గిరులపై
తిరువేంకటేశ్వరుఁడు తిరుగఁగాను
పరువంపు వలపు తాపలపెద్దకొండలై
గరిమతో మీకుఁ బెరుగక మానునా. ॥కాంత॥ 210

శ్రీరాగం

పతిఁ గలసి మేనెల్ల పరవళంబగుకంటె
హితవిరహమున నెడిరి నెఱుఁగుటే మేలు ॥పతి॥

---

1. ని-రే. ఉళ. బొలిఁతి. 2. దలకొని మిమ్ము.

పరపీడ గావించి బతుకు బతుకుటకంటె [1]
పరహితము చేయునాపదలె మేలు
సిరుల నడిమికి భయము నేయు చనుఁగవకంటె
తరుణీ నీ [2] నెన్నడిమిదైన్యమే మేలు ॥పతి॥

కాంత నితరులకింద గరువించుకంటె (?) మతిఁ
జింతఁగంచుచు సలయు సిలుగె [3] మేలు
కుంతలంబుల కిందఁ గులుకుఁ జూపులకంటె
చెంతలను నీతురుము చెదరుటే మేలు ॥పతి॥

తొడరి సరివారి వొత్తుడుకు నోర్చుటకంటె
గొడవతో వాఁడి గైకొనుటె మేలు
పడఁతి నీ వెంకటప్పనిరతి నలయుకంటె
కెడపి కొనగోళ్ళ సోఁకించుటే మేలు. ॥పతి॥ 211

ముఖారి

వన్నెమాటల వలతువా నీవు నామనసు
కన్నుపెట్టఁగఁ గదా కడుబేలవైతి ॥పల్లవి॥

పట్టుకొని నిన్నుఁ గోపముదీర చూపులనె
కట్టివేసినఁగదా [4] గర్వమడఁగు
అట్టునిట్టును నీకు సయ్యలనసాదయిను
బెట్టికా నీచేతఁ బిరివీకులైతి ॥వన్నె॥

మరిగించి నిన్ను నామనసారఁ గుచగిరుల
చరులఁ దోసినఁ గదా చలమణఁగును
అరిది మోహమున నీయడుగులకు మడుగులేఁ
బరచికా విరహతాపమునఁ బడవలసె ॥వన్నె॥

---

1. ని-రే. ఎఱ. బతుకుకంటె. 2. రుణినెన్న. 3. సిరులె. 4. ని-రే. ఇఁ. సినఁగాక.

చెనకి నిన్నిట్ల నాచేయార(ఁ గోరికల
తనివి దీర్చిన(ఁగదా [1] తగులవుదువు
ఘనమూ ర్తివై న వెంకటగిరీశ్వర నీకు
నొనర లోనైకదా వొడతెర(ఁగనైతి. ॥వన్నె॥ 212

ముఖారి

కొలనిలోన మును గోపికలు
మొలక నవ్వు (వు?) లతో మ్రొక్కి_రి నీకు ॥పల్లవి॥

పిరు(ఁదులు దా(ఁటిన పించెపుటలకల
తురుములు వీడ(గ(దొయ్యలులు
అరిదినితంబములందునె దా(చుక
మురిపెపు(గరముల మొక్కి_రి నీకు ॥కొలని॥

నిద్దపు మానము నెల(తలు లో(గుచు
గద్దరి తొడలనె కట్టుచును
ముద్దుటుం(గరంబుల కరములతో
ముద్దులు గునియుచు మొక్కి_రి నీకు ॥కొలని॥

పాలిండ్ల పెనుభారంబుల కర
మూలపు మెఱు(గులు ముంచ(గను
వేలపు(బ్రియముల వేంకటేశ నిను
మూలకు(బిలుచుచు మొక్కి_రి నీకు. ॥కొలని॥ 213

కాముక్రియ [2]

మూసరె మాయలు మగువలు నే(
గాను కానుచు(గనలీ శిఖపు ॥పల్లవి॥

---

1. ర్చినఁగాక. 2. ని-రే. xv. ఆహిరి.

పాలట [1] దొంగిలె బాలుఁడు గో
పాలుల గూడుక పలుమురును [2]
పోలవీమాఁటలు బొంకులు యిది [3]
యేలె యేలె మీరెలజవ్వనులు ॥మాన॥

సారెకు వెన్నలు చవులట [4] యీ
దూరులు మీకిఁక [5] దొసగులు
చేరువ గరిమలు చెల్లవు మీరు
పోరె పోరె వొరపుల [6] నెర సతులు ॥మాన॥

కింకలు మీకివి [7] గెలుపులు నెల
వంకలు మీకివి [8] వన్నెలు
వెంకటపతి మీ విభుఁడట మీరు
బొంకక బొంకక పొలఁతులు మనరే ॥మాన॥ 214

ముఖారి

ఎండలు రేయెండలుగా నిరువంక జూచువాఁడు
కొండలుగోట్లునయిన గుణములవాఁడు ॥పల్లవి॥

పాలవెల్లి కొండమీఁద బల్లెగట్టినవాఁడు
పాలలోని పాపఁడన్న ప్రాణమైనవాఁడు
పాలఁబుట్టినట్టికూడు పంచిపెట్టినవాఁడు
పాలునేయి ముచ్చిలించి బదికినవాఁడు ॥ఎండ॥

ఆలపోతువాసతోడ సంటినమేనివాఁడు
ఆలఁగాపరులతోడ నాడినవాఁడు

---

1. పె-రే. ళ. పాలుదొం. 2. సా-రే. ని-రే. మారును. 3. సా-రే. కులు మీ - కే. 4. సారెకు మిక్కిలి చనవులు. 5. ని-రే. మీకివి దొసరులు. 6. సా-రే. వొరపరి. 7. సా-రే. మీరినగెలు. 8. మీకీ పన్నె.

ఆలజాలమైన నీటనలర దేలినవాడు
ఆలపోతు కొండమీద ననువైనవాడు ॥ఎండ॥

పాపరేని మేను దన పానుపు నేసినవాడు
మోపరయి సకలము మోచినవాడు
కోపము శాంతములేని కొండలకోనేటివాడు
పాపము బుణ్యము లేక బదికినవాడు. ॥ఎండ॥ 215

68-వ రేకు. శంకరాభరణం [1]

వేటకాడనంటా నా [2] వెంట బాయవు వోరి
చీటకపు చెంచెత నాచేతిలాగెరగవా ॥పల్లవి॥

పొదలో నేనేసిన పులి నేవేసితినని [3]
పెదపెద్ద యెలుగుల బెదరించేవు
కుదురుగుబ్బల నిన్ను గుమ్మిదునో వుండేవో మేను [4]
చిదియగా మేటిచెంచెత నన్నెఱగవా ॥వేట॥

చేరువ నామోటున జేరిన నామెకముల [5]
నేరుపరినంటా నీవునేనేవు [6]
జీరలుగా కొమ్మ గోర జింతునో పూరకుండేవో
పేరుకల చెంచెత నాబిరుదులెరగవా ॥వేట॥

చొల్లెపు చుట్టలతోడ [7] చూపులకు నడ్డాలు
చెల్లునంటా వచ్చి చెట్టవట్టేవు
వొల్లనన్నగా [8] గూడేవు వుద్దండపు వేంకటేశ
జల్లివింటి చెంచెత నాచలములెరగవా ॥వేట॥ 216

---

1. ని-రే. ఎఱ. వరాళి. 2. నంటా వెంట. 3. సా-రే. పొదలోన నుండేటి పులిని వేశితినంటా. 4. ని-రే. డేవో చిదియ. 5. సా-రే. చేరి నామోటున జేరిన మెకముల. 6. ని-రే. నీవయే నేవు. 7. చూపులతోడ. 8. వొల్లనన్నగూ.

భైరవి

ఏమీననకురే యెప్పుడు మీరు
గామిడియై కాలిన్న(గదలీని బిడ్డ(డు ॥పల్లవి॥
పొలసీననకురే పొదిగి యిందరు(గూ(డి
పులికి తలదీసుకవున్న బాలుని
పలుక(డనకురే బలుమోరతోపు(గోపి
తల(కి సిబ్బితిగొని త(నీ(ద?)లరమ్మ బిడ్డ(డు ॥ఏమీ॥
అడిగీననకురే ఆసదీరదనకురే
కడ(గి చలమరియై గాసి(బెట్టీని
జడలున్నవనకురే జిననుతు(డీశుపు
కడు దూరీ గిరులకు గమనించి బిడ్డ(డు ॥ఏమీ॥
బిత్తలిన్నా(డనకురే పృథివిలో(బిన్నవా(డు
మత్తులై వున్నవారి మడియించీని
చిత్తిణివా(డనకురే శ్రీ వేంకటేశు(డు
యెత్తుక యీరేడులోకాలేలీని బిడ్డ(డు ॥ఏమీ॥ 217

సామంతం

అడుగడుగుకు నీ వాడ(గాను మా
బడలికంతయు(దోయ పండరంగిరాయ ॥పల్లవి॥
పాదికెత్తు మెరు(గారు బంగారుగుండు
నేదదేర మెడ(గట్ట చిత్తగించితి
యేదెస కానికదెచ్చి యిచ్చిరి నీ కెవ్వరో
పాదపుగజ్జెలు మోయ పండరంగిరాయ ॥అడు॥
మద్దికాయలు చెవుల మాణిక్యాల పో(గులు
పెద్దపెద్దముత్యాలు పెంపు మీర(గా

ముద్దల వెన్నపాలు ముచ్చిలించు చేతలవి
బద్దుల పనులై పోయ పందరంగిరాయ ॥అడు॥

వెల్లిగొను వేదుకల వేంకటాద్రిపతివై
తెల్లనికన్నుల నవ్వుతీగె సోగల
గొల్లెతల గుబ్బలపై కూరిమి మెరయఁగా
పల్లకి నీకిప్పుడాయ పందరంగిరాయ. ॥అడు॥ 218

మంగళకౌశిక

అబ్బురంపు శిశువు ఆకుమీఁదిశిశువు
దొబ్బుడు రోలశిశువు త్రువి త్రువి త్రువి ॥పల్లవి॥

పుట్టు శంఖచక్రములఁ బుట్టిన యాశిశువు
పుట్టక తొల్లే మారుపుట్టువైన శిశువు
వొట్టుక పాలువెన్నలు నోలలాడు శిశువు
తొట్టెలలోని శిశువు త్రువి త్రువి త్రువి ॥అబ్బు॥

నిండిన బండి దన్నిన చిన్నిశిశువు
అండవారి మదమెల్ల నణఁచిన శిశువు
కొండలంతేశసురులఁ గొట్టిన యా శిశువు
దుండగంపు శిశువు త్రువి త్రువి త్రువి ॥అబ్బు॥

వేఁగైన వెంకటగిరి వెలసిన శిశువు
కౌఁగిటి యిందిర దొలఁగని శిశువు
ఆఁగి పాలజలధిలో నందమైన పెనుఁబాము
తూఁగుమంచము శిశువు త్రువి త్రువి త్రువి ॥అబ్బు॥ 219

ముఖారి[1]

పలుకుఁదేనియల నుపారమియ్యవే
అలరువాసనల నీ యధరబింబానకు ॥పల్లవి॥

1. ని-శే. ౧౦౯. శ్రీరాగం.

V.R. NARAYANAVANAM MEMORIAL LIBRARY
V.R. NARNARLA
D.P.I.
Acc. No.

పుక్కిటి లేనగవు పొంగుఁబాలు చూపవే
చక్కని నీవదనంపు చందమామకు
అక్కరొ నీవాలుఁగన్నులా[1] రతిగా నెత్తవే
గక్కన నీచెక్కుతొలుకరి మెరుపులకు[2] ॥పలుకు॥

కమ్మని నీమేని[3] తావి కానుకగా నియ్యవే
వుమ్మగింత చల్లెడి నీవూరుపులకు
చిమ్మిల[4] నీచెమటలఁ జేయవే మజ్జనము
దిమ్మరి నీమురిపెపు తీగమేనికి ॥పలుకు॥

పతి వేంకటేశుఁగూడి[5] పరవశమియ్యవే
యితవైన నీమంచి హృదయానకు
అతనినే తలఁచఁగ నానతియ్యఁగదవె
తతితోడ నీలోని తలపోఁతలకు. ॥పలుకు॥ 220

భైరవి[6]

ఆన వెట్టుదువు నీవప్పటి[7] నానోరణఁచి వోరి[8]
నీ నిజానకు నాతో నేఁడైన మానరా[9] ॥పల్లవి॥

పచ్చడాన జవ్వాది పరిమళమేడదిరా
పచ్చినేఁతలు చెక్కళ్ళపై నీకేడవిరా
గచ్చుమోవిమీఁదనున్న కసిగాటులేడవిరా
యిచ్చకుఁడ కనుఁగెంపులేడవి గలిగెరా[10] ॥ఆవ॥

ముట్టుల[11] చక్కని నీదు మోమునకళలేడవిరా
కొద్దిగాని సందొత్తుగోరేడదిరా[12]

---

1. వాలుఁజూపు ఆర. 2. తొలుకారు మెరుఁగులకు. 3. మెయి. 4. చెమ్మల. 5. పేరుపై. 6. తం-ప్ర. ౩ం. ధ్రువతాళం. 7. తా-వేం. ఎఱఁ; తం-ప్ర. ఆనలు వెట్టేపు సారె అప్ప. 8. 'వోరి' లేదు. 9. తం-ప్ర. ఆనాలు నీకేతోడగురా అదియింకా మానవురా; తా-వెం. ఆనలు నీకు తోడారా నేడింక మానవురా. 10. తా-వెం. గెంపులివి యేడవిర. 11. తం-ప్ర. ముద్దుగారే నీ. 12. కొద్దిగా నొక్కిన సందిగోళ్ళేడవిరా; తా-వేం. ఓ ద్దిగా నూఁదినసంది.

గద్దరీఁడ యీ చిట్లు[1] గందము నీకేడదిరా
తిద్దెను గస్తూరిబొట్టు దిమ్మరి యెవ్వతెరా[2] ॥ఆన॥

భీతితో నీవాడేటి[3] తబ్బిబ్బుమాటలేడవిరా
రాతిరేఁడ నుండితి[4] వెరవక చెప్పరా
యేతరీఁడ తిరువేంకటేశ నన్ను నేలితివి[5]
యేతులతో వలపించ నెంత కలికివిరా[6] ॥ఆన॥ 221

69-వ రేకు. కన్నడగౌళ

కామయాగము చేసేఁ గలికి తన
ప్రేమమే దేవతాప్రీతిగాను ॥పల్లవి॥

పొలుపలర సురతతాంబూలరసపానంబు
నలినాక్షి సోమపానంబు గాను
కలకలంబుల మంచి గళరవంబుల మోఁత
తలకొన్న వేదమంత్రములుగాను ॥కామ॥

పడతి తన విరహతాపమునఁ బుట్టిన యగ్ని
అడరి దరికొన్న హోమాగ్నిగాను
ఒడఁబడిక సమరతుల నుదయించిన చెమటఁ
దడియుటే యది యవభృథంబుగాను ॥కామ॥

తనరఁ గుచముల రుచులు దంతా(త?)క్షత క్రీడ
నసుపెన పశుబంధనంబుగాను
యెనసి శ్రీ తిరువేంకటేశ్వరుని పొందు
ఘనమైన దివ్యభోగంబుగాను. ॥కామ॥ 222

---

1. తా-వేం. చిట్లిన. 2. సా-రే. తిద్దినది గోరు జూటుదిమ్మరి యెవ్వతెరా. (తా-వెం. లో ఈ చరణము ౧-౩ పాదములు తారుమారైనవి.) 3. సా-రే. బీతులేక నీవాడే. 4. తా-వెం. రాతిరెందు వోతివో. 5. తం-ప్ర. ఈతరి శ్రీ వేంకటేశ యిట్టె ననుఁ గూడితివి. 6. ఈతీరు సారె వలపించ యెంత కలికివిరా ; తా-వెం. ఈతరి చొక్కించితివి యెంత.....

శ్రీరాగం [1]

పట్టనిఁకనోప నాప్రాణంబులు నీ [2]
పట్టు దైవమె యెరుఁగు బ్రదుకవయ్యా ॥పల్లవి॥

పడితివిన్నాళ్ళు నిర్బంధమున నాచేత
కడమొదలు లేని కాఁకల సొలపుల
బడలెఁ గడు నామేను పట్టనిఁకనోప నీ [3]
పడఁతులను గూడుకొని బ్రదుకవయ్యా ॥పట్ట॥

నొగిలితివి నాచేత నొప్పిమాటలనెంతె [4]
వగలఁ గడు నన్ను విడువఁగనోపక
జగడమిఁక లేదు విరసము మాని సుఖివియ్యై [5]
పగలేక [6] యిఁకనైన బ్రదుకవయ్యా ॥పట్ట॥

ఎంత నొగిలినను నాకేమాయ [7] నీకు నీ
సంతోషమబ్బినను జాలుఁగాక
యింతసేసియు వేంకటేశ కూడితివి నీ [8]
పంతంబు చెల్లెనిఁక బ్రదుకవయ్యా. ॥పట్ట॥ 223

శ్రీరాగం

కవయఁగవలెనంటి కాఁగలించేవా నీ
వువిదలఁ దలఁచకవుందనోపేవా ॥పల్లవి॥

పారిటాకులు గట్టి పారనోపేవా
యేరుల్లెల్ల దాఁటి కొండలెక్కనోపేవా
యీరీతి వెదురుబియ్యమేరనోపేవా
పేరినతేనెలు తెచ్చి పెట్టనోపేవా ॥కవ॥

---

1. వి-శే. ఁంఁా. ముఖారి. 2. నాపట్టుదయ్యమెరుంగు. 3. పట్టకిఁక నీవు నీ. 4. మాటలనెనీ. 5. పెయ్యై. 6. పగదీరెనిఁక. 7. ఎంతసేసిన నీకు నేమాయ. 8. సా-శే. ఇంతసేసి తిరువేంకటేశ నను గూడితివి.

యెడమఁ గుడిని వింటనేయనోపేవా
అడవిమెకాల వేఁటలాడనోపేవా
కడఁగి చెంచెత నాతోఁ గలకుండేవా
అడరి నాపొత్తుల నారగించేవా ॥కవ॥

యిప్పటిమాఁటలు యాదేరింపనోపేవా
చెప్పినట్టే కాఁపురము సేయనోపేవా
కప్పురంపుశయ్యపై వేంకటరాయఁడా
యెప్పుడుఁ బాయని చనవియ్యనోపేవా. ॥కవ॥ 224

మాళవి

చూడవమ్మ యశోదమ్మ
వాడల వాడల వరదలివిగో ॥పల్లవి॥

పొంచి పులివాలుఁ బెరుగు[1]
మించు మించు మీఁగడలు
వంచి వారలువట్టిన
కంచపుట్టుల కాఁగులివిగో ॥చూడ॥

పేరీఁ బేరని నేతులు
చూరల వెన్నల జున్నులును
ఆరగించి యట సగఁబాకు
పారవేసిన బానలివిగో ॥చూడ॥

తెల్లని కనుఁదీగెల సోగల
చల్లలమ్మేటి జివ్వనుల
చెల్లినట్లనే శ్రీవేంకటపతి
కొల్లలాడిన గురుతులివిగో. ॥చూడ॥ 225

---

1. పె-రే. ఎళ. బెరుగుట.

ధన్యాశి

బండి విరిచి పిన్నపాపలతో సాడి
దుండగీడు వచ్చె దోబూచి ॥పల్లవి॥

పెరుగు వెన్నలుఁ బ్రియమున వే
మరు ముచ్చిలించు మాయకాఁడు
వెరవున్నాఁ (పునఁ ?) దనవిధము దాఁచుకొని
దొరదొంగ వచ్చె దోబూచి ॥బండి॥

పడుచు గుబ్బెత పరపుపై పోక
ముడి గొంగు నిద్రముంపునను
పడియుఁదా (?) వద్దఁ బవళించినట్టి
తొడుకుదొంగ వచ్చె దోబూచి ॥బండి॥

గొల్లపల్లెలో యిల్లిల్లూ చొచ్చి
కొల్లలాడిన కోడెకాఁడు
యెల్లయినా వేంకటేశుఁడు ఇదె
తొల్లిటిదొంగ వచ్చె దోబూచి. ॥బండి॥ 226

సామంతం

చల్లనై కాయఁగదొ చందమామా నీ
వెల్ల (ల్లి ?) గాఁ దిరువేంకటేశునెదుర
మొల్లమిగ నమృతంపు వెల్లి గొల్పుచు లోక
మెల్ల నినుఁ గొనియాడఁగాను ॥పల్లవి॥

పొందైన హితులు నాప్తులు రసికులును గవులు
నందమగు నునుమాటలాడఁదేర్చిన ఘనులు
చిందులకు నాడేటి సీమంతినీ మణులు
చెలఁగి యిరుగడఁ గొలువఁగాను

వందిమాగధులు గైవారింపఁ దనదివ్య
మందిరోపాంత ఘనమార్గమునఁ గోనేటి
ముందటను మంద మందప్రయాణములతో
నిందిరాపతి మెరయఁగాను ॥చల్లనై॥

ఏకాంత సుఖగోష్ఠినింపొంద మానవా
నీకంబులెడఁ గలసి నిలిచి సేవింపఁ గాం
తాకదంబముల (లు ?) హస్తముల కంకణఝణ
త్కారములు నిగుడఁ జామరములిడఁగ
జోకైన మణిగణస్తోమాంకితంబులై
సొంపొందు నాలవట్టములు గరములఁ దాల్చి
యేకాంతులిరువంక నెదిరి కొలువఁగ సకల
లోకేశ్వరుఁడు మెరయఁగాను ॥చల్లనై॥

బంగారుప్రతిమలకు ప్రతులైన దివిజలో
కాంగనలు ఘనవిమానాంగణంబుననుండి
చెంగలువలును మంచిసేవంతిరేకులును
చెలఁగి యిరుగడఁ జల్లఁగాను
మంగళాత్మకములగు మహితవేదాంత వే
దాంగవిద్యలకు ప్రియమంది చేకొనుచుఁ దిరు
వేంగళేశ్వరుఁడు గడు వేడుకలతోడఁ దిరు
వీథులను విహరించఁగాను. ॥చల్లనై॥ 227

పాడి[1]

మూలమూల నమ్మ్రఁడుఁజల్ల ఇది
రేలుఁ బగలుఁ గొనరే చల్ల ॥పల్లవి॥

---

1. ని-రే. ౭౩. శ్రీరాగం - యేకతాళి.

పిక్కటిల్లు చన్నుల గుబ్బెత వొకతి కడుఁ
జిక్కనిది చిలికిన చల్ల
అక్కునఁ జెమటగార నమ్మిని[1] యిది
యెక్కడఁ బుట్టదు గొనరే చల్ల ॥మూల॥

వడచల్లు మేని జివ్వని[2] వొకతి కడు
జిడియుచుఁ జిలికిన చల్ల
తడఁబడు కమ్మనితావులది మీ[3]
రెడయకిపుడు గొనరే చల్ల ॥మూల॥

అంకులకరముల వొయ్యారొకతి కడు
జంకెనలఁ జిలికిన చల్ల
వేంకటగిరిపతి వేడుకది[4]
యింకానమ్మిఁ[5] గొనరే చల్ల. ॥మూల॥ 228

పాడి

అదిగాక సౌభాగ్యమదిగాక వలపు
అదిగాక సుఖమింక నందరికిఁ గలదా ॥పల్లవి॥
ప్రాణవల్లభునిఁ బెడఁబాసి మరుబాణముల
ప్రాణబాధల నెగులుపడుచేఁటి వలపే
ప్రాణేశ్వరుఁడు దన్నుఁ బాయఁజూచిన యపుడు
ప్రాణంబు మేనిలోఁ బాయంగవలదా ॥అది॥

ఒద్దికై ప్రియునితోనొడఁగూడి యుండినపు
డిద్దరై విహరించుటిది యేఁటివలపే
పొద్దువోకలకుఁ దమపొలయలుకకూటముల
బుద్ధిలోఁ బరవశము పొందంగవలదా ॥అది॥

---

1. చెమట డారనమ్మెడిది. 2. చూపు జివ్వని. 3. సా-రే. లది యిప్పుడెడయకిపుడు, (ఇందంతటను 'చల్లా' అనియే రూపము). 4. ని-రే. పతి వేడుకది యిది. 5. నమ్మెదఁగొన.

చిత్తంబులోపలను శ్రీ వేంకటేశ్వరుని
హత్తించి వాఁడు దానయివుండవలదా
కొత్తయిన యిటువంటి కొదలేని సంగతుల
తత్తరము మున్నాడి తగులంగవలదా. ॥అది॥ 229

భూపాళం

ఎట్టు నేయనైన నేర్చు నిందునందు నీతఁడు
నెట్టుకొన్న విద్యలెల్ల నేర్చుఁగాన యీతఁడు ॥పల్లవి॥

పలుదెరఁగుల దొంతులైన పాలపెరుగుకుండలెల్లఁ
దొలఁగ దించి పాలుద్రాగి దొంతివేర్చె నీతఁడు
తొలఁగఁదోసి జగములెల్లఁ దొల్లిటట్ల బహువిధముల
నెలవుకొలిపి దొంతివేర్చ నేర్చుఁగాన యీతఁడు ॥ఎట్టు॥

పాలమీఁగడెల్లఁ దిగిచి పలుదెరఁగులఁ దోడనాడు
బాలులైనవారికెల్లఁ బంచిపెట్టె నీతఁడు
మేలిమైన పాలజలధి మీఁగడఖిలదేవతలకు
నోలిఁబంచిపెట్టినట్టి యోగిగాన యీతఁడు ॥ఎట్టు॥

తలుపుదెరచి కన్నె మేలుకొలిపి విభుఁడు గానివాని
నెలమిఁ గలపినట్టి వేంకటేశుఁడమ్మ యీతఁడు
తలఁపులోని నాగకన్నెఁ దెలిపి పరపురుషునిఁ గూడి
కలయఁ జేయనేర్చినట్టి ఘనుఁడు గాన యీతఁడు ॥ఎట్టు॥ 230

కాంభోది

వెలినుండి లోనుండి వెలితిగాకుండి
వెలి లోను పలుమారు వెదకేవె గాలి ॥పల్లవి॥

పండువెన్నెలలకునుఁ బ్రాణమగు గాలి
నిండుఁగొలఁకులలోన నెలకొన్న గాలి

బొండుమల్లెలతావిఁ బొడవైన గాలి
యెండమావులఁ బోలితేలయ్య గాలి ॥వెలి॥
కొమ్మావిచవికెలోఁ గొలువుండు గాలి
తమ్మికుడుకులఁ దేనె దాగేటి గాలి
యిమ్మయిన చలువలకిరవైన గాలి
కుమ్మరింపుచు వేఁడి గురిసేవె గాలి ॥వెలి॥

తిరువేంకటాద్రిపైఁ దిరమైన గాలి
సురతాంతముల జనులఁ జొక్కించు గాలి
తొరలి పయ్యదలలోఁ దూరేటి గాలి
విరహాతురులనింత వేఁచకువె గాలి. ॥వెలి॥ 231

సామంతం

రెప్పవేసి లోకమెల్ల రేయుఁ బగలుఁ జేయనేర్చుఁ
చెప్పరాని చేఁతలెల్ల చెప్పిచూపనేర్చునే ॥పల్లవి॥

పాలలోను దచ్చి వెన్న పలుదెరఁగులఁ దివిఁయనేర్చు
రాలువేసి నీరుమీఁదఁ దేలఁజేయ నేర్చును
గాలిపుంటి సంటి (?) లోనఁ గాఁపురంబు సేయనేర్చు
ఆలికట్టుఁ జీరలోన నాలిఁబడయనేర్చును ॥రెప్ప॥

ముద్దులాఁడికొడుకుచేత ముజ్జగములు దిప్పనేర్చు
చద్దికంట వేఁడికంటఁ జక్కఁజూడ నేర్చును
గద్దెరాతి కొండవింట గసికయ్యై చెలఁగనేర్చు
సుద్దులెల్ల మందులనఁగ సొంపుమిగులనేర్చును ॥రెప్ప॥

పాఁపరేని కొండమీఁదఁ బందివేఁటలాడ నేర్చు
గోపసతుల మానమెల్ల కొల్లలాడనేర్చును
యేపు మీరినట్టి వేంకటేశుఁడనెడివాఁడు పిన్న
పాపఁడై యశోదయెదుట పరువులిడఁగ నేర్చును. ॥రెప్ప॥ 232

బౌళి

ఏమి సొద్యమిది యెంతయును వెరగాయ
ఈ మగువ విభుఁ గలయు పొట్లనో యనుచు ॥పల్లవి॥

పొలసి నునుఁజెమటలుబ్బుచు నణంగుచునున్న
చెలియభావము చూచి చెప్ప వెరపాయ
కలికి వలరాజు బింకపుశరము వాఁడిగా
పలుమరునుఁబదనిడిన భావమో యనుచు ॥ఏమి॥

చలముకొని వేఁడి వెదచల్లు చూపులతోడి
నెలఁత గని కట్టెదుర నిలువ వెరపాయ
చెలఁగి లోపలనున్న చిత్తజానలమెల్ల
వెలికి వెళ్ళుచు వెల్లివిరినెనో యనుచు ॥ఏమి॥

తిరువేంకటేశుఁ బొందిన యింతిచనుదోయి
కురునఖాంకములు గనుఁగొనఁగ వెరపాయ
తరుణినేఁపిన విభుఁడు దైవయోగమువలన
అరుదయిన శకలంబులాయనో యనుచు. ॥ఏమి॥ 233

71-వ రేకు. కాంభోది

ఏల రాఁడమ్మ యింతిరో వాఁ
డేల రాఁడమ్మ నన్నేలినవాఁడు ॥పల్లవి॥

పచ్చని పులుగుల బండిమీఁద నుండు
పచ్చవింటి పిన్నబాలుని తండ్రి
పచ్చనిచాయలఁ బాయని బంగారు
పచ్చడము గట్టి (న) బాగైనవాఁడు ॥ఏల॥

తెల్లని పులుగుపైఁ దిరుగ మరిగినట్టి
తెల్లని సతిపాలి దేవరతండ్రి

తెల్లని పరపుపైఁ దేలిపొరలువెట్టు
తెల్లని కన్నుల తెలివైనవాఁడు ॥ఏల॥

కొండవింటివాని గుత్తగొనిన యట్టి
కొండుక పాయపుఁ గూఁతురుతండ్రి
కొండలరాయఁడు కోనేటి తిమ్మయ్య
కొండ తలనెత్తి గుఱుతైనవాఁడు. ॥ఏల॥ 234

శ్రీరాగం

చంపరాని పగ (మ?)[1] నంబు చల్లగాలి వేఁడి చిగురు
టంపకోల దాఁకి దేహమప్పుడెట్లనోర్చెనే ॥పల్లవి॥

పువ్వుటమ్ము దాఁకి చెలికిఁ బొక్కెమేను విభునిచూపు
లివ్వలవలఁ గాఁడినప్పుడెట్లనోర్చెనే
జవ్వనంపుఁ గుచభరము (మున?) జడిసె నడుము కొప్పు వేఁగు
రవ్వదోఁప నడపుచేతి రాయిడెట్లనోర్చెనే ॥చంప॥

తప్పకెపుడు నతనిఁజూచి తనివివోని తరుణి నేఁ
డిప్పుడింత దడవు వాసి యెట్లనోర్చెనే
నొప్పికించుకోర్వలేక నొసలఁబట్టు వెట్టుకొంత
దప్పిదేరునట్టి విరహతాపమెట్లనోర్చెనే ॥చంప॥

ఇంచుకంత కప్పురమున (నెట్టఁ?) బారు తనువుమీఁద
నెంచరాని మదనరేఖలెట్లనోర్చెనే
మించి వెంకటాద్రివిభుఁడు మీఁదమీఁదనొరసి కూ (డ
వం?) చరాని కంటసరులు వనిత యెట్లనోర్చెనే. ॥చంప॥ 235

---

1. రేకు దెబ్బదిన్నది. అక్షరము స్పష్టముగాదు.

ఆహిరి

ఆపదలె సంపదలకాధారమై తోఁచె
పైపైనె తమకంబె పరిణామమాయ ॥పల్లవి॥

పురిగొన్న మదనాగ్ని పుటము దాఁకినవలన
తరుణీదేహంబు కుందణమువలెనాయ
సురుగక వియోగాగ్ని చొచ్చి వెలువడెఁ గాన
మరుజన్మమై మహామహిమఁ బొగడొందె ॥ఆప॥

పొలుపైన యిరు (విరు ?) లచేఁ బూవుగట్టిన వలన
సొలయకే మేను జాజుల పొట్లమాయ
నెలకొన్న గొజ్జంగనీటఁ దడియఁగఁబట్టి
కలకంటిమేను పులు గడగినట్లాయ ॥ఆప॥

అందుపైఁ దిరువేంకటాద్రీశు నిజకృపా
నందంబు తనకు బ్రహ్మానందమాయ
పొందైన వేడుకలు పొదిగొన్న చెలువంబు
నందమయి సౌభాగ్యమగ్గలంబాయ. ॥ఆప॥ 236

సాళంగనాట

తనువెల్లఁ గోమలము తలఁపు వెగ్గలమాయ
వనితభాగ్యము గంటివా తరుణీ ॥పల్లవి॥

పోఁకలంతేసి ముత్యముల కంటసరులవి
వేఁకపు గుబ్బలమీఁద వేఁగుఁగాక మానునా
కాఁకల నడుము చిక్కెఁగదె గోరుచుట్టుపై
రోఁకటిపోటాయనమ్మరో తరుణీ ॥తను॥

ముమ్మడించినట్టి పెద్దమొగపుల మొలనూలు
యిమ్మైన పిరుఁదుమీఁద నింతభారమేఁటికే

బొమ్మరపోయెడి నవ్వులఁ బూఁటకూటిమీఁదఁ
దమ్మ వుమియఁగాదా తరుణీ ॥తను॥

పరసరూపవిలాసముల నింతికి నెందు
తిరువేంకటాచలాధిపుఁడెట్ల నిచ్చెనే
అరిదిబంగారునకు నపురూపమగుమణి
దొరకినట్లాయఁ గాదో తరుణీ. ॥తను॥ 237

ముఖారి

ఎవ్వరు గలరీతనికిఁక నేమిటికిని వెరవకు మన
నెవ్వరుగలరాత్మరక్ష యేర్పొద్దునుఁ జేయను ॥పల్లవి॥

పసిబాలకు బండివిరిగి పడి మేనెల్ల నొచ్చెను
కసుగందుకు నీరుపాముకాటున మై గందెను
నసికొట్లఁగోడెచేత నరుమాయను శిశువింతయు
వసముగాని చను ద్రావినవలనఁ బాపఁడు వాడెను ॥ఎవ్వరు॥

పెనుమాఁకులపైపాటున బెదరి వెరచెఁ బిన్నవాఁడు
ఘనమగు సుడిగాలి దాఁకి కనుమూయనోపఁడు
అనువున వెంకటగిరిపై నన్నిసంకటములుఁ బాసి
మునిజనముల(హృదయ?)గేహముననుండెడి దేవుఁడు.॥ఎ॥238

ముఖారి

ఎంత నేరఁడీదై వమిందరికి
భ్రాంతి గడుఁ బుట్టించి పరము మరపించె ॥పల్లవి॥

ప్రాయమనియెడి మహాబహురూపమిది యొకటి
కాయములఁ గరఁగించీఁ గళలనెక్కించి
సోయగంబగు కన్నుచూపులనియెడు మహా
మాయములఁ బొరలించి మనసు నాటించె ॥ఎంత॥

చక్కఁదనమనెడి వేషంబొకటి మేనిపై
నిక్కించి యది గోర్కినెలవుగాఁజేసి
తక్కువలు నెక్కువలు తమకములు నొల్లములు
మక్కువలు గలిగించి మల్లువెనఁగించె ॥ఎంత॥

ఇట్టి మోహము వేంకటేశ్వరుఁడు దనమీఁదఁ
బెట్టించుకొనె నయినఁ బ్రేమగల ఫలము
నెట్టుకొని తానతని నిజమెఱిఁగి మేలు చే
పట్టినై నను జన్మపరుఁడైన ఫలము. ॥ఎంత॥ 239

72-వ రేకు. భైరవి

పుడమిలోన మగలు గలుగు పొలఁతులకును దిరుగఁబానె
అడవివారినుండనియ్యఁడమ్మ నీ కొమారుఁడు ॥పల్లవి॥

భారమైన కుచభరంబుపైచెరంగు జారనొకతె
జారుఁజూపులాఁడి మించిసొగసంపుఁబెలుఁగున
కోరి చల్లయనుచు మెరుఁగుచనులదర మెట్టినడవ
గోరుదీసి పారితెంచె కొమ్మ నీ కుమారుఁడు ॥పుడమి॥

నెరులు దొంగలించినట్టి నీలవేణి యొకతె పెద్ద
తురుము దురిమి చల్లకడవతో విలాసమమరఁగా
చెరఁగుచూల వాఁడిగోళ్ళ చేయిచి పిలిచి గోప[1]
తరుణిఁ గొంగువట్టి తీసె తల్లి నీ కుమారుఁడు ॥పుడమి॥

కంచుమట్టియల రవంబు గజబజింపఁ బదము దా
టించి గబ్బినడపు నడచు మించుగుబ్బలాఁడిని
ఇంచుకంతవాఁడు వేంకటేశుఁడంటఁబట్టి కౌఁగి
లించి మోవి గంటిసేసె నిపుడు నీకుమారుఁడు. ॥పుడమి॥ 240

1. ని-రే. ౯౩. నడచు గోప.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. ACC. NO.

శంకరాభరణం

కొలమున మొదలనె [1]గొల్లవారము యీ
చలమునఁ బగ నిన్ను సాదించ నేరుతుమా ॥పల్లవి॥

బూతులఁ దిట్టుచు సొలపులఁ జూచేవు మేని
నేతులకంపుల నేము నీ కేలరా
యేతులు లేఁపుచు మమ్మునెలయించేవు యేర
మాతోనే యింతేసి నేము మాటలు నేరుతుమా ॥కొల॥

కన్నుల నద్దలింపుచు గయ్యాళించేవు వోరి
నిన్ను మెప్పించఁగలేము నేమేలరా
వెన్నలుఁ బాలునమ్మేటి వెఱ్ఱివారము యీ
కిన్నెర మీట్ల [2]గిలిగించఁగ నేరుతుమా ॥కొల॥

చేరి నన్నుఁ బోసిసని చేయవట్టేవు యేమీ
నేరనివారము నీకు నేమేలరా
గారవపు తిరువేంకటగిరివిభుఁడ [3]యీ
కూరిమినిట్టే నిన్నుఁ గూడఁగ నేరుతుమా. ॥కొల॥ 241

శ్రీరాగం

ఊరకుంటే [4]నన్ను నుండనియ్యవు ఇంత
పేరుకుచ్చి తిట్ట నన్నుఁ బ్రియమా నీకు ॥పల్లవి॥

బుజముపైఁ జేయివేసి బుజ్జగించేవు ఇంత
నిజమా నామీఁద నీకరుణ
భజన మెరయ నన్నుఁ బచ్చి నేనేవు ఇంత
గజరుఁజేఁతలకోపఁగలనా యిఁకను ॥ఊర॥

---

1. ని-రే. ౩. మొదనే. 2. ౯౩. ౩. మీంట్ల. 3. కటవిభుఁడ. 4. ని-రే. ౩౮. ౧౦౯. కుండేనంటే.

కాలుమీఁద గాలువేసి కరఁగించేవు యింత
మేలా నాతోడి సమేళములు[1]
వాలుకచూపుల నాకు వాఁడివెట్టేవు యింత
యేలికవై యిటు నేయనేలా యిపుడు ॥ఊర॥

చక్కఁదనమిది నాది జట్టినేసేవు నా
చెక్కుల రేకలు వ్రాయఁ జిత్తగించేవు
చక్కని వేంకటగిరిస్వామీ నీవు యిట్టే
దక్కొన నన్నింతనేయఁ దగునా యిఁకను. ॥ఊర॥ 242

నాట

నల్లనిమేని నగవు జూపులవాఁడు
తెల్లనికన్నుల దేవుఁడు ॥పల్లవి॥

బిరుసైన దనుజుల పీచమణఁచినట్టి
తిరుపుఁగైదువతోడి దేవుఁడు
చరఁబడ్డ జగమెల్ల జక్కఁజాయకుఁ దెచ్చి
తెరువు చూపినట్టి దేవుఁడు ॥నల్లని॥

నీటఁ గలసినట్టి నిండిన చదువులు
తేటపరచినట్టి దేవుఁడు
పాటి మాలినట్టి ప్రాణుల దురితపు
తీఁట వాపినట్టి దేవుఁడు ॥నల్లని॥

గురుతు వెట్టఁగరాని గుణముల నెలకొన్న
తిరువేంకటాద్రిపై దేవుఁడు
తిరముగ ధ్రువునికి దివ్యపదంబిచ్చి
తెరచి రాజన్నట్టి దేవుఁడు. ॥నల్లని॥ 243

---

1. తోడి మేళములు.

భైరవి

అతనుచే నెట్టయిన నౌదుఁగాక యీ
గతిమాలి సొలసే కాయము నాకేఁటికే ॥పల్లవి॥

బాసనేసి యెనఁ గొంత పటలేను చిత్తము
దోసము మాటాడఁ దనతో నాకును
ఆసలాఁపలేక చేరి యంటిఁ[1] గాక యింత
నేసిన యీతనిమోము చెల్లఁదో నేఁజూతునా ॥అతను॥

దగ్గరి నావద్ద దనతరుణిఁ దలఁచినంత
సిగ్గువడవలెను నాచిత్తమునందే
నిగ్గుదేరేకాఁకతోడ నిలువలేఁ గాక యింత
బగ్గన నాదేహమిది పారవేయ సరకా ॥అతను॥

దేవుఁడంటాఁ దనమీఁద తెగి సొలపుమాటల
మోవనాడలేక యింతమొక్కితిఁ గాని
శ్రీ వేంకటేశుఁడింత చిత్తజవిద్యల నాతఁ
డేవంకకేఁగినను మాయింటికి విచ్చేసెఁ గా. ॥అతను॥ 244

శంకరాభరణం

ఉయ్యాలా బాలునూఁచెదరు కడు
నొయ్య నొయ్య నొయ్యనుచు ॥పల్లవి॥

బాలయవ్వనలు పసిఁడివుయ్యాల
బాలునివద్దఁ బాడేరు
లాలి లాలి లాలి లాలెమ్మ యెల్ల
లాలి లాలి లాలి లాలనుచు ॥ఉయ్యా॥

---

1. ఇది పె-రే ; ని-రే. ఱ్ఱ. పాఠము ; సా-రే. చెలియంటేఁగాక.

తమ్మిరేకు గనుదమ్ముల నవ్వుల
పమ్మిజూపుల బాడేరు
కొమ్మలు మట్టెల గునుకుల[1] నడపుల
ధిమ్మి ధిమ్మి ధిమ్మనుచు[2] ॥ఉయ్యా॥

చల్లుజూపుల జవరాండ్లు రే
పల్లెబాలుని బాడేరు
బల్లిదు వేంకటపతిజేరి యందెలు
ఘల్లు ఘల్లు ఘల్లనుచు. ॥ఉయ్యా॥ 245

73-వ రేకు. శంకరాభరణం

సారెకు నంటకురే జిడసందురు
ధీరుడాతడున్నతపు దేహియట ॥పల్లవి॥

బాయిట బెట్టకురే పశులు పారెడిపొద్దు
వోయమ్మ బాలులకు నొప్పదందురు
మాయపుబులుగొకటి మచ్చికనీబాలుని
చేయిచ్చి యెక్కించుకొన జేరీనట ॥సారె॥

పంచల దిప్పకురే పాములు వెళ్ళేటి పొద్దు
కొంచెపుబాలుల బైకొనునందురు
మించిన పామొకటి మెరసి యీ బాలుని
దించక యెక్కించుకొన దిరిగీనట ॥సారె॥

అలమి పట్టకురే అంట గాకుండెడివారు
తొలరమ్మ బాలులకు దోసమందురు
కలికి యీ తిరువేంకటపతి గదిసిన
చెలగి వేగమే చీరచిక్కినట. ॥సారె॥ 246

---

1. ని-రే. ఇ-ఎ. మట్టెలుగులుకుల. 2. దిమ్మి దిమ్మి దిమ్మనుచు.

శ్రీరాగం

కొప్పుతావి సారెసారె కుప్పళించవలసి
అప్పటి నీమారుమొగమయ్యేవాతనికి ॥పల్లవి॥

భారపు నీగుబ్బల సంపద చూపవలసి
వోరగా నొరగుమీఁద నొరగేవు
తోరపు నీకన్నుల యేతులె చూపవలసి
సారెకు చూపులఁ బగచాఁటేవాతనిని ॥కొప్పు॥

తట్టెడి నీమట్టెలమోఁతలు చూపవలసి
పట్టఁబట్టఁగానే వుప్పరిగెక్కేవు
వట్టి నీకోపాన చెలువము చూపవలసి
పెట్టినహారముల గుంపెనలఁ దీసేవు ॥కొప్పు॥

తొయ్యలి నీమేని మృదువు చూపవలసి
కయ్యపు వేంకటపతిఁ గౌఁగిలించేవు
చయ్యననే నీ సరసము చూపవలసి
చయ్యాటములనె యిచ్చి జంపులనేచేవు ॥కొప్పు॥ 247

ఆహిరి

కాల (లి ?) కడఁ దెగెఁ జెలియగర్వంపుఁ దాలిములు
కాలగతి యిఁకనెంత గాఁగలదొ మీఁద ॥పల్లవి॥

బలుపుఁ దురుమరజాతి పగలుచీఁకట్లాయె
పొలయుఁగన్నీట నిప్పులు గురిసెను
చలితాపమున శశియు సవితుండుఁ గవఁబొడచె
ఇల మదనదైవికంబెట్టుగాఁ గలదొ ॥కాల॥

చెడుగు నిట్టూరుపుల చిచ్చు గాలియుఁ గూడె
వెడగుఁ జెమటుల [1] జలధి వెల్లివిరిసె
కడుఁబులకలనె శిథిలి కన్నచోటనె పొడమె
సుడిసి చెలిసిగ్గెట్ల చూరఁబోఁగలదో ॥కాల॥
భామకుచములమీఁదఁ బ్రతిచందురులు వొడచె
చీమ దొంతర లతలఁ జిగిరించెను
వామాక్షి వేంకటేశ్వరుకౌఁగిటను గలనె
ప్రేమమిఁక నిదియెంత పెద్దగాఁగలదో. ॥కాల॥ 248

శ్రీరాగం

ఇచ్చకాలు రమణికి నెంత [2] చేసేవు నీ
ముచ్చిమిసేఁతలిన్నియు మూనేటి కొరకా [3] ॥పల్లవి॥
బెట్టుగఁ బెద్దతురుము పెట్టేననుచు నింతి
తట్టుపుణుఁగునెరుల తలదువ్వేవు
గట్టిగ నెవ్వతెఁ గూడో కౌఁగిటఁదెచ్చిన నీ
తట్టుపుణుఁగుల తావి దాఁచేటికొరకా [4] ॥ఇచ్చ॥
గబ్బివై [5] నీపదకము గట్టేననుచుఁ జెలి
గుబ్బల మించుఁజెరఁగుకొంగు దీసేవు
వుబ్బున నెక్కడనో వుండి నీవిదె వచ్చిన
దెబ్బలవాట్ల తప్పు దీరేటికొరకా ॥ఇచ్చ॥
ఇప్పుడిట్లనే విడెమిచ్చేననుచు నీవు
కప్పురము ఘనముగఁ గడునిచ్చేవు
అప్పుడె శ్రీ తిరువేంకటాద్రీశ యీ యింతి
చొప్పుదప్ప రతిఁగూడి చొక్కించుకొరకా. ॥ఇచ్చ॥ 249

---

1. ఇది ని-రే. ౨౧. పా; సా-రే. పెదఁజెమటల .2. ని-రే. ళళ. నెంతేఁజేసే. 3. కొరకే (ఇట్లేముందు చరణములందును). 4. సా-రే; పె-రే. ౨౫. కొరక. (ముందెల్ల నిట్లే). 5. ని-రే. గబ్బివే.

ఆహిరి

వద్దు మమ్మింత నెవ్వగల నలయించ నిటు
పొద్దువొద్దునకు నోపుదుమా వోరి ॥పల్లవి॥

బీరమున నిన్ను [1]వలపించుకొన నేమంత
వారమా వట్టిగరువములు గాక
నేరుపే కలిగినను నీచేఁతలకు నింత
దూరుచును కాఁకఁగందుదుమా వోరి ॥వద్దు॥

కన్నులనె వలపు చిలుకఁగఁ జూడ నేమంత
కున్నారమా నీవుదుటు గాక
వన్నెలను [2]నిన్ను నేవలపింతునైన నీ
వున్నవిధమిటు చూడనోర్తుమా వోరి ॥వద్దు॥

నీ నేరములు దక్కఁ నీకు నినుఁ బాయఁగల
నైన నేనిట్టివుదు నటరా
కోనేటిరాయ తక్కఁలుమాని మచ్చికల
సూని నాకొఁగిటనె వుండరా వోరి. ॥వద్దు॥ 250

శ్రీరాగం

మామసునేతు మాగతవానసి [1]
కాముకవిద్యాకల చలరే ॥పల్లవి॥

భిల్లవధూకుచపీడన కుతుకో
త్పుల్లకరాంబుజ భూషణ
పల్లవ గోపక పరివృత శతజన
వల్లభ రతిపరవశ చలరే ॥మామ॥

---

1. ని-రే. ళళ. నన్ను. 2. వెన్నెలను. 1. ఊహించిన పాఠమిది; సా-రే. పె-రే. మామనురేత్వం మాగదవానసి; ని-రే. ఁలా. మామనురేతుమాగద.

గోపీజన కుచకుంకుమ పంక వి
లేపన మిళిత లలితదేహా
తాపకరణ సంతత బహువినయా [1]
లాప రూపమేళన చలరే ॥మామ॥

పరవసితామణీ పరతంత్రత్వా
త్పురుష నఖాంకిత పతిరసికిమ్ [2]
కురవకభూరుహ [3] కుంజగృహంతే
తిరువేంకటనగాధిప చలరే. ॥మామ॥ 251

74-వ రేకు. శుద్ధదేశి

కానరాని పెంచరాని కటకటా బిడ్డలను [4]
నేను మీవలెనే కంటి నెయ్యమైన బిడ్డని ॥పల్లవి॥

బాయిటఁ బారవేసిన పాయ వెన్నలును
చేయివెట్టకుందురా చిన్నిబిడ్డలు
మీయిండ్లు జతనాలు మీరునేసికొనక
పాయక దూరేరేలే ప్రతిలేని బిడ్డని ॥కాన॥

మూసిన కాఁగుల నేయీ ముంగిటి పెరుగులూ
ఆసపడకుందురా ఆడేబిడ్డలు
వోసరించి మోసపోక వుండలేక మీరు
నేనేరింతేసి దూరు చెప్పరాని బిడ్డని ॥కాన॥

చొక్కమైన కొప్పెరలజున్నులు జిన్నులును
చిక్కిన విడుతురా చిన్నిబిడ్డలు
మిక్కిలి పూజలు నేసి మెచ్చించఁ దగదా
యెక్కువైన తిరువేంకటేశుఁడైన బిడ్డని. ॥కాన॥ 252

---

1. ని-రే. ౧౮. వినయవిలాప. 2. పరవనితాదిప పరతంత్రత్వం పరుషతలాంబుజపై రసికిం. 3. కురవనిచారుహ. 4. ని-రే. ౩౬. బిడ్డల నేను.

కాంభోది

పేగుల జిండ్యాలు వేసి పెంచపునమలిపురి
పాగగా జుట్టిన నాబాపనయ్య వీడివో ॥పల్లవి॥

బిత్తలై పరువులిడి పిన్నబోడితలతోడ
కొత్తబొమ్మచారియై గోచిగట్టెను
నెత్తురుదానముసేసి నిండిన జడలతోడ
బత్తడైన చక్కని నాబాపనయ్య వీడివో ॥పేగు॥

కఱవిద్యబాపనిచే గఱచె నేరుపులెల్ల
గుఱుతుబాపని గనే గొడుకుగాను
తటితోడ సందెపొద్దు దప్పనీక జలధిలో
బఱపుగా బండిన నాబాపనయ్య వీడివో ॥పేగు॥

పచ్చియట్టి తోలుచొచ్చి బడలి చొరనిచోటు
చొచ్చి తెచ్చె వేదాలు చూడరమ్మా
మచ్చిక వేంకటగిరి మరిగి నాకొగిట
పచ్చనిదోవతి నాబాపనయ్య వీడివో. ॥పేగు॥ 253

సామంతం

ఏకాలమేది దనకెట్ల సుఖమైయుండు
నాకాలవశత దానట్లుండవలసె ॥పల్లవి॥

బలువియోగాగ్ని దలపంగ నెట్టిదొకాని
చలిగాలి యెండనుచు జాలి బడవలసె
వలరాజుకోపమెటువంటిదో పడతులకు
తలిరాకు చేదనుచు దలపోయవలసె ॥ఏకా॥

భావంబు తలపోత బలిమెట్టిదోకాని
నోవి దోపనిచోట నొచ్చెననవలసె

ఈ విరహపరితాపమిఁకనెట్టిదో కాని
కోవిలల కూఁతలకుఁ గోపించవలసె ॥ఏకా॥

తిరువేంకటేశుకృప తియ్యమెట్టిదొ కాని
చిరునవ్వు మోవిపైఁ జెరలాడవలసె
సురతసౌభాగ్యముల సొంపులెట్టివొ కాని
మురిపెంపుఁ గనుచూపు ముయ్యఁగావలసె. ॥ఏకా॥ 254

శంకరాభరణం

అప్పఁడు మజ్జనమాడీనంగనఁ గూడి
కుప్పలుఁ దెప్పలుగాఁ గుమ్మరించరో ॥పల్లవి॥

బంగారుకొప్పెరల పన్నీరు నించి
రంగైన పచ్చకప్పురపు ధూళొత్తి
చెంగటఁ గస్తూరిధూళి చికిలి గావించి
పొంగారుఁదట్టుపుణుఁగు పోయరో గిన్నెలను ॥అప్ప॥

పటికంపుఁ గాఁగుల పరిమళాలెల్లా
ఘటియించి కుంకుమతోఁ గడు మేదించి
అటునిటు గొజ్జంగనీరందంద నించి
కుటిలకుంతలులు [1]పైఁగుమ్మరించరో ॥అప్ప॥

బలుపింగాణులఁ గదంబము గంధమును
కలపము గావించి గంబూరముతో
వెలయ మజ్జనమాడీ వేంకటాద్రివిభుఁడు
చెలఁగి యింతులు చేరి సేస చల్లరో. ॥అప్ప॥ 255

భూపాళం

కలిమి నిందరిని దగ్గరుకొరకే - వీఁడె
సులభుఁడై తిరిగీని చూడరమ్మా ॥పల్లవి॥

---

1. పె-రే. ఎఱ. కుంతలుపై.

భంగపెట్టి గొల్లవారి పాలువెన్నలు
దొంగిలించు కొరకే తోవలన్నెల్లా
చెంగలించి చేతులెత్తి చెలఁగుచును - వీఁడె
దొంగి దొంగి తిరిగీని తోలరమ్మా ॥కలిమి॥

గుట్టుదీర రేపల్లెకొమ్మలన్నెల్లా
రట్టునేయుకొరకే రచ్చలన్నెల్ల
గట్టిగాఁ జాటెడి మొలగంటలతోడ - వీఁడె
చుట్టపుబాలునివలెఁ జూడరమ్మా ॥కలిమి॥

చెప్పరాని తనమాయచేత నిందరినిఁ
గప్పెడికొరకే వేంకటవిభుఁడు
కప్పెడి నల్లనియలకలనుదురు - వీఁడె
గుప్పెడి ముద్దులు యెత్తుకొనరమ్మా. ॥కలిమి॥ 256

ఆహిరి

వలతునందువు నాకు వడినెప్పుడును నేఁ[1]
డెలమి నొకచో భావ[2]మెట్లుండె నీకు ॥పల్లవి॥

బరవైన మదనతాపంబునకు వెరవకిటు
పురవేదనలను[3] నేఁబొరలఁగాను
సరసమున నీవచట సతులకౌఁగిటనుండి
యిరవుకొననపుడు[4] మనసెట్లుండె నీకు ॥వలతు॥

వదలిన తురుముతోడ వాడువదనముతోడ
వొదిగినేనిటు చింతనుండఁగాను
సదమదముగాఁగ నొకసతిని గౌఁగిటి రతులఁ[5]
గదియంగఁ జిత్తమేగతి నుండె నీకు ॥వలతు॥

---

1. ని-రే. ఆ3. నెపుడును - యెల. 2. చోఁబాదమెట్టు. 3. దన నలను. 4. కొని నపుడు. 5. సతికౌఁగిటను రతుల.

జమలి మొలనూళ్ళతో జవ్వాదిమేనితో [1]
నమరి యీరీతి నేనలరఁగాను
కొమరొందఁ గూడితివి కోనేటిరాయ నీ
తమకమెందాఁక [2] నెంతటినుండి నీకు. ॥వలతు॥ 257

75-వ రేకు. ముఖారి

చెప్పరాదీయింతి సిరులు - దీని
వొప్పులిన్నియుఁ జూడ వొరపులోకాని ॥పల్లవి॥

ముదితజఘనముమీఁది మొలనూలిగంటలవి
కదలు రవమెట్లుండెఁ గంటిరే చెలులు
మదనుఁడుండెడి హేమమందిరము దిరిగిరాఁ
గదిసి మ్రోసెడి పారిఘంటలో కాని ॥చెప్ప॥

కొమ్మపయ్యెదలోని కుచమూలరుచి వెలికిఁ
జిమ్మటది యెట్లుండెఁ జెప్పరే చెలులు
యిమ్మైన మరుధనములెల్ల రాసులు వోసి
కమ్మకొని చెంగావి గప్పిరో కాని ॥చెప్ప॥

నెలతకంఠమునందు నీలమణిహారములు
అలరుచెట్లుండు [3] కొనియాడరే చెలులు
లలితాంగి ప్రాణవల్లభుఁడు వెంకటవిభుఁడు
నెలకొన్న కౌఁగిటనె నిలిచెనో కాని. ॥చెప్ప॥ 258

ఆహిరి

మాననీఁడు పుంటినోవి మరఁది వీఁడే
మానముపైఁ జేయి చాఁచీ మందవారిమరఁది ॥పల్లవి॥

---

1. పూఁతతో. 2. సా-రే. మిందాఁక. 3. ని-రే. ౧౧౪. పెట్లుండెఁగాని.

మంచమెక్కి వావిచూచీ మరఁది వీఁడే
మంచినీటి చెలమల[1] మరఁది
మంచు గుంచానఁ గొలిచే[2] మరఁది వీఁడే
పించెపు శిరసు పాగ పిన్ననాఁటి మరఁది ॥మాన॥

మంద మిరియాలు చల్లే మరఁది వీఁడే
మందు నూరీ మాటలనే మరఁది
మందుమాయనేఁతల మరఁది వీఁడే
కుందణపు వన్నెదట్టికొంగు జారే మరఁది ॥మాన॥

మక్కఁళించే వలపుల మరఁది వీఁడే
మక్కువ నాకొఁగిట మరఁది
మక్కువలఁ గరఁగించే మరఁది వీఁడే
చిక్కె వేంకటాద్రిమీఁది చిన్ననాఁటి మరఁది. ॥మాన॥ 259

సామంతం

చెలువపు నేఁతల శిన్నెకా[3] పెద్ద
వలపువేదనల వాడీనయ్యో ॥పల్లవి॥
మొగమునకెగరెడి మొనవాఁడి గుబ్బల
చిగురుఁబెదవులాఁడి శిన్నెకా
నిగనిగ మెరిచేటి నీలిమేనివాని
సొగసు చూచి వాని సొలశీనయ్యో ॥చెలు॥

మొగ్గల మొలకల మురిపెపుఁ గన్నుల
శిగ్గుల చిరునవ్వు శిన్నెకా
ఉగ్గున రేపల్లె వుసురు గొనేటివాని
దగ్గరి తమకానఁ దడవీనయో ॥చెలు॥

---

1. ని-రే. ఓ౩. చెలమెల. 2. మంచుమాయనేఁతల. 3. ని-రే. ౧౦. సిన్నెక్కా-(ఇట్లేముందును).

చంకల బంగారు చల్లిన మెఱుఁగుల
చింకఱెదరులాఁడి శిన్నెకా
వెంకటపతిఁ గూడి వేడుక తోడుత
సుంకుల సోగల సొలశీనయ్యో. ॥చెలు॥ 260

శ్రీరాగం

మరుని నగరిదండ మాయిల్లెఱుఁగవా
విరుల తావులు వెల్లవిరిసేటి చోటు ॥పల్లవి॥

మఱుఁగు మూఁక చింతల[1] మాయిల్లెఱుఁగవా
గుఱుతైన బంగారుకొండల[2] సంది
మఱపుఁ దెలివి యిక్క మాయిల్లెఱుఁగవా
వెఱవక మదనుఁడు వేఁటాడేచోటు ॥మరు॥

మదనుని[3] వెదసంత మాయిల్లెఱుఁగవా
చెదరియు[4] జెదరని చిమ్మఁ[5] జీఁకటి
మదిలోన నీవుండేటి మాయిల్లెఱుఁగవా
కొదలేక మమతలు[6] కొలువుండేచోటు ॥మరు॥

మరులుమ్మెతల[7] తోఁట మాయిల్లెఱుఁగవా
తిరువేంకటగిరిదేవుఁడ నీవు
మరుముద్రల వాకిలి[8] మాయిల్లెఱుఁగవా
నిరతము నీ సిరులు నించేటిచోటు. ॥మరు॥ 261

ఆహిరి

ఎందాఁకా జాగిది[9] యేలే - తన
అందములచటనె[10] అయ్యాఁగాక ॥పల్లవి॥

---

1. ని-రే. ౧౦౫. చింతల్లంమా. 2. కొండల్ల. 3. మదనున్ని. 4. చెదరియ్యు. 5. ని-రే. ౧౧౫. చిమ్ముఁ. 6. ౧౦౫. మదనుఁడు. 7. తల్ల. 8. వాకిల్లి. 9. ని-రే. ౧౦. జారిది. 10. సా-రే. అచ్చటనె.

మృగమదమీతఁడు మెత్తినిదె మై[1]
ధగధగమనఁగా దనకేలే
మగువకుచముల చెమట[2] నంటిన యా[3]
పొగరుఁబరిమళమె పూసీఁ గాక ॥ఎందా॥

బెడిదపుఁ దురుమిదె పెట్టీనీతఁడు
తడవుగ నలరులు తనకేలే
పడఁతి శిరసునను పైపైఁ జెరిగిన[4]
జడివాన విరులు జారీఁ గాక ॥ఎందా॥

చిమ్ముచు వీడెము నేసీనీతఁడు
తమ్ములమూమియఁడు తనకేలే
కొమ్మ వీడెమిఁక[5] కోనేటప్పఁడు
తమ్మివదనమున దాఁచీఁ గాక, ॥ఎందా॥ 262

శ్రీరాగం

బిగ్గిఁ గాఁగలించుకోవే పిరితీయక
నిగ్గుల యాతనిమేను నేఁడే నొచ్చినా ॥పల్లవి॥

మందరమెత్తినవాఁడు పుల్లుల మొత్తినవాఁడు
అందపు నీ గుబ్బల వేఁగాన[6] లేఁడా
గొందినున్న కుచములు కొనవాండ్లైతేను
చెందిన యాతనిమేను చిల్లులయ్యీనా ॥బిగ్గి॥

భూమెల్ల మోఁచినవాఁడు పొడవు దాఁచినవాఁడు
భామ[7] నీ మొలనూలు భారమనీనా
వోమక యాతనితోడి వుపరిసురతానకు
యేమని వేఁడుకొనిన యేల లోఁగేవే. ॥బిగ్గి॥

---

1. ని-రే. ౧౦. త్రిమూరకె. 2. చెమ్మటల. 3. ని-రే. ౬౩. నంటినయ్యా. 4. ౧౦. పైరాలెడు. 5. విడియమిదె. 6. ని-రే. ౯, ౧౧౩. గానఁగలే. 7. ని-రే. ౯, ౧౧౩. భామిని నీ.

వెంకటనగమువాఁడు వెన్నెలమొగమువాఁడు
కింకల నీ చేఁతలకుఁ గిందుపడీనా [1]
పంకజవదన నీకుఁ బాయలేక చెనకిన
కుంకుమగుబ్బల చెనకులకోపఁడా. ॥బిగ్గి॥ 263

76-వ రేకు. దేశాక్షి

అవ్వలిమాటలే హితవవుఁగాక
రవ్వలై నీకింక నిందు రాఁదీరునా ॥పల్లవి॥
మందలించి మధురలో మగువల మాటలే
విందుగాక చెవులకు విందులుగాను
మందల మగువల మా మాటలు చెవులకు గో
విందుఁడా మాసుద్దులిఁక వినఁదీరునా ॥అవ్వ॥
వాసనగాఁ బువ్వులింటివారితోడి పొందులే
నేసి నీవు మమ్మ్మి నీవు చెనకే వింక
దోసాలు గావుగద మాతోడి పొందులివి శ్రీని
వాసుఁడా మా చేఁతలను వడదీరునా ॥అవ్వ॥
మాయలు మందులునేసే మానినుల పొందులే
రేయుఁబగలును నీకు రేసులుగాక
పాయక కూడితి నన్ను బాపులే వేంకటగిరి
రాయఁడా మాకౌఁగిటి రట్టుకోపుదా. ॥అవ్వ॥ 264

శంకరాభరణం

ఇంతి భువనమోహినియైన ఫలము
కాంతునిఁ దలఁచి వగలఁ జిక్కినిపుడు ॥పల్లవి॥

---

1. అంకెల నినుఁగూడుట అరుదా నేఁడు (సా-రే. లో ఈ పాఠమే కాఁబోలు మొదలు వ్రాసి గీచివేసి పై పాఠము చెక్కినట్లున్నది).

మెలఁతకన్నులు గండుమీలైన ఫలము
తొలఁకురెప్పల నీరు దొరకె నేఁడు[1]
లలనమై నవపుష్పలతయైన ఫలము
వలపు చెమట నీట వడిఁ దోఁగె నిపుడు ॥ఇంతి॥

మెఱుఁగారు నెరులు తుమ్మిదలైన ఫలము
నెఱిఁ దమ్మిమోముపై నెలకొన్నవి
పఱచు జక్కవలు గుబ్బలైన ఫలము
తొఱలి తాపపురవితోఁ గూడె నిపుడు ॥ఇంతి॥

పలు (బలు ?) వన్నెమోవి బింబమైన ఫలము
చిలుక వోల్లచేతఁ జెలువొందెను
కలికి వేంకటపతిఁ గలసిన ఫలము
సొలసినాడనె[2] నిత్యసుఖమబ్బె నిపుడు. ॥ఇంతి॥ 265

ఆహిరి

ముచ్చటకెవ్వరు లేరు మోహమిది బలుదూరు
యెచ్చట నెవ్వరులేరు యేఁటికే నాపేరు ॥పల్లవి॥

మంచముపైనుండరాదు మలఁగుపైఁ బొద్దువోదు
నించిన వుయ్యాలలోనా నిద్దుర రాదు
అంచెలఁ గన్నుల నీరు ఆఁపరాదాతనిఁ బాసి
యించుకంత నిలువలే నెట్లు ధరియింతునే ॥ముచ్చ॥

పవ్వళించేటిల్లు చూచి ప్రాణము నిలుపరాదు
దివ్వెచూచి తాలిమైనఁ[3] దిప్పఁగరాదు
దువ్వటపుఁబయ్యదపైఁ దోఁగిన తట్టు పుణుఁగు
పువ్వుటమ్మ బాసటమై పొక్కినేమి నేతునే[4] ॥ముచ్చ॥

---

1. ని-రే. ఆశ, ఆశ. దొలఁకెనిందు. 2. సొలసి యాడనె. 3. ఇది ని-రే. ంంఅ. లో. సా-రే. తాలిమై దిప్ప. 4. ని-రే. నేతుమే.

చింతతో ధరించరాదు చెల్లఁబో మేనైనఁ బోదు
ఇంతటఁ జెలులకైన యెఱుక లేదు
ఇంతలోనె వేంకటేశుఁడింతి మరుఁగుననుండి
యెంతనేనెఁ గలికి వీఁడేమని చెప్పుదునే. ॥ముచ్చ॥ 266

మేఁచబౌళి

శిన్నెక తేవే శెలువుని తా
వెన్నలు సవిగొను వెన్నుని తా ॥పల్లవి॥

మూటల్ మాటల్ మూరల్ బారల్
పాటల్ సదివే బాపలు తా
వేటల్ వీపుల్ వేలుపు గుడుపుల్
తేటలు మరిగిన దేవుని తా ॥శిన్నెక॥

వాకుల్ చీకుల్ వాదుల్ పోదుల్
సోకపు తొల్లిటి సుద్దుల్ తా
పోకులు లోకుల్ పొగడఁగ మనిపెడి
కేకిగరుల తల కిష్ణుని తా ॥శిన్నెక॥

బగ్గుల్ నగ్గుల్ బావుల్ సొరె(ర?)గా
దగ్గర వెరపగు తపసుల తా
సిగ్గుల్ వాపెడి శ్రీ వెంకటపతి
నగ్గపు సొమ్ములయాతని తా ॥శిన్నెక॥ 267

ముఖారి

భావమెరఁగని పడుచా వోసి
పోవే పోవే పోవే పడుచా ॥పల్లవి॥

యెరఁగు మరఁగు వింత కరఁగుఁదేనెల
పరచుమాటల పడుచా

చురుకు మెరుపు వాలుఁజూపుల కన్నుల
కెరలఁ బొడిచి గిలిగించేవే పడుచా ॥భావ॥

కెలపు మలపుఁ బయ్యఁడి గిలుకుల మొల్లల
బలుపుమోఁతల పడుచా
అలపు సొలపు ముద్దులొలుకు నవ్వుల
జలుకువలపు మీఁదఁ జల్లేవే పడుచా ॥భావ॥

వెదకి వెదకి తిరువేంకటేశ్వరుఁ
బదరి కూడిన పడుచా
కదలు గుబ్బల కలికిచేఁతల
వుదుటు నడపులనె వొరగేవే పడుచా. ॥భావ॥ 268

శంకరాభరణం

దిమ్మరివలె నిటులఁ దిరుగకువే
చిమ్మిల వలపు నీపైఁ జిలికించీఁ గృష్ణుఁడు ॥పల్లవి॥

మెల్లనే వుద్దాలు మెట్టి మీరిన తురుము వెట్టి
తెల్లని ముత్యాలు గట్టి తిరుగకువే
చల్లలమ్మేసంటా నీవు చక్కని గొల్లెతవు
వల్లెవేసీఁ జూపులనే వన్నెకాఁడు కృష్ణుఁడు ॥దిమ్మ॥

మొలనే గిలుకొటి మణులపెండెమువెటి
దిట్టనడపుల వీధిఁ దిరుగకువే
జట్టిగొనుచూపుల జంకెన గొల్లెతవు
పెట్టెడుఁ జిక్కుల నిన్ను బిత్తరీఁడు కృష్ణుఁడు ॥దిమ్మ॥

చెక్కులదాఁకాఁ గస్తూరి చెలఁగి నొసలఁ బెట్టి
దిక్కులు చూచుచునంత తిరుగకువే

గక్కున శ్రీ వేంకటాద్రి [1] ఘనుఁడు కొఁగిటను
చొక్కులఁ బెట్టిడి నిన్ను చూరకొఁడు కృష్ణుఁడు. ॥దిమ్మ॥ 269

77-వ రేకు. వరాళి

మోవుల చిగురుల చిమ్ముల వేదము
ఆవుల మందలలోని ఆవేదము ॥పల్లవి॥

మంచముపైఁ జదివేది మరవకుమీ
కొంచెపు లేఁబలుకుల కొనవేదము
పించెపు శిరసుతోడఁ బిన్ననాఁడే చదివిన
తుంచి తుంచిన మాటల [2] తొలువేదము ॥మోవు॥

చల్లలమ్మే గొల్లెతల చక్కనిజంకెనలకు
గొల్లపల్లెలోన దొరకొన్న వేదము
తల్లిబిడ్డలనక యందరినొక్కవావిగా
పిల్లఁగోవి నేరిపిన పెనువేదము ॥మోవు॥

పంకజభవాదుల బడిబడిఁ జదివించే
లంకెలు చెలఁగిన [3] మేలపువేదము
వెంకటనగముమీఁద వెలయ నిందిరఁగూడి
కొంకక చదివిన చొక్కుల వేదము. ॥మోవు॥ 270

వరాళి

నిండిన [4] వేడుకలెల్ల నీకె గాక
అండనె తాపము చల్ల [5] నమరెగా నాకు ॥పల్లవి॥

మగువకన్నుల మొక్కు మట్టెల పాదపుఁ దొక్కు
నిగుడు వాతెరనొక్కు నీకె కాక

---

1. ని-రే. ౯౦. శ్రీ వేంకటఘను. 2. ని-రే. ౬౭. మాఁటతొలు. 3. చెలఁగించే.
4. తా-వె. ౧౧౪. నిండైన. 5. సా-రే. చల్లె.

అగడునెరుల చిక్కు అరచేతిపై చెక్కు
వగల గుక్కును [1] మిక్కు వన్నెగా నాకు ॥నిండిన॥

తొయ్యలి గూడిసరట్టు తుదచెమటలబొట్టు
నెయ్యపుమాటల గుట్టు నీకె కాక
పయ్యద జారినకట్టు భారంపు నొసలిపట్టు
కయ్యపుటలుక తిట్టు గలిగెఁగా నాకు [2] ॥నిండిన॥

మొగలిపువ్వులతావి ముంచినకన్నులకావి
నిగనిగ నగుమోవి నీకె కాక
సగము జారిన నీవి చనవుల నీదేవి
నగుట వేంకటేశ నేఁడబ్బెఁగా నాకు [3]. ॥నిండిన॥ 271

శ్రీరాగం

ఆలవట్టములు [4] వట్టెరవధరించఁ గదో [5] పెద్ద
పాలిండ్ల బరవున భామ [6] బడలితివి ॥పల్లవి॥

మజ్జనమవధరింతు మగువ విచ్చేయవో
గొజ్జంగ కస్తూరినీటఁ గుంకుమనీట
గజ్జల గరుడునిపై కలికి విభునిఁగూడి
ముజ్జగములఁ దిరిగి మొగినలసితివి ॥ఆల॥

బోనము వెట్టినారిదె [7] పొలఁతి విచ్చేయవో
ఐనకూరలెల్లఁ జల్లనారీనిదే
తేనెలూరెడి కెమ్మోవితీపులు నీ విభునకుఁ
గానుకగా నిచ్చియిచ్చి కడునలసితివి ॥ఆల॥

చప్పరమంచముపైకి సరుగ విచ్చేయవో
అప్పుడు వేంకటరాయఁడలరీ వాఁడే

---

1. కుక్కురు మిక్కు. 2. ని-రే. ౧౧. నీకు. 3. నీకు; ని-రే. ౮౧. నాకునూ.
4. ని-రే. ౯. వట్టము. 5. రించఁగ పెద్ద. 6. భరవున బడలితివి. 7. వడ్డినదిదె.

కొప్పెరగుబ్బలమీఁది కొనగోరిరచనల
కప్పురము మెత్తిమెత్తి కడునలసితివి. ॥ఆల॥ 272

హిందోళవసంతం

జగదపుఁ జనవుల జాజర
సగినల మంచపు జాజర ॥పల్లవి॥

మొల్లలు దురుముల ముడిచిన బరువున
మొల్లపు సరసపు మురిపెమున
జల్లనఁ బుప్పొడి జారఁగఁ బతిపై
చల్లేరతివలు జాజర ॥జగ॥

భారపుఁగుచముల పైపైఁ గడు సిం
గారము నెరపేటి గందవొడి
చేరువ పతిపై చిందఁగఁ బడఁతులు
సారెకుఁ జల్లేరు జాజర ॥జగ॥

బింకపుఁ గూటిమి పెనఁగేటి చెమటల
పంకపుఁ బూఁతల పరిమళము
వేంకటపతిపై వెలఁదులు నించేరు[1]
సంకుమదంబుల జాజర. ॥జగ॥ 273

ముఖారి

పొద్దువోకలివి నీకు భువిలో నెన్నఁగ నీ
సుద్దులు చెప్పెదమన్న చూడఁజూడఁ గొత్తలు ॥పల్లవి॥

మోఁతనీటిలోని యీఁత మూఁపునఁ బుట్టిన[2] మేఁత
మూఁతిమీఁది కత్తికోఁత మొనగోరివాఁత[3]

---

1. ని-రే. ఘ. వెలఁదులప్పళించేరు. 2. ని-రే. ఠఠ. బెట్టిన; తా-వెం. ౧౫౫. మోఁత. 3. ని-రే. వ్రాఁత.

బాఁతిలేని దారవోఁత పాపముచూడనిచేఁత
నాఁతిమీఁది తలపోఁత నాఁగేటిగీఁత ॥పొద్దు॥

వలపు చల్లినలాగు వాజినెక్కినబాగు
వలసి నొల్లముగైన వలవనిజాగు
తెలిసితిమిదెనేఁడు తిరువేంకటేశ్వర
తలఁపు ప్రాణులమీఁదఁ దగులుటేలాగు[1]. ॥పొద్దు॥ 274

శ్రీరాగం

నేనెందు వోయె తా (యేఁ దా ?) నెందు వోయీ
రానీలే రానీలే రానీలే ॥పల్లవి॥

మిన్నైన నాఁటి తన మిడుకెల్ల దిగవలె
కానీలే కానీలే కానీలే[2] ॥నేనెం॥

తలచూపేనాఁటి తలఁపెల్ల దిగవలె
తలఁచనీ తలఁచనీ తలఁచనీవే ॥నేనెం॥

కిరియైన నాఁటి కిటుకెల్ల దిగవలె
తిరుగనీ తిరుగనీ తిరుగనీవే ॥నేనెం॥

హరియైన నాఁటి అదపెల్ల దిగవలె
జరగనీ జరగనీ జరగనీవే ॥నేనెం॥

వడుగైన నాఁటి వస విడువఁగ వలె
తడవకు తడవకు తడవకువే ॥నేనెం॥

కలుషించే వాఁటి కడమెల్ల దిగవలె
అలుగనీ అలుగనీ అలుగనీవే ॥నేనెం॥

సతిఁ బానేనాఁటి చలమెల్ల దిగవలె
తతిగానీ.తతిగానీ తతిగానీవే ॥నేనెం॥

---

1. దగిలేటి లాగు. 2. ని-రే. ౮౬. కానీవే కానీవే కానీవే.

ముసలైన నాఁటి ముసుపెల్ల[1] దిగవలె
విసుగనీ విసుగనీ విసుగనీవే ॥నేనెం॥

మానైన నాఁటి మదమెల్ల దిగవలె
పోనీవే పోనీవే పోనీవే ॥నేనెం॥

కలికైన నాఁటి గజరెల్ల దిగవలె
చెలఁగనీ చెలఁగనీ చెలఁగనీవే ॥నేనెం॥

వేడుకతో నాఁటి[2] వెంకటపతి నన్ను
గూడనీ కూడనీ కూడనీవే. ॥నేనెం॥ 275

78-వ రేకు. భూపాళం

ఎందరు వలె నీకింకాను - యీ
యిందరు చాలర యింకాను ॥పల్లవి॥

మోహపు సతితో ముచ్చటఁ గలసిన
దేహము మనసునిదియ కాదా
సాహసమున నది చాలక మచిలో
యీహలఁ దిరిగే వింకాను ॥ఎంద॥

కసరుల మురిపెపు గయ్యాళిసతులతో (గయ్యాళులతో ?)
అసురుసురులతో నలసితివి
కొసరుచు నాతోఁ గూటమినేనే
ఎసరెత్తకుమీ యింకాను ॥నంద॥

కాఁకల నటనలఁ గరగింపుచు నను
దేఁకువఁ గూడితి దియ్యరివై
వేఁకపు వలపుల వేంకటేశ నీ
యేఁకట దీరదు యింకాను. ॥అంద॥ 276

1. ని-రే. లా౭. ముసిపెల్ల. 2. వేడుకనాఁటి.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

ఆహిరి

ఇట్టే నామది గోపమెచ్చరించేవు
వట్టి వలపే నాపై వారించవలెనా ॥పల్లవి॥

మోహపు సంకుటుంగరముల వెలిగోర నా
దేహముపై నునురేక దియ్యఁజూచేవు
సాహసివిరా వోరి వెచ్చపు నీవలపులోని
దాహమెల్లా నాతోనే యింతటఁ జూపవలెనా. ॥ఇట్టే॥

తఱుకుబంగారంచుల దట్టి చీరకొంగు[1]
లలర నీమేను నాపైనప్పళించేవు
వలదు వోరి వెచ్చపువలపు నీదెల్లాను
పలుమారునిట్ల నాపైఁ బూయవల(లె?)నా ॥ఇట్టే॥

సన్నపుమణుల కుప్పెసవరము[2] కొప్పు నా
కన్నులు దాఁకఁగ నాపైఁ గడు వీఁగేవు
కన్నుల కలికి వేంకటరాయ నీకొఁగిటి
వన్నెలెల్ల నాపై నిటువలెఁ జేయవలెనా. ॥ఇట్టే॥ 277

శ్రీరాగం[3]

ఉండవద్దా యిటువంటి వొడికాలను[4] చను
గొండలపై నుదయించెఁ గొండుకచందురుఁడు ॥పల్లవి॥

మింటిమీఁది చందురుఁడు మేదినిపై కలువల
సంటు సేసెనట యేఁటి నాటకములే
కంటిచూపు[5] కలువల కలకకోరిచెఁ బైఁడి
వంటిమేని జవరాలి వదన చందురుఁడు ॥ఉండ॥

---

1. ని-శే. ళం. కొంగువెలి అలర. 2. పె-శే. ఱు. సరము. 3. ని-శే. ఎళ. ఎఉ. ముఖారి. 4. వొద్దికలను. 5. ని-శే. కంటిదోయి.

జలధిలో జనియించి చందురుఁడె పగలాయ
జలజములకు నేఁటి శాంతములే
మెలుఁతమోమై నేఁడు మెత్తనికరతలము
జలజానఁ బవళించెఁ జక్కని చందురుఁడు ॥ఉండ॥

చింకచందురుఁడు కందుఁజీఁకటి మైచీఁకటే
యింకఁజేసి పారఁదోలీనేఁటిపొందులే
వెంకటేశుని కౌఁగిట వెలఁదిమోమై నేఁడు
వంక నెరిచీఁకటి వలఁచె జందురుఁడు. ॥ఉండ॥ 278

దేవగాంధారి

ఎంతటివాఁడవు నిన్ను నేమందును యిట్టె
సంతమైతివింతితోడ చాలదా నీకు ॥పల్లవి॥

మాణికపుటుంగరాల మగువ దా వాయించేటి
వీణలోనే చల్లీఁ దనవిరహమెల్లను
ఏణనయన నింతేసి యెలయించినట్టి నీ
జాణతనమె యింత చాలదా నీకు ॥ఎంత॥

గిలుకుఁగంకణముల కీరవాణి కిన్నెరలో
కులికీనిదె పై [1]కోపమెల్లాను
సొలపుఁజూపులనిట్టె సుదతినింతేసి నీ
చలము సాదించితివి చాలదా నీకు ॥ఎంత॥

కుంకుమగుబ్బలతోడి కోమలిచెక్కఁచెమట
వంకనే వచ్చీ [2]నీపై వలపెల్లను
వెంకటగిరిరమణ వేడుక నీలలితాంగి
సంకెదేరఁ గూడితివి చాలదా నీకు. ॥ఎంత॥ 279

---

1. పె-రే. ఆ. నీపయిఁగో. 2. పె-రే. వంచీ.

శ్రీరాగం

పువ్వుగట్టినట్టి మేనఁ బుక్కిలించీఁ జెమట నీ
జివ్వనపు మదమె పో చలపట్టీని ॥పల్లవి॥

మొలకనవ్వు చిగురుమోవి మోపనీక[1] నీ
పలుకుఁగోవిలలె పో పగచాటీని
తిలకపుమోమునకుఁ దేంట్లరానీక నీ
యలకల చెదరె పో యదలించీని ॥పువ్వు॥

చనవున నీముఖచందురుని వంక[2] నీ
చనుజక్కవలె పో చాడిచెప్పీని
మనసు చీఁకట్ల నీమదనతాపపుఁ జింత
కనుఁగవలె[3] పో గాదెఁబోసీని ॥పువ్వు॥

దట్టపుఁదమకపు మైదావానలానకు
నిట్టూరుపులె పో నీడవెట్టీని
గుట్టుతోనుండిన కూరిమిపంపులే పో నీ
పట్టపు వెంకటపతిఁ బట్టి తెచ్చీని. ॥పువ్వు॥ 280

భూపాళం

ఇన్నిచేఁతలును జేసెనిందుకొరకే - వీఁడు
కన్నులనె పొద్దువుచ్చీఁ గదవె నీకొరకే ॥పల్లవి॥

మీనమాయఁ జెమటల మేను ముంచుకొరకే
తానే కమఠమునాయ దాఁగుకొరకే
ఆనుకొని కిటియాయ నదలించుకొరకే
మానఁడు కంబముచాటు మారుమోముకొరకే ॥ఇన్ని॥

---

1. ఇది పె-రే. అ౫. పా; సా-రే, ని-రే. ౫౯. మోఁపనిఁక. 2. ని-రే. వంత.
3. ని-రే. గలువలె.

కాలుచాఁచె నేలమీఁద గమనించుకొరకే
జాలిఁబెట్టె చేఁతలనే చంపుకొరకే
యేలికాయ విరహాలనేఁపెడికొరకే
శైలమెత్తె నీకుచములెత్తే[1] కొరకే ॥ఇన్ని॥

కలవెల్ల సిరసించెఁ గదవే నీకొరకే
కలికియాయెను నీసంగతికొరకే
వలపుల వేంకటేశ్వరుఁడు లోకమున
చెలువముతో మెరసెను నీకొరకే. ॥ఇన్ని॥ 281

79-వ రేకు. కేదారగౌళ

రమ్మనవే వాని రమ్మనవే - యీ
తమ్మికనుఁగొనల తనుకులవాని ॥పల్లవి॥

మెలుపున నేను మేడమీఁద యీ
చిలుకఁ బేరుకొని పిలువఁగను
అలపున వీథిఁ దానరుగుచును తనుఁ
బిలిచితినంటాఁ బలికినవాని ॥రమ్మ॥

కేరడమైన కిన్నెరలో యీ
నారణి ముట్టుచు నలుగడను[2]
చేరువల తాఁజెలఁగుచును యిటు
పేరుకొనుచు ననుఁ బిలిచినవాని ॥రమ్మ॥

పరవశమై నేఁ బానుపున యీ
గిరికుచముల నొడ్డగిలఁగాను
తిరువేంకటఘనగిరిపతి ననుచును[3] యీ
సిరులుగ ననునిటు చెనకినవాని. ॥రమ్మ॥ 282

---

1. ని-రే. ౯౦. లెత్తుకొరకే. 2. ని-రే. ౯౬. నలరఁగను. 3. గిరి యనుచును.

ముఖారి - అటతాళం

చేయరాని చేఁతలెల్లఁ జేసితివి యింత
పాయరాని సతిమీఁది భయము నీకెట్టిదో ॥పల్లవి॥

ము తేల[1] పెండెమిది ముదితది ఆ[2]
గు త్తపుఁ బాదమునకుఁ గొలఁదైనది
బి త్తరపు ముంజేతనే పెట్టితివి యీ
మ త్తగజగమనపై మన్నన నీకెట్టిదో ॥చేయ॥

కుందణంపు మొట్టెలివి కోమలివి మోఁత
లందెలతో జగడించనందమైనవి
యిందు నీకు నుంగరాలై యేచినవి యీ[3]
యిందుముఖి మీఁదిమోహమెంత[4] నీకునెట్టిదో ॥చేయ॥

గట్టివలిపెపు చంద్రకావి యిది యింతి
కట్టి విడిచిన నేఁటికమ్మఁదావిది
కట్టి కాసించితివి వేంకటరాయా యీ
బెట్టైన చెలిమీఁదిప్రేమము నీకెట్టిదో. ॥చేయ॥ 283

ముఖారి

నెల్లునంటా నేమైనా నేఁమవచ్చేవు నే
నొల్లనిన్ను సక్కసాయ[5]నుండేవో వుండవో ॥పల్లవి॥

మేసవారి పిన్నదాని మేకునేసి యింటిలోనఁ
దోసుకొంటివెఱఁగవా దుండగీఁడ
ఆసలఁ బెట్టేవు నన్ను నట్లనే యింతేసి
వేసాలఁబోక కొంగు వీడేవో[6] వీడవో ॥నెల్లు॥

---

1. ని-రే. ౧౯. ముత్యాల. 2. ఆ-ఆ-ఆ-ఆ. 3. యీ-యీ. 4. మిఁతనీ. 5. ని-రే. ౩౬. సక్కఁజాయ. 6. ఇది పె-రే. ౨౫; సా-రే. విడవో; ని-రే. ౩౬. విడినేవో.

పాయపు వలపులనే [1] పైఁడివంటి గొల్లెతల
సాయసంపి తొలఁగవా సటకాఁడ
మాయలఁ బెట్టుచు నీవు మంచునీరు కుంచాలఁ
బోయుచు నన్నేఁపక పోయేవో పోవో ॥నెల్లు॥

గాఁటమైన గుబ్బల చక్కనిదాని నమ్మనంటా
ఆఁటదాని బాసగొనేవడవిలోనే
నాఁటకపు వెంకటేస నన్నుఁ గూడితివి యిట్టి
మాఁటలెందూనాడక మానేవో మానవో. ॥నెల్లు॥ 284

ఆహిరి

ఇన్నియుఁ జేసితివిఁకనేలా నీ
చిన్ననగవు మూనెర నీచేఁత ॥పల్లవి॥

మఱవకురా నీమాటలు ని
న్నెఱుఁగుదు నిన్నియు నిఁకనేలా
మొఱఁగకురా నీమోహము నా
చెఱుఁగు మానెనిదె చెల్లె నీచేఁత ॥ఇన్ని॥

చిందకురా నీ చెలువములు ఇపు
డిందరునున్నారిఁకనేలా
కందకురా నీ కాఁకలను యిటు
కిందుపడితినిదె గెలిచె నీచేఁత ॥ఇన్ని॥

నొంపకురా నే నొగులఁగా నీ
యింపులు నెరపేవిఁకనేలా
జంపుల వేంకటశైలపతీ నా
కెంపుమోవి (కి) దక్కెర నీచేఁత. ॥ఇన్ని॥ 285

---

1. వల్లపులన్నే.

బౌళి - ఏకతాళి

ఎవ్వరు గలరమ్మ యిఁక నాకు
నెవ్వగలలోఁ జిత్తము నెలకొన్నదిపుడు ॥పల్లవి॥

మనసుకోరిక దీని మానిపెదనంటినా
వొనగూడి మనసు నావొద్దలేదు
పెనఁగి తమకము వా[1]పెదనంటినా మేన
అనయమునెరవు దానై[2] యున్నదిపుడు ॥ఎవ్వరు॥

చింత తాలిముల ముంచెదనంటినా మేన
సంతాపములు నేయఁ జలపట్టెను
అంతరంగము నాదియంటినా నెలవున
సంతతమునాతఁడే జట్టిగొనె నిపుడు ॥ఎవ్వరు॥

సింగారపుమేను నాచేతికి లోనంటినా
అంగవించి పరవశమై యున్నది
యింగితమెరిఁగి వెంకటేశుఁడు నాకంటినా
కంగి నన్నుఁ గారించి కలసెనిపుడు. ॥ఎవ్వరు॥ 286

వరాళి

వెలయు నీకల్యాణవేదిగా మతినుండి
కలికి జవ్వనపు యాగము నేనెనతఁడు ॥పల్లవి॥

నులయు నీ నాభిహోమపు గుండమునను[3]
నెలకొన్న విరహాగ్ని నిండాఁ బోసి
పొలయు నీ నిట్టూరుపుల విసరుచును
వొలుకుఁ జెమటల నాహుతి వోసె నతఁడు ॥వెలయు॥

---

1. ని-రే.౯౨. మునాపె. 2. పె-రే. ౨౫. తానైనయున్న. 3. ని-రే. ౭౬. మున.

కదిసి నీనెన్నడిమి గగనమునందు
పొదలిన యారనే పొగ నిండఁగా
మదిరాక్షి నీమంచి మానపుఁ బళువు
నదనెరిఁగి వేలిచె నతిప నీకతఁడు ॥వెలయు॥

కాటుకకన్నుల నిన్నుఁ గడునలయించి
బూటకముల చిటిపొటి సిగ్గుల
గాఁటపుఁగరుణ వేంకటగిరివిభుఁడు
కోటిహోమము నేసెఁ గూడి నిన్నతఁడు. ॥వెలయు॥ 287

శ్రీరాగం[1]

అంజలిరంజలిరయం తే
కిం జినయసి మమ ఖేదం వచనైః ॥పల్లవి॥

మాం కిం భజసే మయా కింతే
త్వం కోవా మే తవ కాఽహం
కిం కార్యమితో గేహే మమ తే
శంకాం వినా కిం సమాగతోసి ॥అంజలి॥

నను వినయోక్తేర్న యోగ్యాఽహం
పునఃపున స్త్వాం పూజ్యోసి
దినదిన కలహావిధినా తే కిం
మనసిజజనక రమారమణ ॥అంజలి॥

దైవం బలవత్తరం భువనే
నైవ రోచతే నర్మ మయి
ఏవమేవ భవదిష్టం కురుకురు
శ్రీ వేంకటాద్రి శ్రీనివాస. ॥అంజలి॥ 288

---

1. ని-రే. ళఽ. రాగము పేర్కొనలేదు.

సామంతం

విరహాన నిను౯బాసి వే౯గేను
తరుణి నేను నిన్ను౯ దప్పు౯ దోయు౯గలనా ॥పల్లవి॥

మున్ను నీవు రేపల్లెను ముచ్చిలించుకొన్న పాలు
వెన్నలునారగించి విజ్జవీ౯గేవు
సన్నపు నడిమితోడ జవ్వనాన నలయుచు
నున్నదాన నీతోడ నోపుదునా పెన౯గ ॥విర॥

నేరుపున౯ బాలజలనిధిలో నమృతమెల్ల
నారగించి లావున[1] నన్నప్పళించేవు
బీరమున౯ జిగురాకు౯బెదవితో౯ గనుచూపు౯
గూరిమి నేనుండి నిన్ను౯ గుచ్చి పట్టు౯గలనా ॥విర॥

గుద్దలించి దనుజుని గోర౯ జెనకిన నిన్ను
అద్దలించి చెనక నీయంతదానినా
గద్దరివి[2] తిరువేంకటగిరివిభు౯డ నీ
నిద్దపు౯ గస్తూరిమేను నేనా౯గ౯గలనా. ॥విర॥ 289

ముఖారి

ఎక్క౯డిదిక౯ బరిణామము యీమదనానలమున౯ బ్రియ
మెక్కు౯డు దో౯పు౯గ ధైర్యంబింతయు౯ దీరెడిని ॥పల్లవి॥

మనసున౯ దల౯చిన తల౯పులు మాటల వెడల౯గ నాడిన
గొనకొని కన్నుల నీళ్ళు గుత్తుకవట్టెడిని
కను౯గన చూచినచూపులు కౌ౯గిట౯ జేర్చు౯గ౯దోయిన
పనివడి హృదయంబంతయు౯ బరవళమయ్యెడిని ॥ఎక్క౯డి॥

---

1. ని-రే. ౧౦౯. లావుల. 2. ఇది ని-రే. పాఠము; సా-రే. గద్దరి తిరువేం; పె-రే. ౨౫. గద్దరి శ్రీ తిరువేం.

తనువున నాటినమాటలు తప్పక మతిఁ జింతించిన
అనువుగనది పరితాపంబై పెరరేఁపెడిని
వెనకదినంబుల కూటమి వేడుకలని తలపోసిన
పెనగొని పూఁటకుఁబూటకు ప్రేమము వెరిగెడిని ॥ఎక్కఁడి॥

తిరువేంకటగిరినాథుని దేవోత్తముఁ గూడిన మది
యెరగొని దేహవికారములెరవై తోఁపెడిని
పరమాత్మునికరుణారస పానము నేసిన జిహ్వాకు
అరుదుగ నితరపదార్థములన్నియు రోసెడిని ॥ఎక్కఁడి॥ 290

శ్రీరాగం [1]

తానట [2] ప్రాణేశుండట తమకము తమకముఁగూడఁగ
వేనలి జారినఁ దలఁకని వేడుకలెట్టివొకో ॥పల్లవి॥

మీఁటినఁ బగిలెడిగుబ్బలమీఁద నలందిన గందపు
వేటులతళుకులు పయ్యెద వెలుపలఁ బొలయఁగను
నాఁటిన మదనునిశరముల నలఁకువనొయ్యన తోఁపఁగ
మాటకు మాఁటాడదు చెలిమర్మంబెట్టిదొకో ॥తానట॥

మించిన తొడల మెఱుంగుల మెలుఁతుక గట్టిన పుట్టము
చించుక వెడలిన నిగ్గులు సిగ్గులు దొలఁకఁగను
వంచినరెప్పల కన్నుల వడియు జలంబులు చెక్కుల
నించినఁ బలుకనిభావపు నెవ్వగలెట్టివొకో ॥తానట॥

కమ్మనితావుల చెమటల గాలికి నొయ్యన మెచ్చుచు [3]
సొమ్మలఁ దేలెడి మరపుల సొక్కులఁ దేలుచును
దిమ్మరికోనేటప్పని తిరువేంకటపతిఁ గూడిన
కొమ్మకు మీఁదటియాసల కోరికెలెట్టివొకో. ॥తానట॥ 291

---

1. తా-వెం. ౧౪౩. ముఖారి. 2. తాను ప్రాణే. 3. మెచ్చును.

నాదనామక్రియ

మలసిన తుమ్మిద మగవాఁడు
నిలిచి నాకు వెరవ నీకేలయ్యా ॥పల్లవి॥

మగువలు సురతపు మఱపునఁ గుచములఁ
దగిలిన రేకలతరిఁ జెలఁగి
పగటున సిగ్గులు పడదురుగాకిటు
నిగిడిన సిగ్గులు నీకేలయ్యా ॥మలసి॥

వనితలు రతిపరవశమున మురిపెపు
కనుఁగవచూపులఁ గరఁగుచును
జునుగుల చూపులు చూతురుగాకిటు
యెనసినెనయములు యిఁకనేలయ్యా ॥మలసి॥

లోలో మముబోంట్లు వనితలు వగఁ
దూలుచు జడమౌదురు గాక
తేలించితి రతి తిరువేంకటపతి
నాలికాఁడ నీనగవేలయ్యా ॥మలసి॥ 292

దేశాక్షి

ఏడనున్నదో యీతరుణి
చూడక చూచిన చూపులలోన ॥పల్లవి॥

మేఁతలు మరిగిన మీల పిల్లలకు
నీఁతలు నేరిపి యీతరుణి
కాఁతాళించిన కన్నుల నీళ్ళ
చేఁతల నిండిన చెరువులలోన ॥ఏడ॥

ముత్తెపునవ్వుల మురిపెపుఁబువ్వుల
యెత్తులె కట్టి యీతరుణి

లత్తిక మోవికి లంచముగా పై
మెత్తిన దంతపు మెరుఁగులలోన ॥ఏడ॥

పసని చీఁకట్ల పలుమరుఁ దవ్వి
యిసుక పాఁతరలె యీతరుణి
కసిగాట్ల వేంకటపతి కౌఁగిట
రసములొలుక నేరములెన్నుచును. ॥ఏడ॥ 293

81-వ రేకు. లలిత

తెప్పగా మట్టేకుమీఁదఁ దేలాడువాఁడు
ఎప్పుడు లోకములెల్ల నేలేటివాఁడు ॥పల్లవి॥

మోఁతనీటి మడుగులో యీఁతగరచినవాఁడు
పాఁతగిలే నూతికిందఁ బాయనివాఁడు
మూఁతి దోసిపటి మంటిముద పెలగించువాఁడు
రోఁతయైన పేగులపేరులఁ గలవాఁడు ॥తెప్ప॥

కోడికూఁతనోరివాని కుట్టితమ్ముఁడైనవాఁడు
బూడిది వూసినవాని బుద్ధులవాఁడు
మాడవన్నె లేటివెంట మాయలఁ దగిలినవాఁడు
దూడల నావులఁ గాచి దొరయైనవాఁడు ॥తెప్ప॥

ఆకసానఁ బారేవూరి అతివల మానములు
కాకు సేయువాఁడు తురగమ్మునై వాఁడు
ఏకమై వేంకటగిరి నిందిరారమణిఁ గూడి
యేకాలముఁ బాయని యెనలేనివాఁడు. ॥తెప్ప॥ 294

సామంతం

పెద్దపిన్నవరుసఁ బెరుగవలసి తా
నిద్దరైస యాతఁడీతఁడు ॥పల్లవి॥

మెరుఁగురెక్కల పెద్దమేని పులుగునెక్కి
యిరులుకొనెడి యాతఁడీతఁడు
ఎరమంటలెగయంగ నేచిన పురముల
నెరియించిన యాతఁడీతఁడు ॥పెద్ద॥

చల్లని చూపుల సతికి వలచి పోయి
యిల్లిటమున్నవాఁడీతఁడు
తెల్లనీటిపై దిక్కులు వెలుఁగఁగ
నిల్లుగట్టిన యాతఁడీతఁడు ॥పెద్ద॥

చూచిన చూపుల సుఖదుఃఖములఁజేయ
నేచిన పెనుదైవమీతఁడు
ఆచందముల వేంకటాద్రిపై నెలకొని
యీచోటనున్నవాఁడీతఁడు. ॥పెద్ద॥ 295

ముఖారి

కంటిమి నీలాగులెల్లఁ గన్నుల యాఁకలి దీర
బంది (?) తనమేల మాతోఁ బంతమింత చాలదా ॥పల్లవి॥

మింటిమీఁది కంటిచూపు వంటలేని కూడు నీకు
గుంటిమీఁది తోడఁబుట్టు గొల్లవారికలిమి
ఒంటిగాక లోకమెల్లనొక్కటైన మేను మంచి
జుంటితోడఁ బుట్టినాలు సుకమింత చాలదా ॥కంటి॥

నాలుగు మోములబ్బిన నవ్వుల సంసారము
వేలుమోపరానియిల్లు వింతవింతచెలువు
కాలిగోరఁ బుట్టినట్టి గద్దరికూఁతురు మంచి
పాలమీఁదిపడుక నీ బ్రదుకింత చాలదా ॥కంటి॥

ఎల్లనాఁడు నురముమీఁద నెండగాయు కావిరాయి
గుల్లకూఁతతోడినోరు కొనగోరుబలిమి

చెల్లురా నీకింతవట్టు శ్రీ వేంకటేశ్వరుఁడ
మల్లువారితోడి పోరు మానవింత చాలదా. ॥కంటి॥ 296

ముఖారి [1]

కడగంటనే [2] కెంపు గదురఁగాను
పడఁతి మురిపెపునటనఁ బాయ [3] దేమియును ॥పల్లవి॥

మగువ ముత్తియపుఁ గమ్మల వెన్నెలలుఁ [4] జిన్ని
నగవువెన్నెలలు నున్నతిఁ బొలయఁగాను
జగడించి విభుని విరసంబులనె సొలయఁగా
మొగమునను గోపంబు మొలవదేమియును ॥కడ॥

రమణికుచకుంభభారమును మొలనూళ్ళ భా
రమును నెన్నడిమి సన్నము దెలుపఁగా
ప్రమదంపు విభునిఁ బెడఁబాసి చెనకుచు లోని
తమకంపు సంభ్రమము తరగదేమియును ॥కడ॥

ముదిత మై సింగారములుఁ జక్కదనములును
పదివేలు విధములై పరఁగఁగాను
కదిసి వేంకటవిభుని కమ్మఁగౌఁగిటి రతుల
జెదరు నలకల [5] సిరులు చెదరవేమియును. ॥కడ॥ 297

బౌళి

బహుకర్మభోగంపు [6] పనులెల్ల నిట్లనే
యిహసుఖంబిందరికి నెట్లనో కాని ॥పల్లవి॥

మెలుఁత విభుఁ బాసియును మితిలేని వేదనల
నలరి యాతనిఁగూడు నభిరతుల నలనె

---

1. వి-రే. ౧౧౦. శంకరాభరణం. 2. కడగన్నులనె. 3. నటన పాయ. 4. లలఁ జిన్ని. 5. సా-రే. చెదరనలకల. 6. పె-రే. ౨౬. బోరంపు.

అలిగినను గూడినను కలిగె నలపులు దనకు
నెలమిఁ దనసుఖములింక నెప్పుడో కాని ॥బహు॥

ఉడుగని వియోగాగ్ని నూర్పు గడు వేఁడాయ
కడు రతులతో నూర్పు గాఁగి వేఁడాయ
కడఁగిననుతాపంబె కప్పె మై తాపంబె (?)
యెడలేని తమి యింక నెప్పుడో కాని ॥బహు॥

తిరువేంకటాచలాధిపునిఁ బాసినయపుడు
తరుణి యాతనినిపుడు తగఁ గూడినపుడు
పరవశము దఅచాయ పైపైనె ఘనమాయ
యిరవైన యెరుకలింక నెప్పుడో కాని ॥బహు॥ 298

ముఖారి [1]

కుంకుమచెమటలంటా గొణగేవు మరు
దొంకెన తామరల నెత్తురుచారలమ్మా ॥పల్లవి॥

కోవిదునిమీఁద నేల కోపగించేవతని కె
మ్మోవి కప్పు మరునియమ్ములతాఁకులే
తావుల వింతలకుఁ గాఁతాళించేవతనిపై
భావజువింటి పూవు [2] బారిఁ బడెనమ్మా ॥కుంకు॥

నొసలి కస్తూరంటా నొగిలేవాతనిపై [3]
కసటుఁగాఁకల కందుగందము చూచి
యెసగ గందవొడంటా యెఱఁబారేవాతనిపై
పసని మదసుదాడి బలుదుమ్ములమ్మా ॥కుంకు॥

ఆఁటదాని గోరితాఁకులనేవాతనిపై [4]
నాఁటినచందురుని సన్నపు [5] రేకలే

---

1. ని-రే. ఁ. కాంబోది. 2. పూవుల. 3. వాతనిమీఁద. 4. తనమీఁద.
5. వెన్నెలరేకులే.

గాఁటపుఁగాఁగిటను వేంకటపతి నీకు దక్కె-
యేఁటికి నాతనినింకా [1]నెగ్గులెన్నేవమ్మా. ॥కుంకు॥ 299

82-వ రేకు. శ్రీరాగం

ప్రతిలేని పూజ దలఁపఁగఁ గోటిమణుఁగులై
అతివపరవశము బ్రహ్మానందమాయ ॥పల్లవి॥

మానినీమణి మనసు మంచియాసనమాయ
నానందబాష్పజలమర్ఘ్యాదులాయ
మీనాక్షికనుదోయి మించుదీపములాయ
నానసుధారసంబభిషేకమాయ ॥ప్రతి॥

మగువ చిరునవ్వులే మంచిక్రొవ్విరులాయ
తగుమేనితావి చందనమలఁదుటాయ
నిగనిగని తనుకాంతి నీరాజనంబాయ
జగడంపుటలుకలుపచారంబులాయ ॥ప్రతి॥

ననుపైన పొందులే నైవేద్యతతులాయ
తనివోని వేడుకలు తాంబూలమాయ
వనిత తిరువేంకటేశ్వరుని కౌఁగిటఁజేయు
వినయవివరంబులరవిరిమొక్కులాయ. ॥ప్రతి॥ 300

ఆహిరి

మోహంపురతిముదము ముద్దుఁజూపుల మదము
దేహంపు సొబగెల్లఁ దెలిపెఁ [2]సదమదము ॥పల్లవి॥

మించుమట్టెల గిలుకు మెరుఁగుగుబ్బల కులుకు
వంచుఁజూపుల చిలుకు వసివాడుఁబలుకు

---

1. తనిమీఁద. 2. ని-శే. ౧౦౩. దెలిసె.

మంచఁ జెమటల తఱుకు మనసులోపలి యఱుకు
అంచుటధరపుబెఱుకు అలమేఁటి జఱుకు [1] ॥మోహం॥

కరమూలములఁ గరఁగు [2] కదలుఁబయ్యెద చెరఁగు
సిరులచెలువపుమొరఁగు చెక్కుఁపై మరఁగు
గరగరికె తతులెరుఁగు ఘూతలంటిన తెరఁగు [3]
గరిమెతో చెలియునికి [4] కప్పురపుటరఁగు ॥మోహం॥

కలికితనముల పోగు కమ్మఁదావులవేఁగు
వలపుతమకముల పరవశము పెనుజాగు
కలకంటిబాగు [5] వేంకటపతికిఁ జెలరేఁగు
చెలియ [6] సమరతుల మించిన వింత బాగు. ॥మోహం॥ 301

పాడి

ముద్దులు మోమున ముంచఁగను
నిద్దపుఁ గూరిమి నించీని ॥పల్లవి॥

మొల చిరుఘుంటలు మువ్వలు గజ్జలు
ఘలఘలమనఁగాఁ గదలఁగను
ఎలనవ్వులతో నీతఁడు వచ్చి
జలజపుచేతులు చాఁచీని ॥ముద్దు॥

అచ్చపుఁ గుచ్చముత్యాల హారములు
పచ్చల చంద్రాభరణములు
తచ్చిన చేతుల తానె దైవమని
అచ్చట నిచ్చట నాడీని ॥ముద్దు॥

---

1. ధరపు నవ్వులమేటియఱుకు. 2. లకరఁగు. 3. గరగరికెలకు తెరఁగు ఘూత లంటిన పెఱఁగు. 4. ఇది ని-రే. పాఠము; సా-రే. పెఁరే. 5. చెలి వెరగు కప్పు. 5. కంటి యొసఁగె. 6. చెలఁగి సమ.

బాలుఁడు కృష్ణుఁడు పరమపురుషుఁడు
నేలకు నింగికి నెరిఁబొడవై
చాలించి (చాల ?) వేంకటాచలపతి దానై
మేలిమిసేఁతల మించీని. ॥ముద్దు॥ 302

రామక్రియ

చూడరమ్మ యిటువంటి సుదతులు లేరెందు
యేడనైన నిటువంటి యింతులు వుట్టుదురా ॥పల్లవి॥

ముదితనడపులలోని మురిపెమే వెయిసేసు
కొదమగుబ్బలతీరు కోటివేలు నేసు
సుదతిచిత్తరిచూపు సొన్నాటంకాలే నేసు
అదరబింబముతీరు ఆరువేలు నేసు ॥చూడ॥

సన్నపు నడుము[1] లోని సైకమే లక్షనేసు
పన్నుగాఁ బిరుఁదువన్నె పదివేలు నేసు
యెన్నిక మెఱుఁగుఁదొడలెంతధనమైనఁ జేసు
నున్నఁగా దువ్వినకొప్పు నూరువేలు నేసునే ॥చూడ॥

అంగనభాగ్యమెట్టిదో అతిమోహమై తిరు
వెంగళరాయనికృప వేవేలు నేసునే
బంగారుచవికెలోఁ బడఁతిఁ గూడిన సొంపు
రంగుగాఁ జెలియరూపు రాజ్యమెల్లఁ జేసునే. ॥చూడ॥ 303

ఆహిరి

జవ్వనంపుమదమున జడిసేటి తరుణీ
పువ్వుల పానుపుమీఁదఁ బొరలీఁ జూడరే ॥పల్లవి॥

---

1. పె-రే. ఎఱ. నడపులోని.

ముత్తేలకంకణాల మురిసేటి కరము
చిత్తగించు చెలి నేఁడు చెక్కుమీఁదను
కొత్తనెత్తావి విరుల కొమ్మైన తురుము
వత్తుల నెరులతోడ వదలీఁ జూడరే ॥జవ్వ॥

పయ్యెదవెలి మించు పగటైన గుబ్బలు
ముయ్యారాని [1] పెనుతాపమునఁ గాఁగీని
వొయ్యారపు రచనలతో వొరటైన చూపులు
వొయ్యనె కన్నులనీట వులికీఁ జూడరే ॥జవ్వ॥

కప్పురపుతావితోడ కరఁగేటి తనువు
వొప్పైన కస్తూరిచేత నొరటైనది
యిప్పుడిట్టి తిరువేంకటేశుఁగూడి యీ యింతి
చెప్పరాని వేడుకలఁ జెలఁగీఁ జూడరే. ॥జవ్వ॥ 304

కన్నడగౌళ

ఏలా యీ యసుమానములింతి మనంబునఁ బాయని
తాలిమి తప్పుఁదెరువున దాఁగెఁగదోయమ్మా ॥పల్లవి॥

మాయపుమంటలు చల్లెడు మందమారుతము
పాయము దిరుగఁబారెడు పండుఁజందురుఁడు
కాయము తల్లడపరపెడు గండుగోయిలలు
యేయెడనోర్వదు చెలిలాగేలాగోయమ్మా ॥ఏలా॥

ఇంటఁ బుట్టిన యాతఁడే యింటఁ బుట్టిన యమ్మల
యింటఁ బలుమరునేయఁగ నేమందునోయమ్మా
వింటఁ బాసిన శరముల వెంటఁ దగిలెడు నారిని
యంటిన మదనానలమిఁక నారుపరాదమ్మా ॥ఏలా॥

---

1. పె-రే. ఱ. ముయ్యగాని.

కొండలరాయఁడు చెలిచనుఁగొండల నించినగురుతులు
కొండుకచందురులై నవి కొత్తగదోయమ్మ
నిండిన విరహంబింతయు నేఁడిదె యమృతంబాయను
పండిన తమకము మేలై ఫలియించెనోయమ్మా. ॥ఏలా॥ 305

83-వ రేకు. రామక్రియ

కమలానన సౌభాగ్యము కలికితనంబులు సొబగులు
ప్రమదంబులు [1] నింతంతని పలుకంగా రాదు ॥పల్లవి॥

మించిన చొక్కులు మీరినయాసలు
పంచేంద్రియముల భాగ్యములు
యెంచిన తలఁపులు యెడపని వలపులు
పంచబాణుని పరిణత (తు ?) లూ ॥కమలా॥

కనుఁగవ జలములు కమ్మనిచెమటలు
అనయముఁ జెలులకు నాడికలు
తనువున మఱపులు తప్పని వెఱపులు
వినుకలి కనుకలి వేడుకలు ॥కమలా॥

మోవి మెరుంగులు [2] ముద్దుల నగవులు
శ్రీ వేంకటపతిచిత్తములు
తావుల పూఁతలు దర్పకు వ్రాఁతలు
ఆవిభుఁ గూడిన యలసములు. ॥కమలా॥ 306

పాడి [3]

విభుని వినయములు వినవమ్మా నిను
నభయంబడిగే నయ్యో తాను ॥పల్లవి॥

---

1. పె-రే. అ౫. ప్రమదంబున: 2. మొఱుంగులు: 3. ని-రే. ౮౯.
పురుషవిరహం;

రహస్యమున శ్రీరమణుఁడు పంపిన
విహరణలేకలు [1] వినవమ్మా
అహిపతిశయనంబతితాపంబై
బహువేదనకగపడెనట తాను ॥విభుని॥

ఆదిమపతి నీయడుగులకెరగిన
వేదాంతరచన వినవమ్మా
నీదయగానక నిమిషమె యుగమై
ఖేదంబున నలఁగీనట తాను ॥విభుని॥

కింకరుఁడట నీ కినుకసేఁతలకు [2]
వేంకటపతిగతి వినవమ్మా
సంకెలేక [3] నీచనవున జగములు
కొంకకిపుడె చేకొనెనట తాను, ॥విభుని॥ 307

ముఖారి

ఎఱఁగవితని చంద మిట్టివాఁడనుచు నింతి
తెఱవల నీమీఁదఁ దేనోపుఁ జుమ్మీ ॥పల్లవి॥

రంగుమీరిన మంచిరత్నాలు దాచిన నీ
వుంగరాలచేతఁ బాదమొత్తకువమ్మా
అంగన వుట్టెనుఁ బాదమంటి శిలను దొల్లి
కంగి నీకుఁ బ్రతిమొన గడియించీఁ జుమ్మీ ॥ఎఱఁగ॥

కొమ్మ నీదు వాలారుగోళ్ళ నితనికిని
యిమ్ములఁ దొడలు సోఁకనియ్యకు [4] వమ్మా
దొమ్ముల [5] సిరుల గోరఁ దొడనింతిఁ బుట్టించె
కమ్మర నీకు [6] నిట్టె కలిగించీఁ జుమ్మీ ॥ఎఱఁగ॥

---

1. లేఖలు. 2. కినుక చూపులకు ; 3. సంకెదేరె ; 4. ని-రే. ౩౬. నీకువమ్మా ;
5. కొమ్ముల సిరు. 6. నీకునునిట్టె.

నొక్కుచు జెమటల పానుపున వేంకటపతి
సుక్కున నీచనుగొండలొత్తకువమ్మా
పక్కనను గొండవేసి పానుపుజలధి దచ్చె
చక్కని తరుణి నిట్టె సడిబెట్టీ జుమ్మీ. ॥ఎఱగ॥ 308

భైరవి

కూరిమెరిగి కైకోవు - నీ
వీరములే నెరపేవు ॥పల్లవి॥

రంతులె నేసిటు రావు - యెంతైనా జనవీవు
చెంతలె కడుదలచేవు - ఇంతలోనె[1] రవయ్యేవు ॥కూరి॥

పొలయుచు సూరకె పోవు - గిలిగింపుచు దిరిగేవు
చెలగుచు వడి మురినేవు - నిలరా యించుక[2] నీవు ॥కూరి॥

బొంకుచు సూరకె పోవు - తెంకికి నెవ్వతె దేవు
వేంకటపతి నవ్వేవు - పొంకమైతివిక బోవు. ॥కూరి॥ 309

పొడి

సత్యభామ సరసపు నగవు
నిత్యము హరిమదినే నెలవాయ ॥పల్లవి॥

రుకుమిణీదేవికి రూపయవ్వనికి
సకల విభవముల సౌఖ్యతలు
చికురాంబరమున జెదరిన యలకలు[3]
వికచాబ్జముఖము వెయివేలాయ ॥సత్య॥

తొడవుల శ్రీసతి తొలుమెఱుగులమై
నడపుల మురిపెపు నగుమోము

---

1. ని-రే. ఇఅ. ఇంతనె యెరవ. 2. నిలరాయాంచక (?). 3. ఇది పె-రే. ఎఉ.

పాఠము : సా-రే. ఆలకలు.

తడయక వారిధి దచ్చిన హరికిని
బడలిక వాపను పరమంబాయ ॥సత్య॥
అనుదినమును నీ యలమేలుమంగ
కనుఁగవ జంకెన గర్వములు
దినదినంబులును తిరువేంకటపతి
చనవుల సొబగుల సంపదలాయ. ॥సత్య॥ 310

శ్రీరాగం

ఎట్టు[1] సైఁతువె వలపు యింతి పరులు
రట్టుసేయఁగ మిగుల రాఁపవునె కొంత ॥పల్లవి॥
రాక విభుఁడేఁపేటి రాజసంబొకకొంత
చీకాకు పడఁజేయు చింత వొకకొంత
సైకొన్న చిత్తంబు పట్టరానిది గొంత
మేకులకుఁ జెలులాడు మేలమొకకొంత ॥ఎట్టు॥
పలుమారు నలయించు పరవశంబొకకొంత
పొలయలుకలను బొడము టూకలొకకొంత
కలికి కన్నులఁ బొలయు కాఁతాళమొకకొంత
కొలఁదిమీరిన మించికోపమొకకొంత ॥ఎట్టు॥
గరగరిక వేడుకల కలపుకోలొకకొంత
వరుసఁ గోమలమైన వయసులొకకొంత
తిరువేంకటాద్రీశు దివ్యమహిమలు గొంత
సరిలేని పొందికల చనవులొకకొంత. ॥ఎట్టు॥ 311

పాడి

రావే కోడల రట్టడి కోడల
పోవే పోవే అత్తయ్యా. పొందులునీతోఁ జాలును ॥పల్లవి॥

---

1. పె-రే. ఎఁ. ఎటు

రంకెలు వేయుచు రాజులెదుట నీవు
కొంకు గొసరు లేని కోడల
పంకజముఖి నీవు పలుదొడ్డవారిండ్ల
అంకెల దిరిగేవు అత్తయ్యా ॥రావే॥

ఈడాడ నలుగురు నేగురు మొగలతో
కూడి సిగ్గులేని కోడల
వాడకు బదుగురి వలపించుకొని నీవు
ఆడాడ దిరిగేవు అత్తయ్యా ॥రావే॥

బొడ్డున బుట్టిన పూపనికే నిన్ను
గొడ్డేరు తెస్తిసే కోడల
గుడ్డముపయిసువ్వ కోనేటిరాయని
నడ్డగించుకొంటివత్తయ్యా. ॥రావే॥ 312

84-వ రేకు. సామంతం

ఎచ్చరించెద ననిన యీజగంబనగాను
సచ్చరిత్రుడ నీకు సరకా వోరి ॥పల్లవి॥

రుచుల నారాయణ పరో జ్యోతి యని
పచరించి నిను శ్రుతులు పలుక గాను
వచియింపరాని యిటువంటి నీ మెయిట నా
కుచకుంభములకాంతి కొలుపునా వోరి ॥ఎచ్చ॥

రమణ నారాయణ పరబ్రహ్మమని
ప్రమదమున నిను శ్రుతులు పలుక గాను
తమకమున ననుు నీవు తగిలితివి యీసుఖము
నిమిషమాసుఖము గానేర్చునా వోరి ॥ఎచ్చ॥

అరయ నారాయణ పరాత్పరంబని నిన్ను
సరసవిద్యలు శ్రుతులు చాటఁగాను
సిరుల ననుఁగూడితివి శ్రీ వేంకటేశ నీ
కరుణకిటు నేనోర్వఁగలనా వోరి. ॥ఎచ్చ॥ 313

భైరవి

వేంకటాద్రివిభునిఁబాసి విరహియైన రమణిఁ జూచి
రంకెలు వేయనేఁటికమ్మ రాజసమునను ॥పల్లవి॥

విసప (పు ?) కోర నోఁకినపుడె వేఁడిలేని చందమామ
మిసిమిగలుగు వేఁడిచూపు మింట చులయునే
నొసలికంటికాఁకనణఁగి నొగిలినపుడె తొడుగలేక
కుసుమశరము మదనుఁడతివకొరకు దాఁచెనే ॥వేంక॥

చిగురుమేఁతకాండ్లెల్ల చెలఁగి మావికొమ్మలెక్కి
మగువమీఁదఁగూఁతరేఁచి మరునిఁగూడిరే
తగవరైన దశరథేంద్రుతనయు శాపమొసఁగినపుడె
తెగువమీఁదఁగూఁతరేఁచ తెరఁగులెరఁగరా ॥వేంక॥

నెయ్యమలర మంచివిరులశయ్య వేంకటాద్రివిభుఁడు
లియ్యమైనచెలికిఁ జనవులియ్యఁ దొణఁగెనే
కుయ్యవెరచెఁ గోవిలలును కుంకెఁ జందమామకళలు
తియ్యవింటివాఁడు వెనకతియ్యఁదొడఁగెనే ॥వేంక॥ 314

శంకరాభరణం

జవ్వాది మెత్తినది తన
జవ్వనమే జన్నెవట్టినది ॥పల్లవి॥

ముద్దుల మాఁటలది చెక్కు-
టద్దముల కాంతినలరినది
గద్దరిచూపులది తన
వొద్ది చెలియమీఁద నొరగున్నది ॥జవ్వా॥

పుత్తడిఁ బోలినది తన
చిత్తము నీసొమ్ముచేసినది
గుత్తపు గుబ్బలది అల
చిత్తజుని లెక్క-సేయనిది ॥జవ్వా॥

ఎమ్మెలు యెఱఁగనిది తన
కెమ్మోవిఁ జిరునవ్వు గెరలున్నది
కమ్మికొనఁగ వెంకటరాయా నీ
కమ్మనికౌఁగిటఁ గలఖున్నది. ॥జవ్వా॥ 315

ఆహిరి

తిట్టినఁ దిట్టినదే తప్పా
బెట్టమ్మా గుంపెన నీచేత ॥పల్లవి॥

వెనక మురలి నవ్వినదే తప్పా
వినమమ్మా[1] నీ విభుఁడౌట
చెనకఁగ జంకించినదే తప్పా
అనవమ్మా నీ వాతనిఁ గినిసి ॥తిట్టిన॥

ఎదుట నిలిచి తురుమిడుటే తప్పా
వదలిన పయ్యెద వాలఁగను
అదన నలసి వుసురనుటే తప్పా
వుదుటుఁదమకమునను౦డఁగలేక ॥తిట్టిన॥

---

1. ని-రే. ఇ. వినన‌మ్మా.

కేలనె [1] యిటు మొక్కినదే తప్పా
కాలు డాకి వేంకటపతికే
వోలి నే నతనిపై నొరగుటె తప్పా
మేలములాడుచు [2] మెరయఁగనతఁడు. ॥తిట్టిన॥ 316

రామక్రియ

దంతచ్ఛదముద్రా మదనాస్త్రుల
తాంతశాంతికృతిరహో భవతి ॥పల్లవి॥

వనితాకుచయోర్వరనఖరేఖా
ర్జన [3] శశిచిహ్నం సఫలమిదం
ఘనకరుణాం మయి ఘటయ చంద్ర ఇ
త్యనునయకారణమహో భవతి ॥దంత॥

సతీమణీ విలసత్కరమూలే
చతురలాంఛనం సఫలమిదం
వ్రతతిభయహృతే వరదాస్య [4] కలన
మతిఘాతాకృతిరహో భవతి ॥దంత॥

తరుణీ తనుగంధ విలేపన వి
స్తర సౌభాగ్యం సఫలమిదం
పరిరంభసుఖే తిరువేంకటగిరి
హరేః పూజనమహో భవతి. ॥దంత॥ 317

శ్రీరాగం

ఇంతి కన్నీరొలుకనిట్లఁ జదివె
కొంతంపు కనుఁగొనల కోపమును జదివె ॥పల్లవి॥

---

1. ని-రే. ౭౫. కెలనన. 2. మేలమాడుచును. 3. ని-రే. ౬౫. రేఖాజన. 4. వరదుస్య. ఈ సంకీర్తన ని-రే. ౪, ౬౫. పె-రే. ౨౯. లోను ఇట్లే కలదు.

వెలఁది వినుకలినే వినికి విని తోడనే
తలపోఁతనదివొ చింతననేనెను
తలకొన్న నేలవ్రాఁతలనె పొలుపుగ వ్రాసె
తొలుతఁ బాదపువేలి ధూళక్షరములు ॥ఇంతి॥

పడఁతి కనుకలినే పలకవ్రాలును వ్రాసె
తడవి నీ చెలువ (వు ?) చిత్తపుఁ బలకనే
కడుఁదెలివికిని బాసి[1] కలవెల్ల మఱచి తన
వెడఁగుఁ జెక్కు[2] చేతితో వెదకీనిదివో ॥ఇంతి॥

పరుస గంటపువ్రాలు వ్రాసెఁ గొనగోరనే
కురుఁబసల నీవు చెక్కులు గిల్లఁగా
తిరువేంకటాచలాధిపుఁడ నీతోఁగూడి
సరిలేని శబ్దశాస్త్రములెల్లఁ జదివె. ॥ఇంతి॥ 318

85-వ రేకు. సామంతం[3]

పడఁతి నినుఁదలచి పో పలుకఁడతఁడు, నీ
వెడసినను బ్రాణంబులెరవులాతనికి ॥పల్లవి॥

వెదచల్లు నీ మోమువెన్నెలలఁ దలఁచిపో
పొదలు వెన్నెలబయటఁ బొలయఁడతఁడు
ముదిత నీ నెరులు దురుమును దలఁచిపో యతఁడు
కొదమతేంట్లఁ (టుల ?) గనిన గుండె జల్లనును ॥పడఁతి॥

లలితాంగి నీదేహలత దలఁచి పో యివుడు[4]
చెలఁగి వనమునకు విచ్చేయఁడతఁడు
వెలఁది నీమోవికావిరి దలఁచి పో యతఁడు
తలిరాకు గని గుండె తల్లడంబౌను ॥పడఁతి॥

---

1. ని-రే. ౧౪. వ్రాశె; ౩౮. వ్రాశి. 2. ౧౪. గుఁజెకు. 3. ని-రే. ౯. ౧౦౭. కాంబోది. 4. సా-రే. యతఁడు.

(మెలఁత నీయూర్పుదెమ్మెర దలఁచి యాతనికి
మలయానిలము చూచి మరపాసు మేను)[1]

కోమలిరొ నీయిట్లకూటములు దలఁచి పో
ప్రేమమితరములపై ఁ బెట్టఁడతఁడు
దీమసపు వెంకటాధిపుఁడుగన యాతనికి
సామాన్యసరసతలు సరకుగావరయ. ॥పడఁతి॥ 319

ముఖారి

ఏలే[2] పడుసా యేదేని గుడుసా
చాలునేఁపకువే జివ్వనంపు గడుసా ॥పల్లవి॥

వద్దేలే కసరు వలవని కిసరు
పొద్దువొద్దులకుఁ జూపుల యసరు
పెద్దైన పలపుల పిసరు లో న
న్నద్దేవు నేనై తినసురుసురు ॥ఏలే॥

వచ్చేనేననవే నా వలపు చేకొనవే
మచ్చుచల్లక నామాట వినవే
ఇచ్చేననవే[3] నీహృదయమింతటనై న
రిచ్చవడిన నాకూరిమి గనుఁగొనవే ॥ఏలే॥

రావే సంగడికి రతుల యంగడికి
శ్రీ వేంకటేశుఁడ[4] నా చెంగటికిని
నీవే కౌఁగిటికి నిధులలోఁగిటికి
మోవీవే వెరవక మోహపుటాఁకటికి. ॥ఏలే॥ 320

---

1. ని-రే. ౯. లోనిది ఈ చరణపు ఉత్తరార్ధపాఠమిది. 2. ని-రే. ౧౫, ౩౯. యాలేలే. 3. ని-రే. ౩౯. ఇచ్చేనేననవే. 4. ని-రే. ౧౫, ౩౯. వేంకటపతినా.

తెలుఁగు గాంబోది

చక్కఁదనములనే వేసాలఁబొయ్యేవు నీ
యెక్కువలె యింతనేనె నెక్కడ చొచ్చేవే ॥పల్లవి॥

వెన్నెలలకునె యింత వెరచేవు నీమోము
వెన్నెలలచే నెట్టు వేఁగించేవే
సన్నపుఁ దేంట్లకిట్టె జడిసేవు నెలఁత నీ
యిన్ని నెరిఁదుమ్మోదలకెట్ల[1] లోఁగేవే ॥చక్క॥

చిలుకలకునే యింత చిమిడేవు నీ చిలుక
పలుకుల నెక్కడికిఁ బారఁదోలేవే
చలిగాలికినె యింత జడిసేవు నెలఁత య
గ్గలపుటూర్పుగాలికెక్కడ[2] నొదిగేవే ॥చక్క॥

మదనుఁడనినను వేమారు గలఁగేవు నీ
మదనగురునికెట్టు మనసిచ్చేవే
ఇదె వేంకటేశుఁడు నిన్నెనసి కౌఁగిటఁగూడె
పొదలుఁదావులకెట్టు పొంగుచుఁ బొక్కేవే. ॥చక్క॥ 321

వరాళి

చూపులనే సొలసేవు చూడరాదా మమ్ముఁ
గాఁపురము నేయనీక కారించేవా ॥పల్లవి॥

వదినెంటాఁ బిలిచేవు వద్దు సుమ్మీ యెవ్వరోయి
వదినెలు నీకు[1] వాడవారి మరఁది
యెదురైతే మొక్కేవు యేఁటికోయి యింతేసి
వుదుటులు మాని[2] చక్కనుండనేరవా ॥చూపు॥

---

1. ని-రే. ఐఔ. కేలలో. 2. ంఽ, ఐఔ. నీ - వొలికేటిగాలికెక్కడ. 3. ని-రే. ఎం, ంంఐ. వదినెలు వాడ. 4. వుదుటులు చక్క.

అత్తనంటా(బిలిచేవు అక్కడ నిక్కడ నీకు
అత్తలెవ్వరోయి పూర(బొత్తులల్లు(డా
వత్తునంటా(జెప్పంపేవు వడదా(కి కూకులును
వత్తులున్నై పోదు(గాని వచ్చి చూడరాదా [1] ॥చూపు॥

చీర వెలిగా నవ్వేవు చెల్ల(బో యెక్కడనైన
మారుజాతి వార్కైన మానములేదా
తీరు నీకు నింతేసి తిరువేంక టేశు(డ
కూరిమి యెరి(గి నన్ను(గూడితివౌరా. ॥చూపు॥ 322

కొండమలహరి

కొండలో([2] గోవిల నుయ్య గుండె వగిలె నీ
యం(డకు రా(గా(బ్రాణమంతలో బ్రదికెరా ॥పల్లవి॥

వలచి నిన్ను వెదకి వడి నే రా(గాను
పులివలె మగ(డుండె(బోనియ్యక
ల(చి నాకంతలోనే తల నొవ్వ(గాను
చిలుకు(బులకలెత్తి సిగ్గుమాలె వలపు ॥కొండ॥

ఏమరించి యింటివారినెడసి నే రా(గాను [3]
గామైన బిడ్డయేడ్చె(గదలనీక
తామసించి యుండలేక తల్లడించ(గాను
చీమలు మైవా(కినట్టు చిమ్మిరే(గె వలపు ॥కొండ॥

వుండలేక యిప్పుడు వీ వొద్దికి నే రా(గాను [4]
కొండవలె మర(దుండె(గోపగించుక
బొండుమల్లెపరపుపై(బొరలేటి యిట్టి [5] నన్ను
కొండలరాయ(డ నిన్ను(గూడించె నావలపు. ॥కొండ॥ 323

---

1. చూడనేరవా. 2. ని-రే. ఎ-వి. కొండల(. 3. రా(గా గామైన. 4. రా(గా కొండ. 5. బొరలే యీ నన్ను.

భూపాళం

రాయడికాఁడు గదమ్మ[1] రంతు నేసీని
పాయపుసతులనే గోపాల గోవిందుఁడు ॥పల్లవి॥

వట్టిమాయలఁ బెట్టవలదన్న మానఁడు
బెట్టుగ రేపల్లె గోపికలనెల్ల
యెట్టు వేగింతురమ్మ[2] యెల్లివారలును
రట్టడియైనట్టి రాచగోవిందుఁడు ॥రాయ॥

లేని పగలు చాటి లేమలనిందరిని
కాని కానిమ్మనుచుఁ గరఁగించీని
మాని మాని కమ్మర మగుడ మమ్మేఁచీని
రానిలే చూచుఁగాని రాచగోవిందుఁడు ॥రాయ॥

పొద్దు వొదునకెంతే బూమెలు[3] సేయుచును
వొద్దికై నాతోడ నొనగూడీని
అద్దో యింకా మానఁడాసలఁ బెట్టిడిని[4]
గద్దరి శ్రీ తిరువేంకటపు గోవిందుఁడు. ॥రాయ॥ 324

86-వ రేకు. ఆహిరి

జట్టిగొనెర నిన్ను జవరాలు
చిట్టంటు చేఁతల[5] జెలఁగితివపుడు ॥పల్లవి॥

వాలుకచూపులు వాడఁగ నాటిక[6]
సాలలోన నిను జివరాలు
చాలుగ మురియుచు సరుగనఁ జివుకన
కాలఁ జిమ్మినను కలఁగితివపుడు ॥జట్టి॥

---

1. ని-రే. ఆఆ. గదమే. 2. గింతుమమ్మ. 3. బూమెలే. 4. సలుసేసీని.
5. ని-రే. ఆఆ. టుఁజేఁతల. 6. నాఁటిక.

సొలపుగొనుచు మించుల మొలసూళ్ళ
సఱపుల మురిపెపు జవరాలు
గలగల గజ్జెలు గదలఁగ నునుఁదొడ
బలిమిఁ గదలిచిన భ్రమసితివపుడు ॥జిట్టి॥

సొంపగు తల[1] చంచుల (?) మునివేళ్ళ
సంపద నడపుల జవరాలు
యింపులు నెరపుచు నిటు నినుఁ గదిసిన[2]
కంపించితి వేంకటగిరిరమణ. ॥జిట్టి॥ 325

సామ్యతం

అద్దిర చిమ్మిల మాటలప్పటి నీకు
పెద్దరికాలనె[3] మురిపెములే చిమ్మేవు ॥పల్లవి॥

వద్దన్న మానవు నేనెవ్వతెరా నీకు నీ
నిద్దురచూపులు నాపై నివాళించేవు
బద్దులెల్లనేడ నగపడెరా నీకు యీ
ముద్దులమాటలాడుచు మోమే వంచేవు ॥అద్దిర॥

డెందములో నేనిఁకనేఁటికిరా నీకు నీ
యందిపాటుచేఁతల నన్నలయించేవు
కిందిచూపులేడ దొరకెరా నీకు నీ
చెందమ్మిచేతుల నాచెఱఁగువట్టేవు ॥అద్దిర॥

వింకములెవ్వతె నేరిపెరా నీకు నీ
కుంకుమపూఁతలే[4] చెరఁగునఁ గప్పేవు
యింక నిన్నియునేల యిదె నీకు తిరు
వేంకటేశ నాకొఁగిట వేడుకఁ గూడితివి. ॥అద్దిర॥ 326

---

1. తచంచుల. 2. చునిదె వేంకటపతి. 3. ఇది ని-రే; సా-రే. పెద్దరికేలనె.
4. పూఁతల.

రామక్రియ

పంతమాడి పిలిచిన(బలుకదెవ్వరితోడ
యింతవలచిన వలపెందునైన(గలదా ॥పల్లవి॥

వెక్కసపు గుబ్బలపై వేసిన కప్పురమెల్ల
నొక్కమాటే నీరాయనోయమ్మా
మిక్కుటమైన దీని మేనిమీ(ది వెక్కచూచి
వక్కలాయ గుండె యిట్టి వలపెందు(గలదా ॥పంత॥

గుప్పెడి నిట్టూరుపుల కోమలిహారములెల్ల
వుప్పరాలెగయ(జొచ్చెనోయమ్మా
వుప్పతిల్లు(జెమటల [1] నోలలాడ(గానె మేను
నిప్పువలెనున్నదిట్టి నెయ్యమెందు(గలదా ॥పంత॥

కొయ్యతనమునని చ్చె కోనేటిరాయని(గూడి
వుయ్యాలమంచము మీ(దనోయమ్మా
పయ్యెదచెర(గు జార(బచ్చిసే(తలిన్నియును
ముయ్య(జూచీ నిటువంటి మోహమెందు(గలదా [2]. ॥పంత॥ 327

భవుళి [3]

ఎపుడు నాయెడ నీకు నిదివలెనా
కపటాలు నిజములు కల్గినాత(డవు ॥పల్లవి॥

వెల్లిగా నీవూర్పు వేదమట వే(డి
చల్లని శ్రుతికి సుష్ణము గలదా
పెల్లుగ నిరువంక(బిరువీకులై వే(డి
చల్ల నిదైనా వెచ్చనిది గావలదా ॥ఎపుడు॥

---

1. ని-రే. ఓల. ల్లు(గోరికల. 2. ఈ చరణము వ్రాయుటకు పోటువిడువబడినది. ని-రే. లో. 3. ని-రే. ౩౦. గుజ్జరి.

NEHRU MEMORIAL LIBRARY V.R.NARLA P.P.R.I. Acc. No.

నగు నీమాటలే పురాణంబులట బొంకు
దగిలీని చదువులింతయు బొంకులా
తెగి యిరువంకల దీదీపులై నీ
పొగరుల[1] మాటలెప్పుడును నిక్కము[2] లా ॥ఎపుడు॥

చలివేడిచూపుల జాణవట యిట్టి
బలసి నాపై బరపగవలెనా
కలికివై తిరువేంకటవిభుడ నన్ను
గలయక యలయించి కలసితివిపుడు. ॥ఎపుడు॥ 328

శ్రీరాగం - రచ్చెతాళం

కనలకువే మతి కలగీని యీ
వనజోదరుడిదె వచ్చీనిపుడు ॥పల్లవి॥

వడి గుచభరమున వ్రాలెడి వేగము
నడవకువే సన్నపు నడుము
చిడుముడి నన్ను జేసిన[3] గోవిందుడు
తడయుడు[4] నిన్ను దగిలీనిపుడు ॥కనల॥

కొప్పువేగుననె కుదిసిన మెడ గడు
తిప్పకువే కందెడి సరులు
దప్పి వొదల బరితాపము నీమై[5]
కప్పిన శ్రీహరి గదిసీ గాని ॥కనల॥

పొరలుచు నిట్టూర్పులనుసురనియెదు
వెరవకుమెన్నడు[6] వేదనల
కరగి నీవు వెంకటపతికౌగిట
మెరసితివిటు[7] కడు మించిన రతుల. ॥కనల॥ 329

---

1. సా-రే. పొగురుల. 2. నిక్కెము. 3. ని-రే. ఇఉ. ముడినే నినుజే; ర-ఎ. నినునేజే. 4. తడసుడు. 5. నీవే కప్పిన శ్రీహరి గది. 6. వకువే నడు. 7. తివి కడు.

ఆహిరి

అలికి సంపెఁగతావికణఁగి [1] నట్టు
తొలఁగీ సుదుట జారి తుమ్మిదల పిల్లలు ॥పల్లవి॥

వెలఁదియారను [2] పాము వెంటఁబెట్టుకొని రాఁగా
తలఁకి చంద్రుఁడు వోయి దాఁగినట్టు
పలువన్నెమెఱుఁగుల పయ్యదలోనె దాఁగె
చలివేఁడి మెఱుఁగుల చందమామపిల్లలు ॥అలికి॥

కోవిలపలుకుదాడి కోపగించి వెంటరాఁగా
తావుల చిగురువోయి [3] దాఁగినట్టు
మోవి సూదివాటులై [4] మొనసి కానవచ్చిని
మావుల చిగురులోని మాణికాలపిల్లలు ॥అలికి॥

భారమైన విరహతాపపు సూరియుండు [5] రాఁగా
తారితారి చకోరాలు దాఁగినట్టు
కూరిమి వెంకటపతిఁ గూడిన తమకమున
గోరగించీనిదివో చకోరముల పిల్లలు. ॥అలికి॥ 330

87-వ రేకు. ముఖారి

చాలుఁ జాలు నీ జాజర నన్ను
జాలిఁ బరచె [6] నీ జాజర ॥పల్లవి॥

పలపు వేదనల వాడేను యీ
తలనొప్పులచేఁ దలఁకేను
పులకలమేనితోఁ బొరలేను కడుఁ
జలిగొని చల్లకు జాజర ॥చాలు॥

---

1. ని-రే. ౧౧౭. తావి అణఁగి. 2. తా-వెం. యూరని పాము. 3. రుదోయి.
4. ని-రే. వాట్లమొ. 5. సూర్యుండు. 6. పె-రే ౨౭. జరచె

ఒల్లని నిను౦గని వుడికేను నీ
చిల్లరచే౦తల౦ జిమిడేను
కల్లగందవొడి౦ గా౦గేను పై౦
జల్లకు చల్లకు జాజర ॥చాలు॥

తివిరి వేంకటాధిప నేను నీ
కవు౦గిటికబ్బితి౦ గడు నేను
రవరవ చెమట౦ గర౦గి నే౦డు యిదె
చవులాయను నీ జాజర. ॥చాలు॥ 331

శ్రీరాగం

విరహంపు౦ గోమలికి వెలయం౦గ౦ గలవెల్ల
అరుదుగా౦ బండి పొల్లయిన ఫలమాయె ॥పల్లవి॥

వేమారు౦ జెలికి నరవిందశయ్యాలె పరవ
బాముచెడి యిందునే బడలె౦ గాని
తామెరై [1] డెందమీ తలిరుదేహములోన
లేమకిది గలిగియును లేని ఫలమాయె ॥విరహ॥

వెల౦దిమై సురటులనె [2] విసర౦గా లలితాంగి
నలమి అదియే తాపమయ్యె౦గాని
పెలుచైన నిట్టూర్పు పెనుగాలి లోలోన
కలిగియును తమవారుగాని ఫలమాయె ॥విరహ॥

కాంత కనుదోయి నునుగలువలై కలువలనె
అంతకంతకు వగల నలనె౦ గాని
యింతలో౦ దిరువేంకటేశు౦ గూడియు౦ జెలికి
చెంతనే కనుదోయి చెంగలువలాయె. ॥విరహ॥ 332

1 ని-రే. ఇఉ. తామెలె. 2. సురట్ల విసర.

ఆహిరి

మోవిపై వీడెపు కెంపు ముచ్చటాడగ
చేవవచ్చి చిగురుపై జిమ్మిరేగీనే ॥పల్లవి॥

వాసనగుబ్బలమీద వల్లెవాటుగా జార
వేసిన పయ్యెదకొంగు వెంట దూలగ
తీసిన ఘూతల ముద్దుదీగె చందురులమీదట
